సంపుటము - 2.

కుమారసంభవము.

కవిరాజశిఖామణి టెంకణాదిత్యాది బిరుదాంకిత సూర్యవంశరాజశిఖామణి

నన్నెచోడదేవ

(A. D. 940)

ప్రణీతము.

ఇది

కళింగసేనాదికృతికర్తయగు

మా - రామకృష్ణకవిచే

సంస్కరింపఁబడి ప్రచురింపఁబడినది.

చెన్నపట్టణము - వేపేరి

టి. వి. వెంగళరామనాయకర్ ఆర్ఫనేజ్ ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె.

1909.

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

333, తండియార్పేట. 192, ఎస్ప్లనేడ్, మద్రాస్.

పీఠిక.

ఈమహాకావ్యమును రచించిన కవి నన్నెచోడదేవుఁడు. ఇతనికిఁ గవితాప్రౌఢిమను బట్టి కవిరాజశిఖామణియనియు దిగ్విజయమునుబట్టి టెంకణాదిత్యుఁడనియు బిరుదములు గలవు. ఇతఁడు సూర్యవంశపు క్షత్రియుఁడు. ఇతఁడు కావేరీతీరమున నొరయూరను పట్టణము రాజధానిగా గోదావరి సింహాళమధ్యదేశము నేలెను. వీనితండ్రి చోడపల్లి. తల్లి శ్రీసతి. ఇతఁడు క్రీ-శ. ౯౮౦లోఁ బాశ్చాత్యచాళుక్యులతో యుద్ధము చేసి రణరంగమున నిహతుఁడయ్యెను. తత్పూర్వము రాజ్యపదభ్రష్టుఁడై యజ్ఞాతవాసము నేసి మరల లబ్ధరాజ్యుఁడై కొంతకాలము రాజ్యమేలెను. ఇతనిగురుపును గృతికర్తయునగు మల్లికార్జునఋషి ద్రవిడమండలమున శైవసమయాచార్యత్రయములో మేలిమిగన్న మాణిక్యవాచకునితో వాదించి నట్లు తెలియుచున్నది. ఈకవిశిఖామణిని గుఱించి యెక్కుడుగా రెండవభాగము పీఠికలో విస్తారము వ్రాయఁదలంచియున్నాను. ఇతఁడు కళావిలాస మను మఱియొక్క కావ్యమును గూడరచించెను. అది నాకు లభింపకున్నను దానిలోని పద్యములు కవిసంజీవని, రత్నాకరము, అథర్వణచ్ఛందము, గణపవరపు వేంకటకవి లక్షణ శిరోమణిలో నుదాహరింపఁబడినవి. ఆపద్యములలోఁ గొన్నిటి నిందుదాహరించినయెడల సుముఖులెవ్వరైనఁ దద్గ్రంథమును వెదకి దానినశ్యమగు మారణమువలనఁ దప్పింతురను నాసగలుగుచున్నది.

సీ॥ పృథుల విశ్వంభరారథమున కెదురుగాఁ బూన్పించె నెవ్వాఁడు పువ్వుఁదేరు
కాంచనాచల కార్ముకమునకు సాటిగాఁ జేపట్టె నెవ్వాఁడు చెఱకు విల్లు
నసిరళపాశుపతాస్త్రమ్మునకు వాఁడి మిగిలించె నెవ్వాఁడు చిగురుఁదూపు
నతులితామర దానవాదిబలంబుల గెలిపించె నెవ్వాఁడు యువతీబలంబు
నట్టిజగజెట్టి మన్మథుం డఖిలలోకములకు వెఱగొంగ జీవుల మూలకండ
యుతనియిలుఁ జొచ్చి వెడలనియతఁడు గలడె। యతనియమ్ముఁ బడనున్న యునియుఁ

క॥ తలపోయఁగ రుచులును।గలుగును వాతంబుఁ గ్రిమియుఁ గఫముం జెడు నా [గలదె.
కలిపుట్టు దగయుఁ జెడుఁద। మ్ములము పదార్థంబు రాగమూలము ధరణిన్

చ॥ తొడపులు పెట్టు సంభ్రమముతోఁ దిలకించు మదుంగుగట్టు పైఁ
బడఁదడవోప దింపెఱిఁగి పట్టుదు నేర్పులు గట్టిపెట్టుఁ బ
ల్కెడు నెడఁ దొట్రుపాటొదవుఁ గింకకుఁ జేగిలుమాఱు సమర్పఁగా ?
జిడుముడిఁ బొందుఁ గాంత పతిచేరిన గూరిమి గల్గె నేనియున్

ఉ॥ లలనలు కొండతాత్మపతులం దగఁ గూడినచెయ్వులన్నియుం
దలఁచి సఖీజనంబులకుఁ దప్పక చెప్పెదు వారు పుణ్యజీ
వులు చెలి యామినీశుని కవుంగిలిడాయుకె కాక తాన్నికే
లాలఁగిన తీరుగీరు నటనోపవు నాదు రతిప్రయోగముల్.

క్షేమేంద్రుఁడను నొకానొక కశ్మీరమహాకవి కలావిలాసమని సంస్కృతము నొకగ్రంథము వ్రాసియున్నాఁడు. తెనుఁగుపద్యముల నన్నియుఁ గూర్చి పోల్చిచూడఁగా నద్దాని కిది తెనుఁగుగాదనియు నిందుఁ గథాభాగముకూడఁ గలదనియు సంస్కృతమున దానిలోఁ గథాంశములు లేకుండుటయు జూడఁగా రెంటికిని నామమాత్రసాదృశ్యము గలదని తేలినది.

ఈకుమారసంభవము కాళిదాసుకావ్యమునకుఁ దెనుఁగుగాదు. ఇందుఁ జేర్కొనఁబడిన సంస్కృతకవులలో నుద్భటుఁడనువాఁడు భావగర్భమునుగల కుమారసంభవమను కృతివిరచించినట్లు కవి చెప్పుచున్నాఁడు. కాశ్మీరకవులలో జయాపీడ సంస్థానవిద్వత్పతియగు నుద్భటుఁడొకఁడు క్రీ-శ. ౮౦౦ లో కావ్యాలంకారసారసంగ్రహమును రచించి దానిలోఁ దన కుమారసంభవ కావ్యములోనుండి శ్లోకము లుదాహరించుకొనెను. కావున నాయుద్భటుని కుమారసంభవమే నన్నెచోడుఁడు చూచెనని యేర్పడుచున్నది. ఆగ్రంథమిప్పుడు లభించునది కాదు. దానిలోని శ్లోకముల నుద్భటుఁడు తన యలంకారగ్రంథమునందును, ప్రతీహారేందు రాజను వ్యాఖ్యాతయు, కావ్యప్రకాశమునకు సంకేతమను వ్యాఖ్యానమునందు మాణిక్యచంద్రుఁడను కవియు, వల్లభదేవుఁడును, ఉదాహరించియున్నారు. అయ్యుదాహృత పద్యములన్నియుఁ బోల్చిచూడఁగాఁ దెనుఁగు కుమారసంభవ ముద్భటుని కావ్యమునకు దెనుఁగుగాదని యేర్పడుచున్నది. మఱియు నాశ్లోకములను బట్టి చూడఁగా నుద్భటుఁడు శబ్దచిత్రములయందును నప్రస్తుత శ్లేషలయందును ప్రీతిగలవాఁడని తోఁచుచున్నది. కొన్నిశ్లోకముల నుదాహరించి చదువువారికి రెండుకావ్యములలో భేదమును గుర్తెఱుంగుదురని చూపుచున్నాను. "విరళాస్తాదృశా లోకే శీలసౌందర్యసంపదః నిశాః కియత్యోవర్షేపి యాస్వింధుః పూర్ణమండలః" "సా గౌరీశిఖరం గత్వా దదర్శోమాం తపఃకృశాం, రాహుపీత ప్రభస్యేందో ర్జయంతీం దూరత స్తనుం" "యా శైశవే శ్రీస్తపసా మాసేనైకేన విశ్రుతా। తపసా తాం సుదీర్ఘేణ దూరాద్విదధతీ మధః", "దంతప్రభాసుమనసం పాణిపల్లవశోభినీం తన్వీం వనగతాం లీనజటాషట్చరణావళిం", "స్వయంచపల్లవాతామ్రభాస్వత్కరవిరాజినీ। ప్రభాతసంధ్యేవాస్వాప ఫలలుబ్ధేహితప్రదా, ఇందుకాంతముఖీ స్నిగ్ధమహానీలశిరోరుహా। ముక్తాశ్రీ స్త్రిజగద్రత్నం పద్మరాగాంఘ్రిపల్లవా। అపారిజాతవార్తాపి నందనశ్రీర్భువిస్థితా అబిందుసుందరీ నిత్యం గలల్లావణ్యబిందుకా" ఇత్యాదులు చూడఁగా, యాతాస్తేరసనారసంగ్రహవిధిం నిష్పీడ్య నిష్పీడ్య యే। వాక్తత్త్వేక్షురసాం పురాకతిపయే తత్త్వస్పృశస్పృశ్రిరే। పాయం తేద్య యథాయథం తు కవయస్తే తత్ర సంతన్వతే। యేఽప్యుద్భటప్రాసకర్తో యమకశ్లేష ... " అనుమంకిముని శ్లోకము స్మరణకు వచ్చుచున్నది

ఈకథనితఁడించుక మార్చియున్నాఁడు. సంస్కృతకుమారసంభవ కథలలో లేని గణపతి జననమును బార్వతీ దాక్షాయణులు కైలాసవనభూముల స్వేచ్ఛగా విహరించు గజయూథములఁ జూచి యపూర్వరతిదత్తచిత్తులై గజరూపములు దాల్చి క్రీడింపఁగా గణేశ్వరుఁ డుద్భవించెననియు, రెండవది, శరవణమను సరస్సున సప్తఋషిభార్యలు జలక్రీడ సేయుచుండ నగ్నిహోత్రుఁడు మోహించి వారల సమీపింప వారిలో నరుంధతి తొలఁగినందర క్కినయాగ్గురును నగ్నిఁ బురుషునిగా గ్రహింపక శీతాపనోదనార్థము నిరంబరలై సమీపింప నగ్ని వారిం గౌఁగిలించి తానుధరించియుండిన శంభువీర్యభారమును దొలంగించుకొనెను వారలు సద్యోగర్భంబువడసిజడిసి గర్భపిండముల వెలార్చి కమలపత్రంబున నిడి యింటికు మగిడి పతిశాపతప్తలయ్యుఁ బరమేశ్వర వీర్యధారణ ప్రభావంబున జ్యోతిర్లోకము నొందిరనియు నట్లును మార్పులు కలిగించియున్నాఁడు. ఈమార్పులీకవి చేసినవనియే యూహించెదను. ఎట్లైన నివి మనోరమములే. దీనిలో ౧౨ ఆశ్వాసములలో ౨౧౦౦ పద్యములుగలవు. ముద్రిత గ్రంథములలో లేని యపూర్వపదము లీకావ్యములోఁ గుప్పలుగానున్నందున వానిసవరించి లేఖకదోషముల గుర్తెఱింగి సంస్కరించుటకు నవకాశము నాకుఁ జాలమింజేసియు, నామిత్రులుపలువు రీకృతిలోఁ గొంతభాగమైన ప్రకటింప నన్నుఁ బురికొల్పుట వలనను, ఇటీవల నాకు లభించిన కొన్ని పూర్వకావ్యములు చక్కగా శోధించి ప్రాచీన పదసంగ్రహము చేసికొని దీని ముద్రించిన స్ఖాలిత్యములు మెండుగా నుండవనియు, పరదేశమునందు గ్రంథసామగ్రి చాలక యానుకూల్యములేక యస్వతంత్రజీవనమున నక్కతావకాశత్వమునను దీనిఁ బూర్వభాగముగా నేడాశ్వాసములు ౧౦౦౦ పద్యములు మాత్రమేయిందుఁ బ్రచురించుచున్నాఁడను. ఈకృతి నన్నయభట్టుకంటెను రెండు పూర్వము దైనను ౧౦౦౦ సంవత్సరములుగా నెవ్వరును గుర్తెఱుంగక యుండఁ దటస్థింపదనియు దీనిని నేనో మఱి యెవ్వరో రచించి గ్రంథప్రాశస్త్యమునకై ప్రాచీనుల పేరవ్యవహరింపఁ బడెననియు గ్రంథమును బ్రచురింపక మునుపే యొక వార్త పుట్టినది. ఇట్టివార్తను ఖండింపకున్న మహాపాపము. నాయట్టివాని కిట్టి కావ్యమును వ్రాయసామర్థ్యము లేదనుట తెల్లమనుట గాక నాచనసోమునికిఁ దరువాత నిట్టి కవితగూర్చువాఁడే యాంధ్రదేశమునఁ బుట్టినవాఁడు కాఁడు. అధునాతన కవులలో నిట్టివాఁడు గల్గిన వాఁడు నిర్లజ్జుఁడై తననామగోపనము సేయ హేతువు గానరాదు. ఈకవి ప్రఖ్యాతుఁడు కాకపోవుటకుఁ గారణము:—

బహుళ్లో సామాన్య మతిత్వేన తేషాంపరిగ్రహీలోకే, కామంగత్వాప్రసిద్ధిం సామాన్య కనయః అతఏవ" అనియూహింపవలయును. అయినను గుమారసంభవములోని పద్యము లథర్వణచ్ఛందము పెద్దన లక్షణసారసంగ్రహము, కవిసంజీవని, రత్నాకరము, లక్షణశిరోమణి, నీనిలో నుదాహరింపఁబడినవి. అథర్వణుఁడు:—

క ॥ మగణమ్ముఁగదియ రగణము । వగవక కృతిమొదటనిలుపువానికిమరణం
బగునిక్క మంద్రుడు మడియఁడె । యగునని యిడితొల్లి వేంకటాదిత్యుఁడనిక" యను

యును బ్రాగ్ద బిందుప్రాసముక్రింద పద్యమును నుదాహరించెను. కవిసంజీవనిలో నెక్క వళులక్రింద, స్మరతత్త్వసారము, కాశీశతకము, ముద్రారాక్షసము, భారతానుశాసనికము వీనిలోని పద్యములుదాహరించి, "నన్నెచోళునికుమారసంభవములోని" ఆయతమతిను సప్తోపాయముల నెఱుంగవలయుఁ బ్రతిసామము భేదాయతి దానముదండము। మాయో పేక్షేంద్రజాలమంత్రము లోలిక" అనియుమఱియు "పూనిరహస్యంబాడెదుఁ గాని నిగివానిరీక్ష్యవక్తవ్యంరాత్రౌ నైవచ నైవచ యనుమానితహితభాషణంబు మతినిలుప వగుఁక" అనియుచ్చియున్నాఁడు. వీనిలోఁ జై పద్యము ౧౦వ యాశ్వాసమునను న్నది క్రిందిపద్యము దీనిలోలేదు. ఎచ్చటిదో యెఱుంగుటకును నలవిలేదు. పెద్దనలక్షణ సా సంగ్రహములో ౭వ ఆశ్వాసమునుండియు రత్నాకరకర్త ౮వ యాశ్వాసమునుండియు పద్యము లుదాహరించియున్నారు. ఇందఱు చూచిన కృతినేటికెట్లు క్రొత్తదగును ! అ యట్లుండ, నమరేశ్వరుని విక్రమసేనము, పిన్నకోట పెద్దనప్రద్యుమ్నచరిత, తిక్కనసో యాజివిజయసేనము, కవి భల్లటుని విక్రమార్కచరిత, వెమ్మన యనిరుద్ధచరిత్రమును ఎవ రెఱుంగుదురు. కవిలోకబ్రహ్మయను బిరుదుతో శతాధిక కావ్యకర్తయగు పెద్దపాటి సోమనాథకవి నెవ్వ రెఱుంగుదురు ? అతనియరుణాచలపురాణములోనుండి యొక్క పద ము కవిసంజీవనిలోనుండి తీసి కూచిమంచితిమ్మకవి యుదాహరించెను అతనికృతులలో జ్ఞానదీపిక, అరుణాచల పురాణము, కేదారఖండము ప్రౌఢములైనవి. మఱియును నన్నెచ ళునిఁ బూర్వకవులెఱుంగుదురనుటను నంశమును సూచించుటకై పోలికపద్యములుదాహ రించితిని. వానిలో ముఖ్యముగాఁ జక్కనకవియుం బింగళిసూరన, పూర్వకవి సూరన, తెన లిరామలింగఁడు వీరుమొదలుగా భావచౌర్యమును జేసియున్నారు. పింగళిసూరన వీనిపద మును, రామలింగఁడు ౮౨కె పద్యమును జదివియే తమపద్యములు గూర్చిరి. జక్కన పిం యనును జూడుఁడు.

సీ ॥ "దుగ్ధాంబుధిన్ద్రచ్చఁదోఁచెనోయని శేషుఁ బాన్పుగా హరినీటఁ బవ్వడింపఁ
సుధపసుధారస మువ్వొంగెనోయని దేవతల్ తనివోవఁ ద్రావఁదలఁపఁ
గొలఁకాయమిన్నేఱు వెలివిరిసెనో యని లీల సురాంగన లోలలాడఁ
బాదరసంబుర్విఁ బరఁగెనోయని సిద్ధనికరంబు కలశముల్ నించికొనఁగఁ
బాండురాంగుండు విశ్వరూపంబుదాల్చి । యొలసెనోయనిసద్భక్తు లెలమిఁగొలువ
నఖిలజీవులకానంద మలరయిల్ల। నచ్చవెన్నెలవిమలమై యలరెకాసె" కను ॥ ఆ
సీ ॥ గంగాప్రవాహంబు కాఁబోలునని విశిష్టులు అనుష్ఠాన మాచరింప
నమృతంబు వెల్లువ యని నిరంపాదులు యనుకొని నోరెత్త మంచిక్రోలి

దుగ్ధాంబునిధి యని తోయజాక్షుఁడు శేషపర్యంక మిడుకొని పవ్వళింపఁ
బరమేశువిశ్వరూపం బని బ్రహ్మాదు లమర దండ ప్రణామములు సేయఁ
దలఁపభూనభోంతరముల కొలఁది తెలిసి। బెరసియెల్లది దిక్కులఁబొరలిపొరలి
దట్టముగనంతకంతకుఁ దనరితనరి। యిట్టిలంబుగవెన్నెలనిట్టవొడిచె" జక్కనవిక్ర
మార్కచరిత్రము.

వేయేల, యితని కావ్యమును దిక్కన, కేతన, మంచన, నాచనసోముఁడు, అమరేశ్వరుఁడు, పిన్నవీరభద్రుఁడు, పెద్దన, సూరనలు, రామలింగఁడు, కొందఱులాక్షణికులును చదివినట్లు తెలియుచున్నది. "తే ఏవపదవిన్యాసా స్తాఏవార్థవిభూతయః। తథాపినవ్యం భవతి కావ్యం గ్రథనకౌశలాత్" అనువాక్యము కేతన సోమనాథాదులయందుఁగూడ వ్యక్తమగుచున్నది.

నన్నెచోడుని కుమారసంభవము నానావిధాలంకారములకును, నపూర్వవ్యాకరణ లక్షణములకును, కొన్నిశబ్దచిత్రములకును, భావ, వ్యంగ్య, ధ్వనులకును లక్ష్యము లిచ్చుట యందుఁ బ్రథమగణ్యముగానున్నది. ఈకవికిఁ బూర్వము సంస్కృతమున నెందఱో మహాకవులున్నను గ్రంథచౌర్య మగపడదు. "మదమునసత్కవి కావ్యము। నదరకవిలు కాని పట్టినమ్మును జరహృత్। పద్మై తలయూపింపని యది కావ్యమె వాని పట్టినదియుం గరమే" యనునదిమాత్రమే "కింకవే స్తస్య కావ్యేన కింకాండే నధనుష్మతః పరస్యహృదయేలగ్నం న ఘూర్ణయతి యచ్ఛిరః" యనుశ్లోకార్థమునుండి గ్రహింపఁబడినది. దీనిలోఁ గొన్ని యత్యాశ్చర్యజనకములగు భావములుగలవు. అట్టిపద్యము లీముద్రితభాగములోనే కొన్ని గలవు. వానికిఁజూడఁగా "తత్తత్సమగ్ర బహుశాస్త్రవిమర్శనిష్ఠ వైదగ్ధ్య దిగ్ధమతయో బహవః కవంతాం, యత్కించిదస్తిమహాకవి వాగ్రహస్యం స్వప్నేఽపి తస్యకిల తేన దిశం స్పృశంతి" యనియు, "ఆసంసారం (సృష్టి) కవిపుంగవైః ప్రతిదివసగృహీతసారోఽపి। అద్యాప్యభిన్నముద్ర ఇవ జయతి వాక్పరిస్పందః" అని మంకుకవాక్పతికవులు సూచించినవాక్యములు నిక్కములని తోచుచున్నది. మఱియునీకవి, "ఓలినకడచననఖిలవిద్యా।నాలుగువిద్యలను నేర్పునై సర్గికమై।వాక్సనుకవులకుంగా కేలతరమెక్కృతులు చెప్ప నెవ్వరికైనన్" అనిచెప్పుకొన్నట్లు సర్వజ్ఞుఁడని చెప్పుటకుఁదగిన సూచనలుకావ్యములో నగపడుచున్నవి. ఆంధ్రకవులలో నిట్టివారు తిక్కన, నాచనసోముఁడు, ఎఱ్ఱాప్రెగ్గడయు మాత్రమే.

ఇతనికాలములో దీర్ఘము మీఁది యర్ధబిందువు పూర్ణబిందువుగానే వాడుచున్నట్లును కృష్ణదేవరాయల కాలమునకే యదియర్ధబిందు వయ్యెననియు నీకృతివలనఁ దేలుచున్నది. దీర్ఘములమీఁద నెఱసున్నలు సోముఁడు కూడఁబ్రయోగించియున్నాఁడు. చూడుఁడు: ఉ. ఎంచినప్రేమనీపదకమిమ్మని రుక్మిణి మున్ను వేఁడుడుం। పూంచినపూఁపు దక్కఁ బలుపోకలఁ బోవుచునుండు దేవుఁడుఁ దాంచినసొమ్ము చేరె నకటా మదిఁగోరని సత్యభా

మఱుఁగ । నోఁచినవారి నోమ్ము లవి నోముని వారికి వచ్చునే యిలన్" ఘంటాకర్ణుఁడు నేన నాయనుజుఁడీ కాలాంతకుఁడేము — ముక్కంటికిన్... జంటన్... వేంటంబోయితిమే స' అని. ఇందు, ఏచుశబ్దమున నరసున్న యీయర్థమున లేదు; వేఁటయనుటకు వెంటయ రూపాంతరము స్థానాంతరమున నెచటలేదు. భీమకవి నృసింహపురాణమున, "వాండిమి న సిద్ధి జనవల్లభుఁడోర్చిన రాజుభీకరుఁడై । యాంధ్రను గాన కుండ వృషభాంకము పెట్టి కొన గఁ జూచితో । నేఁడిదియేమి నీవనుచు నెచ్చెలు లెల్ల హసింప నంతలో । మూఁడవకంటి తోఁడి దొరమూర్తి వహించిన ముక్కిరంగనల్" అని చెప్పియున్నది కావుననే శ్రీనాథు వఱకును నర్థబిందుప్రాసమును నడుపనీయక ప్రయోగించిరి. నన్నయాదులు నిర్బిందువు నర్థ బిందువును గలపిరని యప్పకవ్యాదులు చూపిన ప్రయోగములన్నియు వారియల్పజ్ఞానమ సూచించుచున్నది. అప్పకవియు, కూచిమంచి తిమ్మకవియు నుదాహరించిన పద్యము లన్నియు లక్షణసారసంగ్రహ, కవిసంజీవని, కవిచింతామణి లక్షణశిరోమణులు—వీని లోనే యున్నవి. చీకటి, వీపు, శబ్దములలో నరసున్న లేదు. ఉన్నట్లు ప్రామాణిక కవులలో ప్రయోగములు లేవు. కవిత్రయ, నాచనసోమ, నన్నెచోళ, కవిభల్లట, పిన్నకోట పెద్దన్న శ్రీనాథ కేతనలు, ప్రాససంకరము నేసినవారు కారు. చీకటిశబ్దమునకు భారత దశకుమార చరిత్రలలోని ప్రయోగములు చూపితిని. వీపుశబ్దమునకు నాదిపర్వములోని ప్రయోగము గా "వీపున నగ్ని నొక్క పృథివీధరము న్దగఁగాల్చె నంచు లక్ష్మీపతి" అని నృసింహ - ఆ - ౪ ౧౮౦లోను, "వీపున మోపెఁ గచ్ఛపము వెండి భుజంగమరాజు మస్తకస్థాపితఁజేసె నీ వసుధారమణిం బెదకోమటీంద్ర బాహాపరిరంభగుంభ సముదంచితఁ జేయుటయింత యొప్ప నే మోపరులే మెఱుంగుదురు ముగ్ధలతోడి విహారధర్మనుల్" అనియు నెల్లూరిప్రెగ్గ ప్రయోగించియున్నాఁడు. తీగ, శబ్దములో నరసున్న లేదు. 'డాగు' అనుటకు నెగయు నునర్థమున నరసున్న లేదు. మాగుశబ్దమునకు రెండు రూపములు ద్రవిడ కర్ణాట భా లలోఁ గూడఁగలవు. బాగుశబ్దము ప్రాచీననవీనరూపములు రెండు. ప్రాచీనరూపములో న సున్నగలదు. "యాంగువాఁడ్రు యిర్కళు మవ్వుయిరిడఁగిళుం । బాంగు ఉమణ్ణిట్టిక్ పణ్ బుఱవగుత్తు" అని మణిమేఖల - ఆ - ౬. ౧౯౯. ఇందు 'బాఁగు' అనఁ బ్రకాశము కావునఁ బైపదములనుంచుకొని యప్పకవి, ముద్దరాజు రామన, కస్తూరిరంగకవి, గణప రపు వేంకటకవి, తిమ్మకవి—వీర లుదాహరించిన సంకరప్రాసములు శోధించినయెడల వీ పాండిత్యమే సంకరమని తోచును. ఆఁగు— ఇత్యాది గకారములమున్న అర్థబిందువు గలదా లేదా యనుసంశయమును, 'గ' కారము, 'వ' కారమైనచో లేదు. గాకున్న నున్నట్లు హింపవలయు. మాగుశబ్దము మాఘు అనురూపమును జెందుచున్నది. చూడుఁడు కుమా సంభవములో ౪౬గవ పద్యములో శబ్దాలంకారము. మఱియు శాసనములలో 'నాండు అనియే యున్నది. కావునఁ బూర్వకాలమున దీర్ఘముమీఁద నెఱసున్నయే వాడినట్లు

తోచుచున్నది. నాడుశబ్దమున 'ఆనాడు, నేడు, ఎన్నడు' అనునర్థమున మాత్రమే యర్థానుస్వారముగలదు. 'నాడు' దినమనునప్పుడు లేదు. 'రెండవనాడు' అనునప్పుడులేదు. ద్రవిడభాషలో అంద్రి ఇంద్రి, ఏంద్రు, అనినాఁడు, నేఁడు, ఎన్నఁడు అనియు, రెండు నాళ్ అనిరెండునాడులు అనియువేఱవేఱ పదములుగలవు. కావున నుద్యోగ పర్వము లోఁ దిక్కనసంకరము చేసినవాఁడుకాఁడు. 'క్రౌంచపద, సరసిజ, గర్భబంధ కవితల లక్షణములలోఁ దప్పులుసెప్పిన యప్పకవ్యాదుల లక్షణసూత్రములు ప్రామాణికములుగా గ్రహించుట దోషము. ఇప్పుడు ప్రాచీననవీన కావ్యములు చేతిలోనున్నవి. సుముఖులు చూడఁదగును. నన్నెచోళుఁడు, ఏనియనుశబ్దమును నేనియని నకారాదిగాఁ గూడఁ బ్రయోగించెను. కాఁబట్టి యే నన్నయభట్టు – న్నేని...దిగ్ధరణీరవీందులు, ఆది - ఆ - ౬. అను నకారాదిగాఁ బ్రయోగించె. ఇది తెలియక లాక్షణికులు దుస్సంధియు, యతికి వైకల్పిక భావమును నన్నయ భట్టున కారోపించిరి. చోళుని శబ్దప్రయోగములు పరమప్రామాణికములై కవిత్రయ పెద్దన సోమన కేతనమంచనాదుల ప్రయోగములకు సరిపోవుచున్నది.

ఉత్తరకథాప్రశంస.

అష్టమాశ్వాసమున: పార్వతీ వర్ణనమును, శివుని ప్రస్థానమును, పౌరస్త్రీ దర్శనమును, బ్రహ్మాదుల వర్ణనమును, సాయంకాల వర్ణనమును తమోవిజృంభణమును, చంద్రోదయ వర్ణనంబును, విటాభిసారికా వర్ణనంబు లంజికాప్రసాధనంబును పాంచాలాంది విటవర్ణనంబును సూర్యోదయంబును వివాహయత్నంబును, నవమాశ్వాసమున, శివపార్వతీ ప్రసాధనంబును, వివాహంబును, ఉద్యానవన విహారంబును, జలక్రీడయును, కైలాస నిర్గమంబును రతిక్రీడావిహారంబును, దశమాశ్వాసమున నగ్ని దేవతలప్రేరణంబున వచ్చి శంభువీర్యతప్తుఁడగుటయు గంగ కొసంగుటయు, గంగాదేవి వల దనుటయు, శరవణసరోవరంబు దఱియుటయు, సప్తర్షి పత్నీ దర్శనంబును, నరుంధతి పతిధ్యానము ధరించుటయు, తక్కిన యాఱ్వురు నిరంబరలై యగ్నిచే నాలింగిత లగుటయు, సద్యోగర్భము దాల్చుటయు, గర్భవిచ్ఛేదము సేసి కమలపత్రంబులం దిడి గృహాభిముఖులై జని శప్తలై జ్యోతిర్లోకంబు సెందుట, కమలపత్రంబునఁ గుమారుండుదయించుటయు నారదాగమనంబును, ఇంద్రసందేశమును, ఐరావత కుమారయుద్ధంబును, ఇంద్ర ధావనంబును శివదర్శనంబును పార్వతి వాత్సల్యంబును కుమారుని సేనాపతిత్వంబును, ఏకాదశాశ్వాసమున తారకునకు దూతం బుచ్చుటయుఁ బ్రాతి మాత్యంబును, యుద్ధ సన్నాహంబును వీరపత్నీ ప్రవాస దుఃఖంబును, దివసద్వయ యుద్ధంబును ద్వాదశాశ్వాసమున తృతీయదివస యుద్ధమును తారక మరణంబును దివ్యాంగనా శేషాక్షతా వర్ణనంబును గ్రంథకర్తృ కథోద్దేశమును వర్ణింపఁ బడినవి.

దీనిలో నాశ్వాసాద్యంతపద్యములలోఁ గృతిపతియగు మల్లికార్జునకును శివునకు నభేదము సేయఁబడినది. ఈమర్యాద కర్ణాటభాషలో పంప భారతములోను గదాయుద్ధము నందును గూడఁగలదు. గ్రంథాంతమునను "సరసాహారము రాగహేతువను టజ్ఞానంబు పారావతో, త్కరముల్ చిక్కనిరాలు మ్రింగి యుసదా కామాతురులై యుండరే, సరి సాంద్రామిషభుక్తియైనను సకృత్సంభోగ మందురా మనో, హరసుజ్ఞానమ కాక రాగరసమం దాహారనిర్వృత్తియే.

సీ॥ బుద్ధీంద్రియంబుల పొలఁతుకాఁ జాలుకర్మేంద్రియంబుల గర్వమడచి । విషయాలి నడపాడువీథికలనఁ జాలు బుద్ధీంద్రియంబుల పొంకమడఁచి । యంతఃకరణతతినాట పట్టనఁ జాలు విషయసమూహంబు వీకుదఱిచి । యాజవంజవమున కనుచారియై పర్వునంతఃకరణతతి నలవుమడిచి । సురుచిరస్థూలముల్ బాహ్యకరణసమితి । సూక్ష్మమంతఃకరణతఁ జూచ్చిహూడు । నాత్మనాత్మైకదృష్టిసర్వాత్ముఁబరమ । పరునిశివుఁ గాంచుట పరమపదవిస్తుస్తు" అనిచెప్పి.

సీ॥ జ్ఞానదీపంబు హృత్సదనంబులోఁ దాన దీపియగా నెంత దివురువారు । వలచేతవసు మతీవలయంబు నవరత్నవలయంబుగా నిడవలచువారు । భారతీఁ దిమమో ముఖసీఁజి మాడుపులోన నిలువేల్పుగా నిల్పఁ దలఁచువారు । నణిమాదిగుణమణిహారమ్ము లురమున హారమ్ముగా నిడఁ గోరువారు । వెలయమత్కృతిఁ జనువుఁదువినుఁదు వ్రాయుఁ డీశ్వరాంబికాగుహులిత్తురీప్సితములు । వారినే మెయిఁ గొనియాడు వారుకోర్కు । లొనర జంగమ మల్లికార్జునుఁడునొసఁగు" అనియు వ్రాసియున్నాఁడు.

దీనికంటెను మనోహరమైనకావ్యము పెద్దనప్రద్యుమ్నచరిత్రము, చిమ్మపూడియమరేశ్వరుని విక్రమసేనము నాచనసోముని కవిత కీడురాదు. పెమ్మనయనిరుద్ధచరిత్రము భావగాంభీర్యము పదపుష్టియుఁగలదై యతిరమ్యముగానున్నది. ఈమూఁటిలో భాగములు మాత్రమే లభించినందున నాంధ్రభాషాభిమానులెవ్వరేని నాకుఁ దత్కావ్యములఁపంపిన వానినుద్ధరించి మాసిపోవుచున్న తత్కవుల కీర్తిచంద్రిక యుల్లసిల్లునట్లుచేసెదను.

ఈగ్రంథమును సంపాదించి ప్రచురించుటకై నాచేసిన దేహధనవ్యయములును మిక్కిలియయ్యె. గార్యాంతరప్రసక్తుఁడ నగు నాకు నవకాశము లేమింజేసి గ్రంథశోధనము చక్కఁగాఁ జేయక కొన్నిప్రమాదములు విడిచితిని. ప్రాచీనపదములలోఁ గూడనెక్కువ జ్ఞానములేమిచేఁ గొన్నియెడల సందిగ్ధములుగా నుంచుదును. పాండిత్యముచాలక యిట్టిపనికిఁ బూనినందునకు నన్నునిందింపక నాసదుద్దేశమును మాత్రమే గ్రహించి నాయందు మిత్రభావము ప్రకటింతురని యీకృతిఁజదువు వారనెల్లరను మిక్కిలి విధేయతతోఁ బ్రార్థించుచున్నాఁడను.

వసతి:—
సంవత్సరము ౨౦ తేది - ౧౯౦౮

మా - రామకృష్ణకవి.

శ్రీరస్తు

కుమారసంభవము.

———: (౦) :———

ప్రథమాశ్వాసము.

శ్రీవాణీంద్రామరేంద్రార్చితమకుటమణిశ్రేణిధామాంఘ్రిపద్మా
జీవోద్యత్కేసరుం డాశ్రితజనలసితాశేషవస్తుప్రభుం డా
దేవాధీశుండు నిత్యోదితుఁ డజుఁడు మహాదేవుఁ డాద్యుండు విశ్వ
కావాసుం డెప్పుడుక్ మా కభిమతములు ప్రీతాత్ముఁడై యిచ్చుఁగాతక్.

సీ॥ రమణీయశృంగారరజతపర్వతము నా శోభిల్లు సిద్ధవిస్ఫూర్తిమూర్తి
ఆపర్వతాగ్రహేమైకశృంగంబు నా నమరు జటామకుటాదిభాతి
ఆతుంగశృంగశిలాపూర్ణసరసి నాఁ బొంగారు జాహ్నవిభూరివారి
ఆనిమ్నసరసివిహారమరాళికాపఙ్క్తి నా నొప్పు కపాలలీల
యామహామరాళికాబ్జినీశాంభోజపుష్పనిభసముద్ధభోగభోగి
సమితిఁ దాల్చి పొల్చుశంకరుఁ డంబికాధవుఁడు మా కభీష్టదాతగాత. ౨

చ॥ హరివికచామలాంబుజసహస్రము పూన్చి మృగాంకుదండ వి
స్ఫురితమలాసితాబ్జ మని పుచ్చఁగఁ జాఁచినచేయి చూచి చం
దురుఁ డది రాహుసావి నెఱద్రుప్పలఁదూలఁగఁ జారుచున్న న
య్యురువురఁ జూచి నవ్వుపరమేశ్వరుఁ డీవుత మా కభీష్టముల్.

ఉ॥ వీఁగునపారసత్త్వగుణవిస్ఫురణం బరమేశ్వరోరువా
మాంగమునందు మున్నుదయమై నియమస్థితిఁ గొల్చి తద్దయుం బ్రస
న్నాంగినపేర్మితోఁ నఖిలలోకముఖుం దగఁ గాఁచు చున్న వే
దాంగు ననంతు విష్ణుఁ గమలాధిపు సంస్తుతిఁ జేల్మి సన్మతిన్.

---

3. సావి = అనెడుభ్రమతో, సావి, సవియొక్కరూపాంతరము. "కాటి కల్ సవితదావాసంబు జేర్పంగ రేవుల డిగ్గన్." ఆముక్తమాల్యద. ఆ-౧. మే మిందుఁబ్రయోగములుచూపునపుడు ముద్రితగ్రంథములనుండి పద్యభాగములను, అముద్రితగ్రంథములనుండి పూర్ణపద్యముల నుదాహరించెదము. ఆంధ్రభాషయందుముద్రితాముద్రిత ప్రబంధములలో లేనిపదములకు ద్రవిళకర్ణాట భాషాకావ్యములలో మాకులభించినంతవఱ్ఱు గూర్చెదము. విజ్ఞులుక్షమింతురుగాక.

చ॥ అమితరజోగుణస్ఫురణ నావహమై పరమేశుదక్షిణాం
గమున జనించి భక్తిఁ జిరకాలము సద్విధిఁ గొల్చి తత్ప్రసా
దమున నజాండలోకజనితత్త్వను వేదకళాగమాదివి
శ్వము సృజియించి పొల్చునజు వాగ్విభు సంస్తుతిచేసి సన్మతిన్. ౫

చ॥ అనుపమదివ్యమూర్తి యనునంతియ కాదు భవాష్టమూర్తులం
దును వరమూర్తి దాన ప్రభతోడ జగజ్జనరాజి కెల్ల నిం
దనయము దానదృష్టి యనునంతియ కాదు త్రిలోచనాదిలో
చనములుదానరైనరవి చారునిజప్రభ మాకు నీవుతన్. ౬

చ॥ తను వసితాంబుదంబు సితదంతయుగంబు బచిరాంశుమాలా త్రిగ
ర్జన మురుభర్జనంబు గరసద్రుచి శక్రశరాసనంబునై
చన మదవారివృష్టి హితసస్యసమృద్ధిగ నభ్రవేల నాఁ
జనుగణనాథుఁ గొల్తు ననిశంబు నభీష్టఫలప్రదాతగాన్. ౭

క॥ తనజనకుఁ డురుస్థాణువు। జనని యపర్ణాఖ్య దా విశాఖుం డనఁగాఁ
దనరియు నభిమతఫలముల। జనులకు దయ నొసఁగుచుండు షణ్ముఖుఁ గొలుతున్.

క॥ హరుఁ డాదిగ సకలచరా। చరమయజీవాళి నెల్ల సతతము గ్రామా
తురులుగ వలగతిఁ జేసిన। మరుఁ డీవుత మఖిలవశ్యమతి మత్కృతికిన్. ౯

చ॥ మునిమనుజాసురాహిసురముఖ్యులుమున్నుగ సర్వజీవులం
దనవశ మర్థిఁ జేసి మునుదర్పకు నోర్చినవీతరాగిఁ జి
ద్ఘనతను నీశు నాత్మకుభగస్థితి మైమెయి నర్ధనారిఁ జే
సినసగజాత మత్కృతిని జేకొని తత్సుభగత్వ మీవుతన్. ౧౦

క॥ వేదాగమరూపమున మ। హాదేవునపారగుణమహాస్తుతిసం
పాదిత యగుభారతి నేఁ। డాదిగ మత్కృతికి నెలయునది గాక దయన్. ౧౧

గీ॥ అన్యదైవతతి నర్చించుకొలుపు తా। డిడి ఫలంబుగొనుట పడయఁగ నెడి
సద్వరిష్టఫలదు జంగమమల్లికా। ర్జునుని గొలుపు మొసరుమునుఁగఁగొనుట. ౧౨

---

౯. వశ్యమతి = అనురాగపూరితతో

౧౨. మొసరుమునుఁగఁగొనుట = మకరందములోడ సంపూర్ణముగా నందు
కొనుటయనితోఁచుచున్నది.

వ॥ అని సద్భక్తియుక్తి నిశ్చయించి. ౧౩

క॥ శ్రీపీఠంబున నిడుత్తన । శ్రీపాదుకలందు వ్రాలి సేవించెద నేఁ
బాపహతిఁ జెప్పఁ బుణ్యం । బ్రాపాదింపంగ మల్లికార్జునదేవున్ ౧౪

మ॥ అమలజ్ఞానసుదీపవర్తి గొని వృద్ధాచార్యుఁడై వేదశా
స్త్రములం దున్న సదర్థ మెల్లఁగొని విద్వత్ప్రీతి గావించువా
ని మహాత్ముం డనఁ బొల్చుపుణ్యనిధి వాణీముఖ్యు సర్వజ్ఞు జం
గమలింగం బగుమల్లికార్జున సదాకల్యాణుఁ గీర్తించెదన్. ౧౫

వ॥ అని యిష్టదేవతానమస్కారమ్ముచేసి సమస్తదేవతాస్వరూపం బైనమదీయగురు
చరణారవిందంబు లభినందించి. ౧౬

క॥ కవితామృతోదయాంబుధి । కవిసజ్జనకునకు వస్తుకావ్యాబ్జరవిన్
గవితారంభంబుల స । త్కవు లభినందింతు రాదికవి వాల్మీకున్. ౧౭

క॥ వేదాంతభారతపురా । ణాదులు సేయుఁ డొకపేర్మి యనుచుం బొగడఁగఁ
గా దగ్గనజుఁడు నోపని । వేదము లేర్పఱిచె నంద్రు వేదవ్యాసున్. ౧౮

క॥ భాసురమతి వాల్మీకి । వ్యాసాదులు చనిన జగతి వరకవితాసిం
హాసన మెక్కి కవీంద్రుల । దాసులఁగా నేలెఁ గాళిదాసుఁడు పేర్మిన్. ౧౯

క॥ భారవియు వస్తుకవితను । భారవియును బరఁగి రుదయపర్వతశిఖరా
గ్రారోహణేంద్రకీలన । గారోహణవర్ణనల జనారాధితులై. ౨౦

క॥ క్రమమున నుద్భటుఁడు గవి । త్వము మెఱయఁ గుమారసంభవము సాలంకా
రము గూఢవస్తుమయకా । వ్యముగా హరులీల చెప్పి హరు మెచ్చించెన్. ౨౧

క॥ కరములు దునుమం బరముని । వరదునిగాఁ గొలిచి కవితవలననె మగుడం
గరములు వడసి జగంబునఁ । బరఁగె మహాకవియనంగ బాణుఁడు పేర్మిన్. ౨౨

---

౨౨. పరముని = శివుని. కరములు = చేతులు, కానుకలు. పరమశబ్దము నకు:— "పరముఁడు కంధరస్థలము పైనిడి వేడుక ముద్దులాడఁగాఁ । గరమున మాళిగంగ యుదకంబులు మెల్పునబిల్చియావిశ । కరములుభూషణేందునకుగౌరవతారకలీలఁజేయుత । త్కరివదనుండుమత్కృతికిఁదానుముఖస్థితితోడఁదోడగున్." అని యమరేశ్వరుని విక్రమసేనము.

క॥ మును మార్గకవిత లోకం। బున వెలయఁగ దేశికవితఁ బుట్టించి తెనుం
గు నిలిపి రంధ్రవిషయమున। జన సత్యాశ్రయునితోఁ జాళుక్యనృపుల్. ౨౩

చ॥ సురవరులం గ్రమంబున వచోమణిసంహతిఁ బూజచేసి మ
ద్గురుచరణారవిందములకుం దగ సమ్మతిఁ జేసి కొల్చి వి
స్తరమతులం బురాణకవిసంఘము నుత్తమమార్గసత్కవీ
శ్వరులను దేశిసత్కవుల సంస్తుతిఁ జేసి మనోముదంబునన్. ౨౪

వ॥ మఱియును. ౨౫

క॥ గుఱు తెఱిఁగి వస్తుచయమున। కొఱఁగెడునాదెసకు వర్తియనుబోలె నిజ
మ్మెఱిఁగి కృతవస్తుసమితికి। వఱలఁగ మది నెఱుఁగువిబుధవర్గము దలఁతుర్. ౨౬

వ॥ మఱియు దోషగ్రాహు లగుకుకవివరాకులం బరిహరించితి నెట్లనిన. ౨౭

క॥ మార్గకు మార్గము దేశియు। మార్గము వదలంగ దమకు మదివదలక దు
ర్గార్గపదవర్తు లనం దగు। మార్గవులం దలచ నలఁతి మహి సుకవులకున్. [సేయు

గీ॥ ఘనసి గుణమైన దోషంబు సేయనేర్చు। గు కవి కృతులందు దోసంబు గుణము
నేరఁ డదియెట్లు దొంతులు సేసి నాయి। దోర్ప నేర్చుగా కదియేమి సేర్ప నేర్చు. ()

గీ॥ నెఱయ రసవంత మగుకతి కెఱఁగ నేర। రల్పరసకృతి కెఱఁగుదు రలుల కెల్లఁ
జెఱకువిడిచిన రసమున కెఱఁగిరాక। పిప్పి కరిగెడునీఁగలపెల్లు వోలె. ౩౦

వ॥ కావున, ౩౧

గీ॥ తజ్జ్ఞునం దేరనగుఁగవితావిశేష। మజ్ఞునం దేమి యెఱుఁగంగ నగు సమస్త
కనకవర్ణోత్కరమ్మును గానవచ్చు। వన్నె లెఱుఁగంగఁ బోలునే వట్టిరాత. ౩౨

వ॥ అది యెట్లనిన. ౩౩

గీ॥ అన్యతారకవితతుల నాదరించి। వెలయ సత్కవిబుధగురుబలము వడసి
యొనర దైవజ్ఞునట్ల శుభోదయమున। దివ్యసుకృతి ప్రతిష్ఠించుఁ దిరముగాఁగ.

---

౨౩. మార్గకవిత =
డాంధ్రకర్ణాటాదికవిత.

౨౯. నాయి = కుక

చ॥ సరళముగాఁగ భావములు జానుఁదెనుంగున నింపుసొంపుతోఁ
బిరిగొన వర్ణనల్ ఫణితి పేర్కొన నర్థము లొత్తగిల్ల బం
ధురముగఁ బ్రాణముల్ మధుమృదుత్వరసంబునఁ గందళింప న
క్షరములు సూక్తు లార్యులకుఁ గర్ణరసాయనలీలఁ గ్రాలఁగాన్. ౩౫

సీ॥ మృదురీతి సూక్తు లింపొదవింప మేల్మిని భావమ్ము నెలమి క్రీడావహముగ
మెఱుఁగుల గన్నులు మిఱుమిట్లువోవంగఁ గాంతి సుధాసూతికాంతిఁ జెనయ
వర్ణన లెల్లచో వర్ణన కెక్కంగ రసములు దలుకొత్తి రాలువాఱ
దేశిమార్గంబుల దేశీయములుగా నలంకారములఁ దా నలంకరింప
నాదరించి విని సదర్థాతిశయముల। బుధులు నెమ్మనమున నిధులు నిలుప
వలవదే (రచింప) వరకవీశ్వరునకు। నూత్నరుచిరకావ్యరత్నవీథి. ౩౬

చ॥ పరఁగ సువర్ణబంధమృదుభావముగ్గియు లోను చూడఁగాఁ
బొర పగుచిత్రరూపమునుబోరె నసత్కవికావ్య మిమ్మహిన్
బరఁగు సువర్ణబంధమృదుభావవిశేషము లొప్పదెల్వులన్.
సరియగు రత్నపుత్రికయు సత్కవికావ్యము నొక్కరూపమై. ౩౭

అక్కజమై మహార్థనివహంబు సదుక్తులు మెచ్చఁ జూచినం
గ్రుక్కిద మైనసత్కృతి యుగుర్వగుఁగా కిలఁ జీకు లావుకం
ద్రొక్కినయట్లు నోర్దగాలఁదుల్ పురికొల్పఁగ నందులోన నొ
క్కొక్కఁడు సక్కనైనఁ గృతియుం గృతి యందురె నాని మెత్తురే. ౩౮

---

౩౫. ఒత్తగిల్ల = ఊఁదియుండఁగా.

౩౬. కృతులకునురత్నములకునుశ్లేష.

౩౭. పొరపు = బోలైన. తెల్వులన్ = నీరులచే, చవులచే.

౩౮. అగుర్వు=పరులకుభయముకలిగించుపెంపు. ఈపదము ద్రవిడభాషలో "అగుర్వు" అనియు, కన్నడమున 'అగుర్వు' అనియువాడఁబడును;

"ముగిలం ముట్టిదపెంపు పెంపనొళకొం డుద్యోగ ముద్యోగదొళ్
నెగ ళ్దాజ్ఞాబల మాజ్ఞెయొ ళ్తొడర్దగు ర్వాందొం దగుర్విం దగు
ర్వాగొ ళ్తుత్తి ర్పరిమండలం." విక్రమార్జునవిజయము. ఆ ౧

క॥ చతురోక్తుల నుతపదములు । గతుల నలంకారభావకాంతిరసార్ద్రో
న్నతిఁ గృతి నతిరసికులు వర । సతిగతి లాలింపవలదె సౌభాగ్యమునన్. ౩౯

మ॥ పదబంధంబుల నగ్గలించి బుధశబ్దభ్రాజితై సద్గుణా
స్పదమై [దుష్కవి]హృత్సరోజవనముల్ భంజింపుచున్ భూరిస
మ్మదలీలన్ విలసిల్లి సత్కృతి జగన్మాన్యప్రభావంబునన్
మదనాగంబునుఁబోలె గ్రాలవలదా మా యెందు లేకున్నతిన్. ౪౦

క॥ మదమున సత్కవికావ్యము । నదరఁగ విలుకానిపట్టి నమ్మును బరహృ
ద్భిదమై తలయూఁపింపని । యది కావ్యమె మలరిపట్టి నదియుం గరమే. ౪౧

క॥ ఓలిన కడచన నరువది । నాలుగువిద్యలను నేర్పునై సద్గికమై
వాలిన నెమ్మికకృతులకుం గా । కేలతరమె కృతులు చెప్ప నెవ్వరికైనన్. ౪౨

వ॥ అది యెట్లనిన. ౪౩

క॥ వనజలకేళిరవిశశి । తనయోదయమంత్రికరిరతక్షితిపోరణాం
బునిధిమధురతుపురోద్వా । హానగవిరహాదూత్యవర్ణనాష్టాదశముల్. ౪౪

వ॥ పరిపూర్ణంబై దశప్రాణంబుల సప్రాణంబై నవరసభావభరితంబై షట్త్రింశదలం
కారాలంకృతంబై రమణీయంబైనదివ్యకథారంభంబున కభిముఖుండనై. ౪౫

ఉ॥ పూని మహాగ్రహారపురపుత్రసమున్నతిదేవతాలయో
ద్యానతటాకసత్కృతినిధానము లాశశితారకంబు ను
స్థానములై మహిం బరఁగు జంగమమల్లయపేర సత్ప్రసం
తానము లొప్ప నల్పురు ముదంబునఁ దత్ప్రభునాజ్ఞ పెంపునన్. ౪౬

వ॥ అందు నుత్కృష్టసంతానంబు కృతియకా నిశ్చయించి. ౪౭

ఉ॥ జంగమమల్లికార్జునునిసర్గకవిస్తవనీయసూక్తియు
క్తిం గొనియాడి సత్కవితఁ గేనములే కనురక్తనైనభా
షాంగనదక్కఁ జేలినమహత్త్వము లోకమునం బ్రసిద్ధిగా
భంగిగ విస్తరించెదఁ బ్రబంధము సద్రసబంధురంబుగాన్. ౪౮

---

౩౯. కృతికినిసతికినిశ్లేష.

౪౦. కృతికినిమత్తగజమునకునుశ్లేష.

౪౮. కేనము = వట్టిపెగాంభీర్యము. Cf 415

ప్రథమాశ్వాసము.

సీ॥ శరధినీరము పఠాన్ద్రచ్చియుఁ గొనివచ్చి ధరణి నాదిధియందు దగ్గఱ్ఱ నెట్లు
చేనఁ ఖండినవిత్తు చేసిన కళకాంతుఁ గీర్తి యగ్రమ్మున నెదవెట్టునట్లు
రోహిణాచలమును హూహించి వరరత్న సంచయంబున విభూషించునట్లు
శ్రీరాళికర్ధిఁ దత్తీర్థోదకంబుల నెసకంబుగాన ర్ఘ్య మిచ్చినట్లు
నింగి ముట్టి యున్న జంగమమల్లయ। వరమునందు గనినవస్త్ర కవిత
దగిలి వారియంద నెగడింతు కవికి దీ। పవనన నర్ప లిచ్చుపగిదినో లె. ౪౯

చ॥ గురువున కిష్టదైవమునకుం బతికిం గృతిచెప్పి పుణ్యముల్
వరమును దేజముం బడయవచ్చు జగంబుల నిశ్చయంబు మ
గ్గురువును నిష్టదైవమును గూర్చని జేశుఁడు దాన నాకుఁగా
కొరునకు నిట్లు నేకుజునె యొక్కట లాభము లెన్నియున్నియుల్. ౫౦

వ॥ అని యిట్లు మహోత్సాహంబున దివ్యకల్పంబు కల్పించు మహాకవి ముఖ్యుండు. ౫౧

సీ॥ కుతలంబు నడుకొనఁ గొలకొండగా నిల్పి శరనిధి గ్రొచ్చిరి సగరసుతులు
మిన్నులపైఁ బాఱు చున్నయే ఱ్ఱిలఁ దెచ్చి వారాశి నించె భగీరథుండు
గోత్రాచలము లెత్తికొనివచ్చి కడచన్నరత్నాకరము గట్టె రాఘవుండు
జలధిమహీసతి మొలనూలుగాఁ జుట్టి పాలించెఁ గరిగరికాలచోడు
వరుస నిట్లు సూర్యవంశాధిపతు లంబు। నిధియ పేరగాఁగ నిఖిలజగము
నేలి చనినవారి కెనవచ్చుసుశ్లాఘు। ధన్యుఁడ నన్నెచోడజనవిభుండ. ౫౨

ఉ॥ అరినరపాలమౌళిదళితాంఘ్రియుగుం డుర్వీపాకనాటికిం
దిరువదియొక్కవేయిటి కధీశుఁడు నాఁ జనుచోడబల్లికిం
జిరతరకీర్తి కగ్రమహిషీతిలకం బనహైహయాన్వయాం
బరశశిరేఖ యైనగుణభాసిని శ్రీసతికిం దనూజుఁడన్. ౫౩

క॥ కలుపొన్న విరులఁ బెరుగం। గలుకోడిరవంబు దిశలఁ గలయఁగఁ జెలఁగన్
బొలుచునురయూరి కధిపతి। నలఘువరాక్రముడఁ దెంకణాదిత్యుండన్. ౫౪

క॥ పాత్రుఁడ ననదృశకాశ్యప। గోత్రుఁడ సచ్చరిత నుభయకులశుద్ధుండన్
మిత్రాన్వయశేఖరుఁడఁ బ। విత్రీకృతదేహుఁడను వివిధయజ్ఞములన్. ౫౫

---

౫౨. కొలకొండ = మానపర్వతము.

వ॥ ఇట్లు విశిష్టగుణగణాలంకృతుండనై. నెగడునట్టి [illegible] దీర్ఘ
చిరవస్తువిస్తారితకీర్తిను కావ్యరత్నవిభూషణుం [illegible] భూషణావతారం
బై విలసిల్లు జంగమమల్లికార్జునదేవు నిఖిలజనశిరోవిభూషణామలదివ్యశ్రీపా
దంబు లాకల్పాంతస్థాయిగా విభూషించుచు నశేషజగజ్జనజేగీయమానంబు.

చ॥ రవికులశేఖరుండు కవిరాజశిఖామణి గావ్యకర్త స
త్కవి భువి నన్నిచోడుఁ డట కావ్యము దివ్యకథం గుమారసం
భవ మట సత్కథాధిపతి భవ్యుఁడు జంగమమల్లికార్జును
డవిచలితార్థయోగధరుఁ డట్టె వినం గొనియాడఁజాలదే.

వ॥ కావునం బరమశ్రీనగోత్తుంగశిఖరశ్రీసంగతమల్లికార్జునదేవతాకంబై జగంబులం
బ్రత్యక్షంబై ప్రవర్తిల్లుట జంగమమల్లికార్జునదేవుండై ప్రాణాయామాదిషడం
గోపాంగసకలయోగిజనారాధితుం డగుటం బరమయోగీంద్రుండై న్యాయవై
శేషికాదిషట్తర్కకర్కశుం డగుటం బరవాదిభయంకరుండై జన్మమరణా
దిదుఃఖార్ణవోత్తీర్ణస్వాయమానమానసుం డగుటను బరమానందహృద
యుండై ఘోరసంసారపారావారోత్తరణకారణానూనవైరాగ్యనిరతుం
డగుట సమ్యగ్జ్ఞానస్వరూపుండై వేదషడంగశాస్త్రపురాణేతిహాసాగమాదిసకల
కళాస్వరూపాపారవాణీధరుం డగుట నిఖిలవిద్యాగురుండై సకలజనాభీష్టవిమల
జ్ఞానానూనఫలప్రదాయకుం డగుటం బరమస్వరూపుండై సమస్తవిద్వజ్జనమనో
మానసకేళీలోలుం డగుటం బరమహంసస్వరూపుండై యత్యుత్తమపురుషార్థ
ప్రవర్తితుం డగుటం బురుషోత్తముండై నిఖిలముముక్షుజనైకధ్యేయాత్మకుం
డగుటం బరబ్రహ్మస్వరూపుండై నిస్త్రైగుణ్యపదార్థప్రవర్తితుం డగుట
గుణగణాతీతుండై సద్భక్తజనాత్మాలోకనైకహేతుభూతుం డగుట మునిజన
ముఖమణిముకురుండై నెగడు సద్గురుం డైన జంగమమల్లికార్జునదేవునకు ౫౮

క॥ శ్రీకంఠమూర్తికి కమల। శ్లోకున కనఘునకు మితవచోనిధికి సుధీ
లోకస్తుతునకు విజ్ఞా। నాకారున కమితమతికి నచలాత్మునకున్. ౫౯

క॥ సద్గురుఁ డన జనునఖిలజ। గద్గురునకు సంతతోపకారికి మునివి
ద్వద్గురునకుఁ గవిబుధహిత। మద్గురున కపారధర్మమతికిన్ రతికిన్. ౬౦

క॥ సంగాసంగవిదూరున। కంగజహరమూర్తి కఖిజనాభరణునకున్
గంగాజలనిభకీర్తికి। జంగమమల్లయకు విబుధసంస్తుత్యునకున్. ౬౧

క॥ అత్యయమూర్తికి సాశ్రిత। రక్షణదక్షునకు ధర్మరతిమతికిఁ గౌ
దక్షునకు నమితునకు శుభ। లక్షణలక్షితున కిహాలహాశ్రేష్ఠునకున్. ౬౨

క॥ కుందదరహాసస్ఫురకరి। చందనసీహారహారశరదంబుదశ్రీ
కందునిభకీర్తిపరున క। నిందితగుణనిధికి నధికనిర్మలమతికిన్. ౬౩

క॥ సత్త్వాదిగుణవిభూతికి। సత్త్వదయాళునకు నధికసంతుష్టునకున్
దత్త్వప్రకాశమతికి జి। తత్త్వఫలప్రదున కాత్మతత్త్వజ్ఞునకున్. ౬౪

క॥ శుంభద్గుణనిలయున। కంభోధిగభీరునకు మితాలాపునకున్
జంభారిభోగభాగికి। నంభోజాక్షునకు సజ్జనాభరణునకున్. ౬౫

క॥ వినతబ్రహ్మర్షికి న। త్యనుపమసంయమికి సజ్జనాభరణునకున్
మనుజాకారమహేశున। కనుపమచరితునకు మల్లికార్జునమునికిన్. ౬౬

వ॥ పరమభక్తియుక్తి నావర్జితహృదయుండనై సకలభువనభవనావతారకారణుం
డైన పరమేశ్వరునవతారం బగుటయుం దదంశావతారంబుగా వ్యావర్ణించి
నాచెప్పంబూనిన దివ్యకథాసూత్రం బెట్టిదనిన. ౬౭

స్ర॥ సతిజన్మంబున్ గణాధీశ్వరుజననము దక్షక్రతుధ్వంసముం బా
ర్వతిజన్మంబున్ భవోగ్రవ్రతచరితయు దేవద్విషత్క్షోభముం శ్రీ
సుతసంహారమ్ము భూభృత్సుతతపము సుమాసుందరోద్వాహముల్ ద
ద్రతిభోగంబుం గుమారోదయము నతఁడనిం దారకుం బోరఁ గెల్వన్. ()

వ॥ అనం బరఁగుసకలావయవంబులం బరిపూర్ణం బైనదివ్యకావ్యాంగనాసృష్టికర్త
యైన. ౬౯

సీ॥ విధి నియమంబున విశ్వంబు సృజియింప దక్షప్రజాపతిఁ దలఁచి మఱియుఁ
బ్రకృతిస్వరూపమై శర్వగుమహామాయఁ దై లోక్యమాత నాధారశక్తి
భావించి సద్విధి నావహించుఁడు రూపలావణ్యగుణహావభావకాంతి
సుందరాకారవిస్ఫురణతోఁ బ్రత్యక్షమై యేమి వలతు నీ వడుగుమనిన
నాకుఁ బుత్రివై పినాకికిఁ బత్నివై। మిథునచరితఁ దగిలి మీరు లోక
జననములకు బీజశక్తులై యుండంగ। వరము గరుణ నొసఁగవలయు దేవి. ౭౦

---

౬౮. గెల్వన్ = జయము, గెలుపు.

వ ॥ అని యమ్మహాదేవివలన నభీష్టవరప్రసాదంబు వడసి యనేకవిధజపధ్యానసంస్తోత్రాదులం బరమేశ్వరుఁ బ్రత్యక్షుం బొనర్చెను. ౨౧

శా ॥ దేవాధీశ సమస్తముం బడయు మన్నించి ముక్తా భక్తి నీ
దేవిన్ సర్వపదార్థమూర్తి నిఖిలస్త్రీరత్నమున్ నీకు నే
నావాహించితి మీరు సన్నిధునచర్యాసక్తి మైకొన్న నా
కీవిశ్వోదయకార్యసిద్ధి యగు వాణీంద్రామరేంద్రార్చితా. ౨౨

వ ॥ అనినం బరమేశ్వరుండు సద్భక్తియుక్తి కనురక్తుండై సతీరత్నంబగు సతిం బరిగ్రహించి తనకుం జతుర్విధభూతగ్రామసృష్టికర్తగా వరం బిచ్చిన మహాప్రసాదం బని. ౨౩

సీ ॥ దక్షుండు దత్క్రియాదత్త జగములఁ బ్రకటింపఁ దలఁచి యేఁబండ్రసుతలఁ
బడసి వారలలోనఁ బదుమువ్వు రువిదల గారవంబున నిచ్చెఁ గశ్యపునకు
జీవితేశ్వరునకు జీవితైశ్వర్యుల నాఁ బదుండ్రఁ బరిణయము నేసె
వెలమితో మఱి యిర్వదేడ్వురఁ సుదతుల సురుచిరంబుగ సుధాసూతి కిచ్చె
వరుస నిల్లు దగినవరులకుఁ గూఁతుల । నిచ్చి సతియుఁ దాను నిచ్చ మెచ్చి
తన్నుఁ గన్నయావిధాతకంటెను దాన । విశేషగాంచె నఖిలసృష్టిలోన. ౨౪

వ ॥ అంతట నప్పరమేశ్వరుండు దాక్షాయణిమనోహరాకారనవయౌవనభావహావవిలాసవిభ్రమసౌందర్యగుణంబుల కంతకంత కనురక్తుండై. ౨౫

క ॥ మాటలఁ జెయ్వుల బేటం । బేటముగా నలవరించె నెసఁగఁగ సతిలా
లాటతటనయనుఁ డింపుగ । కూటముల కపూర్వసురతగుణకోవిదుఁడై. ౨౬

వ ॥ ఇట్లయ్యిరువురు నన్యోన్యరాగాతిరేకంబునం గ్రామకేళీలాలసు లగుచు. ( )

---

౨౬. బేటంబేటముగా = అనురాగప్రత్యనురాగములలో, "కనుబేటంబున నేటమైనహృదయగ్లావింబయోజాస్యరున్" దశకుమారచరిత్ర-ఆ-౪, మేము తాళపత్రగ్రంథములనుండియే యుదాహరించుచున్నందున ముద్రితగ్రంథములలోని వానికిఁ బాఠభేదములగపడును. పండితకవులు మేలేర్చికొందురుగాక.

సీ॥ కలహంసకలరవాకలితనిర్ఝరముల సారసనరసాబ్జషండములను
రోలంబరుతిలతాందోలంబులను శుకమంజులస్వనప్రవ్యక్తపములఁ
గలకంఠరణితమాకందవనములఁ బారావతధ్వనిమందిరస్థలములఁ
గేకికలధ్వానగిరికందరంబుల లావుకనినదలీలాతలముల
నప్పటప్పటి కనురాగ మగ్గలింపఁ। గామరస మంతకంతకుఁ గడలుకొనఁగ
నలి రమించిరి కైలాసనగముమీఁదఁ। బరమసుఖలీల నాజగత్పతియు సతియు.

క॥ ఈవిధమున శివశక్తులు। భావజకేళీవిలోలభావంబుల నా
పోవక విహరించిరి నా। నావిధములఁ దగిలి రజతనగపార్శ్వములన్. ౭౯

వ॥ తదనంతరంబ. ౮౦

సీ॥ అనుర క్తిఁ గడిగొమ్ము గొన మేయుసల్లకీకబళనకాషాయగండములను
సల్లకీపల్లవసౌరభ్యమున కనుబల మైనమదగంధపరిమళంబు
మదగంధమునకుఁ దుమ్మెదపిండు స్వాళిలీ బలసి ఘూర్ణిల్లు పేరుళివిపిల్లు
నలిగీతి నెఱపట్టి యాలించి విని సోలి పరవశు లైయుండుభద్రకరులు
భద్రకరు లైనయూథాధిపతులుగాఁగఁ। గలసినసుఖలీల విహరించుకలభకరిణి
గజగణంబులఁ బొలుపొందుగజవనప్ర। భాతి గనిమెచ్చుతో జగత్పతియుసతియు.

వ॥ తద్విశేషంబు లాలోకించుచున్నంత.

క॥ జంగమకుత్కీలంబుల। నంగ మహీతలఘనాఘనంబుల్ నా న
త్తుంగతరనీలరుచి మా। తంగము లభిరామ మయ్యెఁ దద్వనభూమిన్.

గీ॥ ఉగ్రభానుకరాహతి కోర్వఁగిపాఱి। వచ్చి తరువనదుర్గంబు సొచ్చియున్న
తిమిరపటలంబు నాఁ గాననమునఁ గలయ। నిండి ఘూర్ణిల్లుచుండె వేదండఘటలు.

వ॥ అం దమందమృగభద్రజాతిగిరిచరనదీచరోభయచరదేవాసురాంశకలభకరేణు
ధేనుకమనభిక్షుపోతికాదివన్యగజయూథంబులందు.

శా॥ గండారన్ మదసారభంబునకు బింకం బెక్కఁ గ్రోధాగ్నికిం
గొండాటంబుగ దానసంపదకు నాఘోషంబుగాఁ దీయ మా
చండాలివ్రజగీతరావముల కుత్సాహంబుతో నెక్కవే
దండస్వామి మదంబు సేసెఁ గరిణీధామంబు లత్రాడఁగాన్.

వ ॥ మఱియు నొక్కెడ. ౮౭

క ॥ కరిమదగంధము లెఱుకు దెధు। కరములు పెంచుకొని మున్సరి కటితటముల భా
సుర మయ్యె నగతటంబులఁ। బరువడి మెఱుగు లెత్తెగి పేరఁబడినట్టి ధమునన్.

మ ॥ కరిణీబృందముఁ బాసి యొక్కమదనాగం బద్రిరత్నోత్కటకం
దరసంక్రాంతనిజప్రభాకృతిఁ బ్రతివేదండంబుగాఁ జూచి దు
ర్ధరరోషంబునఁ బోరుచుండె నతిమాత్సర్యంబునం దా మహే
శ్వరుకైలేంద్రముతోడ నీలగిరి వెల్చం బోరునట్లున్నతిన్. ౮౯

మ ॥ కటితాలు స్తవరోమహూపకటిసత్కర్ణోష్ఠకోశాలిశీ
కరమేఘాపతచిక్కఘర్మజలరంగద్దానసంపూర్ణసా
గరనీదోన్మదసన్నుతాష్టమదముల్ గ్రమ్మం దదష్టాంగబం
ధురమై నింధుర మొప్పుచుండె నలిగీతుల్ వించు సోలంబునన్. ౯౦

వ ॥ తదవసరంబున ఘర్మాంశుకరాహతి కులికి తదీయాప్తబంధు వైనయరవిందంబుల
కలిగి దడింపం జూచ్చునట్లు వేదండంబులు కమలపండంబుల కరుగుదెంచె
మహాత్సాహంబున. ౯౧

గీ ॥ కొలను వన్యేభములు చొచ్చి కలయఁ గలఁపఁ। బులుపు లుండక వెలువడిపోయెఁ
దగదె మాతంగదూషితం బగుసరోవ। రంబు సద్విజవర్జనీయంబు గాదె. [షోక

వ ॥ తదవసరంబున.

క ॥ పుష్కరషండములోఁ గల। పుష్కరమూలములు గబళములఁ గొనుచుం స
త్పుష్కరతలముల మునిమిడి। పుష్కరములఁ బెఱికివైచుఁ బుష్కరమునకున్.

క ॥ తననీడ నీరిలోపలఁ। గని యది ప్రతిగజమ్మసావి కడుకొని కోపం
బునఁ దాఁకి పోరఁ జూచ్చెనో। యన నొకకరి నీరిలో రయంబునఁ గ్రుంకెన్.

గీ ॥ కరులదానంబులకు మధుకరము లెఱఁగి। కుంజరమ్ములు నీరిలోఁ గ్రుంకియున్న
మీఁద సుడియుచు నుండెఁ దుమ్మెదలు వాయ। కుదధి కెలఁగిననీలనీరదము
[లనఁగ. ౯౬

వ ॥ తత్ప్రస్తవంబున. ౯౭

సీ ॥ కటిదోవ సుదతులు గతిని నవాశ్వత్థపల్లవరసములు పఱలఁ బూని
భాతితో నలిమృదుధాతురాగంబులు గోమరార గుంభస్థలములఁ బూని
సల్లలితాశోకపల్లవనివహంబు కర్ణావతంసంబుగా రచించి
మానితం బగునవమాలికా స్తబకముల్ మురజలుగాఁ గంఠముల నమర్చి
కరము వెరవు మెఱసి కరిణులఁ దారును । నభినవంబుగా మదాంధగంధ
సింధురములు మెఱయ శృంగారములు చేసి । కామకేళి సలుప గాఁ దరిల్లి. ౯౭

వ ॥ ఇట్లనేకప్రకారంబుల శృంగారంబు సేసి కామకేళీలాలసులై కరికరేణువు లత్యంతానురక్తి నొండొండ నడరం దొడంగె నంత నందు. ౯౮

శా ॥ చేట్టం బేటముగా నిభంబు కరిణిం బ్రేమంబుతోఁ జేరి లా
లాటం బొత్తు లలాటపట్టమునఁ గేలం గేలు వేష్టించుఁ గ్రీ
గోటన్ మేయొరయున్ వరాంగములు పోఁకుం బుష్కరాగ్రంబునన్
దాటోపం బొనరించుఁ గూడఁ బ్రియఁ గామాసక్తి నాసక్తమై. ౧౦౦

మ ॥ హృదయాహ్లాదముతోడఁ బాయక సదానేకప్రకారంబులన్
మదనాసక్తిఁ బెనంగు చున్నవిలసన్మత్తేభవిక్రీడితం
బది దాక్షాయణి సూచి కౌతుకరతైకాలీనభావాభిలా
షదృగత్యుజ్జ్వలదీధితుల్ పఱపె నీశానాననాబ్జంబుపైన్. ౧౦౧

వ ॥ తదవసరంబునం బరమేశ్వరుండు నిజజీవితేశ్వరికన్నెఱింగి దానికి సమ్మతించినం గని సంతోషించి. ౧౦౨

క ॥ సతి గరిణి యగుటఁ బ్రిజగ । త్పతి గరియై కూడె సతులు భావించినయా
కృతిఁ గూడ నేర్పగాదే । యతిశయముగ నింగితజ్ఞు లగుఫల మొందన్. ౧౦౩

గీ ॥ ఆదిమూర్తులు శివశక్తు లచలమతులు । హరుఁడు సతియును సురతార్థు లై విహీన
తరము లగుమృగరూపముల్ దాల్చి రనినఁ గామమాయల నెవ్వారు నేమిగారు.

క ॥ హరుఁడును సతి రతిఁ దనుపఁగ । భరమై గజకేళిఁ గూడి పడసెను సుఖ మిం
కొరు లెట్లు నేర్తు రోకమెయిఁ । గరణంబులు పెక్కులేక కాంతలఁ దనుపన్.

వ ॥ ఇట్లు పరమేశ్వరుండును సతీదేవియు సామజకేళీలాలసులై విహరించి రంత సద్యోగర్భంబున. ౧౦౬

క ॥ పురుషాకారముఁ బట్టుచు । కరివదనుఁడు పుట్టె నాదికరమున నంత్యా
దరము హరినీలవర్ణముఁ । గర మొప్పఁగఁ జూచి విఘ్నకరుఁ డుదయించెన్. ౧౦౭

వ ॥ ఇట్లు దాక్షాయణికిని సకలభువనభక్షనాధీశ్వరుం డైనపరమేశ్వరునకును గణా
ధీశ్వరుం డుదయించిన మహోత్సాహంబున. ౧౦౮

మ ॥ సురవాద్యంబులు మ్రోసె దిగ్వదనముల్ శోభిల్లె గంధర్వకి
న్నరగేయంబులు మించె దేవగణికల్ నర్తించి రింపారఁగాఁ
గురిసెం బువ్వులవాన దేవరవముల్ ఘూర్ణిల్లె నాదివ్యసిం
ధురయూథంబు మదంబు సేసె గణనాథుం డుర్విఁ జన్మించినన్. ౧౦౯

వ ॥ తదవసరంబున హరిపరమేష్ఠిపురందరాద్యఖిలదేవర్షి రాజర్షి ప్రముఖాఖిలజగజ్జనం
బులు రజతాచలంబున కరుగుదెంచి మహోత్సవము సేయుచుండి రంతఁ దదీయ
ప్రార్థితుండై పరమేశ్వరుండు శివగణసురగణాదిసమస్తగణాధిపత్యాఖిలక్రియారం
భాధిపత్యంబులతో యువరాజపట్టంబు గట్టి పరమానందరససాంద్రి నోలలాడు
చుండి రంత నక్కడ దక్షప్రజాపతి సకలజగజ్జనంబుల నిర్మించి సంతోషితహృద
యుండై యొక్కనాఁడు. ౧౧౦

క ॥ జలజాత్యంతకకశ్యప । కులభామిను లై నెగడ్తకుం జని బహుపు
త్రులఁ బడసి పేరుకొనుచుఁ । దులఁ జూడఁగ నరిగె నతికుతూహలబుద్ధిన్.

వ ॥ చని నిజాగమనప్రయోజనంబు కశ్యపున కెఱింగించి పుచ్చిన. ౧౧౨

మ ॥ విని సంతోషముతోడ సంభ్రమముతో వేగంబునం బ్రీతితో
మునిసందోహముతోడ శిష్యతతితో మూర్తంబు లై కొల్చు వే
దనినాదంబులతోడ సంతతమహోత్సాహంబుతో వచ్చె ము
న్నొకని తాత్పర్యముతోడ గశ్యపుఁడు దక్షుం గాన సద్భక్తితోన్. ౧౧౩

వ ॥ ఇట్లు సకళత్రంబుగాఁ జనుదెంచి సర్వాంగీణప్రణాముండై నిజమందిరంబునకుం
దోడ్కొని చని యర్ఘ్యపాద్యాదివిశేషార్చన లర్చించి మణికనకాదివస్తుని
చయంబునం బూజించినకశ్యప్రజాపతిభక్తియుక్తి కావర్జితహృదయుండై దక్షుం
డాతని వీడ్కొని ధర్మరాజావలోకనకుతూహలపరుం డై చని ముందట.

స్ర॥ ఘనబృందానేకదేశాగతఘనతరజనావ్రాతప్రవాహంబు లుగ్రా
శనిభీతార్తోరుశైలాశ్రయము నిఖిలనదీస్వామి చంద్రామృతశ్రీ
జనకుం గల్లోలమాలాచలితనిజతటక్ష్మాజరాజీవిలాసుం
గనియెం దక్షుండు రత్నాకరు నిఖిలమహీకామినీమేఖలాభున్. ౧౧౫

వ॥ కని యమ్మహాంబుధి మహాపరుషవజ్రివజ్రపాతభీతాయాతక్షోణిధరపక్షవిక్షేపక్షుభితానేకనక్రచక్రతిమితిమింగిలతద్గిలకుంభీరకుంభీనసాద్యనేకజలచరకులాకులితలులితాలోలకల్లోలానూనఫేనాయమానశుక్తిముక్తాఫలాభిరామంబై నయుదధియని మెచ్చి మఱియును విశేషించుచు. ౧౧౬

క॥ శరనిధిరత్నంబులు దివి। కరగను యని తారకముల నతులోగ్రకరో
త్కరములు దెమల్చి తెల్చిన। పరుసున నవవిపులఫేనపంక్తులు వెలుఁగన్

క॥ వనధిఁ గలనగము లన్నియు। ననిమిషపతిమీఁద నడువ నని యెంగసెనో కో
యన నాకాశముఁ దాఁకఁగ। దనరఁగ నత్యున్నతోర్మితతి విలసిల్లెన్. ౧౧౮

చ॥ ఉడుగనినీరిలోనఁ బడియుండఁగ నోపక బాడబాగ్ని వె
ల్వడి వరతీరభూరుహకులంబులపై మొగిఁ గప్పినట్లు దం
దడి నరుణప్రవాళకలతల్ దరుసంహతిమీఁదఁ బర్వె చె
ల్వడరి తటాటవుల్ దనరు నబ్ధిబహిర్గతరత్నదీప్తులన్. ౧౧౯

గీ॥ వనధినీ రెల్లఁ గొనిపోవఁ గని సహింప। కబ్ధితతి గిట్టపట్టిన నరుగ నోప
కోలి దొంతులు గొని పడియున్నకారు। మొగుళు లనఁజూచె తటభూమిమొగళు
[లమరె. ౧౨౦

క॥ సురగిరికర్ణికగా వి। స్తరతమ లగుమండలములు దళములుగా న
వ్వారిదమ్మిఁ బోలి క్రాలుచు। శరనిధిలో నిఖిలధరణిచక్రము వొలుచున్. ౧౨౧

క॥ హరిఁ దనగర్భమునఁ జరా। చరమయవిశ్వంబు దాల్చినసువాని నీతే
తరమణివోలె ధరించిన। శరనిధిపెం పేరి కైనఁ జనునే పొగడన్. ౧౨౨

వ॥ అని యనేకవిధరత్నశీకరాకరం బైనరత్నాకరాశేషవిశేషంబులు బహుప్రకారంబుల విశేషించుచు ధర్మాకర్మఫలభోగాస్పదం బైనధర్మరాజపురంబున కరిగె నంత. ౧౨౩

ఉ॥ అర్మిలితో నగస్త్యప్రముఖయోగిముఖ్యమునీంద్రులతో జనార్
ధర్మసమేతుఁడై పితృపితామహవర్గము చేర్చి యాత్మమునం
గర్మములం జరారుజులుఁ గాలుచులుం దనరఁ గొల్చి
ధర్ముఁడు వచ్చె లోకగురు దక్షుఁ గళాగమదక్షుఁ గానఁగాన్. ౧౨౪

వ॥ ఇట్లైదురవచ్చి భార్యాసమేతంబుగా వినయవినమితోత్తమాంగుఁడై కశ్యపు
కంటె విశేషార్చనలం బరితోషితుం జేసిన ధర్మరాజు వీడ్కొని చంద్రమండ
లంబున కరిగిన. ౧౨౫

చ॥ కువలయబాంధవుండు హిమగోనికరావృతుఁ జేసి మామ కు
త్సిత మొనరంగ నుండటఁ బదశ్రమ మూర్చుచు వచ్చెఁ దారకా
నివహనిశౌషధీకుముదినీపరివేష్టితుఁడై సుధాసము
ద్భవుఁ డమలాంగుఁ డెంతయు ముదంబున దక్షునిఁ గాన నెమ్మితోన్. ౧౨౬

వ॥ ఇట్లెదురువచ్చి కశ్యపధర్మజాలకంటె విశేషార్చనలు గావించిన సుధాకరు
వీడ్కొని సతీపరమేశ్వరావలోకనార్థినై యనేకదివ్యఋషిపరివేష్టితుండై చను
దెంచి. ౧౨౭

క॥ ధరణిధరుఁ బార్థివశే। ఖరసంయుతు రాజవంశకమలార్కున్ రథ
ద్విరదభటవాజిపరివృతు। నరపతిగతిఁ బాలుచురజతనగపతిఁ గనియెన్. ౧౨౮

వ॥ కని తదీయమాహాత్మ్యంబునకాశ్చర్యహృదయుం డగుచుం దగ్గిరిపాలకానుజ్ఞా
తుండై పరమేశ్వరాస్థానంబున కరిగె. ౧౨౯

ఉ॥ మారమదప్రహరు గుణమండనమండితు సుందరాంగు దు
ర్వారభవాబ్ధిపారగు సువర్ణసవర్ణశరీరు సజ్జనా
ధారుఁ గవీంద్రగాయకబుధస్తుతుఁ గాశవికాసహాసది
క్పూరితచారుకీర్తి మునిపుంగవు జంగమమల్లికార్జునున్. ౧౩౦

క॥ భవమరణాంభః పూరిత। భవసాగరతరణసేతుపద్ధతిఁ జేతో
భవనిశితకుసుమబాణో। ద్భవరాగవిముక్తుఁ గమలభవకులతిలకున్. ౧౩౧

చ ॥ గతమదమత్సరేంద్రియవికారమహాత్మ్యసమస్తసంగతా
గతవసులోభమోహభయకల్మషదుర్వ్యసనానుబంధతా
త్రితయమనోజమార్గణుఁ బ్రదీపితు నిర్మలినాంతరంగుఁ బా
వతమునినాథమస్తుతజన స్తుతుఁ జంగమమల్లికార్జునున్.

క ॥ అత్యయనిఖిలకళాగమ। వత్యమహోదారు ధీరుఁ దత్వజ్ఞు అలా
టాక్షజనితోగ్రశిఖిముఖ। భక్షితపంచేషుదేహుఁ బరమోత్సాహున్. ౧౩౩

మా ॥ విగతసకలరాగద్వేషు నిర్ముక్తదోషున్
ద్రిగుణపదచరిత్రాతీతు బ్రజ్ఞానమేతున్
సగుణు నచలమోక్షాసక్తు సంసారముక్తున్
బొగడఁదగు దురాషాడ్భోగి నిర్వాణయోగిన్. ౧౩౪

గద్య ॥ ఇది శ్రీమజ్జంగమమల్లికార్జునదేవదివ్యశ్రీపాదపంకజభ్రమరాయమాణకవిరాజ
శిఖామణినన్నెచోడదేవప్రణీతంబైనకుమారసంభవం బనుకథయందుఁ బ్రథమా
శ్వాసము. ౧౩౫

ద్వితీయాశ్వాసము

శ్రీకంఠమూర్తిఁ బుణ్య। శ్లోకు మహాభాగు నిఖిలలోకారాధ్యున్
నాకేశభోగిసత్యగు। శాకరు నచలాత్ము మల్లికార్జునదేవున్. ౧౩౬

మ॥ అతినీలాభ్రవిలంబినై పొలుచునీహారాద్రియుం బోలె స
త్సుతు సామోద్భవవక్త్రి నెత్తికొని సంతోషంబుతోఁ జూచుచున్
సతి నవ్వించుచు నవ్వుచున్నపరమున్ సర్వేశు దక్షప్రజా
పతి గాంచెన్ సితహాసప్రభావిచలితబ్రహ్మాండభాండోదరున్. ౧౩౭

వ॥ కని సర్వాంగాలింగితమహీతలపునః పునఃప్రణామసంస్తోత్రాదిసత్కారంబులు సేయక దురభిమానంబున నహంకరించి యున్నదక్షునిం గని విరూపాక్షుం డాక్షేపించి విముఖుం డైనం గని దక్షుండు దనయుల్లురందఱు చేసినసత్కారంబులును మొదలియల్లుం డైనపరమేశ్వరుండు సేయమికి మనఃక్షుభితుండై క్రక్షఱ నిజనివాసంబున కరిగి తద్వృత్తాంతం బాత్మేశ్వరి కెఱింగించి మనఃఖేదంబున నున్నదక్షప్రజాపతికిఁ దద్ధర్మపత్ని యిట్లనియె. ౧౩౮

గీ॥ తల్లిదండ్రులఁ బూజించి తగ వెఱింగి। మన్నపొడ నైననేయుత్తమాను లరిమె।
ప్రియ మెఱుంగు నాఁడిచ్చినబిడ్డమనకుఁ। బాసె ననిృయుండుఁ డింక సాపలుకు
లేల. ౧౩౯

వ॥ అనిన వెండియు నవమానానలోద్దీపితమనస్తాపంబు సహింప నోపక తదపకారంబునకుం బ్రత్యపకారంబు సేయ నుద్యుక్తుండై యిట్లనియె. ౧౪౦

తరు॥ భువనంబు లన్నియుఁ బుట్టించి కశ్యపుఁడు వానిఁ గైకొని బ్రోచుచంద్రుండు
నవయవంబుల వాని నడఁచు ధర్మ్ముండు నతిభక్తి నా కిచ్చె నర్చన లర్థి
నివి వారిలోనఁ దానే నెద్దపొంది యీశానుఁ డేఁ దనయింటికిఁ జన్న
నవమాన్యుఁ జేసె నాయల్లురు నేను నైతన్నుఁ జేయుదు నాగమబాహ్యు.

వ॥ అని విచారించి కృతనిశ్చయుండై మహాధ్వరప్రారంభాముఖుండై చతుర్దశ భువనాంతరానేకజనంబుల రావించినం దదీయాజ్ఞాప్రేరితులై.

సీ॥ హరిపితామహపురందరలోకపాలార్కిజవసురుద్రసురవైద్యవరమునీంద్ర
చారణగరుడప్రజాపతికిన్నరగంధర్వరాక్షసఖచరసిద్ధ
సాధ్యసురాహిపిశాచయక్షగ్రహవిద్యాధరాప్సరోవిప్రమనుజ
దిక్కులశైలనదీసాగరాగమధర్మవేదపురాణతర్కశాస్త్ర
నిచయమాదిగాఁగ సచరాచరాత్మకం। బగుపదార్థము లెల్ల సాక్షిణంబ
తగువిభూతి మెఱసి దక్షప్రజాపతి। యజ్ఞమునకు వచ్చె నతిముదమున. ౧౪౩

వ॥ తదనంతరంబ నిజకులపాలికాసమన్వితులై కశ్యపయమచంద్రులు దమతమ
విభవంబులు మెఱసి మహోత్సాహంబునం జనుదెంచి రంత నఖిలభువనాధీశ్వ
రాకీర్ణంబై కలకలస్వాదిసమస్తవస్తుసంపూర్ణంబై యతిరమణీయం బగునిజ
పురోత్సవంబు గని పరమానందహృదయుండై దక్షప్రజాపతిబృహస్పతిదత్తసు
ముహూర్తంబునం గ్రతుదీక్షితుండై పటుపటహపణవఢంఢఢుత్తుంభమృదంగ
శంఖకాహళకాంస్యవేణువీణాత్రివళితవిపంచికాఘనసుషిరాద్యాతోద్యధ్వానం
బుల నధఃకరించి మంగళపాఠకపఠనానూనగానవేదాశీర్వాదనాదంబులు నిర్మథ్య
మానసముద్రఘోషంబు నధఃకరించి ప్రళయఘనగర్జనరవంబులుంబోలె రోద
సీవివరాపూరితంబులై మహాధ్వని సెలంగుచుండ. ౧౪౪

క॥ బ్రహ్మరథ మెక్కి విష్ణు। బ్రహ్మాదికసకలదేవపరివృతుఁడై యా
బ్రహ్మఋషిసుతుఁడు దక్ష। బ్రహ్మలసద్యాగమంటపంబున కరిగెన్. ౧౪౫

వ॥ ఇట్లధికతరవిభూతితో ధర్మపత్నీసమేతుండై యజ్ఞోపకరణద్రవ్యాద్యనేకద్రవ్య
పరిపూర్ణంబై నానావిధాలంకారాలంకారాలంకృతంబై యతిరమణీయం బైన
యజ్ఞశాల ప్రవేశించి యజమానస్థానంబు నలంకరించుచుండె నంత విధివిహిత
విధానంబుగ ఋత్విగ్గణంబులు త్రికుండంబుల జాతవేదాహ్వానంబు సేసి
యథాక్రమంబున హోమంబు సేయం దొడంగి రంత నక్కడ. ౧౪౬

క॥ తనవిభవము దక్షుఁడు ద్రిణ। యునదేవికిఁ జూపి మెఱయ నని ముందఱ వం
చినవిరివిలు హైంసం। బునకు నరిగి కనిరి సకలభువనాధీశుల్. ౧౪౭

వ॥ కని సర్వాంగీణప్రణాములై నిజగమనప్రయోజనం బెఱింగించి పరమేశ్వరాను
జ్ఞాతులై సతీదేవిం దోడ్కొని దివ్యవిమానారూఢులై మనోజవంబునం జను
దెంచి రంత. ౧౪౮

క ॥ ఆతతమణిరుచిరనభ ము। ద్యోతింపఁగ సత్కులగిరిరాజాగ్రతరుచి సు
ర్వీతల మద్రువఁగ నుల్కా। పాతం బనుకర్తృకఁ దత్సభాసదు లుల్కన్. ౧౪౯

క ॥ జానత్రి పశుపతి నుత్రిక వి। భానమహారంభుఁ డైనదక్షుం డనున
జ్ఞానికి మునుకొని వచ్చన। మానం బన నమర సతివిమానము వచ్చెన్. ౧౫౦

వ ॥ వచ్చి మఖమంటపోపకంఠంబున విమానావతరణంబు సేసినదాక్షాయణికిం జంద్ర
రేఖానేకవిద్యుల్లేఖానికరంబునుం బోలె శివగణికాసహస్రంబు పరివేష్టించి.

సీ ॥ కనదపాంగావలోకనదీప్తు లుత్ఫుల్లకమలపుష్పోపహారములుఁగాఁగ
నలసదోదూయమానామోదనిశ్వాసపవనంబు లగరుధూపములుఁగాఁగ
మహనీయజాజ్వల్యమానభూషామలరత్నప్రభాతు లారతులుఁగాఁగ
మణిమయమంజీరఝణఝణత్కారాదిరుతము లింపారుసంస్తుతులుఁగాఁగ
నభవమూర్తి యైనయాగాధిదేవతి కర్చ। లిచ్చుకరణి వినుతు లెసకమెసఁగ
నెలమి జన్నసాల కేతెంచిరా సభా। సదులు కౌతుకమున సంభ్రమించి. ౧౫౨

వ ॥ ఇట్లు సనుదెంచుపరమేశ్వరమహాదేవిం గని హరిపంమేష్ఠిపురందరాద్యఖిలసభా
సదు లాలోకనమాత్రఁ బ్రస్తుతించుచు మస్తకన్యస్తకరకమలముకుళు లగుచుండ
వచ్చి వినయంబున దక్షప్రదత్తమహాసనాసీనయై జగజ్జనకుం డైననిజజనకు
మహాత్త్వవిభుత్వంబునకు మెచ్చుచు సురవరుల నెల్లను రావించి పరమేశ్వరు
రావింప భయస్థుండై నిజపుత్రి స్నేహంబున రావించె నని సంతోషించి సతీ
దేవి దక్షునకుఁ బ్రియసంభాషణభావంబున నిట్లనియె ౧౫౩

గీ ॥ హరిపితామహదివిజేశ్వరాదిదిగధి। పతుల సురమునిద్విజుల రాఁ బనిచి వరదు।
నభవుఁ బరమేశు రావింప వైతి నీవు। దలఁచి పిలిచిన భక్తవత్సలుఁడుగాఁడె.

వ ॥ అనినం బరమేశ్వరుం డనుపలుకు సహింపక దక్షుం డాక్షేపించి. ౧౫౫

శా ॥ ఈలక్ష్మీశ్వరుం డీజగజ్జనకుఁ డీయింద్రాదిదిక్పాలు రిం
దీవీ ! వతి యిమ్మునీశ్వరగణం బీవిప్రసంఘంబు వే
దాలంకారులు వీరిలోనికి విరుద్ధాచారకంకాలకా
పాలోగ్రాహిజటాజినాస్థిధరుఁ డాభస్మాంగి రా నర్హుఁడే. ౧౫౬

వ॥ అనిన విని నవఘనాఘనధ్వని వినినకములలక్ష్మియుం బోలె నుదరిపడి లగ్గనోని దాక్షాయణి దక్షున కిట్లనియె. ౧౫౭

మ॥ త్రిజగన్నాథుఁ బవిత్రగాత్రుఁ గ్రతుమూర్తింబుత్తు సత్యాజ్యుఁడే
యజనాభీలకపాలశల్యధరుఁ డీయజ్ఞాదులం దంది యీ
ద్విజదేవాదులకుం గపాలకవచాస్థివ్రాతముల్ మేనులన్
నిజమై యున్నవి రుద్రచిహ్నాలివె వీనిం బుచ్చి రా నేర్చరే. ౧౫౮

సీ॥ వీరి కెల్లను దేవతావిభవ మొసఁగు। చున్న పరమేశు రావింప నొల్ల ననియె
దింక నీయజ్ఞఫలము నీ కిచ్చునట్టి। పెద్ద లెవ్వ రీవచ్చినపేళ్ళయందు. ౧౫౯

సీ॥ ధరణితలం బెల్ల నరదంబు చంద్రార్కబింబముల్ చక్రముల్ పృథుజవాశ్వ
ములు వేదములు పగ్గములు చతుస్స్వరములు ప్రణవంబు గసగోల బ్రహ్మసూతుఁ
డగపతి విల్లు పన్నగపతి గొనయంబు హరి గోల గరి గరుం డనల మమ్ము
పవనుండు వేగంబు దివిజగణంబులు నెరపులై యీశుండు పురము లేయఁ
దలఁచినంతన భోరనఁ దమకుఁ దార। వచ్చి కెలసంబు సేసినవారె కారె
వీరిఁ బట్టి పరమేశుని విడుతు ననఁగ। వలదు నీ కీశుఁ డేలినవాఁడు కాఁడె. ౧౬౦

క॥ నెఱయఁగ నీ కిది కాదని। యెఱుఁగమి యీదేవగణము నేలినవానిం
గొఱగాఁడని కైకొన కిం। దఱిఁ దెచ్చితి వీర లీశుదాసులు గారే. ౧౬౧

వ॥ అని పరమేశ్వరు సమస్తసురాధీశ్వరుల కధీశ్వరుండుగాఁ బలికిన విని దక్షుండు సహింపక. ౧౬౨

ఉ॥ అన్నినయట్ల యిమ్మనిసురాధిపులం జెడనాడు చున్న నీ
యున్నతికంటె నాకు మొగమోడి సహించిరి గాక వీరిలో
నెన్నిననిన్ను రుద్రుని సహింతురె దేవత లన్న నల్కతోఁ
గన్నుల నిప్పు లొల్కహరుకాదిలి దక్షునిఁ జూచి యిట్లనున్. ౧౬౩

సీ॥ నీకంటె హరి బుద్ధిలేకయె నిజనేత్రకమలంబు పూన్చి చక్రంబు వడసెఁ
బరమేష్ఠి నీకంటెఁ బరవిడియే శిర మొప్పించి నిత్యుఁడై యున్నవాఁడు

౧౬౩. హరుకాదిలి = పార్వతి. (కాదిలి = ప్రియుఁడు, ప్రియురాలు భారతికిఁగాదిలిముప్వరఁదొత్తపేరు." ఎ - హరి. ౭౧.)

మఘవుండు నీకంటె మఘునై క్రతుశతినిర్వర్తించి దేవేంద్రుఁడై వెలిఁగె
నిఖిలదేవాలియు నీకంటె నధివేకులయి యాత్మ సేవించి భోగాత్ములైరి
వీర వీందఱికంటెను వెర్రపుమిగుల। నెఱుక నీకిప్పుడెందుండి దొఱకిపడియె
నగణితైశ్వర్యు శివుఁ బరమాత్ము నెఱిఁగి యొఱిఁగి దూషింప నీకు నోరెట్లు నాడె

క ॥ వాదున నీహరి వేధయు। గాదే యురులింగమూర్తి కడగానక నేఁ
డాదిగ వెదకెద రట్టిమ। హాదేవుఁ డపూజ్యుఁ డనఁగ నగునే నీకున్. ౧౬౫

చ ॥ హరుఁ జెడనాడి వీరిఁ గొనియాడెదు పెద్దయు నీవు చూడఁగా
గరళము మ్రింగి త్రైభువనకంటకులైన గజాసురాదులం
బరువడి నోర్చి విశ్వము శుభస్థితి నిల్పినవాఁడు దొల్లి నీ
హరియొ పితామహుండె దివిజాధిపుఁడే సురలే మునీంద్రులే. ౧౬౬

మ ॥ హరునిర్మించినవేదమార్గములు గా కాయాగముల్ సేయఁగా
వెర వొందెమ్మొది సద్విధిం గ్రతుసమాప్తిం బొందినన్ మిట్టినా
వరదుం డొక్కఁడు దక్కఁ దత్ఫలము లివ్వం డీ సమస్థుండు నీ
సురసంఘంబులలోన నంచు సతి దక్షుం దూలఁబోఁ బల్కుచున్. ౧౬౭

వ ॥ ఇట్లు పరమేశ్వరు వేదకర్తయు సకలకర్మఫలదాతయుఁ గాఁ బల్కిన దక్షుండు దుర్మదంబున సహింపక వెండియు నిట్లనియె. ౧౬౮

ఉ ॥ ఎన్నఁడుఁ గొల్లి చర్మములు నెమ్ములు భూతియుఁ దాల్చి తాపసుల్
జన్నములందుఁ జాత్రుర విచారములేక సురేశ్వరాదులం
బన్నముగాఁడి నీమగనిపక్షము వల్కెదు గాక చేల నీ
కోన్నమరుల్ జగజ్జనులు గొందురె ప్రాత్యులఁ బూజ్యు లందురే. ౧౬౯

వ ॥ అనిన విని సతీదేవి కోపోద్దీపితచిత్తయై. ౧౭౦

చ ॥ అలిమ్ముగ రుద్రు నెంతచెడనాడెదు సోమము ద్రాగియుండి యై
యెఱుఁగక బిట్రైదో కలయ నిమ్మఖధూమము గప్పికొన్న దు
త్తుఱుగొని ప్రేలెదో ముదిసి దుర్మతివై కడు విభ్రమించి స్తై
మఱచితో కాలకాలు నజమస్తకసంహరు నిట్లుపల్కెదే. ౧౭౧

మ॥ అమృతాంభోధి మథింప మందర మనంతాహీశుఁ దేఁ బంచె శై
లము దాల్పన్ హరిఁ బంచె మీఁద నజు నిల్పం బంచె వాసుకిన్ గ
వ్వము ద్రాటై గిరి సుట్టఁ బంచె వడిఁ ద్రిప్పం బంచెఁ దేవాసురా
ఘము సర్వేశుఁడు రాజుగాఁడె యెఱుఁగంగా రాదె నీకెమ్మెయిన్.

సీ॥ విశ్వంబు గావింప విశ్వాత్ముఁడై యష్టతనువులు సేకొని తనరువాని।
సురలింగరూపమై హరివేధలకుఁ దనకడ గానరా కున్నపొడవువాని।
శరణాగతులకు దయావరములు నైశ్వర్యమూర్తి సేకొని యున్నకీర్తివాని।
వారక నేకావతారముల్ హరి గురుకల్పంబు లజునకుఁ గల్గువానిఁ
దా నచింత్యుఁ డనంతుఁ డనూనదాన। నిరతుఁ డక్షయుఁ డన నున్నపరముఁ
బరమయోగినిశ్చలనిర్మలయోగబుద్ధి। నెఱుఁగ గా కీశుమహిమ నీ కెఱుఁగరాదె.

వ॥ అనిన విని దక్షప్రజాపతి పశుపతి వేదబాహ్యుం డని తనపట్టిప్రతినయ పట్టి క్రాలుచు వెండియు ననేకప్రకారంబుల దూషించుచున్న విని సతీదేవి హరిపరమేష్ఠిపురందరబృందారకమునిబృందంబుల వేదంబుల నఖిలంబులం జూచి పరమేశ్వరుండు మఖంబులం దపూజ్యుండే యనిన విని భయంబున నడనడ నడుంగుచు దక్షు నిరాకరించి సమస్తలోకాగమంబులకుం గర్తయుం గర్మఫలప్రదాతయు మఖప్రయోగాద్యఖిలపూజాస్థానంబులయందు నీశ్వరుండు పూజ్యుండుగాఁ బ్రతిష్ఠించి బ్రహ్మవిష్ణుప్రభృతు లిట్లనిరి. ౧౭౪

క॥ ఏ మాదిమూర్తిదక్షిణ। వామాంగమునందుఁ బుట్టి వారక జననో
ద్దామపరిపాలనాదిమ। హామహిమలు వొందఁ గంటి మాశివుకరుణన్. ౧౭౫

వ॥ అని యందఱుం బ్రత్యేకంబ యివ్విధంబునం బలికిన విని దక్షుం డందఱ నాక్షేపించి మీరు భిక్షువలనిభయంబున దాక్షాయణిపక్షంబునం బలికినం గర్మబాహ్యుం డైనపాషండుండు పూజ్యుం డగునె యని యెవ్వరిం గైకొనక మీఁదులేక పలికిన విని సతీదేవి కోపోద్దీపితహృదయయై దక్షు నాహుతిగొన నెగయునట్లు నడరి మేనిలోఁ దనరుకోపాగ్నిధూమసమితి ముడివడి వడన రంధ్రముల వెడలె. ౧౭౬

ఆ॥ అధిపుఁ బలుకఁ బలుక నడరి యాకాశంబు। దాఁకి సతిమనమున దరతరంబ
మాన కగ్నిలోన మలఁగ నే వోసినమాడ్కిఁ గోపవహ్ని మండి యెగసె. ౧౭౭

క ॥ తనపతి చెట్టలు పలికిన। జనకుం గని కోపవహ్ని సతిదేహము ఘో
రన మండె భాను గని కెం। పున మండెడుసూర్యకాంతపుత్రికవోలెన్.

గీ ॥ అధిపుఁ జెట్టలాడె నని దక్షుఁ గని సతి కదరుకోపవహ్ని నొడలు గాలెఁ
బగవ నగ్గి యెట్టివారికి బ్రియనిరాకరులఁ గాంచి యొడలు గాలకున్నె. ౧౬౯

చ ॥ పాలయునశోకవల్లి విరిపువ్వులగుత్తులమీఁదఁ గ్రాలు కెం
దలిరులొ నాఁగ మై నడరి దండడి వహ్నిశిఖాకలాపముల్
గ్రలకొన బేలి దూలికొని కాలె రయంబున లక్కబొమ్మ న
గ్గల మగువహ్ని చుట్టుకొని కాలురయంబున నిస్తుషంబుగాన్. ౧౭౦

వ ॥ తదవసరంబున. ౧౭౧

క ॥ ఘోరన నుడుగక చెలఁగుత్ర। యూరవముల పెల్లు సెడి మహీసురమునిబృం
దారకతతి దెస నురుహా। హారవములు సెలఁగె దన్మఖాగారములన్. ౧౭౨

వ ॥ అంతక మున్న కృతాంతకుండు తద్వృత్తాంతం బంతయు నారదువలన విని సకల
భువనసంహారకారణాభీలకాలాగ్నిరుద్రోద్రేకంబుస నభినయించువాఁడునుంబో
లె/గోపానలోద్దీపితావేష్టితాతిభయంకరాకారంబు దాల్చిన. ౧౭౩

మ. స్ర ॥ వివిధాస్త్రానేకజాతావికలబహులసద్విస్ఫులింగాగ్నియుం ద
త్పవమానాహారవక్త్రప్రకటితవిషవిభ్రాజితోగ్రానలంబున్
సవికారాత్మాతికోపోజ్జ్వలతరవిపులజ్వాలియుం గూడి పర్వెన్
భవభాలాభీలనేత్రోద్భవశిఖిశిఖలన్ బ్రహ్మాండంబు దాఁకన్. ౧౭౪

వ ॥ తదవసరంబున. ౧౭౫

చ ॥ ఖురపదఘట్టనం ధరణి గ్రుంగ ఫణీంద్రుఁడు నుగ్గునుగ్గుగాఁ
బరువడి నూర్పులం దెరలిపాఱఁ బయోనిధులుం గులాద్రులుం
బారిఁబారిఁ ద్రుంగ శృంగహతిఁ బొండ దివంబు నజాండమున్ మహే
శ్వరువృషభంబు నాక్షణమ వచ్చెఁ ద్రిలోకభయంకరాకృతిన్. ౧౭౬

---

౧౬౯. “నూఱుచెట్టలుసైరించిశిశుపాలుఁజంపె.” ఉ-హరి. ౭౮.

వ॥ అంత పుష్పదంతభృంగిరీటఘంటాకర్ణమహాకర్ణవిభోగవీరశంకరవీరభద్రరుద్రగణాధినాథు లొండొరులం గడవ నుద్రేకించి. ౧౮౭

మ॥ హరి మర్దింతుమొ బ్రహ్మఁ బట్టుదుమొ యింద్రాద్యష్టదిక్పాలురం
బరిమారన్ వధియింతుమో త్రిదశులన్ భంజింతుమో లోకసం
హరణం బిప్పుడ చేయనెత్తుదుమొ విశ్వాధీశ్వరుం డీశుఁ డె
వ్వరిపై నగ్గెను చూడుఁ డంచుఁ బ్రమథవ్రాతంబు రౌద్రాకృతిన్. ౧౮౮

వ॥ సంక్షోభించి విరూపాక్షుండు దక్షునాక్షేపించు టెఱింగి పొంగుచు నతిరభసంబునం బరమేశ్వరుముందటికి వచ్చి మహాబ్రహ్మప్రళయవ్యవసాయంబునకు సురుతరాఘాతసంప్లవోపక్రమంబునకు ననేకబ్రహ్మాండఖండవిఖండనవ్యాపారంబునకు నే మేమ చాలుదు మను చున్నగణంబులందు గణముఖ్యులు దలతల మని వెడలి విగుర్వించి. ౧౮౯

చ॥ జలజభవాండ మంతయును జర్ఝరితం బగుచుండ వ్రచ్చి ముక్
గులగిరు లుర్విమీఁద వడిఁ గూలఁగఁ ద్రోచి జగంబు లబ్ధులం
గలిపి మహాబ్ధు లన్నియును గంజభవాండము నేర కక్కడన్
వెలువడఁ జల్లి రౌద్రగతి విశ్వము నిప్పుడ సంహరించెదన్. ౧౯౦

క॥ పంకజనాభాద్యమరులఁ । బొంకిం బఱఁ బట్టి తెత్తు భూరిబలమునం
గింక జగంబుల మ్రింగుదు । శంకర యేఁ గలుగ నీకుఁ జను నే యలుగన్.

గీ॥ ఎలుక మీఁదికోపమున ని ల్లేర్చునట్లు । దక్షుపై నగ్గి జగ మెల్ల నీక్షణంబ
సంహరింపంగఁ దలఁచుట సన్నె వానిఁ । బట్టి తెచ్చెద వడి నన్నుఁ బనుపు దేవ.

వ॥ అని యనేకప్రకారంబులం బ్రత్యేకంబ పలుకు చున్నగణాధిపతుల వారించి గణాధీశ్వరుండు పరమేశ్వరున కభిముఖుండై ప్రళయకాలనీలఘనాఘనంబునుం బోలె మహాధ్వని గర్జిల్లుచు. ౧౯౩

ఉత్సా॥ బలిమిఁ బట్టు కలిగి పాశుపతము దొడుగ నేఁటి క
గ్గలిక ములుక కాయ కెత్తుగల్లు గొనఁగ నేల ము
న్నెలుక వేఁట కుఱుమతిండి యేల నీకు నలుగఁగాఁ
దలము గలదె నన్నుఁ బనుపు దక్షుఁ బట్టి తెచ్చెదన్. ౧౯౪

వ॥ అస్మదీయజననీపరాభవం బింతయుం గావున నవశ్యంబుగ నిప్పని నాకు దయ సేయవలయు నని పన్నుపడం బలుకు చున్నగణాధీశ్వరు నైగువ నుల్లంఘించి దక్షాధ్వరధ్వంసంబు చేసి దక్షుం బట్టి తెమ్మని పరమేశ్వరుండు నియమించిన మహాప్రసాదం బని వీడుకొనియె నంత నాక్షణంబ. ౧౮౫

ఉ॥ స్థూలసమున్నతాంగులు చతుర్భుజఫాలతటాక్షశూలకా
పాలకఠోరకార్ముకకృపాణధరుల్ ప్రమథాధినాథు లా
భీలపరాక్రముల్ నిఖిలభీకరమూర్తులు వచ్చి రోలిఁ గం
కాలసమేతులై భువనకంపముగా గణనాథుపాలికిన్. ౧౮౬

వ॥ తదవసరంబున దేవగణాధీశ్వరి నిఖిలశాకినీడాకినీకూశ్మాండయోగినీగణపరివృతయై.

క॥ లోకాలోకములోఁ గల। చీకటియెల్ల నొకపొడవు సేకొనియెనో నా
నాకాశ మడరివచ్చె మ। హాకాళి మహాభయంకరాకారముతోన్. ౧౮౭

వ॥ ఇట్లఖిలగణపరివృతుండై గణాధీశ్వరం డతిరయంబున దక్షప్రజాపతిపైఁ బరిగొని దక్షాధ్వరావాసంబు గని కోపించి నిజగణంబులకుం జేయివీచిన నాక్షణంబ. ౧౮౮

సీ॥ క్రతురక్షకులఁ దాఁకి తునుకనిఁ బోఁదోలి చూపఱ విదిశలు సొరఁగ దోలి।
వడి జన్నసాల వినాసంబుగొని వేదికలు గ్రొచ్చి కుండముల్ గవియఁ ద్రోఁచి।
ఋత్విగ్గణంబులఁ జత్వాలమున వ్రాఁతి బలిమి సదస్యుల నలియమోఁది
యుపదక్షిమెడ నుఱ్ఱి యూపంబుతోఁ గట్టి పరిచారకులఁ బట్టి బారిసమరి
వహ్నిజిహ్వ కాండ్రవయ్యలుగాఁ గోసి పరిజనముల నేలపాలుచేసి
యాక్షణంబ ముట్టి దక్షాధ్వరం బక్రమమునఁ జెఱిచి యార్చెఁ బ్రమథగణము.

ఉ॥ ఆయవసరసురాసురచయం బురుసత్త్వల నుగ్రులన్ మహా
కాయులఁ దద్గణాధిపులఁ గాంచుచు మీఁదికిమీఁద జీవముల్

---

౧౮౭. చీకటి శబ్దమున నఱనున్నలేకున్నను లక్షణవేత్తలు పొరపడిరి. దశకుమారచరిత్రమున "మిక్కృష్ణగోరి భూరుహాసమీపము చేరితి......చీకటి రాత్రినాగహారిసింధురసూకరపుండరీకభ। ల్లూకపరీతకాననములో మిముసూఱడి నిద్రసేసెదన్" దశ. ఆ. ౭. "ఏక సితాతపత్రముగ నేలును వీరనృపాలుఁడు త్తమశ్లోకుడు.........చీకటియుంగలింగిమును జిల్కసముద్రము." శ్రీనాథుఁడు. "చీకటిగవిసినవిబుధానీకం బోడి." నిర్వ. ఆ-౬. అఱనున్నయున్నట్లు ధూర్జటి, రామభద్రుఁడును ప్రాసములయందుఁ బ్రయోగించిరి. అదిప్రాచీనకవి సమ్మతముగాదు.

వోయిరి కొంద ఱోడిచెడివోయిరి కొందఱు చుట్టుముట్టనం
గూ యుడుఁ జొచ్చి రుక్కుడఁగి కొంద ఱుందురి భీతచిత్తులై. ౨౦౮

వ॥ ఇట్లతిభీషణశాసను లైనగణాధీశ్వరులకవిదల కప్పగింపక సురవరు లతిసంభ్ర
మంబునం బరిమొగంబు దప్పం గనుకనిం జనునవసరంబున. ౨౦౯

ఉ॥ వాహనంబు నెక్కి వచ్చి భయంబున వడ్రఁకె నేలఁ బడ్డవనజగర్భుఁ
గమిచికొని మరాళకము వాకెఁ జెందమ్మి గఱచికొని రయమున జఱచినట్లు.

ఆ॥ గరుడినడుము మెడయుఁ గాలును గేలును। నిఱికికొనుచుఁ జక్రి వెఱచిపఱచె
ఘర్మజలము లోడలఁ గ్రమ్మంగ వర్షేంద్ర। చాపజలదభాతిఁ జదఁ బాదల. ()

ఆ॥ వేఁటకాఁడు ముట్టి వెనుకొనఁగా శ్వేతనగముచఱికిఁ దారునమిలివోలె
నభ్రగజముమీఁది కాసహస్రాక్షుండు ప్రాఁకె పాఱె ప్రమథరాజి యార్వ. ౨౧౨

ఆ॥ ఇనుకముట్టి చక్కి నెక్కంగమఱచి సంభ్రమముఁబొంది పిఱుఁదఁబ్రమథగణము
లార్వఁ బోతుమీఁద నడ్డంబుపడి యుప్పుపిఱికివోలె వెఱచి పఱచె జముఁడు.

గీ॥ ఊరుతరార్ధ్రశుఁ డయ్యును నోడిపాఱె। వరుణుఁ డలుగు దనుడికె దేవాంగునోలె।
గలుము లెడనైన నేమియు నిలువ వనుట। దగుభయాతురుఁడై నోరఁ దడియులేక.

క॥ తనయెక్కినమానిసి దా। ననయము నెక్కంగ మఱచి యాతనిఁ దనమూ
పున నిడికొని పఱచె భయం। బున ధనపతి తన్నుఁ బిఱుద భూతము లార్వన్.

వ॥ తదవసరంబునం బ్రజాపతినికరంబు దక్షప్రజాపతిం బరిమొగంబు దప్పించుకొని
బ్రహ్మాండఖండంబున కరిగిన గణాధీశ్వరు లెల్లకడలను శోధించి దక్షుం డున్నప
ట్టెప్పట్లను గానక కాందిశీకులై కనుకనిం జని సకలభువనాధీశ్వరుపైఁ బరిగొని.

క॥ ఎల విచ్చినట్లు జగముల। కల లెప్పను గలయు నొక్కకవిఁ జని కోలా
హలముగ సురాసురోరగ। కులముల నాగణము ముంచికొని వచ్చివడిన్. ౨౧౭

చ॥ మునిమనుజాసురాహిసురముఖ్యుల వీఁపులతోళు లెత్తఁగా
ముట్టు గు ట్టి మోఁదియును ముంచిపెట్టుగు గట్టి కొట్టియున్

జనఁ బెడ క్రేలు గట్టియును జర్మపటంబులు డిగ్గనొల్చియుఁ
జెనసి మసంగి యారసము సేసిరి తత్ప్రమథాధినాయకుల్. ౨౧౧

చ॥ ఖలుఁ డని వజ్రిచేయి విఱుగంగ వడిం బడమోఁది రెత్తి దో
ర్బలమున దాఁకి యక్షపతుల పందలయొత్తిరి తద్గణాధిపుల్
కలుషముతోడ ముట్టి భగుక న్నొక ద్రచ్చనపుచ్చి రుగ్రుఁడై
బలువిడిఁ జుట్టి పూషుమునిపండులు డుల్లఁగ వ్రేసి రీసునన్. ౨౧౨

స్ర॥ కోపోద్రేకంబునం జేకొన కజు హరితోఁగూడ బంధించె దేవా
శాపాలేంద్రాదులం దక్షణమ పరిభవాసక్తులం జేసి దక్షుం
బాపాచారుం వదాధ్యాపదల కరుగుతద్విప్రబంధుఁ దురాత్ముఁ
జూపుం డెచ్చోట నంచుఁ సురలను బ్రమథుల్ చుట్టి దండించి రల్కన్. ౨౧౩

వ॥ తదవసరంబున శివద్రోహుం డైనదక్షుం డనునిద్దురాత్ముం డకై మహోగ్రాక్షగ
ణాగ్రణులచే నిగ్రహంబువడు టెమ్మిపని యని సురమునిజనంబు లాండొరులం
గడవ. ౨౧౪

క॥ కనుగిట్టి చూపువారును। గనుమఱి చెడి పట్టఁజూపఁ గడఁగెడువారుం
గని కడపిపుచ్చువారును। గనుమఱుపడువారుఁ బరులఁ గనుఁగొనువారున్. ౨౧౫

వ॥ తదవసరంబున నతిభయభ్రాంతుండై కన్నవారలకె మొక్కుచు నుక్కుచు లోఁ
గుచు డాఁగుచు గోమేథికసదనంబులో బెదరి చూచు చున్నదక్షునిం గని గ
ణముఖ్యు లెత్తింగి పట్టికొని. ౨౧౬

ఉ॥ వీండె ఖలుండు దక్షుఁ డనువీఁడె పాఱుఁడు వీఁడు సర్వవ
ద్యుం డెడనేయకుండు శివదూషకు నాలుకగోసి యుప్పు నిం
పుండుఁ ద్రపుద్రవ మ్మొదల బోయుఁడు లోహము గాఁచి నోరఁ బో
యుండు దురాత్ముచర్మపట మొల్వుఁడు గన్నులు మీఁటుఁ డుక్కఱన్. ౨౧౭

వ॥ అని యనేకప్రకారంబులం బలుకుచు నారకోచితదండంబుల దండించి నిజాధీశ్వ
రుం డైనగణాధీశ్వరున కొప్పించి తన్నియోగంబున. ౨౧౮

ఆ॥ ప్రమథగణము దక్షుఁ బడఁగొట్టి కట్టుచుఁ। గాలుచేయుఁ బడిరెయు గావడించి
మనుష్యగింబు గట్టికొనినద్భుబలు వేఁట। కాఱుబోలె వచ్చి కనిరి శంభు. ౨౧౯

వ॥ తదవసరంబున. ౨౨౦

సీ॥ ఉరుశోకరసవార్ధి యుప్పొంగె నన మీన ఘర్మాశ్రుజలములు గడలుకొనఁగఁ
గడిసన్నతమ్మిఁ బోఁ గడరెనో యన దీనవదనంబుపై నెఱుల్ చెదరితూల
ముఖలక్ష్మి భీతిఁ దమోవీథిఁ జొచ్చె నాఁ జాలియవిరివేణి వ్రేలుచుండఁ
గవవాని యలఁదుర్యుక్తలహంసరుతమునా నాక్రందనారావ మతిశయిల్లఁ
దొడరు నడుగు లిడుచు దుఃఖాతిశయమున దల్లడిల్లుచున్న దక్షునర్మ
పత్ని వచ్చి పురుషభిక్షంబు వేఁడుచుఁ జాలదవుల నభవు ప్రామోలఁ బడియె. ౨౨౧

వ॥ ఇట్లనాథవృత్తి ననన్యశరణ్యయై శరణు వేఁడు దక్షాంగనం గని కరుణాకరుండైన
పరమేశ్వరుండు కారుణ్యదృష్టిం జూచిన కన్నెలింగి. ౨౨౨

చ॥ హరకమలాసనాదు లభయం బభయంబు భయాతురార్తిసం
హర కరుణాత్మ విశ్వభువనాధిప మా కని చక్కఁ జాగి ని
ర్జరపతి మ్రొక్కి యున్నఁ గని శంకరుఁ డంతన తద్దయారసా
భరితవిశాలనేత్రశతపత్రదళంబులఁ గన్వె నందఱన్ ౨౨౩

వ॥ ఇట్లు పరమేశ్వరదయావలోకనామృతరసప్రవాహోపగతభయసంతాపహృదయు
లైనసురవరులం దఖిలసురజ్యేష్ఠుం డైనసురజ్యేష్ఠుండు కరకమలముకుళవిన్యస్త
మస్తకుండై సమస్తవేదస్తుతులం బ్రస్తుతించి చతుర్ముఖుండు పంచముఖున కభిము
ఖుండై. ౨౨౪

చ॥ తనరఁ గ్రియాతిదక్షుఁ డగు దక్షుఁడు తత్క్రమవల్లభుండు స
న్మునితతి ఋత్విజుల్ సురసమూహ సదస్యులు తత్ఫలంబు లిం
దనిశము నిచ్చు నీ వడఁచి తత్క్రతుమఖం బిది కర్త భక్తిమైఁ
దనరని యజ్ఞమైనఁ దుది దొసభిచారము గాక పోవునే. ౨౨౫

వ॥ అదియునుంగాక సకలభువనస్వామివైన నిన్నుం గులస్వామియని తలంపక సంబంధ
బంధుకృత్యంబున నితరజనసామాన్యుం డని యెల్లిదించి. ౨౨౬

క॥ బంధుఁడని నిన్నుఁ దలఁచి స, బంధురుఁ డయి పడుట దనకుఁ బాడియె మఱి ని
ర్బంధుఁ డగు నిన్నుఁ గనియు స, బంధుండై శిష్టుఁ డనికి పాడియె దేవా

వ॥ అనిన చతురాననచతురోక్తులకుం బరమేశ్వరుండు ప్రహృష్టమనస్కుండై దక్షు
నీక్షించి దాక్షాయణిపై బ్రణయభావాకలితహృదయుండై యున్నగంగాధరు
నింగితం బెఱింగి పద్మయోని వెండియు నిట్లనియె ౨౨౮

క॥ ఆ నెపమున ద్రోహమునకు । వానిన పొందగని యతనివంశము బెల్లన్
గానుపునఁ బెట్టి యార్చిన । నేనియుఁ జాల దిది పెద్దయే ధన్యునకున్. ౨౨౯

ఆ॥ ఇంతద్రోహుఁ డయ్యు నితఁడు వధార్హుఁడే యభవ నీవు దీని నవధరింపు
మవని బ్రాహ్మణో నహంతవ్య యనుపలు కీవు నిలుపకున్న నేల తప్పు. ౨౩౦

వ॥ అని పరమేశ్వరునమతంబునం బ్రజాపతి దక్షప్రజాపతిబంధమోక్షంబు సేసి
యమృతాత్మకుశ్రీపాదంబులపైఁ బెట్టిన దదీయస్పర్శనంబున దక్షుండు తత్క్ష
ణంబ సచేతనుండై భక్త్యావేశంబునం బ్రణుతింప నభిముఖుండై. ౨౩౧

లయగ్రాహి॥ ఫాలతలవిస్ఫురితలోలతరభాసురవిశాలభయదాసురకరాళనయనాగ్ని
జ్వాల లేకొ పింగళజటాళియొకొ నా బెరసి తూలి దివి భూషణచయాంచలితదిగ్ఘ
వ్యాళనికరంబొకొ కరాళియొకొ నాఁ దనరి క్రాల వరనృత్యవరలీలఁ దగుశ్రీకం
కాళధరు నుజ్జ్వలకపాలధరు సన్నిశితశూలధరు నీశ్వరు దయాళు నుతియింతున్.

లయ॥ ఉర్వర సలింపఁ గులపర్వతచయం బదర బర్వి భువి నంబునిధు లౌర్వశిఖియాడం
బూర్వసురనాగసురపూర్వదిగధీశయదువార్విభుధ నేశ్వరులగర్వము లడంగన్ ।
సర్వగుణముఖ్యులును సర్వగుణభూతములు నార్వ నహిభూషణములోర్వ దిశలన్ ।
ధర్వతతి వాడఁగ నపూర్వనటనాది యగు సర్వగతు సర్వమయు శర్వు నుతియింతున్. ()

లయ॥ తాలరుతిగీతిరుతి మేళితతి వాద్యరుతిసాలరసవంతమయి యోలి నులియం బ్రో
త్తాలగతి మెట్టుచునుఁ గేలచరు లిచ్చుచును సాలి యనురాగమున గ్రాలుచు సుఖాబ్ధిం
దేలుచును మేమఱచి వ్రాలుచును గెత్తుచును రోలగతి నేత్రభుజచాలనతతోఁ బ్రే
తాలయమునందు సుఖలీల నెఱసంజ ననునోలగతి వాడు శివు సాంబి నుతియింతున్ ()

లయహారిణి॥ కఱగళము ఘనఘనము లెఱుఁగఁగఁ గనుఁబ్రకలును గఱడియలు
ద్రిప్పలును గిఱిడీయలు బెళ్లై యుఱుము లన వఱఁజెఱఁగఁ గొఱ

నెలయ్యుదనరుచులు మెఱుఁగులన దశదిశల మెఱవఁ దల్లమీఁదన్ । నళ్ళు
లు సురనది దొలఁకి నెఱిఁజినుకులను గురియఁ దలమికొని తోలుమొగులు
తఱియనఁగ నృత్యం। బొలు నమరులలితగతి మెఱయుశివుఁ డజుఁ డమరుఁ
డుఱుఫలము లొసఁగు నని యొల్ఁగి నుతియింతుర్. ౨౩౫

లయ ॥ కరనికర ముఱువిటపవరము లనఁ గరతలము లరుణరుచిఁ దలిరులన గరజములు
పుష్పో। త్కర మనఁగ వనరుహజహరిదనుజమునిమనుజసురగగనచర
భుజగగరుడగణయక్షే। శ్వరుల కలిదము నొసఁగువరఫలము
లనిశము భరితమయి మధుసమయసురవరమహీజ। స్ఫురణకెనయనఁ
దనరువరదుహితనటనరతు బరమపరుఁ బరమగురుఁబరము నుతియింతుర్.

క ॥ సురపానభోంతకాసుర। వరుణానిలధనదరుద్రవందితచరణున్
ధరణిజలవహ్నిమరుదం। బరరవిసోమాత్మమూర్తిఁ బరము నుతింతుర్ ౨౩౬

వ ॥ అనియనేకప్రకారంబులం బరమభక్తియుక్తిం బ్రస్తుతింప దక్షునకుం బ్రత్యక్షుండు
ప్రత్యక్షుంబై తదీయాధ్వరఫలంబు సఫలంబుగాఁ బ్రసాదించి దక్షుం బ్రజాపతి
నియోగంబునంద నియోగించి. ౨౩౭

ఉ ॥ ధర్మచరిత్రతాకలితతత్త్వమయాధికదీప్తిదీపికా
నిర్మలినప్రభాపటలనిర్గళితాఖిలలోకపూరితో
త్కర్మతమిస్రుఁ డర్థిజనకల్పమహీరుహకల్పుఁ డూర్జితాం
తర్ముఖముఖ్యుఁ డత్యధికదర్పకదర్పహరుండు సన్మతిన్. ౨౩౯

క ॥ ఇష్టానిష్టవిముక్తుఁ డ। భీష్టఫలప్రదుఁడు సన్మునీంద్రారాధ్యుం
డష్టతనుపరమతనుమయుఁ। డష్టార్ధముఖాన్వయాబ్జహరితేజమునన్. ౨౪౦

చ ॥ భవమరణాతురాంబునిధిపారుఁడు ఘోరమహోగ్రసత్వసం
భవగతసాగరోత్తరణబంధురభూచరసేతుభూతస
త్త్వవిమలితాత్మతత్త్వపదపారగుఁ డాదిమునీశ్వరుండు స
త్కవిగమకిప్రశంసితుఁ డకారణమిత్రుఁడు పాత్రుఁ డిమ్మహిన్. ౨౪౧

క॥ రమణీరమణీయసురూ। పమయాంగజశస్త్రవజ్రపంజరనిభస
ద్విమలశివయోగతత్పరుఁ। డమలచరిత్రుండు మల్లికార్జునుఁ డెలమిన్. ౨౪౨

మ॥ విశదయశుఁడు ముక్తోద్వేగుఁ డస్పృష్టరాగుం। డశుభగతినివృత్తుం
డార్యుఁ డాగ్యోఘవర్యుం। డశనిధరవిలాసాయత్తుఁ డధ్యాత్మవిత్తుం।
డిశరకమలినీపూర్ణేందు ఁడానందుఁ డెందున్. ౨౪౩

గద్యము॥ ఇది శ్రీమజ్జంగమమల్లికార్జునదేవదివ్యశ్రీపాదపంకజభ్రమరాయమాణకవిరాజ
శిఖామణినన్నెచోడదేవప్రణీతం బైనకుమారసంభవం బనుకథయందు ద్వితీ
యాశ్వాసము.

శ్రీ

కుమారసంభవము.

తృతీయాశ్వాసము.

శ్రీకంధరపరతత్త్వా। లోకనతత్త్వరుఁడు నిశ్చలుం డఖిలసుధీ
లోకానందితకల్పా। సోకహరుఁ డగుమల్లికార్జునుండు నెగడ్తన్. ౨౮౪

వ॥ సకలభువనాధీశ్వరుం డైనపరమేశ్వరుండు హరిపరమేష్ఠిపురందరాద్యఖిలసుర
వరపరివృతుండై నిఖిలకైలాసాచలప్రభావవిజితరజతశిఖరిశిఖరమణిరమ్యహర్మ్యతలా
లంకృతోత్తుంగసింహాసనాసీనుండై భృంగిరిటపరిహాసపేశలాలాపప్రసంగాలాప
వ్యాకులితలలితహాస్యరసరసాయనపూరితాస్థానమందిరుండై పరమానందంబున
నుండెనంత నక్కడ. ౨౮౫

సీ॥ రోహిణాచల మనురూఢిగా కం దింత మహనీయరత్నసామగ్రి గలదె
వింధ్యాద్రితో నురల్ విరస మొత్తిగాక గ్రహచక్ర మద్ది యింత గడచియున్నె
హాటకరుచియుకా కమరేంద్రగిరి కింత పరమౌషధీప్రభాభాతి యెత్తె
హరుఁ డగ్రపతిచెలిమి కందుండెఁ గా కింత రమ్యమే వసియింప రజతశైలద్రిని।
మజుఁడు దనవిద్య నెఱ్ఱియఁ గుమారుండ్రు లౌండ్లు। వడ్డనేఁ గా కుర్వి దాల్పంగ భరమె
కనఁగ నగచక్రవర్తి మాహాత్మ్యవైభ। వాలయం బగుపేర్మి హిమాలయంబు.

వ॥ సురవరవాహినీధరుఁడు శుభ్రశరీరవిభాసి నీలకం
ధరపరిశోభితుండు గుణధాముఁడు దుంగతపుండు భూధరా
భరణుఁ డుమాసమన్వితుఁ డపారవిభూతిసమేతుఁడై మహే
శ్వరుఁడునుబోలె నొప్పు హిమవంతుఁ డనంతమహత్త్వసంపదన్. ౨౮౬

సీ॥ హేమాద్రివిస్తార మెంత సప్తాశ్వుండు నిచ్చలు నోరెల వచ్చునట్టె
తారాచలము ప్రవేకఁదన మెంత వింశతిబాహునిచే నెత్తువడియెనట్టె
పెరిఁగినవింధ్యాద్రి పెం పెంత కలశుఁ డెడగాల మెట్టిన నడఁగెనట్టె
నెగడుమంథరగిరినిలు పెంత కఱభోగి దీర్చినఁ జిట్టుఁ దిరిగెనట్టె
యనఁగ విస్తారమున ప్రవేశఁదనమునందుఁ. బెంపునందును నిలుపున బెఱనగముల
నుఱక తనలోన నవ్వుచు నున్నకరణి వెల్గుగు శీతాద్రి ప్రాలేయవిమలరుచుల.

చ॥ సురపురిరమ్యహర్మ్యమణిశుభ్రతరాగ్రవిరాజమానమై
యురుకనకాగ్రశృంగమున నొప్పినతారకపఙ్క్తి శీతభూ
ధరపతి చూడఁజూడ విదితంబగు నిర్మలినాంగభాతితో
నురగఫణాగ్రరత్నరుచిరోగ్రకపర్దధరేశ్వరాకృతిన్. ౨౪౯

గీ॥ శీతగిరిమీఁద మదకరుల్ శీత్కరించు। వెలుఁగు సవఘనారవ మని యొసఁగియాడు
నమ్మి పదపుబులు గడునొప్పు నగవిభునకు। బలసి పట్టినపింఛాతపత్రభాతి. ౨౫౦

గీ॥ శిశిరభూమిధరోద్దామశిఖరమణులఁ। గదిసి తారాగణంబులు గలసియున్న
మణిగణాన్వేషణంబు కీడుమణులు నావి। పాయఁ ద్రోతు రందవి గనుపట్టకున్న.

గీ॥ సన్నుతంబుగ నాహిమవన్నగంబు। గాంచనాద్రీంద్రు మెచ్చదు గంపురేని
కనకరుచి యేల యని చంపకప్రసూన। పరిమళాకీర్ణసౌవర్ణభాతి మిగిలి. ౨౫౨

గీ॥ విలసితోత్తుంగశశికాంతశిలలఁ గదిసి। యరుగు శశిఁ గని శిలలెల్లఁ గరఁగి పెరిగి
తెరలి పఱతెంచువట్టోడిఁ దేలిపాఱు। నుడుగణేశుండు వెండిపేరోడవోలె. ౨౫౩

గీ॥ సలలితం బగుశశికాంతశిలలనుచుబు। నింద్రనీలోపలద్యుతు లెనసి వెడల
పక్షులెల్ల సితాసితపక్షయుగళ। సహితమై మాడ నొప్పు మాసములవోలె. ౨౫౪

ఆ॥ నెగసి సుడిసి తావి మిగులుచుఁ దరులతాకలితపుష్పరజము గాలిఁ దూలి
పొలుచు నగవిభునకుఁ బొంపట్టుచేల నాకసము నేలుకట్టు గట్టినట్లు. ౨౫౫

గీ॥ పాయక గిరితటమునఁ వసియుచుండు। నున్నతద్విరదేంద్రంబు లొప్పుఁ జూడ
బర్వతాధీశుఁ డగుట నప్పర్వతంబు। బలసి కులగిరుల్ గొలువున్నభంగివోలె.

సీ॥ సవిలాసగతిఁ గ్రాలుజంగమలతలతో నడపాడునురగకన్యకలచెలువు
వెలుఁగొందుమణిపుత్రికలగేడ విహరించువరనిధానాధదేవతలచెన్ను
సానుసంగతమేఘసౌదామనులఁ గూడి ప్రోలపాడుఖచరాంగనలబెడంగు
మందారచందననందనసంగతి నెలసిన వేలమునితలనయంబు
మనసులురులుకొల్ప మందనాంగానోకహములఁ బొంది చూచునమరసిద్ధ
చారణాదివరకుమారాంగభూషణద్యుతుల హిమనగేంద్ర మతిశయిల్లు. ౨౫౬

చ॥ అరుదుగఁ జంద్రకాంతినిలయంబులలో విహరింతు రర్థిఁ దా
రరయుఁగ నెల్లవారికి బయల్పడితోఁపఁగ నందకొంద ఱ

చ్చెరువుగ నింద్రనీలరుచి చీకటిలోఁ దమియింతు రొప్పున
త్క్యరుతరలీలతో బయల నుండియు నెవ్వరుఁ గానకుండఁగన్. గా. ౨. ౧౮ ౨౫౮

మ॥ సరసచ్ఛత్రమహీరుహావళి నిజచ్ఛత్రాళిగా వచ్చుఖే
చరరాజన్యులు బాలపల్లవలసచ్ఛత్రావళిం బొల్చునా
మరుఁ గ్రీడింతురు లీల జంగమలతామధ్యంబునం గ్రాలుత
ద్వరకాంతల్ వనలక్ష్మి చెన్నలరు నా వర్తింతు రం దుమ్మలన్. ౨౫౯

ఉ॥ కలనుం గిన్నరగీతిఁ గూడ మృదురేఖం బాడుమత్తాళిసం
కులముల్ గింపురుషాంగనాతతి యెలుంగుల్ వించు భావించు మా
తెలుఁగుల్ నింపుగ నిచ్చకోవిలలు దేవేంద్రాంగనామంజుభా
షలతోడం దగుమాత్రమూట తెలమిన్ సంధించుఁ జిల్కల్ మొగిన్. ౨౬౦

సీ॥ ఊరుతమఃపటలంబు నుక్కడఁ బట్టిది యని నెఱి నిగ్గు గొను నింద్రనీలరుచులుఁ
బున్నమవెన్నెలప్రోదిఁ బట్టివి యని కాంతంబు లగు శశికాంతరుచులు
వెలుఁగొందు రేయెండ వీడుఁ బట్టిది యని రాజితం బగు పద్మరాగరుచులుఁ
గ్రొక్కారుమెఱుఁగులయిక్కపట్టిది యని హారముక్తాహారతరలరుచులు
ప్రచురమాధవోద్యానంబుపసిమి కెల్ల నాటపట్టిది యని గరుడాండరుచులు
మెచ్చి చూచుచు వేమఱుఁ బిచ్చలింతు రమరకన్యక లతులహిమాచలమున.

వ॥ అని వర్ణింపందగినవర్ణనలం గడచి సకలసుగుణమణిగణంబులు నిజఘనమణిగణం
బులతో బన్నసరంబులై వెలుంగునజాండకరండపూరితకర్పూరపాళీశలాకయుం

---

౨౫౯. ఛత్రవృక్షమునుగుఱించి: “ఛత్రివద్దండపత్రాయానాలినీచానచోన్న
తా। నుక్షీరా ఛత్రిణీనామా రసబంధకరీమతా” అని మంథానభైరవతంత్రము. ఇది
౬౪ దివ్యౌషధులలో నొకటి “ఛత్రిణీ త్రిశిఖా ప్రోక్తా వృక్షకందలతాత్మికా। రస
బంధే ఛత్రవృక్షో లతాకందే రసాయనే” ఖండకాపాలికతంత్రము.

౨౬౧. రేయెండ = ఈ రెండలు, బాలాతపము. రేయెండయను పదమునకు
వెన్నెలయనునర్థమున నాకుఁ బ్రామాణిక కవిప్రయోగములు చిక్కవయ్యె. కాశీఖండ
మున, “ఒకదీవిఁ గ్రోలుసంజ...నుదయించు మఱుసంజ యొండుదీవి। నొకదీవినిండు
చంద్రికలు మిన్నులు ప్రాఁకు నొకదీవి రేయెండ యుబ్బికాయు.” ఆ-౧. లోనున్నది.
ఇందు రేయెండ నిండుచంద్రికకు విరోధముగా నాతపార్థమున నుపయోగింపఁబడినది.
ఈరు అనుపదము వర్ణవ్యత్యయము విధిచే, రే। యయియగును. ఎండిగ। లేదిగె.
ఇత్యాదులు. ఈరెండ-రేయెండ యాపాంతరములు.

బోలె ఁదేజరిల్లు బ్రాలేయకుత్కీలచక్రవర్తి నిఖిలస్త్రీరత్నంబైన మేనక నిజాంగ సుహిమశైలంబుగాఁ బరమసుఖలీలఁ బ్రవర్తిల్లుచుండు నంతఁ బరమేష్ఠివరప్రసాదంబున.

క॥ మేనకకు నాహిమాద్రికి । మైనాకనగంబు పుట్టె మణికనకమయా
భానూనభాసమానిత । భానుద్యుతివిదితదివిజపతిగిరిపేర్మిన్. ౨౬౩

వ॥ ఇట్లుదయించిన మైనాకనగంబు కులిశకులిశపాతభీతిం జలనిధినిమగ్నంబైన నపగతపుత్రావలోకనసుఖతత్పరులై చింతించి. ౨౬౪

క॥ వారిరువురు సద్విధి శ । ర్వారాధనసేసి రతిశయస్థిరభక్తిం
గోరిక వదలక తమకడు । పార సతీదేవి కూఁతురై జన్మింపన్. ౨౬౫

వ॥ ఇట్లు పరమభక్తియుక్తి నారాధించినం గరుణించి నిజదేహవిదాహకరంబైన కోపానలంబునకుం బరమేశ్వరువియోగానలంబునకు శిశిరోపచారంబు సేయం దలంచినదియునుంబోలె హిమవంతంబునకుం జనుదెంచి దాక్షాయణి ప్రత్యక్షంబై వారికోరినవరంబు దయసేసి పరముదేహత్యాగంబు మెయిమెయిఁ గయికొనం దలంచి పరమపవిత్రక్షేత్రంబైన మేనకాదేవిగర్భంబునం దవతరించె నంత మేనకకుం గ్రమక్రమంబున. ౨౬౬

ఉ॥ తోరము లయ్యెఁ జన్నుఁగవతోన తొడల్ తనుకాంతితోన తె
ల్లారె విలోకనంబులుఁ గుచాగ్రతలంబులతోన యారు గ
ప్పారెఁ గచంబుతోన వలు లల్లన డిగ్గఁబడం దొడంగె శృం
గారముతోన పొల్పడరె గర్భవిలాసము మందహాసముల్. ౨౬౭

ఉ॥ అథవళాయతాక్షి విషమాక్షు సదాశివు నిచ్చ మెచ్చ నా
రాధన సేయఁగోరు నుడురాజశిఖామణిఁ జూడఁ గోరు భూ
మీధర మెక్కఁగోరు నెడ మేనక మానక భక్తియుక్తిగం
గాధరుఁ గొల్వఁగోరు మది గోరమనంబున గోర్కి గూడఁగాన్. ౨౬౮

సీ॥ కలుకొత్తి మిన్నంటి తెరఁగల గ్రమ్ముక్రొన్నురుపులఁ గురులపై విరులఁ బెనుప
మెఱుఁగుల ఁగ్రిక్కొనుకొటౌనెల ఁగేతకిదలములతో వేణి నెలవుకొలుపఁ
జెలువొందుపుటతోలుఁ జిత్రితాంబరవస్తుకాంచిదామకముతోఁ గటి నమర్పఁ
దలుఁపల వెలుఁగువేడలరత్నము లొప్ప హిమాద్రిమణిహారయష్టితోడఁ।

గదియ సురమునం గొడఁగొరుగర్భపంజరమున వసియించియును నిజరమణుఁడైన
యాశునర్థాంగ మెక్కటి యెక్కనెత్తు నగజకోర్కులఁ బెనఁగి మేనకయు నెలమి.

క॥ తరుణవిధూదయమునకుం బరిపూర్ణం బగుసుధాబ్ధిపగుసున నానుం
దరికిఁ గ్రమంబున గర్భము పరిపూర్ణంబయ్యె నిష్టఫలసంపదతోన్. ౨౬౦

వ॥ తదవసరంబున శుభముహూర్తంబున. ౨౬౧

సీ॥ వేలావనమునందు విలసిల్లువిద్రుమవల్లిక యుదయించువడువువోలెఁ
బూర్వదిక్సతి కతిస్ఫురణతో నుతసుధాకరరేఖ యుదయించుకరణివోలెఁ
ద్రిదివంబునందు సమ్మద మొందఁ గల్పలతాంకుర ముదయించునట్లువోలెఁ
దేవతానదికి శోభావహమ్ముగ హేమరాజీవ ముదయించురమణవోలె
వరవిదూరభూమి వైడూర్య ముదయించుతెఱఁగువోలె దిశలు తేజరిల్ల
మానినీలలామ మేనక కుదయించె రాజవదన శైలరాజకన్య. ౨౬౨

మ॥ వివిధామోదవిమిశ్రితానిల మొగిన్ వీచెన్ మరుద్దుందుభుల్
దివిరెన్ భోరనఁ బుష్పవృష్టి గురిసెన్ దేవాంగనాగాన ను
త్సవలీలన్ వినిచెన్ సమస్తభువనోత్సాహంబు సంధిల్లె ది
గ్వివరంబుల్ వెలిఁగెన్ నిధుల్ దెలిచె నుర్విం గౌంజస్మించినన్. ౨౬౩

వ॥ అంత హిమవంతుం డంతఃపురసహితం బనంతసంతోషరసాపూరితాంతరంగుం
డగుచు నిజోత్సవంబుతోన పురోత్సవంబు నొనర్చుచు దీనానాథవిద్వజ్జనంబుల
నపారవసుధారాసారంబులం దేల్చుచు నమందానందుం డగుచు నుండె నంత
పార్వతి శరచ్చంద్రరేఖయుంబోలె సకలజననయనేందీవరానందకరంబై వెలుం
గుచుం గ్రమక్రమంబున. ౨౬౪

సీ॥ పరమేశుమన ముద్దపరి ముట్టి సాధింప నెత్తినగతిఁ దలయెత్తఁ దొడఁగె
హరునూరుపీఠంబునం దుండు వెర విట్టి దనుగతి గూర్చుండ ననువు వడసెఁ
నొకధాత్రి తను దాల్ప నోపదన్ గతి ధాత్రిపై నిజధాత్రి చేపట్టి నిలిచెఁ
గలహంసకులమందగమనంబునయ మిట్టి దనిచూపుగతి నడపాడఁ దొడఁగె

---

౨౬౫. నడపాడ నడువ = "నడపాడ నేర్చిన నవకంపునునుదీఁగె" కేయూర
బాహుచరిత్ర. ౮౪.

రాజకీరములకు రసవంతముగఁ బలుకనేర్పు చెలువుకరణిఁ బలుకఁగలుచె
హిమనగేంద్రునింట నీడితైశ్వర్యంబు పెరుగునట్లు లగజ పెరుఁగఁ దొడఁగె. ౨౩

మ॥ స్ఫురదాలోకనదీప్తులం గణములం బొల్పొందఁగాఁ జూచుచున్
దరహాసద్యుతు లాననాంబుజముపైఁ దళ్కొత్తఁగా నవ్వుచున్
జరణాంభోరుహరాగదీధితు లిలం సంధిల్లఁ దప్టాడు న
గ్గిరిరాజాత్మజ తల్లిదండ్రు లను రాగిల్లన్ మదిన్ దాదితోన్. ౨౪

క॥ గిరిసుత దొలుపలుకుల సు। స్వర మొదవఁగ నోంనమశ్శివాయ సదాస్మ
ద్వరదాయ నమః శంకర। శరణు మహాదేవ నీవ శరణనఁ జొచ్చెన్. ౨౫

వ॥ మఱియు శైశవక్రీడావినోదంబులయందు. ౨౬

చ॥ తరుణులు చిల్కబొమ్మలును దంతపుబొమ్మలు మేలిగాజుబ
స్సరులును బ్రానిచొప్పికలు సగ్గడ నోలిన పేర్చి లీల జో
కురబొమరిండ్లఁ జేయు నగుగూళ్ళను। వండుచు బొమ్మపెండ్లి మా
సరముగఁ జేసి యాడ నగజాత శివార్చనసేయు నయ్యెడన్. ౨౭

వ॥ ఆనుకుమారి కౌమారంబునందు. ౨౮

సీ॥ హరుమ్రోల సద్భక్తి నాడుచోటన నాట్యవిషయమ్ము లన్నియు వెలయఁగఁ బెచె
లీల నీశ్వరుసంకమాలిక లాడుచో గీతభేదంబులరీతు లెఱిఁగె
శివురూపు పల్లఱుఁ జిత్రించి చూచుచో వినుతంబుగాఁ జిత్రవిద్యవడసె
శర్వాళిఁ జిత్రపూజలు సేయుచోటఁ బత్రచ్ఛేదకుసుమబంధమ్ము నేర్చె
మఱియు నఖిలలోకమాన్యంబు లగువిద్య లెల్ల నివ్విధమున నెసకమెసఁగ
నభ్యసించె నీశ్వరార్చనాజలమునహరుడు గురుఁడుగాఁగ నగతనూజ. ౨౯

వ॥ మఱియుం గౌమారానంతరంబున లేఁదీగెకుం గవ్వం బెక్కునట్లు పుష్పా
దావి వొందునట్లు చిత్రరూపంబునకు మెఱుం గెక్కువిధంబున నిఖిలజనమనో
రామం బగుచుం. ౩౦

చ॥ మలఁపఁగ నున్నకల్పలత మన్మథునారి నమర్చనున్నతో
మలతరపుష్పబాణ మహిమద్యుతిఁ జూడఁగ నున్నపస్మకు

త్కళి మలరంగ నున్న మధుమంజరి నా మదభృంగ్రితాంగద్యో
హాలకుచి నొప్పె గౌరి నవయౌవనసంగమలీల దాయఁగాన్. ౨౮౩

వ॥ ఇట్లభినవమధుసంగతిం దనరుప్రద్యుమ్ను నుద్యానవనంబునుం బోనియౌవనమదా
భ్యుదయంబున. ౨౮౪

క॥ పొలుపును నేపును సుస్థితిఁ। దలిరులయుం దేని లేదు తమ కుమవలనన్
నిలుకడయగు నని తత్పద। తలములు నెలసేననఁ బాదతలము వొల్చున్. ౨౮౫

క॥ సరసప్రవాళములపై। సరసిజరాగమణు లోలి సంధిల్లెనొ నుం
దరరాగలతాకందాం। కురములొ నా నంగుటములు కోమలి కమరున్. ౨౮౬

క॥ అరుణాంబుజదళములలోఁ బరగు తటిత్త్విషలు నించి పై నభ్రకముల్
పొర లెత్తి కదియమూసిన। కరణి నుమాదేవిపదనఖంబులు వెలుఁగున్. ౨౮౭

క॥ తననీచయోని పడుటే। లని సకళత్రము నుమపదారాధన గాం
దినవిష్ణుకమఠరూపము। లనఁ దగి మీఁగాళ్లు లగజ కందం బొందున్. ౨౮౮

క॥ సిందూరపిండములొ మరు। కందుకములొ సత్ప్రవాళకఫలంబులొ నా
నందము లై రాగలతా। కందము లన మడమ లచలకన్యక కొప్పున్. ౨౮౯

క॥ అతనుం డోఁప్రనిశివు వశ। గతుఁ జేసి భవాని మదనుకపదౌన లతిలోకో
న్నతి నాఁచికొనియె నో యను। గతిఁ జిఱుదొడ లమరు బ్రీహిగర్భాభములై. ()

క॥ స్మరమందిరమ్ము శోభా। కరమ్ముగ మెఱుఁగారుపసిఁడికంబము లనఁగాఁ
గర మొప్పు నగతనూజకుఁ। గరభోరువులు వొలుచు మదనకరికరలీలన్. ౨౯౧

క॥ గురుకుచవహనభరంబునఁ। బౌరిఁబౌరిఁ బేదకప్పు నటీగిపోఁ బోయిన ద
ద్భరవహనమునకు భరపడు కరణిం జఘనంబు సతికి ఘనమై యమరున్.

క॥ కనుఁగొని యూర్ధ్వరుద్ధ్రగుచు। లను విపులవహిత్రముల నపాంగజనార్థిం
జనఁ దిగిచి ముంచునుడి యది। యనఁ దగి యావర్తనాభి యద్రిజ కొప్పున్.

క॥ మారుమఘువేది మధ్యము। యారతియద్దంబు పిడియొ యన నెంతయుఁ బొ
ల్పారఁ గడు నలికమై నుకు। మారికి మధ్యంబు సింహమధ్యము గెల్చెన్. ౨౯౪

క॥ ఉదరమును చందనంబున । హృదయాంభోజాతనాళ మేర్పడి తనకుం
బ్పాదవి వెలిఁ దోఁచెనో యన । సుదతికి నూఁగారు దీగె సుందర మయ్యెన్.

క॥ పాఱఁగొను దలము జవ్వన । సిరిగ్రుచ్చములకెక్క నడువఁ జేసిన క్రొ
స్వరసోపానములనఁ ము । త్తరఁగలు దగు నంగజాబ్ధితరఁగలు వోలెన్. ౨౯౬

క॥ ఆంధ్రీ స్తనాపహాసులు । సంభృతమధుపాత్రము కుళ్ళ సదృశము లతినీ
రంధ్రములు గుచము లఖిలపు । రంధ్రీజనతిలక మచలరాజాత్మజకున్. ౨౯౭

క॥ కేళీవ గ్రహము లన రతి । కేళీసదనంబు లనఁగ గింశుకకళికా
మాలము లనఁ గామలతా । మూలము లన గాంభుభుజమూలము లమరున్. ()

క॥ శివునంగయష్టి నిరియఁగ । నవిరళముగఁ బట్టి ప్రాఁక నని కడు నెమ్మిన్
నిపుడు నవకల్పలతికల । పవిదిని మృదుబాహులతలు పార్వతి కొప్పున్. ౨౯౯

క॥ రుచిరాశోకదలద్యుతి । నచలజకరతలము లొప్పు నలిశయరాగో
పచితరతిరాజపల్లవ । రచితోభయమేఖలాడంబరంబులఁ బోలెన్. ౩౦౦

క॥ మరుచేత నుండి హరు నె । ల్వరు దుమచే నుర్విడి గెల్వ నా నని సుమనః
శరములు గరమ్ము నెఱసిన । కరణిఁ గరాంగుళము లచలకన్యక కొప్పున్. ౩౦౧

క॥ వరదము లగు కల్పలతాం । కురములు లా విషమాస్త్రనిశితకోరకవిశిఖో
త్కరము లనఁ గరజములు సుం । దరి కగు నరుణోత్పలాగ్రదలములఁ బోలెన్. ()

క॥ వినుతరుచిఁ బొల్చు నావన । మను నాదర్శంబు పిడియు ననిమృదులీలం
జను బోఁకపోదెయో యన । ఘనరుచి నగసుతకుఁ గంబుకంధర మమరున్. ౩౦౩

క॥ అమృతోద్భవులగు మీలో । నమరదు పగ యని సుధాకరాబ్జములకు గూ
టము దనముఖమునఁ జేసెనో । యుమ యన రదనాంశుగండయుగగతి పొల్చెన్.

క॥ మాలిత మగు గుడరసమున । నూలిన తుండీరఫలము యొగి తెనెతల
న్నాని మృదువై నపవడము । నానగ్రదిజ తొప్పు మోవి నయమై యొప్పున్. ౩౦౫

౨౯౭. ‘‘ఆంధ్రీకుచాలింగితః.........సోయం సంప్రతి రాజశేఖరకవిర్వారాణసీం వాంఛతే.’’ అని యాంధ్రీ స్తనములు కాఠిన్యమునకుం బ్రసిద్ధంబులుగా వర్ణింతురు.

క॥ కులిశద్యుతి కైన ముక్తా। ఫలతరలవిభాతితోడఁ బ్రతి యనఁ దుహినా
చలతనయకు గౌరికిఁ దంతకల వెలుఁగుచు శశిరరుచిరదశనము లొప్పున్. ౩౦౬

క॥ వదనాంబుజ మనువాణీ। సదనము మణిశ్రీ త్రియుగళసంకాశముత్రై
మదనకరముకురయుగరుచి। ముదితకు మృదుతరకపోలములు సెలునొందున్. ()

క॥ మనసిజవారిధి గట్టిన। కనకాచలసేతు వనఁగఁ గమనీయనకాలం
బనకర్ణిక నాశ్రయ నా। స్తమధ్యమునందు గౌరినాసిక యొప్పున్. ౩౦౮

క॥ తెలిమొగమునందు లోచం। తులపొలపం బమరునాచకోరకు లతులం
మలశశిబింబమునోఁ బడి। వెలలకచెలరారుచువిధు విధమున సతికిన్ ౩౦౯

క॥ హారము లంశ్రితభాసా। సారము లంసకలవస్తుసంపూర్ణాలం
కారంములు శ్రీగ్రీవ। కారంబులు చెవులు సుకవికావ్యము వోలెన్. ౩౧౦

క॥ ఆముఖలక్ష్మికిఁ జెట్టైదు। చామరలన దృక్చకోరచిజలనిధికి హూత
స్తోమ మనఁ బొలుచు నగజకుఁ। గాముధనుఃఖండభాతిఁ గరివంకబొమల్. ()

క॥ కొలనెల సుధారసంబునఁ। గప్పవోవఁగ నొరసి కడిగి కౌముదితోఁ గ్రొ
మ్మెఱుఁగుల విదల్చికొని పై। మెఱుఁ గిడున ట్లొప్పు నగజమృదునిటలరుచుల్.

క॥ అప్పొలఁతి కురుల శివు మన। సొప్పరి తనుఁ దగులఁ బెట్టునురు లన నెరులై
కప్పారి కొదమైతు మ్మెద। లుప్పయనము నేసి నట్టియొఱపున నొప్పున్. ౩౧౩

క॥ చమరీతతియుఁ గలాపులు। సుమకేశతమాలతరలతో గ్రాటవిలో
రమియింపఁగఁ దగునసఁ దగి। సమ మగుహరినవ్యనీలదలదలిసమమై. ౩౧౪

క॥ స్మరకలహంబునఁ బతిదేస। గిరిసుత దిర్యక్షైన నక్షకేళి మహోత్సవ
మరుఁడు దగిలించి గెలువఁగఁ। గర మమరిన ...... గతినింపొప్పున్. ౩౧౫

వ॥ అని యనేకప్రకారంబుల వర్ణింపం దగినవర్తనల కమరి. ౩౧౬

సీ॥ మధుసమాకలితమై మవ్వ మారినమారునవలత నా మేన నవక మెక్క
దరుణి చేసోఁకినఁ దావి పొంపిరివోవుతమ్మి నాఁ దగుసుగంధంబు నుడిసె
మది శరత్సంగతి మత్తిల్లి క్రాలురాయంచ నా మదమందయాన మమరెఁ

దాలిమి రసనేవ సోలి ముగ్ధాదుర్గాచిలుక [నా] వెడఁగొక్కుఁబలుకు లొప్ప
మరుఁడు శృంగారలక్ష్మిఁ జిత్తరపు నెఱయ । వ్రాసి తెమ్మెర లాయువు వోసినట్లు
సుందరాకృతిఁ ద్రైలోక్యశుభగ యయ్యె । శైలనందన యావనసంగమమున.

క॥ మెఱుఁగుల కచిరత శశికిం । గల్గయును మణికనకములకుఁ గాఠిన్యము లేఁ
బోలకుం గాఢము దక్కఁగ । మెఱుఁగెల్లను వచ్చి గిరిజమేనన నిల్చెన్. ౩౧౮

చ॥ తలతలఁ బ్రజ్వరిల్లు సితధామకళంకముఁ బాచి వక్త్రమం
డలరుచి పర్వె దిక్కులఁ గడల్కొని చూపుతు సంచలించి బి
ట్టులుకఁగ వాణి మన్నెరసి యొండొకభంగి సురంగమయ్యెఁ జూ
పులు పొలపంబు గైకొనియె భ్రూలత లంతకుఁ జెన్ను వింతగాన్. ౩౧౯

వ॥ మఱియును. ౩౨౦

సీ॥ శశిబింబమణిహేమసౌదామనీచయోత్కరకాంతు లన్నియు సరసి తెచ్చి
నవలతాపుష్పపల్లవబిసకోమలవిభవంబు లన్నియు వెదకి తెచ్చి
కర్పూరచందనకాశ్మీరమృగమదామోదంబు లన్నియు నుంచి తెచ్చి
పరివాదినీశుకపరపుష్టమధుకరారావంబు లన్నియు రాచి తెచ్చి
హావభావరూపలావణ్యసారముల్ త్రిభువనముల నేర్చి తెచ్చి నేర్పు
సూపఁ దలఁచి యాఁడురూ పజుఁ డొనరించె నని నుతింప నొప్పు నగతనూజ.

వ॥ మఱియు నఖిలలావణ్యపుణ్యాధిదేవతయు నశేషసౌభాగ్యలక్ష్మియు నపారగుణమణిగణభూషణానర్ఘనాయకమణియు నిఖిలభర్తృదారికావిమలముక్తాఫలహారతరలసరసీరుహరాగరత్నంబునుం బూర్ణయౌవనాలంకృతయు నై యొప్పు చున్న పార్వతిం జూచి హిమవంతుం డనంతసంతోషరసాపూరితాంతరంగుం డై.

క॥ వేద నిధానము గన్న । ట్లాదరితమునం దనూజ నగ్గించుచు నా
హ్లాదమున దగినవరుఁ డిం । ద్రాదిసురలలోన నెవ్వఁ డగునో యనుచున్. ౩౨౩

వ॥ డోలాయమానమానసుం డగు చున్నయెడ. ౩౨౪

ఉ॥ గొనకొని సామగానమునకున్ మెఱుఁగిచ్చు చతుస్స్వరంబులం
దెనకొని మ్రోయు వీణె మొరయించుచు రాగరసప్రవాహమో

---

౩౧౯. ఆ - ౩ - ౧౨౪. లేఁబోటు = పల్లవము.

యనఁగఁ బిశంగజూటరుచు లంబుదమార్గమునందుఁ బర్వఁ ఘో
రనఁ జనుదెంచె నారదమహాముని తద్గిరిపాలుపాలికిన్. ౩౨౫

వ॥ ఇట్లు చనుదెంచునారదమహామునిం గని యతిసంభ్రమంబున నెదురువచ్చి వినయ
వినమితోత్తమాంగుండై యాసనపాద్యార్ఘ్యాద్యశేషార్చనలవిధి నభ్యర్చితుం జేసిన
గిరిపతికి నమ్మునిపతి గరుణించి హితోపదేశంబు సేయందలంచి శివశక్తిభేదంబు
లు దెలిపి పార్వతిపూర్వప్రపంచంబు విశేషించి యెఱింగించి మఱియు నాతనికి
మనోనిశ్చయంబు సేయ నభిముఖుండై. ౩౨౬

క॥ ఈదేవి లోకజనని మ। హాదేవున కగ్రమహిషియై పేర్మి సురేం
ద్రాదుల కర్చితయగు నని। యాదేశము సేసి యమ్మహాముని సనియెన్. ౩౨౭

క॥ హిమవంతుఁ డెలమిఁ దైర్యము। క్రమము సలవడ నేలినంతకంటె మనోరా
గమున నిజతనయఁ గులదై। వముగాఁ గొనియాడుచుండె వదలక నెమ్మిన్.
వ॥ తదవసరమ్మున. ౩౨౮

గీ॥ సతివియోగాగ్ని మనములో సంతతంబు। దగిలికొని కాల దానికిఁ దనువు సేయఁ
దలఁచియో కాదు నిక్రమ దపము సేయ। వలచియో హిమగిరికి నీశ్వరుఁడు వచ్చె.

వ॥ ఇట్లు చనుదెంచి తదుపకంఠప్రదేశంబున నవతరించి. ౩౩౧

సీ॥ రసరసాయననిర్ఝరప్రవాహానూనగంగాప్రవాహశీకరములడరఁ
దనుపార నెలరారుఘనసారసురదారుమందారచంపకచందనములఁ
బలిన సర్వర్తుకఫలపుష్పపల్లవభరితలతాగుల్మతరువనముల
సురుచిరశశికాంతసూర్యకాంతానర్ఘ్యమణిహేమమయకుట్టిమస్థలముల
వంశరుద్రాక్షమాలూరకింశుకముల। హంసకీరమయూరవిహంగములుల
ఋష్యసారంగమృగచమరీమృగములఁ। బావనంబగుదివ్యతపోవనంబు. ౩౩౨

వ॥ కని యంత సహకారకర్పూరనారికేరనమేరుదేవదారు మందారపారిజాతజంబూ
జంబీరాశోకానీకలతామందిరాంతరంబున హిమవంతునిరంతరోపార్జితానంత
పుణ్యఫలంబునుంబోలె నవదాతశిశిరద్యోతితశశికాంతశిలాతలంబు సమాధిస్థా
నంబు స్వీకరించి నందిమహాకాళాదిగణముఖ్యుల నిజయోగంబులందు నియమించి.

గీ॥ హిమనగంబుపైఁ బొల్పొందు హేమశిఖర । మనఁగఁ దనరారు కెంజెడ ల్పెనచికట్టి
యందుఁ జుట్టినదివిజాపగామహత్ర । వాహమున నహిబంధంబు వఱల బిగిసి. ()

గీ॥ క్షీరవారాశి కెలఁకఁగిన కార్ముకముగుబు । కరణి శశికాంతవేదిపై గార్ముతోలు
పరచి విలసిల్లు నందుండి పరమపురుఁడు వొలిచె నొగిమొగుల్పైఁదటిత్పుంజమనఁగ.

సీ॥ పద్మాసనస్థుఁడై భావించి శోషణదాహనప్లావనతర్పణముల
దేహశుద్ధియాత్మప్రతిష్ఠలు విధియించి యాగమరీతి బ్రహ్మాంగవర్ణ
విన్యాసములు దీర్చి వీయాత్మదీపంబు ప్రణవసంపుటముగాఁ బ్రజ్వలించి
చపి బాహ్యవర్తన ల్విడిచి ప్రత్యాహారగతి మన స్సంతర్ముఖమ్ము సేసి
తన్నుఁ దానై కాంచి తనయందుఁ జేతోలయంబు చేసి నిశ్చలాత్ముఁడగుచు
మయసుఖామృతాబ్ధిమగ్నుఁడై పరదుండు నిరతిశయసమాధినిష్ఠ నుండె. ౩౩౬

కం॥ ఆధ్యాత్మమూర్తి బ్రహ్మహ । రిధ్యేయాత్మకుఁడు సురవరేణ్యుఁడు సకలా
రాధ్యుఁడయి తెనరు తాను స । మాధ్యవహితలీయమానమానసుఁ డయ్యెన్. ౩౩౭

గీ॥ తనకుఁ బర మొండు లేదనఁ దనరి వెలుఁగు । చుండుపరమేశ్వరుండట్లు దానుగ్రతపము
చేసి భక్తులు దనుఁ బ్రీతిఁ జేరవచ్చు । తెరువు దాఁ దీర్చి చూపెను తెలుఁగువోలె.

ఉ॥ అంతకుమున్న సన్నుతిఁ బురాంతకు రాక యు వచ్చి యున్న వృ
త్తాంతము మేలుగా నెఱిఁగి యా హిమవంతుఁ డనంతసంభ్రమా
త్యంతమనోనురాగమున నప్పుడు వాజిపరీరాథదంతిసా
మంతవిలాసినీస్వజనమంత్రిపురోహితభృత్యయుక్తుఁడై. ౩౩౯

వ॥ నిజాశేషకులకళత్రపుత్రీసమేతుండై చనుదెంచి పరమేశ్వరునిం గని ముహుర్ముహు
ర్నమితలలాటాలంకృతసర్వాంగుండై నిజదేశాదిసమస్తరాజ్యవిభవంబులు నీశ్వరు
శ్రీపాదంబులకు నివేదించి. ౩౪౦

కం॥ వినుతించు చున్నగిపతిఁ । గని గిరిశుఁడు సన్నయమునఁ గారుణ్యాలో
కనసాంద్ర సుధారసధా । రనిమగ్నునిఁ జేసి సురవరేణ్యునిఁ జేసెన్. ౩౪౧

వ॥ ఇట్లు చంద్రధీశ్వరుం డీశ్వరుకరుణామృతరసప్రవాహప్లావితుం డగుచు నీశ్వరారా
ధనానంతసంతోషితాంతరంగుండగుచు నుండు నంత నొంతకాలంబునకు రుద్రుం
డు గిరీంద్రున కనేకవరంబు లొసంగి నిజపురంబునకు కరుగు మని నియోగించిన.

క॥ వినియుఁ గానక యెన్నఁడును నినుఁ । గని యెఱుఁగరు హరిసరోజగర్భామరసం
ఘ్యమ్ములిట్టి నీస్వరూపముఁ । గని యిట్లే డంబాసి పోవఁగా నోపుదునే. ౩౪౩

వ॥ అని కరంబులు మొగిచి దీనాననయై యున్న యాకన్యకాభక్తియుక్తికిం గరుణించి సకలలోకాభీష్టఫలవృద్ధికేదారాత్మకుండగు కేదారేశ్వరుండు దన యిష్టవరంబున వనియించెద నోడకుండు మనిన దానికిం బ్రసాదం బిచ్చి. ౩౪౪

సీ॥ ఈబాల దన్నుఁ దా నెఱుఁగినయప్పటి యనన్యశరణ్యయై యహరహంబు
నిన్నె కొల్చుచుండు నీ వింద మాపుణ్యమునఁ జేసి వచ్చుట విని కుదమునఁ
జూడంగ వచ్చె నిక్కఁ జూచినకోలె భక్త్యావేశమునఁ జేసి జీవ మొదలఁ
జాలిన మీపొందు వాయనోపదు కాని తలఁకుఁ గాపున నిచ్చఁ జగినవరువుఁ
బనులు సేయుచుండుఁ బార్వతియుం దీనికి వరద యిచ్చగింపవలయు ననిన
నతనివిన్నపమున నంతకు భక్తవత్సలుఁడు సెమ్మనమున సంతసించి. ౩౪౫

వ॥ అదత్తప్రతివచనుండై నదానికి మహాప్రసాదం బిచ్చి యనేకమాణిక్యాకల్పలేపాంబరాలంకృతం బైనకన్యాంతఃపురంబులోన. ౩౪౬

క॥ ఆక్షితధరపతి శివుఁ బ్ర । త్యక్షముగాఁ గొలుచుచుండు మని తత్పరుఁడై
శిక్షించి గౌరి నందు సు । రక్షితముగ నునిచి నిజపురంబున కరిగెన్. ౩౪౭

వ॥ అంతం బార్వతియు నీశ్వరారాధనాసక్తయుక్తయై భక్తియు ననురక్తియు సంతసంతకు నగ్గలించుచుండె. ౩౪౮

సీ॥ చమరీజబర్హమార్జనులఁ బరీక్షించి నయమున సమ్మార్జనంబు సేయుఁ
గర్పూరతైలంబు గస్తూరికాకర్దమంబుల ననులేపనంబు సేయుఁ
గాశ్మీరమాంజిష్ఠగరుడాండహరినీలముక్తాఫలంబుల ముగ్గువెట్టుఁ
గుసుమపల్లవలతాతోరకంబులఁ జిత్రదామంబు లొనరించుఁ దావిమిగులఁ
బుష్పమందిర మొనరించుఁ బుణ్యవారి । సౌరభము లించి మణికలశముల నించు
నచలపతిసుత యవి నిట్టు లహరహంబు । శివున కనురక్తిఁ బరిచర్య సేయుచుండె.

చ॥ పొలుపుగఁ జంద్రశేఖరుతపోవన మంగజచక్రవర్తిదో
ర్బలమున ముట్టి చూఱగొనఁ బంచినదం డొకొ నాఁగఁ బొల్చి క

న్యలు దనుఁ గోల్చిరా నచలనందన సుందరలీల నిచ్చలుం
గొలుచుచు నుండె భక్తినహికుండలమండితగండమండలుఁ ౩౫౦

సీ॥ మొన లాఘవించి వాసన సల్లఁ బసిగొని లేఁదేటిగము లేఁగ్రుళ్లింపకుండ
నైడ సూటిగొని పేచి సుడియుత్తెమ్మెరలచేఁ బాడము పుప్పొడి వొలివోవకుండఁ
దరణిహాటమున మే డ్యెర్రలి పద్మినిమేన మొలతెంచు మధుమద మొలుకకుండ
మేల్కని గోమిని మెలఁగి మ్మెయుకిసిన బాదిగొన్నయకరువు సెదరకుండఁ
దెలిసి జక్కవ లొండొంటిఁ గలయుఁదారు। కలకలంబున రేకులుగదలకుండ
మున్న కొనివచ్చి గణికాసమూహితోడ। గిరిజ పూజించెఁ బసిఁడితామరల వరదు.

ఉ॥ చారుతరావధానసుతశాశ్వతకీర్తిరసప్రవాహసం
పూరితరోదసీకుహరుఁ బుణ్యసనాతనమూర్తి సజ్జనా
ధారు సమస్తలోకజనతానుతపాదసరోజపీఠు శ్రీం
గారభవారి నర్థిజనకల్పమహీజను మల్లికార్జునుఁ. ౩౫౨

క॥ అనవరతదానరతుఁ బా। వనతరశుభమూర్తిభక్తవత్సలు జనతా
వినుతమతిక్రమభవసం। గనివృత్తు మునీంద్రవరశిఖామణి ననఘుఁ

ఉ॥ సత్యవిలాసు నాదిముని సచ్చరితుం గవిగాయకాదిసం
స్తుత్యు ననూనదాననిరతుం గరుణాకరు సజ్జనాంబుజా
దిత్యు వినిర్జితాంగభవుఁ దీర్ణభవార్ణవు శేముషీసురా
మాత్యు సదాత్మయోగిజనమండను జంగమమల్లికార్జునుఁ. ౩౫౪

క॥ ధీమణి నాశ్రితజనర। క్షామణిఁ గవిగమకివాగ్మిగాయకనటచిం
తామణి సన్మునిగణచూడా। మణి నిహలోకవరనిటలతటనయనుఁ. ౩౫౫

వనమయూరము॥ మేరునగధీరు నిరమిత్రు సుచరిత్రుఁ
వారిధిగభీరు నిరవద్య జనవంద్యుఁ
చారుతరమూర్తి నతిశాంతు గుణవంతుఁ
మారహరు సర్వజనమాన్యు మునిమాన్యుఁ. ౩౫౬

గద్యము॥ ఇది శ్రీమజ్జంగమమల్లికార్జునదేవదివ్యశ్రీపాదపంకజభ్రమరాయమాణకవిరాజ
శిఖామణినన్నెచోడదేవప్రణీతం బయినకుమారసంభవం బన్నుకథయందుఁ
దృతీయాశ్వాసము.

శ్రీ

కుమారసంభవము.

చతుర్థాశ్వాసము.

శ్రీమదశేషమునీంద్ర। గ్రామణినుతచరిత్ర విగతకల్మష శివత
త్త్వామలమతిప్రకాశద। యామృతసరసీజుఁ మల్లికార్జునదేవుఁడా. ౩౫౭

వ॥ ఇట్లు పార్వతి పరమభక్తియుక్తిం దగిలి నిరంతరశుశ్రూషాతత్పర యగుచుండె
నంత. ౩౫౮

క॥ వినుతింపఁ గామసుఖసా। ధనముగ గౌరిఁ జంద్రధరుఁడు తపస్సా
ధనముగఁ జరించె నుత్తము। లనయము విపరీతచరిత్రులైనను జనదే. ౩౫౯

వ॥ ఇట్లు పరమేశ్వరుండు తపోవృత్తిం దగిలి జగద్వ్యాపారంబు లారయ కునికిం
జేసి తారకాసురుం డనుఘోరాసురుం డేచి హరిపరమేష్ఠిపురందరాదుల
కజేయుండై సకలజగజ్జనంబుల కనేకోపద్రవంబులు సేయం దొడంగిన. ౩౬౦

క॥ వాసిపటుదండముల్లు క్రమ। రాసీకము లప్పగింప కపగతరాజ్య
శ్రీనిలయులై పితామహుఁ। గాంచఁగ జని రెండుఁ బొందుగానక భీతిన్.

వ॥ తదవసరంబున. ౩౬౨

సీ॥ మ్రొగిఁ దముఁ బడసినమునులమూర్తుల మీఱి ధర్మశాస్త్రదు లుఁసూర్తములు దసర
మణిదీధితులపెంపు మాయించి సాలోక్యముక్తులు తనుతేజములు వెలుంగ
వాణివీణారుచి వారించి సామగానంబులు శ్రుతులఁ దియ్యంబుఁ బెంప
మృగమదాదులతావి మగిడించి నుడిసి నిజాననాంబుజగంధ మతిశయిల్లఁ
జామరగ్రాహిణీకరచారురత్న రుచులు వెలుంగజేయక వాశరుచులు వాలఁగ
గనకమయపద్మకర్ణికాగ్రమున విశ్వకర్తసుఖలీలఁ బేరోలగమున నుండె.

వ ॥ ఇట్లు శతానందుండు సదానందకందళితహృదయారవిందుండగుచున్నంత బృందారకబృందంబు గాందిశీకులై కంది తదీయాస్యనారవిందమకరందంబుల కెఱగునలిసందోహంబునుంబోలె నెఱగి నానావిధస్తుతిరవంబు లుల్లసిల్లి యసభయ మభయ మనుచున్న దేవేంద్రాదిగణంబులం గని పిలిచి కరుణించి యోడక లెండని. ౩౬౪

క ॥ మీ కింత వంది కందభ । యాకులతం బొందె నిగ్గతైశ్వర్యులరై
రాకకుఁ గారణ మేమి త్రి । లోకాహితదనుజతతికి లోఁబడరువరే.

వ ॥ అని తమవచ్చినకార్యస్వరూపంబున కనురూపంబుగా నానతిచ్చినవాక్పతికి బృహస్పతి నిటలతటఘటితకరకమలముకుళపుటపలసితుండై తారకాసురుబారిం బడి తమబ్రదికి వచ్చినవృత్తాంతం బెల్ల నెఱింగించి వానిదోషవిశేషంబులు విజ్ఞాపింపందలంచి యిట్లనియె. ౩౬౬

సీ ॥ వేల్పుతోడుత గల్పవృక్షముల్ పెకలించి కొనిపోయి తన కుపవనము జేసెఁ
గనకాద్రి గొనిపోయి తన కెక్కుడైయాడ నిజారామభూమిఁ గ్రీడాద్రిఁ జేసె
నమరారి దనపేరియుచ్చులు వెట్టించి సురధేనుసమితిఁ గీలరము సేసె
గరుడోరగామరతరుణుల నందఱఁ జేకొని తనవిలాసినులఁ జేసె
వేదవిహితవృత్తి విప్రుల నుడిగించెఁ దత్సుతులపురుషభక్తి సలుప్ప నుడిచెఁ
బుణ్యకర్మ ముడిచె భువి నిట్లు నిఖిలాపకారకుండు బలిమిఁ దారకుండు. ౩౬౭

మ ॥ తనతేజం బహిమాంశువై తనమహత్త్వం బావసంస్తోమమై
తనకోపోన్నతి రుద్రులై తనమహోత్సాహంబు సిద్ధాదులై
తనచె స్నశ్వమలై వెలుంగఁ దనదోర్దర్పంబు దిక్పాలురై
చన గీర్వాణనియోగము ల్గొని నిజేచ్ఛం దాన పాలించెడున్. ౩౬౮

క ॥ అనిమిషపురముల నెల్లం । దనబలునాయకుల నిల్పదలఁచినవాఁడై
దనుజేంద్రుఁడు గోల్కొనినీ । కనిశముఁ బోఁదోలుచుండు నమరగణంబున్. ( )

క ॥ ఇలఁ జిత్రము తారకుకర । తలసంగతమైనఘోరతరవారి నీర
న్నిలు పగుఁ దనుఁ జూర కడరిన । దల్లముడుక యగు న్విరోధితతి కబ్జభవా. ౩౭౦

---

౩౭౦. “ దెసలు చూడఁగనుండె దిగ్గను చక్రసమూహంబునకుఁ దలమునకలగుచు......వెన్నెలనిట్టదోఁచె.” నిర్వ-౭-౬.

చ॥ పలుపలుతారకుండు సురపాలపురంబులు గాల్చుధూమప
ఙ్క్తులు పయిఁ గప్పుచున్న బెనుధూపటమై పొగసోఁకి కందెఁ గా
కలవత్తు వానితోడి శ్రగ నజ్జుఁడు గందఁగ నీయలంతినీ
రులె మొగపెట్టి కాసురవిరోధికి నోడినవార వోయుగా. ౩౨౧

గీ॥ పోరఁ దన కోడిపాఱునీహారరోచిఁ। బట్టుకొని పోయి దానవప్రభుఁడు బిట్టికి
వారి కెల్లను న్యోగ్యులవానిఁగాఁగ। సురము సై జీడి నిట్ట్రియ చొచ్చెత్తివిడిచె. ౩౨౨

క॥ ఆలమున నసుర చిచ్చును। గాలియుఁ గొని కవియుననుట గల దెదిరిరిపుల్
గాలుదురె దీని ఁగనుకనిఁ। గూలుదు రందేని నర్క తూలమ వోలెన్. ౩౨౩

క॥ సురగరుడోరగవిద్యా। ధరపురవరసతులతోడ దనుజేశ్వరుఁకిం
కరులు రమింతురు దోషా। చరులకు వెలిలోపు గలదె చతురాననుఁడా. ౩౨౪

క॥ ఇప్పుడు నీ కే మిన్నియుఁ। జెప్పిన నందేమి దనుజుఁ జేకొని దయతో
నెప్పుడు వర మిచ్చితి నీ। వప్పుడ మది నీడవిడిచి తమరుల నెల్లన్. ౩౨౫

క॥ కాలవశంబునఁ దనుజుఁడు। గాలునిఁ గీడ్పఱచె బలిమిఁ గాలుని నోర్చెన్
గాలుని తేజ మడంచెన్। గాలుఁడ తా నయ్యె నెల్ల కడలును బేర్మిన్. ౩౨౬

క॥ గోపాలక విను మిప్పుడు। గోపాలకు లాదిగాఁగ గుత్సితమతులై
గోపాలకు లెల్లను జెడి। గోపాలకు లైరి దారకున కతిభీతిన్. ౩౨౭

క॥ విషధరుఁడు హరియుఁ దక్కఁగ। విషధరసురగరుడయక్షవిద్యాధరత
ద్విషధరపదచరు లాదిగ। విషధరులై రిప్పు డసురవీరునగళ్ళన్. ౩౨౮

సీ॥ వృద్ధునెద్దుఁ గొని గాడ్పుమృగము బండఁగిఁ జేసి రొలయించి నెలలోనియిట్టినేయు।
గౌరివాహనము దిగ్గజముల కుసికొల్పి విడిచి సింహముఁ బట్టి వేటలాడు
హరిఁ ద్రోచికొని పోయి గరుడుండు డేగగా విడుచు భేరుండాదివిహగములకు
జముపోతుఁ దెచ్చి భాస్కరుతేరిమావుల నెగిచి నుగ్గాడ వేయించి చూచు

౩౨౯. గాడ్పుమృగము, జింకయనుటకు :—

"తద్వ్యఘాస్వకరన్యస్తచిత్రపత్రలతాంకితః। అసౌ విహారహరిణః కింస్యాదనలసారథేః" అనిసాహసాంకచరిత్రము. "ప్రవహనామకమహాపవనవాహనమైన మృగముగాఁబోలు నీమృగముతరుణి" నై-ఆ-౭.

చుండు రేయుఁబగలు నొండువినోదముల్ విడిచి సురల మీఁదివేఁట దగిలి
తారకుండను రిపువిదారకుం డనివార్యవిక్రముండు దనుజచక్రవర్తి. ౩౭౯

క॥ ఇనశశితేజంబుల జగ । మనిశము విధి నడపు టెంత యని వాని మహిం
జననీక తారకప్రభ । జననడపెడి మిన్ను మిగిలి సామర్థ్యమునన్. ౩౮౦

క॥ కోపించి సురల వెలువడ । ద్రోపించె సురారి బలిమి ధూర్జటి నీళ్ళన్
మోపించె విష్ణుఁ బసులం । గాపించెను మిను నొకయుగడఁ బ్రాపించెన్. ౩౮౧

మ॥ హరుఁ డాదైత్యుని కోడి చన్నసడి వాయుంగాక మోక్షార్థమే
విరసంబై నతపంబు సేయఁదొడఁగెన్ విష్ణుండు తద్బాహువీ
కరదంతాహతి దీర్ఘనిద్ర సనియెం గా కింతకాలంబు సా
గరమధ్యంబున నిద్రసేయునె జగత్కల్యాణకాంక్షాత్ముఁడై ౩౮౨

క॥ మందారారార్కాలయుగులు । మందారారార్కావనీజమయ మయ్యె సదా
నందనవనజావాసము । నందనవనజాకరాభినందిత మయ్యెన్. ౩౮౩

సీ॥ అనిమిషపతి పుర మనిమిషాస్పద మయ్యె ననలు ప్రోలెల్లను ననలమయము
ప్రేతాధిపతివీడు ప్రేతసంగతము పలాశను నెలవు పలాశయుతము
పవనీశునగరంబు వనచరాకీర్ణంబు మారుతాలయమ్ము భీమారుతంబు
కనకాధిపతివీడు కనకోదితంబు శివావాస మెల్ల శివాన్వితంబు
సేసెఁ గానఁ దారకాసురుదెస విపరీతవృత్తి లేక రిత్త దూఱు
లేఁటి కవిన నాసురేశ్వరామర్త్యవక్రోక్తి విని సరోజయోని నగుచు ౩౮౪

వ॥ నిజవరపరిభావంబున దారకుండు ప్రబలుండగుటకు సంతోషించియు నిఖిలజగద
పకారుం డగుటకుం గోపించి తద్వధోపాయంబు విచారించి కని. ౩౮౫

చ॥ వెలయును మామహేశ్వరులవీర్యమునం దుదయించు నట్టిదో
ర్బలకలితుండు గాని సురపాలకవిద్విషుఁ దారకాసురున్
గెలువఁడు పోరిలో మకరకేతనుఁ బంపుఁడు వారికిం దప
శ్చలనము సేసి మైవడిఁ బ్రసంగము సేయ జగద్ధితంబుగాన్. ౩౮౬

వ॥ అని తమకుం గరుణించి చతుర్ముఖుండు హితోపదేశంబు సేసిన దానికి మహా
ప్రసాదం బని వీడుకొని. ౩౮౭

క॥ తమ కప్పుడు త్రిభువనరా । జ్యము నేకుత్రి నంతకంటె సంతోషముతో
నమరతతి గొల్చి చనుదే । నమరేంద్రుఁడు వచ్చెఁ బేర్మి నమరావతికిన్. ౩౮౮

వ॥ ఇట్లు వచ్చి పచ్చవిల్తు రావింపం బుచ్చినం దదాజ్ఞాప్రేరితుండై కుసుమాయుధుం డాక్షణంబు కదలి. ౩౮౯

ఉ॥ పూవులతేరు జక్కవలు పూన వసంతుఁడుఁ దాను నెక్కి కీ
రావళి కోకిలాళి మలయానిలముం దనుఁ గొల్చి పొల్చి రాఁ
గా వరమీనకేతనము క్రాల నళివ్రజశంఖకాహళా
రావములుం జెలంగ నమరావతికిం జనుదెంచె నున్నతిన్. ౩౯౦

వ॥ ఇట్లు శృంగారయోని శృంగారరసప్రవాహంబు మేరదప్పి కప్పిన ట్లుప్పరంబు సొత్తెంచు నప్పు డతిసంభ్రమంబున వజ్రాయుధుం గనుంగొని. ౩౯౧

ఆ॥ పడఁతు లెల్లఁ గామపరవశలై రతి దగు మనోజుఁ జూచి మగలు గరము
ప్రీతి దగిలి కంటబేట్టంబు గొని సురపురిజనంబు లెల్ల విరలిగొనిరి. ౩౯౨

వ॥ ఇట్లఖిలజనసమ్మోహనాకారుం డగుసమ్మోహనాయుధుండు వజ్రాయుధునాస్థానరంగంబు దఱియం జొత్తెంచి. ౩౯౩

శా॥ రంభాద్యప్సరసౌఘసంస్మరసపూరస్ఫారనేత్రామలో
జ్జృంభాంభోజసహస్రభోగఫలభాసిం దారకోన్మూలనా
రంభాయత్తసుచిత్తు నిర్జరధునీరాజీవమాలాధరున్
జంభారాతిఁ బురందరుం గని మనోజాతుండు ప్రీతాత్ముఁడై. ౩౯౪

గీ॥ తన్నుఁ గని యనిమిషులై రొ మున్న యెరొ । నాఁగ ననిమిషదృష్టిని నాకిసమితి
దగిలి కనుగొని వారిచిత్తములఁ దనకు । నెఱగ నమరేశునకును రతీశుఁ డెఱఁగె.

వ॥ ఇట్లు సురరాజు వలరాజుసుందరాకారంబు గని ముదితహృదయుం డగుచు సముచితాసనతాంబూలదానసన్మానాదులం బ్రహృష్టమనస్కుం జేసిన సురపతికి రతిపతి నిజభుజాకలితపుష్పకోదండకౌశలోన్నతి నెచ్చి మహోత్సాహంబున నిట్లనియె.

మ॥ అతినిష్ఠాపరుఁడై సురేంద్రవిభవవ్యాసక్తి నుగ్రాధిక
వ్రతముల్ చేసి ధృతిన్ నడచు మున్నెవ్వఁడైనన్ శుభ

స్థితి నెందేనియుఁ గల్గినం బనుపు నన్ శీఘ్రంబ పుష్పాస్త్రసం
హతి విచ్ఛిన్నమనస్కులన్ విషయమాయాగ్రస్తులం జేసెదన్. ౩౯౮

క॥ పరమపతివ్రతలై సుర। పురములు సాధింప నున్న పుణ్యస్త్రీ లె
వ్వరు గలరు చూపు చూతాం। సురశరహతిఁ దిరులు మరులుగొలిపెద వారిన్.

చ॥ అనుపమరూపయౌవనమహాగుణవైభవలీల నెవ్వరిం।
గనుగొని మెచ్చ కున్నవరకన్యక గల్గిన దానిఁ జెప్పు నీ।
పనిచినవాని వేలగొని హైఁబడఁ జేసెద నీవు దన్నుఁ గ
ల్చిన నొరుఁ దాను గిల్చి చనుచేడియ గల్గినఁ జూపు తెచ్చెదన్. ౩౯౯

చ॥ వలయుజనాలి కెల్ల మును వశ్యులఁ జేసితిఁ బుష్పబాణకౌ
శలమున నూర్పకాదిరిపుసంహతి నోర్చితిఁ దీవ్రసాయకా
వలిఁ ద్రిజగంబులందు వశవర్తులు భీతులు గాని నాకు న
గ్గల మొరు లెందు లేరు విను కౌశిక నేర్పున విక్రమంబునన్. ౪౦౦

సీ॥ జలశాయి ననుఁ గన్న జనకుండు హరి చక్రియైనను స్వామికార్యంబు గాఁగ
వేదజడుం డైన విధి పాశసంయుక్తుఁ డైనను నాదుమహోత్త్స్వ మమరఁ
బరమతపోనిధి పరమేశుఁ డుగ్రాత్ముఁ డైన నపారశౌర్యంబు వెలయ
మఱియు నమర్త్యాహిమర్త్యాధిపతు లెంతశుచులయ్యు నాయుధశూరులైన
నీక్షణంబ సతుల కెలఁగింతుఁ బుష్పాస్త్రకౌశలమున నదియుఁ గాక పోర
నీసుదక్షు నీకు నెఱిఁగింతు నత్యుగ్రబాణశక్తిఁ దన్నుఁ బంపు దేవ. ౪౦౧

క॥ వెరవున భుజశౌర్యంబున। సురవల్లభ పనుపు నీవ చూడఁగఁ బరమే
శ్వరుసైన నోర్తు బెలసుర। నరఫణిదివిజాధిపతులు నా కెదురదురే. ౪౦౨

వ॥ అని నెనరుముట్టం బూనినకుసుమాయుధుపూనికి వజ్రాయుధుండు ఘనంపఱిచి తారు తారకాసురుచేతం బరాజితులై పరమేష్ఠిముఖువుఁ జొచ్చినవిధంబును విధి తద్వధ కుపాయం బయ్యుమామహేశ్వరులవీర్యసంభవుం డైనకుమారుం డగు నని హితోపదేశంబు నేయుటయు హరగిరిజలు నైష్ఠికానుష్ఠానులై హిమవంతంబున నున్నవారు వారికి సంగమంబు నేసి జగద్ధితంబు సేయు మిది యనన్యవిషయంబు నీవలన నకాని యొరునకు సాధ్యంబు గాదు కావున నిన్నుం బ్రార్థించితి నెట్లనిన. ౪౦౩

మ॥ ధర నత్యుత్తము లైనధీరులమనస్తాపంబు వాప న్మహా
పురుషానీకము రోపుఁగాక మహి నల్పుం డోపునే యుద్ధరా
ధరనైదాఘనితాంతదాహ ముడుపన్ ధారాధరానర్గళో
త్కరధారావళిగాక యార్ప నగునే గండూషతోయంబులన్. ౪౦౪

వ॥ అని తన్ను నగ్గించు చున్నసురవల్లభుం జూచి రతివల్లభుండు విజృంభించి. ()

చ॥ పరమతపం బడంచి మఱి పార్వతియం దనురక్తుఁ జేయు మా
యిరువురకుం గుమారుఁ డుదయించిన మాపగ దీర్తు నంచు న
చ్చెరువుగ నన్నిదొంతులును జెప్పఁగ నేఁటికి వానిపై సురే
శ్వర ననుఁ బంపు మీక్షణము చంపెద మీపగదీర్తఁ దారకున్. ౪౦౫

క॥ తారకునోర్వఁగ వేలుపు। వారకుఁ బడయంగ సంగమము సేయను ము
న్నారలఁపై బంపనినాఁ। డారిపుపైఁ బంపు మాతఁ డధికుఁడె నాకున్. ౪౦౬

వ॥ అనిన సురేంద్రుండు నీ కసాధ్యం బెందును లే దైనను బరమేష్ఠివచనం బలంఘ
నీయం బగుట నిదియ మనకుం గర్తవ్యంబు దీని కొడంబడవలయు నని ప్రార్థిం
చిన నవ్వని గైకొని నా కిది యేమిగహనం బని దర్పకుండు దర్పించి. ౪౦౭

గీ॥ శూలినేకొన్నతప మెల్ల స్థాలిసేసి। యతనిదేహంబునందు సా మాలిఁ జేసి।
కామకింకరిఁ జేసి నాకడిమిసేయప। గంటి నీప్రస్తవము దీర్పఁగంటి నెలమి.

క॥ నాకుం దగిన కెలసంబు గంటి దీని కింతకు మెకొంటి ఁధాంబూలంబు దయ
సేయు మని వసంతసహితంబుగా వలరాజు సురరాజుచేత నపారసత్కారం
బులు గొని వీడుకొని చనుదెంచునంత నిక్కడ. ౪౧౦

చ॥ రతి మఱిఁ దల్లడిల్లి పతిరాకయ వార్చుచు నంతకంత క
ద్భుతములు దుర్నిమిత్తములు పుట్టుచు నోలి నిజాంగసంగతో
ర్జితభయదానురాద్యశుభచేష్టల కెంతయు బెగ్గలించి దుః
ఖిత యగుచున్నచో మకరకేతన మంబరవీథిఁ గాలఁగన్. ౪౧౧

క॥ అలిగానము మదకోకిల। కలనాత్తోద్యమును శుకస్వనఘనమం
గళపాఠరవము ఘోరనఁ। జెలఁగఁగ రతిఁ। గానవచ్చెఁ జిత్తజుఁ డెలమిన్.

క॥ పతిఁ జూచి రతి నిజాంత। ర్గతఖేదం బెలమి మఱపుగా నిడి కాలో
చితవచనాంతరముల సుర। పతి గడువెస నిన్ను నేమిపని రాఁ బనిచెన్. ౪౧౩

వ॥ అని తఱిమియడుగు చున్నరతిముఖవికారంబు గని మనసిజుండు మనంబునం
గుసురుకొనుచుఁ జిఱునవ్వు నవ్వుచు నిట్లనియె. ౪౧౪

చ॥ బెదరుచు నంతరంగమున భీతికిఁ గందువడంబునుట్టి ప
ల్కెదు పొరపొచ్చెముల్ వెఱపుఁ గేనముఁ జెయ్యుల కోలి నెత్తువె
ట్లెదు పడి మోవియుం గరువటిల్లెడు నీమది నింతదల్లడం
బొదవుడి దేమిగారణమ యుగ్మలి నా కెఱిఁగింపు మేర్పడన్. ౪౧౫

వ॥ అనిన దివ్యాంతరిక్షభౌమాంగికాద్యనేకదుర్నిమిత్తంబులు నిర్నిమిత్తంబ పుట్టు
టెఱింగించి దీనాననయగుచు నీపోయివచ్చినకార్యం బెఱింగింపు మనినం బెద్దయు
విశేషంబులే దయ్యుమామహేశ్వరులతపోభంగంబు సేయు మనిన దానికి మెయి
కొని వచ్చితి ననిన విని రతి యుదరిపడి యుల్లంబునం దల్లడిల్లుచు. ౪౧౬

సీ॥ మనకులదైవ మన్ మన్నన లేదేనిఁ ద్రిభువనారాధ్యుఁ డన్ తెంక లేక
పరమయోగాత్ముఁ డన్ భక్తి లేదేనియు సర్వేశ్వరుం డనుశంక లేక
యజశిరోదళనుఁ డన్నదరు లేదేనియుఁ గాలారి యనునోటికండ లేక
విషమాంబకుం డనువెఱపు లేదేనియుఁ బ్రళయాగ్నిరుద్రుఁ డన్ భయము లేక
పంచె నట్టియుగ్రుపై నిన్ను నదిమీఁదఁ బోయి తనకు లగ్గఁ బోయి లగ్గ
వచ్చునే ప్రఘానవైరాన మరణంబు ధ్రువ మనంగ వినఁడె దివిజవిభుఁడు. ౪౧౭

చ॥ విడ్డపక పంచె నాకఁడొకయేలినవాఁ డని పూనికాఁడవై
పోడువఁగఁ బోయె దీవు నొకపోటరిమూఁటవ నీకు నక్కడన్
మృడుఁ డొకయెల్లిదుం డకటు మెచ్చక సింగపువేఁట లాడఁగాఁ
గడఁగెద రిట్లు నైనఁ దుది గాకెడ నింద్రుఁడు నీవు దక్కఁడే. ౪౧౮

౪౧౪. తఱిమి=నిర్బంధించి «కీడుగాంచి...నొండెండ్లు లేదని। తఱిమి యడుగుటయును వెఱపువాసి" నిర్వ-ఆ-౮. «ఇత్తెఱంగుననూఱార్చి యింతిఁదఱిమి। యల్లనల్లనదోకొని" నిర్వ-ఆ-౯. ౪౧౫. ఒదవుడు=ఒదవుట. ౪౧౭. ఇట్టి సంధికి:— అన్నిష్టసఖియూదియున్నదాని" భార. ఆ౨. «వైరేణమరణంధ్రువమ్మనంగదివిజవరుడు వినఁడె." అనునది పాఠాంతరము.

క॥ ఆనాకంబున గలయ । మ్మానిను లందఱును నీకు మన మిడ్డి యున్నం
దాని సహింపక సురవిభుఁ । డీనెపమునఁ జంపఁ దలఁచి యీపనిఁ బంచెన్.

క॥ నినుఁ జూచినకన్నుల సుర । వనితలు దనుఁ జూడకున్న వాసవుఁ డలుకం
జని చానిన్ బంచినఁ జోఁ । జను నే యాతనిచలంబు సాధ్యము గాఁగన్.

చ॥ త్రిదశులు విల్చి పంపు డొకతేజమ్ముగాఁ గొని దేవదేవు నె
ల్లిదముగఁ జెప్పి యింతగాని లేవడిలేచెదు ప్రాణగొడ్డ మా
డెదు మది నోటుకండ సెడి డెప్పరికంబులు సేసె దిట్టిక్రొ
వ్విదములు దక్కు మీపలుకు విష్ణుఁడు లక్ష్మియు విన్న మెత్తురే. ౪౨౧

గీ॥ హరుఁడు నెపమగ్గి చూచుదు నాకు ణంబ । యఖిలజగములు సంహారమగుర యమున
సట్టియుగ్రుపై నటెవ్వోయె దకట లగ్గ । మేలుమే లెంతమీ లెంతిమీలఁ ద్రాగు.

క॥ కనుకట్టిక నిట్టిక నమ । లినవిశిఖుని దేవతావలికిఁ బూనితి నే
నని రుద్రున కులుక పైఁజని । చెనయుట శిఖిశిఖల మిడుత సెనయుట గాదే. ()

వ॥ అని పరమేశ్వరు నెఱింగించుచున్నరతిం గనుంగొని. ౪౨౪

ఉ॥ ఏ నలరమ్ము లొగ్గఁ బరమేశ్వరుచిత్తము గౌరిచిత్తముం
దాన కరంగి కూడ మఱి దానికి సందియు మేల వెండియు
బూనెద మూఁడులోకములఁ బుట్టనిపూనికి వారిమేనులు
న్నానుగఁ గూర్తు నొక్కటిగ మార్గణకౌశలభావ మేర్పడన్. ౪౨౫

గీ॥ జగము లెల్లను నాయాజ్ఞ మిగుల కునికిఁ । గనియు వినియు నెఱుంగుదు వనజనేత్రి
యింతభయమునఁ బొంద నీ కేల మది భు । జంగభూషణు నబ్బాటగొంగఁ జేసి.

---

౪౨౧. పంపుడు=పంపుట. ౪౨౨. మీలనుమీలుద్రాగుననుటకు: "మండలనాథునాజ్ఞకు సమస్తజనంబులు నోడి పాఁడిమై । నుండక మేరతప్పి బలియుండు బలున్ మనసీక పెద్దమీన్ గొండికమీను ద్రాక్రియ గ్రొవ్వునఁ జంపుచునున్న ప్రేఁకమ । మ్మండలనేలియుండ మతిమంతులకుంజరపక్ష భైరవా" అని భద్రభూపాలుని నీతిశాస్త్రముక్తావళి. మఱియు "తగరు కొండమీఁదఁ దాఁకఁ గోరినాదారి । నెసరితన్ను దెలియకింత పలికె । నెంతమీను వచ్చి యెంతమీను మ్రింగ" రాధికాసాంత్వనము.

వ॥ అని మనసిజుండు మీఁదులేక పలికిన విని రతి పరమేశ్వరుమాహాత్మ్యంబు దలంచి
వెండియు నిట్లనియె. ౪౨౭

చ॥ అతనిశరాసనంబు కనకాచల మిక్షుశరాసనంబు నీ
కతనికి నమ్ము పాశుపత మంటినఁ గందెడుపువ్వు లమ్ము నీ
కతఁడు పురాపహారి విరహాతురపాంథజనాపహారి నీ
వతనికి నీకు హస్తిమశకాంతర మెన్మెయి నెన్నిచూచినన్. ౪౨౮

గీ॥ ఈశుఁ దలఁచుమహాత్ముల హృదయములును। గాఁడ నోపనిమృదుపుష్పకాండనికర
మతని భేదింపనోపునే యంగజన్మ। తమ కసాధ్యుల సాధింపఁదలఁపఁ దగునె. ()

గీ॥ ఆఁడుదాన నబల నైన నేయించుక యలిగిచూచుడుచు భయమున దలరు
దుగ్రునుగ్రలోచనోద్భూతవహ్నికి నెదిరి నిలువ నీకు నెంతకోలఁది. ౪౩౦

సీ॥ కోని బాలు రైనను దిని పిప్పియుమినెడుచెఱకు విల్లని నమ్మి చేతఁబట్టి
మెలఁతలతలవెండ్రుకలఁ బొందు కందెడునలరుపుష్పము లమ్ము లని తలంచి
తలిరాకులైనఁ గదల్ప నోపనిమందపవనుఁడు నొకపెనుప్రాపు గాఁగ
నబలలు సోఁకిన నాకాశమునఁ బాఱునలిశుకములు మూలబలము గాఁగ
నెంతవేసవి ముట్టిన నౌడఁగమరు నమవసంతుండు దగుసహాయంబు గాఁగఁ
గాకిపిల్లల కోడుపికములు ఁబోటు। మగలుగా నుగ్రుపైఁ బోవఁదగునె మదన.

చ॥ చిరముగ నుల్లువదనరసింహునికంటెను బెద్దవే శిరం
బురలఁగ నాటుపద్మజలజోద్భవుకంటెను బెద్దవె పెనుం
గరిగొనఁ గాల్పువద్దజముకంటెను బెద్దవె నీవు విశ్వసం
హారు నుఱ కెత్తిపోయి కలహంబున నోర్వఁగ నీయలంతియే. ౪౩౨

ఉ॥ హారికంకాలము చేతిముద్ర దివిజేంద్రాస్థుల్ సుభూషావళుల్
గరళం బభ్యవహార మంతకతనుక్షారంబు పైపూఁత సం
కరుహానీనశిరఃకపాల మురుభిక్షాపాత్రగా విశ్వసం
హరువ ర్తించుమహావ్రతోపహతి నీయంబూన నీప్రాప్తియే. ౪౩౩

వ॥ అనిన విని బలపరాక్రమాతిధైర్యశౌర్యమంత్రతంత్రధ్యానధారణైశ్వర్యాద్యశేష
దివ్యశక్తు లెంతవిశేషంబు లయ్యును జంద్రకాంతోపలంబులుఁ జంద్రకిరణస్పర్శ

నంబునం గరంగునట్లు లతికోమలం బైనకాముశక్తి లోనై మృదుభావంబునం బొందు నిది జగంబునం దనుభవసిద్ధం బది యెట్లనిన. ౪౩౪

గీ॥ అదిమిపట్టినఁ గఱుతైనఁ జదియునట్టి । కడిఁదిబలు లగుమగ లొత్తి కౌఁగిలింపఁ
గుసుమకోమలు లగుసతు ల్వ్యాసరుచునికి । గనియు నైయుఁగవె విపరీతకామశక్తి.

వ॥ దానికిం గారణం బేమి యుంచేని. ౪౩౬

క॥ అరయఁగా స్త్రీపురుషా । కారములై చిత్తవృత్తి గలిగినఁ జాలుఁ
వా రెల్లఁ గామవశు లగు । వా రని నియమించి నాకు వర మజుఁ డిచ్చెన్.

వ॥ అని యాదిసృష్టికిని గారణం బైనకామతత్త్వమహత్త్వంబు దెలిపి రతి నుండం బట్టిచి రతీశ్వరుండు పరమేశ్వరుపైఁ బోవ నుద్యుక్తుం డగుడు నాతఁడంబ. ()

సీ॥ పంకరుహంబులు బండికన్నులు చంపకంబులు నుగ ఉత్పలంబు లిరును
గరవీరములు పలుఁగాఁడి జారులు సహఁగొయ్య లశోకముల్ గోడిపింట
సింధువారంబులు సీలలు గేతకుల్ మొట్టులు మొల్లలు మెట్టుగుదెలు
పొగడలు పలుపులు పున్నాగములు పద్మములు సహకారముల్ పూనుగాఁడి
కురవకాసికమాలంపుఁగోల కైర । వములు ముసకోల కోకము ల్వాహనములు
గా వసంతుండు సూతుఁడై పూవుఁదేర । నెరయఁగుసుమాయుధంబులు నీని తెచ్చి.

వ॥ అంతరతిసమేతుండు పుష్పాయుధుండు పుష్పరథారూఢుండై నిజసామ్రాజ్యవిభవైశ్వర్యంబులతో నతిరయంబున హిమవంతంబున కరిగి పరమేశ్వరుతపోవనంబు సొత్తెంచె దత్క్షణంబ. ౪౪౦

మ॥ వలరాజామనిఁ బిల్చి వేగమెయి నీవాసంలికానందదో
హల మీకాననలక్ష్మికి మ్మనుడు నాహ్లాదంబుతో నెయ్య మ
గ్గలమై యుండ వసంతకుండు దమన్నైఁ గన్నిడ్డఁ గారాకుఁ గెం
దలిరా కమ్మెనో నాఁ దలిర్చె వడిఁ గాంతారాంతరోర్వీజముల్. ౪౪౧

క॥ తనసూడ గుధనధదిశాం గన నిముఁ డొడఁగూడఁ బోక్క గని యామ్యదిశాం
గన నొచ్చి వెచ్చనూర్పునోయన శిశిరవిముక్తదక్షిణానిల మెసఁగెన్. ౪౪౨

చ॥ మలయసమీరణాభిహతి మ్రాఁకుల నాకులు డుల్లి డుల్లి క్రొ
మ్మొలకలు సాగి సాగి పిరిమోసులు గెందలి రొత్తియొత్తి కు

ట్మలములు గ్రమ్మిగ్రమ్మి కుసుమంబులు వాసన కెక్కియెక్కి గు
త్తులు గొని పండిపండి ఫలితతుల్ దగ నారము లొప్పె నామని౯. ౪౪౩

క॥ భోరన నంకురపల్లవ। కోరకపుష్పఫలవితతిఁ గొమ రమరి మనో
హారములై సారములై। యారామము లొప్పె మధుసమాగమవేళ౯. ౪౪౪

సి
వేదన విరహులు సేదలు నెడి సంధు లెడలంగఁ బల్లాకులెడలెఁ దరుల
రాగిల్లుకపలమేండ్లఁగలఁ బులకంబు లంకురింపఁగఁ దరు లంకురించె
సమ్మదంబునఁ గామిజనులచిత్తంబులు చిగురొత్తఁ దరులందుఁ జిగురు లొత్తె
రతిదోహలమున దంపతులముఖాబ్జముల్ విలసిల్ల వికసిల్లె విరులు దరుల
నెలమిఁ జిలుకపిండు లొలుమేనఁ జేసినతపము పండఁ బండెఁ దరువనంబు
లువిద లింపుమిగుల నోయలపాటలు పాడ మధుమదమునఁ బాడె నలులు. ()

క॥ మదనుతలిరాకు లోలయనఁ। బొడిగొని కెందలిరు లెసఁగు భూరుహముల్పై
నొదవెడురాగాంబుధి బు। ద్బుదములునా నెసఁగె ముకుళములు తోరములై.

ఉ॥ పొన్నలు పూచెఁ బొన్న లొగిఁ బూవకముందఱఁ బూచె గోఁగు లా
పొన్నలుఁ గొండగోఁగులునుఁ బూవకముందఱఁ బూచెఁ బూరువుల్
పొన్నలుఁ గొండగోఁగులును బూరువులు న్నొగిఁ బూవకుండఁగా
మున్న వనంబునం గలయ మోదుగు లొప్పుగఁ బూచె నామని౯. ౪౪౭

క॥ భావజవిభుఁ డలిశుకపిక। సేవకతతి కెడరుదీర జీతము సేయం
గా వెలిఁబోసినపసిఁడుల। ప్రోవులు నాఁ దమ్ము లెలమిఁ బూచె బెడంగై.

క॥ నలి మొగ్గలువిరిపువ్వులు। సలలిత మయి చూడనొప్పెఁ జంపకమృత్యా
జ్వాలరుచిరేఖగలూరక। వెలిగెడునుద్దీపదీపవృక్షమువోలె౯. ౪౪౯

గీ॥ పొలిచె మధువేళఁ గంకేళి పూచి భృంగ। పరివృతమ్మై మనోజుండు పాంథతతికి
నాభిచారంబు వేల్చుకుండాంతరమున। దగిలి కామాగ్ని పొగలతో నెగయునట్లు.

క॥ విరహులహృదయంబులు జ। ర్ఝరితంబులు చేసి మరుడు శరశస్త్రిము లా
నురవృత్తిఁ బెటికి పట్టిన। కరణిం గర మొప్పె నరుణకరవీరంబుల్. ౪౫౧

క॥ నును పగునల్లి గాన్నము విని। వనదేవత గరము మెచ్చి వానికి నొసఁగం
జనఁ బైఁడుపలవీడెలు పు। చ్చినవిధమునఁ బొన్న లెలమిఁ జెలువుగఁ బూచెన్.

క॥ సురపొన్నలపైఁ బ్రాఁకిన। గురువిందలు ననలఁ బెరిగి కొమ రమరె రతీ
శ్వరునకు వసంతుఁ డనుగొనఁ। పరి చేసినముత్త్యములపందిరివోలెన్. ౨౫౩

క॥ మారుజయలక్ష్మి మలయస। మీరునిపైఁ బూఁత మధుసమృద్ధికి నురుశృం
గారం బనఁదగు నన సహ। కారముఁ గురువకముఁ గర్ణికారముఁ బూచెన్.

చ॥ మొగడలు వజ్రముల్ విరులు ముత్తెము లింపగునున్నగెంపు లేఁ
జిగురులు పద్మరాగములు చిల్కలు వైరిజరాజి తుమ్మెదల్
నగరిపునీలజాలములు నాఁ దనరారె వసంతవల్లభుం
డగువలరాజుపంచమణిహర్మ్యములోయనఁ జూతభూజముల్. ౨౫౫

క॥ చననున్మదనమదనమో। హనసంతాపన వశీకరాస్త్రము లని హృ
జ్జనునకు నంకురపల్లవ। ఘనకోరకపుష్పఫలనికర మామ్రములన్, ౨౫౬

స॥ పలఁకైదుకారాకులలితాస్థిచయముగా నోలుకొమ్మలు పలుకేలు గాఁగ
బాలుపల్లవములు వ్రేలుకెంజెడలుగాఁ బెనఁగుతీగెలు దొడ్డఫణులు గాఁగఁ
గలగంతనికరంబు గళమునకప్పు గాఁ బుప్పొడి మేనివిభూతి గాఁగ
ఫలములు వరదానఫలములు గా నలిమాలికల్ రుద్రాక్షమాలికలుగ
శంభుమూర్తిఁ దాల్చి సహకారభూరుహచక్రవర్తి నవవసంతవేళ
నతిశయిల్లుచుండె నక్కడఁ గని మగి నుదరిపడి మనోజుఁ డొసరింప. ౨౫౭

చ॥ అలరులమందహాసమున నస్నినషట్పదమంజుగీతి రా
చిలుకలముద్దుమాటలనుఁ జెందలిరాకులరాగలీలఁ గో
కిలనినదంబులన్ బహిరకేశభరంబున ముక్తపగ్గమే
ఖల నభిరామ మయ్యె సహకారలతాంగి మధుప్రసంగతిన్. ౨౫౮

క॥ తలిరెల్లి పూవుటమ్ముల। బలసినపికకీరభృంగపరివారముతో
వలరాజుఁ బోలి మామిడి। సలలితగతి నుతవసంతసంగతి నొప్పెన్. ౨౫౯

---

౨౫౮. నా। చేననుచుంబతాకయును జెందరుణాచలమెక్క." త్రిపురాంత కోదాహరణము.

౨౫౯. మన్మథుని ఛత్రముపల్లవమైనందులకు "కర్ణికారపుమొగ్గ కనకంపుగుబ్బ గాఁగోయిలనోరూరు గొడుగుతోడ" ఉ-హరి. ఆ-౨, "కోకిలవ్రాతంబు గుర్కొన్న యుంగించు క్రొమ్మావిచిగురాకుఁగొడుగుతోడ" హరి-ఆ-౩.

చ॥ మలయసమీర మద్ధి సుకుమారలసత్పిహాకారనందనా
వలి నడిఁజొచ్చుఁ జొట్టుకొనివచ్చుఁ గుజాలికి మెచ్చు నీరిక
ల్త్రోలు పొనరించుఁ గెందలిరు పెంచు నసల్ విరియించు దాని న
క్కిలిఁ గబళించు నాడట రమించుఁ దమిన్ విహరించు నామనిన్. ౪౬౧

చ॥ అలు లాడఁగూడుఁ బిండుగొని యాడు మృదుధ్వనిఁ బాడు నోలి దొం
తులుగొని పాఱు జొంపములు దూఱు సుగంధము మీఱుఁ బువ్వుగు
త్తులపయి మూవు బుష్పౌఘులం ద్రావు వడిం దనివోవు మంజరుల్
వెలువడ నేఁగు దర్పమున వీఁగు మదిన్ నలిరేఁగు నామనిన్. ౪౬౨

చ॥ చెలఁగుచుఁ బాఱి సొక్కి కటిఁ జీఱి వనంబులు దూఱి చిల్కపిం
డెలఁ భ్రాఱిఁ ద్రాక్క కెందలిరు లెక్క కొలంకులు నిక్కి చూచి కా
యలు గని మ్రానిపండ్లరస మాని ముదంబున నూని పల్కుమున్
పాలు పడరంగ దంపతులు వాంగ వియోగులు గ్రుంగ నామనిన్. ౪౬౩

చ॥ గుములు గట్టి యీరికలు గుట్టి ప్రవాళము వట్టి కింకతో
నమలక మ్రింగి మొగ్గలఁ బెనంగి విరుల్ గని వొంగి పూఁప లు
త్తమ మని చావి యుద్ధవడిఁ ద్రావికొను న్నెలమావియందుఁ గూ
రిమి పడఁజేయు నామనిని రేయుఁబవల్ వడి గూయుఁ గోపిలల్. ౪౬౪

మత్త॥ మెత్తమెత్తన చందనాద్రిసమీరణుండు మనోభవుం
డెత్తకుండఁగ నేగకుండఁగ నెత్తు మెత్తక తక్కనన్
జత్తు సుమ్ము వసంతుచే నని చాటునట్లు చెలంగె నా
మత్తకోకిలలాలమిం గడ మూసరం బగు నామనిన్. ౪౬౫

సీ॥ ఆరగ్వధార్కజంబీరకర్కోలమందారచందననారికేరసింధు
వారకంకేళిఖర్జూరశాల్మలిఘనసారచంపకబీజపూరదేవ

---

౪౬౨. ఏఁగుశబ్దమునకు ఉన్నకు :— "కాఁగానిమాటఁ గాదెదు। రాఁగూడదు...నుండం। గాఁగోమలియిటునిల్వక। యేఁగుముమగనాలికేలయాదుర్గుణముల్." భోజ-ఆ-౪ "తాఁగదువేగిరించె...। లోఁగుచునింతనుండి...। నేఁగుచు ..। దాఁగుటదేని పేమిలిడుంపి" ప్రభా-ఆ-౫.

దారుసల్లకికరవీరగుగ్గులుపీతసారపున్నాగనమేరుకర్ణ
కారధాత్రీత్వచిసారపటలసహకారభల్లాతకపారిజాత
భూరుహారూఢపికరాజకీరమదమ। యారమధుకరమృదుమధురారవములఁ
జారుతర సైన్యభూరికాంతారమహిమ। గారవించుచుఁ జనుదెంచె మారుతంబు

క॥ మధుసంగమునఁ ద్రిలోకీ। వధు వనురాగమునఁ గామవశగతిఁ జేతో
విధురవిధి నడరె నట్టిద। మధుసంగతి జనులు రాగమయు లగుదురుదే. ౪౬౬

సీ॥ నెలఁతలపరిమళనిశ్వాసపవనంబు దలఁపించె దక్షిణానిలవిలాస
మింతులదరహాసకాంతి సంభావనఁ గావించెఁ జంద్రప్రభావిభాతి
రమణులరక్తాధరభ్రాంతి నొదవించె లాలితాశోకప్రవాళలీల
వనితలమంజులస్వనశంకఁ బుట్టించెఁ గలకంఠమదకీరకలకలంబు
గామినీవిలోలకర్ణాంతవిశ్రాంతలోచనప్రశంసలోలబుద్ధిఁ
బడసె దలితపద్మపద్మవిభ్రమము వియోగులందు మధుసమాగమమున. ౪౬౭

క॥ సోలుచు సమ్మదరసమునఁ। గ్రాలుచు వనపాలబాలికలు నవలతికాం
దోలముల వేడ్క నలుపుచు। నాలతు లొగిఁ జేసి పాడి రభినవలీలన్. ౪౬౮

సీ॥ కరి యిచ్చె నరమేసి కరిణికి నల్లకీపల్లవ ముల్లంబు పల్లవింప
మృగ మర్థిఁ గబళించి మృగి కిచ్చె నంచుదర్భాంకురంబులు చిత్త మంకురింప
హంస పెక్కువ నిచ్చె హంసికి నోర్వ్నార నెదుర్కొను మొగముల నెలమి మిగుల
భృంగము దావితో భృంగికి దయ నిచ్చె మధుధారముఖరాగ ముదముదలఁ
గిన్నరుండు గ్రోల్చెఁ గిన్నరివీనుల రాగరసము నొన రాగ మొసఁగ
మధువిడంబనమున మగలును మగువలు। విరలిగొనిరి మదనపరవశమున. ౪౬౯

క॥ ఆమనికి నెలమి విపులా। రామంబులపొల్పు సూచి రాగోత్కటమై
కాముఁడు రతిఁ గని తానునుఁ। గామాతురుఁడై మనోవికారము వొందెన్.

---

౪౬౬. అగుదురు = అగుట.

౪౬౮. ఆలతి = ఆలాపము. "వల్లభుమీఁదియర్మిలి నెపంబుమలంగిమనంబులో నరా। గిల్లికుచాంతరంగమునగిన్నెరమోపిగుణంబుసారెము। న్నల్లనమాట నూల్కొ నెదునాలతిసేసినిజాంగలీలశోభిల్లఁగఁ బాడెదైన్యబలభిద్వనుధాధరుమంత్రిశ్రీధరున్" హంళిక్కభాస్కరునిదశగతులు. "ఆలతిసేయుఃభృంగమాలికలకు బెదరిబెదర" దశ. అ-౬.

సీ॥ లత్తుకరసమునఁ జూత్తిల్లఁ బదతలములు నరచేతుల మోవిఁ బూసి
నవకుసుమంబుల నానావిధంబులతొడవులు రచియించి తొడిపి వేడ్క
రాజీవపుష్పపరాగంబు గబళించి విలసిల్లుసీమంతవీథిఁ బోసి
యరవిరి సురపొన్నయకరువు వరుసతో నలకలఁ జిన్నిపు వ్రాలికి కలయ
సలలితం బగుపుప్పొడి డులిచి వీఁగుఁజన్నుఁగవమీఁదఁ బోయుచుఁ జెన్నుమిగుల
సుదతిఁ గైచేసి ప్రీతితోఁ జూచుచుండె। భావజన్ముండు వచ్చినపనియు మఱచి.

వ॥ ఇట్లఖిలభువనభవనాపూరితంబై సకలజనానందకరంబై యతిరమణీయంబైనవసం
తోత్సవంబునం దత్కాలోచితక్రీడాపరవశుండై కంతుండు బెదరి నిజగమన
ప్రయోజనంబు దలంచి యాక్షణంబ. ౪౭౨

మ॥ దళితాంభోజదళాంగుళీతనుశిరస్త్రాణంబులుం గోమలే
క్షులసచ్చాపము నబ్జసూత్రగుణముం జూతాంకురాశోకకు
ట్మలజాతిప్రసవాస్త్రపూర్ణశరధుల్ మంత్రించి వశ్యాత్మతా
దులసన్నాహము సేసి మారుఁడు జగత్క్షోభంబు సంధిల్లఁగాన్. ౪౭౩

వ॥ ఇట్లసమశరుండు సమరసన్నద్ధుండై సకలజనంబులు నభినవవసంతోత్సవంబున
ననురాగరసపూరితహృదయులై పరవశులై యున్నం గని హరగిరిజల కంతకుం
దమయంతన సంగమం బగు నా వచ్చినకెలసంబు వసంతుపలనన తీరకున్నెయని
పరమేశ్వరావాసంబున కనతిదూరంబుగాఁ జని ముందట. ౪౭౪

మ॥స్ర॥ హరహాసాకాశగంగాత్యమలజలమరాళాబ్జనీహారధాత్రీ
ధరకర్పూరేందుకాకోదరవరపతిదిగ్దంతిపక్షీరనీరా
కరముక్తాహారకుందోత్కరరజతశరత్కౌముదీద్యోతకీర్తి
శ్వరు నాత్మారాము వాణీవరు వరగురు సర్వజ్ఞు నజ్ఞానదూరున్. ౪౭౫

క॥ దీపితవిమలజ్ఞానను। దీపితసుఖదళితమోహతిమిరాపహర
వ్యాపారు సర్వసుజనద। యాపరు నచలాత్ము మల్లికార్జునదేవున్. ౪౭౬

మ॥స్ర॥ శివధర్మార్థప్రవీణున్ సితియశుఁ ద్రిజగత్సేవ్యు వేదాంతవేద్యున్
భవభావాఘోఘమారున్ బ్రవిమలగుణు నభ్రాంతచేతస్కు సంగో
ద్భవబాణాఘోరతాపాపహతు నచలు నిర్భగ్ను నీశాంబుతోయో
ద్భవసద్భృంగాయమానోత్తమహృదయు మహోత్సాహు నానందదేహున్.

చతుర్థాశ్వాసము

క॥ హరితత్పరాత్పరమూర్తుకు | నరిషడ్వర్గాటవీదవానల్పుడు గర్వాంధ
బుధహృదబ్జాకర భవనా గరకుంభజు దివ్యముని శిఖామణి నన్నయుడు. ౪౭౮

వసంతతిలకము॥ సాహిత్యవేది గుణశక్తు వివేకయుక్తున్
మోహాదిదోషపథముక్తు బుధానురక్తున్
మాహేశ్వరప్రకరమాన్యు సదావదాన్యున్
దేహేంద్రియాఘజయధీరు సుమేరుధీరున్. ౪౭౯

గద్యము॥ ఇది శ్రీమజ్జంగమమల్లికార్జునదేవదివ్యశ్రీపాదపంకజభ్రమరాయమాణకవిరాజ
శిఖామణి, నన్నెచోడదేవప్రణీతం బైనకుమారసంభవం బనుకథయందు చతు
ర్థాశ్వాసము.

శ్రీ

కుమారసంభవము.

పంచమాశ్వాసము.

శ్రీభాషాశ్రితసన్నుత। భాభాసితవిమలవదనపంకరుహా! దక్ష
శ్రీభామావిభు గుణర। త్నాభరణాభరణ మల్లికార్జునదేవున్. ౪౮౦

చ॥ అమ్మెయి నింద్రియాదివిషయంబులతో విషయంబు లన్నియుం
గ్రమమున గాడ్పునం దడంచి గాడ్పులఁ గూర్చి మనంబునందు సం
యమమతిఁ దన్మనం బొనర నాత్మనియుం దొడఁగూడ్చి యాత్మయో
గమునఁ జలింప కున్నశివుఁ గాంచె మనోజుఁడు దవ్వుదవ్వులన్. ౪౮౧

క॥ హరుఁ గని ప్రాణము ఝల్లని। విరసిన మెయిఁ బుచ్చి పచ్చవిల్తుఁడు దగఁ జి
త్తరువున వ్రాసినకామిని। కరణి నచైతన్యవృత్తిఁ గదలక నిల్చెన్. ౪౮౨

వ॥ ఇట్లు నిలిచి యాక్షణంబ రతిప్రబోధితుండై త్రిణయనుసమాధిపై కల్యంబు సేయ
నుపక్రమించి నిజమూలబలంబుల నవలోకించిన. ౪౮౩

మ॥ అలిఝంకారముఁ గీచకస్వనముఁ గీరాలాపముల్ మత్తకో
కిలనాదంబులు శారికారవములుం గేకీనినాదంబులుం
గలయం భోరన మంజుగానములతో గంధర్వగీతంబు లు
గ్గలమై భోరన మ్రోసె సీశ్వరులతాగారంబు ఘూర్ణిల్లఁగన్. ౪౮౪

వ॥ ఇట్లు విపరీతమధుజృంభణంబు గని విస్మితుం డగుచు. ౪౮౫

క॥ శంభుసమాధికి విఘ్నా। రంభములై యలియువనచరములకు జిహ్వా
స్తంభగతి స్తంభమునఁ। స్తంభములుగ నంది హస్తసంజ్ఞ నడచెన్. ౪౮౬

వ॥ అంతం దదాజ్ఞాప్రభావంబున. ౪౮౭

క॥ మొలఁగక మృగములు విహగము । లులియక లేఁబొదలఁ జిగుళులొత్తక మలయా
నిలుఁడు సలింపక నేఁడుల । నలవడి నను మరెఁ జిత్తరాటపిపోలెన్. ౪౮౮

వ॥ అంత మనసిజుండు త్రినయనాభిముఖుం డగుచును. ౪౮౯

క॥ వృద్ధుండై కుంగలి సని తల । వడి మలయానిలుఁడు పోవఁ భరమై మదనుం
డడిలువడిఁ బుడిచు క్రియఁ దనఁ । ఐదే ధూళియు గాడ్పు వీచెఁ బ్రతికూలంబై.

వ॥ ఇట్లు సర్వోపమరణసూచకంబు లగునపశకునంబులు గని మనంబునం గునుకు
గొనుచుం జనిచని. ౪౯౧

క॥ లోఁగుఁ దర మైనపొదసల । నాఁగినశకునంబు తలఁచు నమునమునకున్
డాఁగఁ గెల నరయఁ బ్రాణము । లీఁగురుకొడంగ మదనుఁ డెంతయు భీతిన్.

క॥ తరుగుల్మదులములఁ బొనఁ । దరతరము చలించి గిడికెఁ డాగుచుఁ బురసం
హరు నెయిదఁ జూచ్చెఁ గాముడు । గనై రికెఁ జూచ్చు వేఁటకాఁడును బోలెన్.

వ॥ ఇట్లొట్టకేనియుం బరమేశ్వరావాసంబు సొత్తించి దహనాంబకు దృష్టిఁ దప్పించి
కెలనం దమాలలతావేష్టితాశోకసహకారంబు నాలంబుగొని త్రినయనుం గనుం
గొని. ౪౯౪

మ॥ స్ఫురదాధారసరోజపీఠహృదయాంభోజాతరంధ్రాప్రత
స్సరణాయుత్తసముద్ధతోజ్వలతరాత్మజ్యోతిరుద్ధాంగుని
క్స్వరసస్ఫాటికహర్మ్యమధ్యకనక స్తంభంబొ నాఁ బొస్సన
త్స్యరుజాటాకృతి నున్నశంభుదెస వో నుల్కెన్ మనోజుం డెదన్. ౪౯౫

వ॥ ఇట్లున్నపరమేశ్వరునిశాంతరూపంబు దనకుం గ్రూరరూపం బైనం గని వనంబు
జొరనుల్కి యిభంబున కోడిపడి సద్దంబు నేర్చు సొత్తెంచు హస్తికోత్తముండునుం
బోలె మరుండు గొంరాకయు వార్చుచు నుండె నంత నిజేశ్వరుకన్నుఁ గెంగి రతి
మతి నిట్లని తలంచు. ౪౯౬

క॥ కాముని లేక లోకులఁ । గాముని కెట్లగు మనోవికారములఁ జేయన్
గామవికారము లేకయుఁ । గామినులకు జనుల నట్లు గనిపింపనగున్. ౪౯౭

వ॥ అని కాముకకామినీజనంబు లితరేతరాశ్రయంబుల కా భావించుచుండె నంత.

సీ॥ కరవీరరచితనూపురములఁ జెలువొందఁ గాంచనపుష్పమేఖలలు గట్టి
పున్నాగమంజుహారములు వెట్టి నవకర్ణికారశోభితకటకములు వెలుఁగఁ
గేసరరాజీవకేయూరములు దొడి రాజీవకర్ణపూరము లమర్చి
తిలకాభినుతహేమతిలకంబు లుపొంగఁ జంపకమాలికాసమితిఁ దాల్చి
మధులతాంతమంజుపిండనమండితు లైనకన్యకాచయంబు నడుమఁ
బొలిచె నద్రితనయ పుష్పితజంగమ లతలనడిమికల్పలతయుఁ బోలె. ౪౯౯

వ॥ ఇట్లు కాలవసంతలతాంతాపచయకేళీలాలసయై కుతూహలాత్మజ యాత్మగణంబు.

క॥ అతిసంభ్రమమున నద్రిజగ । త్పతి నర్చన సేయఁ దలఁచి పరిమళమంద
స్మితకుసుమమృదులపల్లవ । తతులో నే లేఁతికొని ముదం బొదవుమదిన్. ౫౦౧

సీ॥ మెలపారు నెలమావిలేఁజిగురుల నొకకొన్ని రమణీయ మగుచంపకములు వొదివి
లలితాశోకపల్లవముల నొకకొన్ని కమనీయ మగుగుర్వకములు వెట్టి
మాపరిపుటకరంటిమోసుల నొకకొన్ని గోమరాయకర్ణికారములు నించి
తరుణాంబుజాతపత్రంబుల నొకకొన్ని యమరినసరసోత్పలములు నుట్టి
చెలువ లొల్ల నొందముగుళులుఁ బువ్వులుఁ గలయఁ గాల్చి పొల్చె బలసి రాఁగ
శైలరాజతనయ సమదెంచె నందనవనము గాఁపువచ్చు వసుధవోలె. ౫౦౨

ఉ॥ ఆలలితాంగి భూషితలతాంతవిభూషణజాలసుంత్రహం
పాలసమంద యాన వికచాంబుజకోమలసిరజాస్య తా
లంగికసౌరభశీలనటీరాలక లోలవిశాలనేత్ర కు
తూహలతనూజ వచ్చె మరుచీమముపోలెన్ బినాకిపాలికిన్. ౫౦౩

వ॥ అంతట్టు బరమేశ్వరుండు మనోవ్యవస్థితంబు లైనపవనప్రాణంబులు జాగ్రత్స్వప్నా
వ్యవస్థితంబులు చేసి సుప్రసన్నుం డైనకన్నెఱింగి గౌరి నందిమహాకాలాను
జ్ఞాతయై లతామందిరాంతరంబున కరిగి హరచరణసరసీరుహంబులకుం బుష్పాం
జలి యిచ్చి కృతాంజలి యైన. ౫౦౪

ఉ॥ ఆవనజాస్యహస్తతలజారుణదీప్తులఁ గూడివచ్చు పు
ష్పాంజలిమీఁద నీశుతనుహాసములరోచులు గప్పి నిబిడమై సం
ధ్యాపరిలోప్తచంద్రకిరణారుణదీప్తులతోఁ బొల్చుతా
రావళిమీఁదఁ జెల్వువమ్ము తాంశుకిరణప్రకటాభిరామమై. ౫౦౫

॥ తదవసరంబున. ౫౦౬

మరుదభివృష్టి పుష్పకరమండన మంగళగాన్యలీల శం
ఖరఃపుశక్తి చిహ్నభవుపట్టము మాకుమదేభ మింగిరా
వరసుతునాజ్ఞ కాముకరవా లసదాయుధుపర్వ మారతీ
శ్వరజయలక్ష్మిఁ నాఁ బొలిచి శైలజ నల్పె మహోత్సవముంపటః ౫౦౭

వ ॥ అంతం గంతుండు నిజవిజ్యాధిదేవత ప్రసన్నం బైనంత మిగుల సంతోషించి యుక్తవి కిం గామాధికారంబు నేసి పరమేశ్వరుని కేంగించి పుష్పకోన నేయుటకు తలంచి గౌరిహృదయంబు న్నపస్తాస్త్రింబున భేదించిన నాక్షణంబ. ౫౦౮

మ ॥ అలికాగ్రంబునఁ గారియాడి బొమ లుల్లాసింపఁ గన్గోనలం
దలఁకెక్కఁ సమ్మదవారి మోపి యధరోష్ఠ దన్వంగమై నొత్తము
త్పులకల్ గంపము గాపె నూర్పు లెలుపు గొంగడ మనం బాత్మలో
నోలసెడ రాగము మోముంబుగాలసె గిండో న్నసహోస్రపథల్. ౫౦౯

వ ॥ ఇట్లు మదనప్రేరితయై. ౫౧౦

క ॥ ప్రణుతాపాంగపిలోలే । క్షణదీప్తుల నగినిగల సుదతి ప్పవ నసమే
క్షణుఁ డుత్పలదళములఁ బూ । రణనేసినకరణి లిపిరాజియఁ డమ్యె. ౫౧౧

వ ॥ మఱియును. ౫౧౨

॥ లలితస్మితాస్య లలితామందోదంచితాలసా
లోలవిశాలసంస్కృతిలోచనద్వితయప్రవాహామం
గోలిన పద్మ వెల్లగారి నొక్కటఁ గ్రమ్మన ముంచి మీఁదకిం
దేఁగ నెత్తెఁ జుట్టె హారుఁ గ్రిప్పల బెట్టె నూజు గొబ్బఁగాః. ౫౧౩

వ ॥ ఇట్లు త్రినయనుం దనయనవాగురలను లోపు సేయుచు ౫౧౪

సీ ॥ నగరాజతనయ పన్నగరాజనగుస్తోల విలుపుకు వదనుఁ జేటలవి నిలిచె
నెలనాగ గిరిగోపురాంతవాలయింప నెత్తుఁడు జిత్తముఁ డించుపి జైర్యకొనియె
హరిణాక్షి లసదపాంగాలోకనము నాలుకోలుపును నప్పఁగొని పెదవిఁదు
పలికెఁ నూరఁ వగ్గలి నూచునవకామహోత్సవ తేను నారదమ్ము పడి నేఁ

గంతుఁ జేయఁదొడఁగె నంత నీశ్వరునకు నచలవృత్తిఁ జలుపు నాత్మ విమల
యోగభావ మెడపి రాగోత్కటంబున గౌరియందు నిలిచెఁ గన్ను మనము.

క॥ గిరిజలలితాంగమ్ములు । వారింబారిం గనుఁగొని సొగసి యనుకంపాశ్రుజలముల్
దొరలఁగ విరిసినగతిఁ బొది । విరిసి మహేశ్వరుమనంబు వికలం బయ్యెన్. ()

గీ॥ వరసుముఖదీప్తివెడలి పార్వతిముఖంబు । ప్రీతి విలసిల్లి కలయఁ బేర్చెందు లెపఁగి
వెల్లదివెన్నెల లెలుపారి విరిసిమీఁద । మంచువేరినచెంగొవపూడ్కవోలె. ()

క॥ మెఱుఁగు లగువాఁడిచూపులు । నెఱుకులు గాఁడఁగొన నగజ నెరవిడిఁ జూడం
దెఱపిగొనుకతనఁ గాకెదఁ । జెఱనాఁ డమ్మరుశరంబు భేదించు హరున్. ()

వ॥ మఱియు నత్యాసక్తి ననురాగిల్లి. ౧౯

సీ॥ ఎలరారుకనుఁగవ వొలయించుఁ గ్రేవల నెఱిగొని మెఱుఁగులు దుఱుఁగలింప
గ్రొవ్విరిచిఱునవ్వు నవ్వ వాతెఱకాంతి రంగిల్లి సితరుచుల్ దొంగలింపఁ
గురుటఁ గ్రక్కదరిన నుడుపిల్లు గదియించు నుడిసి ముత్తరఁగలు గడలుకొనఁగ
సొలంబు నెఱనూఁరుసొగియునుంజెమట పై వదలి మేఁదీగ మవ్వంబుమిగుల
నొత్తరించుఁ దఱుపనూకించు దాఁగిమి కప్పలించు నెఱసు నప్పళించు
మదనశర విభిన్న హృదయాబ్జనై మహాదేవుఁ జూచి గౌరిదేవి తివుట. ౨౦

వ॥ ఇట్లు మదనపరవశ యగుచున్న పార్వతీముఖాలంకారంబు గనుంగొని సొగిసి
యాత్క్షణంబు. ౨౧

ఉ॥ ఆరుచిరాననాబ్జ దరహాసవిలాసవికాసభాసినీ
హారకరాళిభాతి నమలాంగశరీరతుషారదీప్తికాం
తోయనగంబు నవ్యదరసోత్కటఘర్మజలంబు పర్వ పొ
ల్పారె హిమాచలంబు నమరాధిపవాహిని గిట్టినట్టిదై. ౨౨

వ॥ మఱియుం గనుగేటం బైనఁ ద్రావఁగొనక. ౨౩

సీ॥ పులకాంకురంబులు దల లెత్తి మేను గంపింపఁ గోమలిఁ గౌఁగలింపఁ దలఁచు
రాగోత్కటమున స్థైర్యంబు లేక మానినిఁ గామ్యాన బైపడి కవయఁదలఁచు
లలితాంగియవయవములు సూచి మఱిఁ దనివోవక చూపులఁ ద్రావఁదలఁచు

నధరోష్ఠ మధురంగ సంతతస్మితాంశులు దలుకొత్త నేమేని బలుకఁదలఁచుఁ
దనమహత్త్వంబు దలఁపక తరుణిపొందు । వడయఁ గీడ్పడి తేఁకువ వాపఁదలఁచు
భావజాస్త్రాభిహతి మహాదేవుఁ డొక్క । వ్రేలిమిడిఁ బెంపుసెడి కడు విరళిగొనియె.

వ॥ ఇట్లు చలాత్ముండు చంచలీకృతహృదయుండై నిర్నిమిత్తంబ మనోవికారం బగుటకు నేమికారణంబో యని నలుగడలుం బరికించి చూచునప్పు డసమాం బకుదృష్టిగోచరుండై. ౫౨౫

గీ॥ నవలతామాలలతాతతినడుమఁ బుష్ప । చాపమండితహస్తుఁడై శంబరారి
దనరె నీలాభ్రపటలమధ్యమున నింద్ర । చాపహస్తుఁడై వెలుఁగుపర్జన్యులీల. ()

వ॥ అంతఁ గంతకాంతకుండు కంతుం గనుంగొని కోపించి ప్రళయకాలాగ్నిరౌద్రో ద్రేకంబునం బెరిగి దహనాంబకంబు విచ్చి చూచిన. ౫౨౭

చ॥ పొగయక రాఁజ కొక్కుమొగి భోరన మంటలు విస్ఫులింగముల్
నెగసి దిశుంబునం గలయ నిండి ఛటచ్ఛటభుగ్భుగిద్ధగ
ద్ధగ యని మండి పంచశరు దగ్ధము సేయుచు యామిణంబులో
మగిడి పురారినేత్రశిఖి మల్చె మహాశనిపాతభీమమై. ౫౨౮

క॥ నిటలాక్షువహ్ని గడు ను । త్కటమై తరతరము మీఱఁగఁ గప్పిన మదనుం
డిటుఁయుట మెదలఁగ నేరక । పటుతరశిఖిశిఖలఁ గాలి భస్మం బయ్యెన్. ౫౨౯

క॥ కని కోపించెనొ గానక । మును గోపించెనొ మహోగ్రమగు నుగ్రుఁడు సూ
చిరఁ గాలెనొ చూడకయట । మును గాలెనొ నాఁగ నిమిషమున నలఁగాలెన్.

క॥ గిరిసుతమైఁ గామాగ్నియు । హరుమై రోషాగ్నియుం దదంగజుమై ను
ద్ధరకాలాగ్నియు రతిపై । నురుశోకాగ్నియును దగిలి యొక్కట నెగసెన్.

చ॥ అనలశిఖాలిఁ గాంచి యభయం బభయం బని దేవతల్ నభం
బునఁ జెలరేఁగి చీరుటకు మున్న మనోభవు నీఱుచేసి పో
యినఁ గని దిక్పతుల్ సురలు నింద్రుఁడు శోకభయార్తులై మరుం
బనుపుచుఁ బాటి రొండొరులపట్టులు గానక ప్రేపికొమ్మలై. ౫౩౨

వ॥ [illegible] ౫౩౩

క ॥ తన కగసుతపై రాగము। మనసిజుపై ద్వేషముం గ్రమంబున నైనం।
జనియెఁ దప ముడిగి శివుఁ డెడ। పనిరాగద్వేషముసఁ దపము సెడు డరుదే. ()

వ ॥ ఇట్లు గిరిశుండు రజతగిరి కరిగిన గిరిజ హరవిరహతాపంబునం బరవశయై పడి
యుండె నంత నంత వృత్తాంతంబు హిమవంతుఁ డెఱింగి రయంబునం జనుదెంచి
యాక్షణంబున. ౫౩౫

గీ ॥ కీలు బదలి తటిల్లత నేలఁబడినఁ। బరవసంబున శారదాభ్రంబు మగుడ।
నెత్తికొనిపోవు గతి నుమ హిమనగేంద్రుఁ। డెత్తుకొని నిజపురమున కేఁగె నంత.

వ ॥ ఇట్లు రతి పతి నగ్నిశిఖలు గప్పుడు భయరసావేశంబునం దల్లడిల్లి. ౫౩౭

క ॥ పరవశయై పడి రతి సె। చ్చెరఁ దెప్పిఱి లేచి చూచి శిఖిపాదపు నిజే
శ్వరుపాడపు గాన కచ్చటఁ। బురుషాకృతి నున్నభస్మపుంజము గాంచెన్. ()

వ ॥ కని కలవరించుచు. ౫౩౯

తరువోజ ॥ కాయజుఁ డాయగ్నిఁ గాలెనో నెఱయఁ గాలంగ నెడయద్ది గడుభీతిఁ బాఱి
పోయెనో ననుఁ జెట్టి పోపునే కడచి పోయిన నీభస్మపుంజ మొక్కడిది
మాయమో యిది యని మదియుఱఁ బొదల బ్రాకుల చెట్టుల మఱువునఁ గలయ
నాయింత భ్రమగొని యడ లతి సంత యాకులచిత్తయై యాత్మేశు రోసె. ()

వ ॥ వెండియు నన్వేషించి ప్రలాపించుచు. ౫౪౧

గీ ॥ నన్ను నొరయుంగ వేఁడియే నాథ యిచటఁబొడవు సూపక డాఁగి తీపొదలలోన
నిన్నుఁ బాసి చరింతునే నిమిషమైనఁ। గామరహితంబుగా రతి గలదె యెందు.

క ॥ రతిహితుఁడ వనఁగ నెప్పుడు। రతిసంగతి నుందు దీవు రతి నిప్పుడు దుః
ఖితఁ జేసి పోయి తక్కట। రతి వంచనచేసి పోక రసికులగుణమే. ౫౪౩

గీ ॥ అలుగఁడు నెదమెఱుఁగనియాఁటదాన। మెలఁత నవిభీత నన్ను నమ్మించి తెచ్చి
కాననంబులోఁ గన్నులుకట్టి గాడు। పఱచి నీ కెట్లు పోఁజన్నె భావజన్మ. ()

వ ॥ అని ప్రలాపించుచు మగుడం జనుదెంచి పుష్పకోదండపల్లవఛత్రమకరకేతనం
బుల నచ్చుపడి యున్నమనుభస్మాకారంబుఁ గని త్రినయనానలాహుతుం డగుట
నిశ్చయించి శోకపరవశయై పడి చేతరించుచు. ౫౪౫

---

౫౩౬. సదుము = సెమట.

౫౪౫. చేతరించుచు = మూర్ఛదేఱుచు. “శోకోద్రేకదిందుమూర్ఛాగత
నాగిన్ని నీగలిచేతఃసుగుమన్నౌం శిప్రసహపమనుపసంహాపుడు.” రన్నకవిగదాయుద్ధము.
అ-౧-౯౯

మ ॥ ప్రణుతాంగోద్గతఘర్మకంకణములున్ బాహుద్వయాకీర్ణకం
కణముల్ ఘోరన ధారుణిం దొరఁగ నాకంపించుచున్ లేచి భూ
షణరత్నప్రభతోన పర్వుచు సితాక్షద్యోతు లందంద ది
గ్గణికాళ్యల్ మిఱుమిట్లువోవఁ బాలయంగాఁ జూచు విభ్రాంతనై. ౫౦౬

క ॥ ఏమెడఁ బలిఁ బాడగానక । హాయని మొలుఁగెత్తి దిక్కు లద్రువఁగ నఱచున్
గూయిడు మొరయిడుఁ బలుమఱు । వా యుమపక చీరు నేస్చు వడి వాపోవున్.

వ ॥ తదనంతరంబ. ౫౦౮

సీ ॥ సొలయునిట్టూర్పులకలకలంబులతోన యాత్తరవంబు మిన్నద్రువఁ జెలఁగ
దంపడి దొరుగువేడ్బిందులతోడన కన్నీరు తొరలఁ గడుకొనఁగ
నిరుగడఁ బాదివిచ్చి విరియువేనలితోన హారంధతమసంబు ముంచుకొనఁగ
వెడ బీటవాఱి నెవ్వడవదుమోవితో ముడిఁగిపాడినయొగ్గు పదఁకుచూప
తలను లెద మోఁ దఁ బెరఁగినతారహార । భాతితో మోము వెన్నెల పలఁకఁబాఱ
బిట్టువెసఁదాఁకుచిచ్చుటపిడుగువోలె నడలురలిఁదాఁకుమెయిఝుచ్చముడిఁగిపడఁగ.

వ ॥ ఇట్లు చలదలం బగునడలడిం బడి రదలి పతివలను గనుంగొని. ౫౧౦

చ ॥ సలలితసాంద్రకుంకుమము చన్నులపై మెయిఁ బ్రీతి నాకు నీ
వలఁదినచందనంబు తడియారదు నేనియు నంగజన్మ నీ
విలసితచారురూపతనువిభ్రమసంపద లీక్షణంబులోఁ
గాలుపఱఁగాలి యాఱె నహిభూషణుకోపదవానలాహతిన్. ()

గీ ॥ గిరిజ నొడఁగూర్చి వరదుచే వరము వడయ । నోపుఁబొమ్మని నన్ను యే నున్నచోట
నెట్టవిడుమర వచ్చె నీ కెట్టి చావు । సంభవించెనె మనసిజచక్రవర్తి.

స । ప్రీతినీపినుకలి బేటంబు గొనియున్న వెలఁదులచేట్లంబు వృథయు కాఁగ
గర మర్థి నినుఁజూచి కన్నుకలిఁ గలిచినపడఁతులకల్పు నిష్ఫలము కాఁగ
దిపుటతో నిను డాసి కవయంగఁగోరుదువనితలకోరికె వమ్ముగాఁగ
ననురక్తి నినుఁ గూడి మనఁగంటి మంటి నే ననురతిమునవు మాయంబు గాఁగ
జగములందు నీప్రాపు చే నెగడి నెరయఁ బ్రబలుఁ దైవసంతతిప్రాపు చెడఁగ
దగునె వలరాజ నీ కింత తెగఁదలంచి । పరముకోపాగ్నిలోఁ బడి యెరినిపోవ.

ఉ॥ తప్పనవారు లేరని పెలుతాపసులన్ వెలిపించునట్లు నీ
వప్పరమేశు నేయు టనయుంబు భరం బని చెప్పఁజెప్ప నా
చెప్పుట యాఁడుగర్జ మని చేకొన కౌద్ధ్యన వచ్చి తీసువెం
పిప్పు డెటింగితే కడవనేచ్చినసీ కిది యింత పెద్దమే. ౫౫౪

మ త్త॥ ఇందిరాప్రియపుత్ర సద్వినుతేక్షుకార్ముకహస్త గో
విందనందన రూపసద్గుణవిశ్రుతా వలరాజ నీ
సుందరాకృతి నాకు నిప్పుడు చూపనొల్లక డాఁగి నీ
వెందుఁబోయితి చెప్పవే రతి కేదిదిక్కు మనోభవా. ౫౫౫

ఉ॥ నీపరిరంభణంబు ధరణీపరిరంభణ మయ్యె సమ్మదా
రోపితశుష్కరోదనము రోదన మయ్యె రతిక్రియాగసా
లాపము లంత్యవేషితవిలాపము లయ్యె మనోజనేనియుం
జూపవు నిన్ను న స్మరసిమాచుడో గా కిది దప్పఁజూచుడో. ౫౫౬

గీ॥ తగిలి నాజీవమునకు నాధారమైన। నీవు నన్నుఁ బెట్టి పోఁజన్నె భావజన్మ।
కట్ట యవియుడు నీరుబు కట్టువాసి। బయలువడ డించి పోయినభంగివోలె. ()

ఉత్సా॥ పోరిచూచిన తెకన్నుఁ బొంతికన్ను నిలిగితా
కారములనెఱుంగు దీవు గావలుండవై యహం
కారవృత్తి నీకుదల్క కన్నెటింగి తప్పఁ బో
నేరవైతి కాల మైన నేర్పు సెప్పు నేయునే. ౫౫౮

ఉ॥ అక్కట వేల్పులార కుసుమాయుధు నాఱడిచావు మాని మీ
రెక్కడ మాయ మైతి రసమేక్షణ మన్మథు నీయు నేసిని నీ
వెక్కడ పోయి తయ్యె పాడ వెవ్వరుఁ జూడక కానత్రోన నే
నెక్కడ సొత్తు నాకు దెస యెయ్యదియో వలరాజ చెప్పవే. ౫౫౯

వ॥ అని యనాథవృత్తి దీనానన యగుచు భీతిం గాంతారాంతరంబు గనుంగొను
నప్పుడు. ౫౬౦

౫౫౬. చూచుడో = చూచుటయో.

౫౫౮. దీనిలో ప్రథమచరణమునకు భావము తోచినది కాదు.

సీ॥ మేళ్లిల్లు నీలత్రయూరుముల్ ధూమసంహతు లనఁ దనరు నత్యసితభాతి
శాఖల్లుపుష్పితాశోకంబు తెసఁగు తీవ్రానల మనఁ దగు నమలరుచులఁ
బొటుపొర్తఁ బూచినపొన్నలు సను గాలియాఱిన నీ ఱన నతుఁదీప్తి
శిఖకోపశిఖిశిఖల్ చిత్తజు నేర్చి తత్పరివార మగుశుకపరభృతాలి
సమితి హూచ్చికొని వసంతుండు వనములోఁ గ్రొచ్చియున్న గాంచి చుట్టుముట్టి
యొలసి కాల్పఁ గాలుచున్నట్టి దయ్యె నారములు శోకదృష్టి రతికిఁజూడ. ()

చ॥ అనిశముఁ గ్రమ్ము పుష్పమధు వ్రసుజలంబుగఁ గొమ్మ లెక్కి భో
రనఁ జెలరేఁగుపక్షిరవ మార్తరవంబుగ మీఁద నోరిమూఁ
గినయలిమాలికల్ నిభృతకేశభరంబుగఁ జుట్టు నుండి పే
ర్చునరతితోడిసంబెరను చూపువిధంబునఁ బొల్చె భూజముల్. ౫౬౨

వ॥ ఇట్లు నిస్సహాయయైన రతి మఱి నిరంతరానంతశోకరసం బుత్కంబై వెలివిరియం దొడంగిన. ౫౬౩

గీ॥ తలఁకె కనుఁగవఁ గన్నె యధార లొలుక। మేనఁ జేర్చిందు లురులంగ మెలఁతవోలిచెఁ
గీలు బ్రిదిలినజలధార లోలి గలయు। గ్రమ్మి చెదరెడుధారాగృహమ్ము వోలె. ()

గీ॥ మొఱసి క్రొవ్వేఁశి వెంటపై నెఱసి పొలయు। నడలు దరికొని వావిరి నఱచుచుండెఁ
గాన నెల్లఁ జెలంగ గ్రక్కదల మదము। దగిలి కేకించుప్రొన్నమ్మిపగిదివోలె.

వ॥ ఇట్లపారఘోరకాంతారాంతరాపూరితంబై చెలంగురతిరోదనధ్వని వసంతుని చెవులం జిలికిన నులికిపడి యద్దెస యాలించి విని. ౫౬౬

గీ॥ రతియొఱంగు నదివలరాజు పేరు సెప్పి పనవెడు నది యేమి చిత్ర ముగ్రు
నెయిదఁవడనెద్ది మరుఁడు దండెత్తిపోవఁబోవ నడుమను బింబింబుపుట్టెనొక్కొ.

వ॥ అనుచు నతిసంభ్రమంబునం బఱతెంచిన వసంతుసుం గనుంగొని రతి మఱి నడల నూర్కడించినం దావగొనక. ౫౬౮

౫౬౫. వెంటపై = వెన్నుమీఁద.

౫౬౮. దావగొనక = నిలుపోపక, నిలువలేక. "నాపుడు...పార్థివముఖ్యుఁ డు తల్లడంబునం దావగొనంగలేక తనదమ్ములనప్పుడు" నిర్వ. ఆ-౮. "వారణసేయ దావగొనవానవవారిజమందుఁదేఁటిక్రొ। వ్వారుచునంట నీ పెఱుఁగ వాప్రియహా తెఱఁగంటి ంటికె। వ్వారికిఁగెంపురాదెతగవామఁగవారలదూఱ నీ విభుం। దారసినీనిజంబెఱుఁగు ంతెఱనంతకునోర్వనెచ్చెలీ." శ్రీనాథునిసప్తశతి. ఆ-౪.

గీ॥ అలిగి ప్రూవైన నల్లఁపలే దబల దాను। శోకజలమునఁ జోఁకెనచోటఁ దోలు
తెరసి జర్ఝరమై పోవఁ గరతలములు। మీఁది కందంద రతి యెత్తి మోఁదికొనియె

వ॥ అంత వసంతుండు నంతశ్శోకాకులితహృదయుండై మూర్ఛిల్లి పడి క్రమ్మఱ సచేతనుండై తన్నుం దాన సవరించుకొని తనయడుగులం బడి విలపించుచున్న రతి ననేకోపాయంబుల సంతరించి యూఱడంబలికిన నడలు డిందువడి నిజాధీశ్వరు నెచ్చెలి యైనవసంతుకుం గనుఁగొని. ౫౭

గీ॥ ప్రాణవల్లభుండు భస్మపుంజముగ నాయెదురఁ జూడఁజూడ నెరసిపోవఁ
గనియు నొడలఁ బాఁదఁగనదయ్యె నగ్గడిజీవ మింక నేమి సేయుదాన. ౫౭

గీ॥ అంత నొచ్చెంబులేని నెయ్యమునఁ గూడియున్నపతిఁ బాసి తెగువలే కున్నదాన
నేను మొదలుగ నింక నొండెవ్వ రాఁడువారు సిక్కనిడెందంబువారు జగతి

వ॥ అని తన్నుఁ దాను నిరాకరించుచుం బతిసహవృత్తి లేమినిం గులపాలికాధర్మవృత్తి నైనం బురుషుతోడం బరలోకంబున కరుగఁ డనయు నవశ్యం బగ్నిప్రవేశంబు సేయుదు నని రతి మరణనిశ్చయంబు సేసిన. ౫౭

క॥ ఆకాశవాణి మృదురుతు। లాకాశమునందుఁ జెలఁగ నంగజు దయతో
నీ కిచ్చు నిక్కువముగఁ బ్రది। లోకహితార్థమ్ముగాఁ బ్రలోచనుఁ డనిసత్. ౫౭

వ॥ సంభ్రమించి వియత్తలంబు గనుంగొని యాలించి మఱుమాట లేమికిం దురుపిల్లునుగ్రశోకానలంబు తుం దమ్ము ను గ్రమ్మఱునే యును చున్నదానికి గగనసస్వతి నిశ్చయంబుగా వెండియు నిట్లనియె. ౫౭

ఉ॥ అట్టిమహోగ్రకోపదహనాంబకుఁ డట్టి దయాగుణంబు దాఁ
బుట్టి మనోజు నిచ్చునటె పోలదు నాఁ జన దభ్రపంక్తిలోఁ
బుట్టె నిరభ్రదాగ్నియును భూరితరామృతవృష్టి దీనిచోఁ
ప్పిట్టిది నాఁగ నెవ్వరికి నీశ్వరుతత్త్వ మెఱుంగఁబోలునే. ౫౭

వ॥ అనిన నట్టిదివ్యవచనంబులు విని నమ్మి రతి మరణపరిచ్ఛేదంబు విచ్ఛేదంబు చేపటిం దలంచి శమలించి. ౫౭

క॥ కరుపునఁ బూఁతమైఁ బూ। హరసఖు లోఁ గాలునట్టు లంగజశోకో
ద్ధురశిఖి రతితను పిమ్మగ। గరఁగియుఁ బొడవట్టుక లోనఁ గాలుచు నుండెన్.

వ॥ ఇట్లడయుడుగనియడల్లడిం బడి. ౫౭౯

సీ॥ అలమట నెడి యొండెనిలువదు చిత్తంబు సూర్ఛిల్లి వెడఁబాసి పోవఁ గొండె
నూఱట గొనియొండె నాఱదు శోకాగ్ని వార్ధిమాలఁ గొని కాఱి పోవ దొండె
ఘర్మాశ్రుజలము లొక్కటకట్టుకొనవొండెఁ బాడవంతయుఁ గరంగి పోవ దొండెఁ
బర్వునిట్టూర్పులు పట్టునఁ బడవొండెఁ బొం దిమ్ముగాఁ బాసి పోవ దొండె.
నిట్టికడలేనిదుఃఖాబ్ధిఁ జెట్టి ముంపఁ। దలఁచితో కాక పోనీక బలిమి నాదు
ప్రాణ మొడలిలో నాకాశవాణి దెచ్చి। మగుడఁజెఱఁబెట్టె నని రతి మఱుగుచుండె

వ॥ అంత వసంతకుం డక్కుసుమకోమలి నూరార్చి కుసుమాయుధు పునరవతారంబునకు నుద్యోగింపు మని నెయ్యపడి నూఱుకొలిపి ౫౮౧

చ॥ అమితసురాసురేంద్రవరు లాదిగ నెవ్వనిఁ గొల్చి తత్ప్రసా
దమున నభీష్టముల్ వడసి తద్దయుఁ బేర్మి వెలుంగుచున్నవా
రమరఁగ నీవు నాతని దయాపరు నీశ్వరు భక్తియుక్తి సం
యమమతిఁ గొల్చుచుండు కమలానన నీకు నభీష్టసిద్ధిగాన్. ౫౮౨

వ॥ అని హితోపదేశంబు చేసినం గైకొని రతి నిరతిశయభక్తిం బరమేశ్వరారాధనంబు సేయుచుండె నట గిరిజ శిశిరగిరివరకరస్పర్శంబు శిశిరోపచారంబుగా నెచ్చెలిక కన్యాంతఃపురావర్తి యగుచు నంతికాంతకు నిజాంతరంగంబునం జింతించుచుండు నంత నంతకంత కగ్గలించుచు. ౫౮౩

చ॥ తలఁపులలిక్క భావములతొనక మాసలపుట్టినిల్లు గో
ర్కులనెలవైదు వల్వగలహూట మవస్థలజన్మదేశము
మ్మలికలపెంట వేదనలమందు మనోభవుచేఁటపట్టు మూ
ర్ఛలసహవాస మన్విరహసంతతతాపము వొందెఁ బార్వతిన్. ౫౮౪

వ॥ ఇట్లుల్లసంబున నదరునాయల్లకభరంబునం దురపిల్లుచు. ౫౮౫

చ॥ అలులకు నుల్కు మందమలయానిలుఁ డన్న భయంబునొందుఁ గో
యిలలకు బెగ్గలించుఁ గడునేచినమావిడి సూడనోపదు రా
చిలుకల కుల్కుఁ గాముఁ డని చెప్పినఁ దల్లడమందు నిండువె
న్నెలఁ గని సొమ్మఁ బోవు ధరణీధరనందన గామవేదనన్. ౫౮౬

క॥ వగచినచిత్తము నలఁదురి। మొగిచినకనుఁగవయు నుదుట మోపినకేలున్
వెగిచినకంఠము నుడుగక। నెగసిననిశ్వాసతతియు నీరజముఖికిన్. ౫౮౭

తరువోజ॥ వెల్లడునిట్టూర్పుల వెసనుచ్చుకించు వెల్లువునగలుగు నెవ్వఁగుచఁదోయి
తొలరారి నెఱకల నెగయు నుంకించు నెలమి జక్కవ పొదలివి నాఁగ జాలు
బలువిడిగొనిజాఱు బాష్పోదకముల బాలకన్గవ నేఁడి వరవాళులొప్ప
దలఁపించెఁ గెంగేలుఁ దమ్మినైఁ దోడి తమ్మినాఁదగి మోముఁదమ్మి వోల్పు

సీ॥ ఎలమి ముఖాంభోజ మలరు నొక్కొకమాటు వలవంత నప్పుడ వందికందు।
నెలరారుకనుఁగవ వోలయు నొక్కొకమాటు కన్నీరు లప్పుడ గలుఁ గప్పుఁ
బులకలు మైదీగఁ బొలయు నొక్కొకమాటు ముచ్చిరి యప్పుడ ముచ్చునుడుఁగుఁ
జేర్చిందు లొడలినైఁ జేర్చు నొక్కొక్కమా టప్పుడ మీఁదఁ గామాగ్ని నెగయు।
మనసులోఁగూడి యొక్కొకమాఁటుసూచుఁ। జూచి బెడగానకప్పుడసొమ్మసిల్లు।
నునర భావజహరులసంయోగవృత్తి। తగి యెఱుంగకయుండు నానగతనూజ. ()

క॥ భావజశరహతిజీవము వోవఁగ వచ్చుటయు నగజ పరహరు నెదలోఁ
భావించి తెలిసి మగుడు శు। భావహు శివుఁ దలఁప మృత్యుహర మగుటరుదే. ()

వ॥ ఇట్లసాధారణం బైనరణరణకవ్యథ కప్పగింపక సొలయుచు. ౫౯౧

మ॥ ఇదిగా కేమి వియోగతాపమనఁగా నిక్లేర్చుఁగా కేమి కౌ
ముది ప్రోషిత్తరి కింతబెట్టిదుఁడె కాముం డంగనారాజికిన్
హృదయాధీశులఁ బాసియున్నవిరహం బింతేచునే యింతతు
మ్మెదకుం జిల్కకు గండుఁగోయిలకు మేత్మే లంచు విభ్రాంతయై. ౫౯౨

వ॥ కళవళించి పరమేశ్వరుం దలంచి ధ్యానంబున విలోకించుచు. ౫౯౩

స॥ సురసదినురువులు జూటాంతరంబునఁ గ్రొవ్వికజూదులకొమరుగాఁగఁ
బావకాంబకరుచి ఫాలతటంబునఁ గాశ్మీరనుయతిలకంబుగాఁగఁ
గరళానీలప్రభ గళమున వ్రాసినకస్తూరిపత్రభంగంబుగాఁగఁ
భాసురం బగునిజపాండురాంగద్యుతి సదమలచందనచర్చగాఁగఁ
జారుతర నైనసహజశృంగారరూప విభవసౌభాగ్యసంపద విస్తరిల్లు।
నామహాదేవుతోఁ జిత్తమార వెలసి కలసి రమియింప నెన్నఁడుగాంతునొక్కొ.

---

౫౯౨. ఏచునే = ఏచుటయా (బాధించుటయా).

వ ॥ అని గద్దించి కాలుకొనక లీలోద్యానంబున కేకాంతంబున చని విరహదహన దాహంబు సహింపనోపక. ౫౯౫

గీ ॥ రుచిరశశికాంతరచితసరోవరంబు । నెలఁత సొచ్చిన మెయివేఁకి నీరులెల్ల
నింక వదనేందురుచిశిలలెల్ల గరఁగి । నిండెఁ దోడ్తోనక్కొల నతనుండు విసువ. ()

వ ॥ అంతం దనుసంతాపంబు వాపనోపక పరమేశ్వరురూపు చిత్రించి చూచిననైన నూఱట యగునో యని చిత్రసాధనంబులు గొని పలకఘుట్టించి మెఱుంగిడి త్రివటించి తిట్టంబు కొలఁదికిం దెచ్చి రుజ్వాగతంబున రేఖ నూల్కొలిపి పత్రకబిందుకనిమ్నోన్నతాపాంగమానోన్మానంబు లలవఱచి సలక్షణంబుగాఁ జిత్రించి వన్నువగొలిపి కంఠెఱ దెఱచిన. ౫౯౭

చ ॥ కలకల నవ్వునట్లు దమకంబునఁ గన్గవ విచ్చి భ్రూలతల్
వొలయఁగఁ జూచునట్లు దనివోవఁగఁ దెల్వియెఁ గౌఁగలింపఁజే
తులు పచరించునట్లదటుతో రతికేలికి నప్పళించున
ట్లెలమి నటించుచుండె సతికీశ్వరురూపెదురం బ్రసన్నమై. ౫౯౮

వ ॥ అంత నంతియు నిక్కువంబకాఁ దలంచి లజ్జించి మోమోసరించుచు నపాంగావలోకనంబు సురంగంబై పొలయం దదాసక్తి యగుచుండునంత నక్కడం జతురిక యనుప్రియవయస్య కన్యాంతఃపురంబునం దగనుతంగానక లీలోద్యానంబునం దన్వేషించుచు వచ్చివచ్చి. ౫౯౯

సీ ॥ జలజాతముల కింతచన వెవ్వ రిచ్చిరి దరహాసరుచిఁ బొల్చుతావిఁ బెనఁగ
హిమరుచి కీమెయి యెం దుండి వచ్చె నితాంతసుధాపూర్ణ కాంతిఁ దనర
మలయానిలుం డింతచలిమ్మిఁతోఁ గ్రాలి నడపఁడునోజ యెన్నండొ పడసె
రాజకీరము లింతరసవంత మగుమాటచొప్పు లేగీతి నెచ్చోటఁ బడసెఁ
దగు నెఱింగితిఁ బ్రాలేయనగతనూజ । మదననేదన తన్నుఁ దా మఱచి యున్న ।
యవసరంబున నాంబాలయువయువముల । చెలువు గ్రొచ్చుకొనిరి గావలయు నేఁడు.

---

౫౯౮. “కలకలనవ్వునట్లతెలికన్నులనిక్కము చూచునట్లతోఁ
బలుకఁగడంగినట్లుపలుభావగభీరతలబ్బినట్లుపెం
పొలయఁదనర్చిజీవకళయుట్టిపడన్ శివప్రవాసియిచ్చెనా
చెలువునకాభిముఖ్యముభజింపఁ దలంకెనుదానుబోటియున్.”

ప్రం. ప్ర అ-౧.

వ॥ అనుచు గిరిజ మానసం బాసక్త యగు టెఱింగినదై చంచలించుచు నరుగుదెంచి శశికాంతసరోవరతీరకర్పూరలతామందిరంబులం దిందుశేఖరుసుందరాకారంబు చిత్రించుచున్న గిరినందనం గని డాయం జనుదెంచి చతురిక సముచితాలాపంబుల దన్నుం గలపికొని యమ్మెలంతం గనుంగొని. ౬౦౧

సీ॥ ఎలమి నీమైమెఱుఁగె నెలకొన్న సుకుమారవాసంతలక్ష్మి పొం దొసరించి
మఱిగి నీజిహ్వ సుమంజరి విహరించు భాషాశుకంబులఁ బాఱఁజోపి।
సంధిల్లు నీముఖచంద్రుతో రమియించు దరహాసచంద్రికఁ బొరపు సేసి।
నెఱిలేక నీతోడినీడయై కడఁగూడి పరఁగిన నన్నింతయెరవు సేసి [కుఁ
వచ్చి యీ యౌవనలక్ష్మితో నిచ్చ మెచ్చి। చెలిమిగొనియుండుటయెగాక చిత్తమున
గన్నుఁగవ కూఁతగా నహికటకురూపు। చిత్ర మిడి చూచె దిదియేమి చిత్ర మబల.

వ॥ ఇదియంతయు మారువలనివిరహవ్యంజకం బగుచున్నయది యనిన నగజ నెచ్చెలిం గనుంగొని. ౬౦౩

ఉ॥ ఆదరహాసవాసలలితాస్యరుచుల్ దలకొత్త నప్పుడా
హ్లాదముతోడఁ జూచి చన దప్పటిసమ్మదలీలరాఁగ నాఁ
డాదిగఁ బాయ కీశుఁ డెద నప్పటికప్పటి కొక్కభంగి న
న్నాదటఁ గూడియుండ విరహవ్యథ నాదెసఁ బొంద నేర్చునే. ౬౦౪

వ॥ అని కప్పి పల్కం బోయి బయల్పడఁ బల్కి వెలవెలంబాఱుచుఁ దనబహిఃప్రాణ మైనప్రియవయస్యపై నల్లన వ్రాలుడు. ౬౦౫

ఆ॥ ఉవిదమానసమున నూర్పాఁగి వలరసం బొక్క పెట్ట తెఱమి కుక్కదంబు
గాఁగ నిండి తొల్కి కట్టువిసెనో యన। వెడలె నశ్రువారి వెల్లిగొనుచు. ౬౦౬

---

౬౦౨. "పొరపు" నకు—"పరువంపు విరులపైఁ బొరసి యొండొకవనంబుల సౌరభంబులు పొరపు సేయుఁ। జక్కవాసిన పువ్వుపదువతోఁ జెరలాడి యిలకుఁ బూఁబాముపుల లవరించు." విన్నకోట పెద్దన ప్రద్యుమ్నచరిత. ఆ-౧. "పొరపమ్మెయి బలుతొల్కి" ఉ-హరి ఆ-౫. "నన్నెరవు సేయకుఁడీ కపులార క్రొమ్మొక్కదల్" ఆంధ్రభాషాభూషణము. నెఱి=స్నేహధర్మము. "నెఱిదప్పినమాటలు దానవకులనాథ." నిర్వ-౬-౩.

వ॥ అంతం జతురికచతురోక్తుల నగజ ననునయించుచు. ౬౦౭

మ॥ తగదే పోలదె చాలదే యమరదే త్రైలోక్యపూజ్యంబు నీ
తగులం బీశ్వరుమీఁద నట్టియిది యేతన్మాత్రమే కన్యకా
సుగుణం బెమ్మెయి దూషితం బగునె సంశుద్ధాత్ము సర్వాత్ము స
ర్వగతుం జిత్తమునందుఁ గోరు టిది సద్వంద్యం బనింద్యం బిలన్. ౬౦౮

వ॥ అని సంబోధించుచు నంత నా చెలువకు విరహం బతిక్రాంతం బగుటెంచు డెంబం
గి నగజం గనుంగొని చతురిక నిపుణికాదిసఖీజనంబులఁ దోడ్తెంచి శిశిరోపచా
రంబులు సేయించి విరహపరితాపంబు పుచ్చివైచెద నోడకుండు మని పోవ నిశ్చ
యించి, ౬౦౯

ఉ॥ ఆడెడునమ్మిఁ గన్గొనకు మమ్మ బయల్పడ నాడుచిల్కతో
నాడకుమమ్మ తేఁటిగెడ నాలతి సేయకుమమ్మ వెన్నెలం
జూడకుమమ్మ తెమ్మెరలఁ జొక్కకుమమ్మ తలిర్చుమావిక్రీ
నీడకుఁ బోకుమమ్మ యని నెచ్చెలికత్తెకుఁ జెప్పె సమ్మతిన్. ౬౧౦

వ॥ చని నిపుణికాదిసఖీజనంబులకుం దద్వృత్తాంతం బెఱిగించిన నుదరిపడి యంద
ఱుం జనుదెంచి మదనవేదనం బరవశయై యున్న యగ్గిరినందనం గని లగ్గెగ్గులు.

చ॥ అలకలఁ జిన్నపూ వలికినంతన మోము నెమర్చుఁ జన్నుఁగ్రే
వల మృదుపత్రభంగములు వ్రాయుదుఁగాని నసియాడు లగ్గన
మ్మెలఁతికు మాధవీకుసుమమేఖల గట్టుటయున్ వడంకునూ
రులు నిజ మింత గోషలి మరుత్ప్రసవాస్త్రిహతిం జలింపదే. ౬౧౨

వ॥ అని మెత్తమెత్తన తడుముచు. ౬౧౩

సీ॥ మృదురీతి నూర్పుఁడె మెమ్మెరలు నూల్కొలుపవే తెఱవ నీ లేఁతమైదీగె నొయ్యలయ
నధరారుణద్యుతి నభ్యుదయింపవే పోలఁతి నీ యాననాంభోజ మలర
దరహాసచంద్రికాస్ఫురణ పూరింపవే రమణి నీ నయనోత్పలములు వోలయు

౬౦౮. గోరుడు=గోరుట.

౬౧౨. మరుత్ శబ్దమునకు మన్మథార్థమున సంస్కృతపదముగా నుభయభాషా ప్రామాణిక కావ్యములలోఁ బ్రయోగములభించినది కాదు. ఇట్టిరూపము వ్యాకరణముచే సమర్థించుకొనవచ్చునుగాని యది కవిసిద్ధపదము గాను.

భాషామృతముఁ గర్ణపథములఁ జొనుపవే చెలువ నీ జీవంబు చేత్రరింప
వేఁడి నీవ నీకు వెజ్జవై వలవంత యువయవముల దీర నవయవముల
వలను మెఱయ కేల వలరాజుచలము సాధ్యమ్ము సేసెదమ్మ తలిరుఁబోడి. ౬౧౪

వ॥ అనుచు నందఱు నొండొరులం గనుంగొని. ౬౧౫

చ॥ తలిరులు మొగ్గలుఁ వికసితప్రసవంబులు దెండు మీరు శీ
తలికలుఁ బిక్కమూలములు తామరతూఁడులు దెండు మీరు చెం
గలువలుఁ దోవకామలునుఁ గంజదళంబులు దెండు మీర లీ
చెలువకు శీతళక్రియలు సేయుద మిం కెడసేయ నేటికిన్ ౬౧౬

వ॥ అని యందఱు నొండొరులకు మీఱిన ట్లనేకశిశిరోపకరణద్రవ్యంబులు తత్క్ష
ణంబ కొనివచ్చి తమలోన.

సీ॥ పుష్పఫలతొడిమలు పుచ్చి నయంబునఁ జిపుర్షులకామలు నిడుము లేఁత
తూఁడులగంటులు తుదలకు ముర్దుపు చెంగలువలపై రేకు లొలుపు మఱఁటి
మోసుల వీజనంబులు సేయు కొలఁదివే ళ్ళిరవుగాఁ గూర్చి చామెరలు సేయు
తోవపువ్వుకామలతో క్రిమ్ముగాఁ బుచ్చు పిక్కమూలంబుల పెనఁగు వాపు
చందనంబు రాచి సన్నియఁబెట్టు చెంగావిమన్ను నీరఁ గలపి తేర్పు
కప్పురంబు దూలిగాఁ జేసి వడివెట్టు మనుఁడుఁ గడఁగి ప్రియవయస్య లెల్ల.

వ॥ అని యన్నియు నవయవంబులు గా నమర్చి శిశిరవీర్యమంత్రంబుల నభిమంత్రించి.

ఉ॥ చందనకర్దమంబు ఘనసారరజఃప్రసరంబు శీతలుల్
గెందలిరుల్ ప్రసూనములు గేసరము లుక్కముదొత్పలాంబుజ
త్కందవృణాళపత్రఘనధాతుతుషారఘనోపలంబులున్
నాం డిగుశీతలోపకరణంబుల నేర్చితలిర్చి సిధ్ధికిన్. ౬౨౦

---

౬౧౬. శైత్యోపకరణములకుఁ బోల్చిచూడుఁడు:—ప్రాప్తోమృణాళహారో పియదస్యా దాహహేతుతాం। నిహితాస్స్రసమాలీభిర్దలీపాకపాండునీ। అస్యాస్తనతటేభారఃపరంవాసీరపల్లవాః। నచందనేననోశిరవారిణానజలార్ద్రియా। నాస్యాఃపుటకినీపత్త్రైః శమమేతిస్మరజ్వరః అని పద్మగుప్తుఁడు. శీతలికలు వృక్షపర్ణవిశేషము. శైత్యమునకుఁ జెప్పినందునకు, ‘‘మలయరుహశిశిరకరశీతలికాకరకేందు కాంతజలశీతలమీ। లలనాలింగనసుఖకర। విలాసము’’ అనికవిరాజమార్గ. ఆ-౩.

వ॥ విరహాగ్నిదాహంబునం దల్లడిల్లుచున్న గౌరిం గనుంగొని. ౬౨౧

గీ॥ అలిగి మరునేర్చుహరుఁడు దాఁ గట్టి సాహసాత్మునిడఁగూర్చి యాయంబుజాక్షి నింత
విరహవేదనఁ బెట్టెడు విధి కడంగి। మొసలి తాదండగుండము ముంచునట్లు.

వ॥ అని విధి నుపాలంభించుచు నక్కుసుమకోమలి నల్లనల్లన తడమికొనివచ్చి. ౬౨౩

స॥ హిమధామధాతుమిశ్రము లగుశశికాంతజలములు వానించి జలకమార్చి
శీతాద్రికంధరధాతురంజిత మగు గైరికాంబరములు గట్ట నిచ్చి
ఘనసారపాంసుసంగత మగునామోదమలయజపంకంబు గలయ నలఁది
కోమలబిసతంతుగుణరోపితము లగునమలకర్పూరహారములు వెట్టి
సహజశైత్యాభినవపుష్పసమితిఁ దుఱిమి తరుణపల్లవకర్ణావతంసకంబు।
లిడి విదాహంబువాటి సేయలమి నవక పెసఁగఁజేసిరి తనుపారుపసదనములు.

వ॥ తదనంతరంబ. ౬౨౫

చ॥ మఱుఁ బ్రణుతించి మందపవమానుఁ దలంచి వసంతుఁ గొల్చి చం
దురునకు మ్రొక్కి చూతనవతోయజసంహతిఁ దేల్చి శారికా
పరభృతచంచరీకశుకబర్హిణపఙ్క్తికిఁ దృప్తిచేసి సు
స్థిరవిరహాధిదేవతలఁ జిత్తమునం గొనియాడి భక్తితోన్. ౬౨౬

సీ॥ ఎలమావిజొంపముల్ బలసిననెత్తమ్మికొలనిలోపలిదూబ నెలమిఁ బొదలి
పెనఁ గప్పి యొప్పినయనఁటులలోపలిచందనకర్పూరసహితవారి
ధోరనఁ దొరగెడుధారాగృహంబులో విలసిల్లుశశికాంతవేదిమీఁదఁ
దనుపారుపువ్వులఁ దలిరుల నెడగొల్పి పాటించి తేర్చినపాన్పుమీఁదఁ
శైలతనయ నునిచి సఖు లోలిఁ దేలినధాతుజలము లూడలఁ దడిపితడిపి
కమలనవదళములకదళీదళమ్ములవీజనములు చేసి వీచివీచి. ౬౨౭

క॥ కొలవెళులు నెలఁదూఁడులుఁ। దలిగెలు నీసారవారిఁ దడిపి నయమునన్
గుల్లిరుగొన మేననొత్తిరి। లలనలు పార్వతికి శీతలక్రియ వెలయన్. ౬౨౮

---

౬౨౪. తనుపారు=చల్లనైన. "తనుపారఁగనీరుఁ ద్రావి" ఉ-హరి. ఆ-౪.
"ఎండ కన్నెఱ్ఱఁడు నెఱుఁగనికొమ్మావినీడలఁ దనుపారు నెలవులందు" నృసిం-ఆ-౩

౬౨౭. "దూబవైయుచొచ్చుదూబలితోక్క" అడిదము సూరకవి చాటు.

వ॥ అంత నొక్కించుక యుల్లంబు సల్లనై గిరిజకన్నులు మూసినం గని సతు లెం
డొరుపులం బదరికొని కెలంకుల కోసరించి రయ్యవసరంబున. ౬౨౯

చ॥ ఉదరెడు మోవి ముత్తెలక లొత్తెడు నూగులుఁ గేలుఁ జన్నులుం
గదలెడు మేనఁ బెంజెమట గ్రమ్మెడు నూర్పులు నిగ్గడుల్ ముదం
బొదవఁ బ్రియం గలం గవయుచున్నది యిత్తఱి నేల నిద్ర దె
ల్పెద వని యంతరంగగతి భేదము దెల్పె విదగ్ధ ముగ్ధలన్. ౬౩౦

వ॥ అంత నగజ గల నిక్కువంబుగా భావించి బెదరి లేచి పతిం గానక. ౬౩౧

ఉ॥ ఉమ్మలికమ్మునన్ సొలసి యున్నని మెల్లన వ్రాలుఁ బాన్పుపై
గ్రమ్మన లేచి నిల్చి పతిఁ గానక విభ్రమ మంది చిత్తతా
పమ్మున నేలమీఁదఁ బడి ప్రాణము నిల్పకి తల్లడంబునన్
సొమ్మలువోపుఁ దన్ సఖులు చూచి భయంపడఁ గామవేదనన్. ౬౩౨

వ॥ తదవసరంబున సఖీజనంబులు తల్లడిల్లి. ౬౩౩

సీ॥ పరితాపవేదనాపరవశంబునఁ దూలి నేలసీనచిత్రంబు నెరపుకొనఁగ
నుమ్మలికమ్మున వెమ్మనంగజవహ్ని దురుపిల్లునల్లంబు మరలుకొనఁగ
వలవంతవరుపట్టు పట్టిననాలుకతల ముగ్ధమాటలు మెలఁగియాడ
నలరమ్ము నెఱనూర నాడినవెస సొమ్మసిల్లినజీవి సంజీవి గాఁగఁ
గోర్కి కోర్కి వీనిఁ గొలగొనఁ దినుఁ గూడి పగిచు పగలు రిత్తపగల గూడఁ
బరముఁ డెన్నఁడో కో ప్రత్యక్షమై తనరూపు శైలసుతకుఁ జూపు నెలమి. ( )

వ॥ అనుచున త్రిరుణి నెత్తి మెత్తన శిరతల్పంబునం బెట్టిన. ౬౩౫

క॥ ఎలఁదూఁడులుఁ గోలబు విరు। లలుగులు నవధాతుజలము లరుణాంబుపుపై
పొలిపెనలి మారునలర। మ్ములపొన్నన చన్ద్రకిరణి మూర్ఛాగతయై. ౬౩౬

వ॥ అంత. ౬౩౭

క॥ శైలిల డెంపములెల సం। ప్రీతిగ హిమవారిధార వెట్టుచు మలయా
ఘ్రాతరజం బరకాళులఁ। జేముల నొరయుదురు సొమ్మసిల్లినచోటన్. ౬౩౮

---

౬౩౪. ఎల = నాలుకకొనలో,, అని యింతి శిరతల ముడిచిన మణిమండ
నములు.” దశ-ప్ర-౨.

వ॥ ఇట్లుండఁ బ్రకృతి కోనక చేయుశిరోపచారంబులగజ కృష్ణోపచారంబులై నందనసఖులం బదరుచుఁ దను వాస్తపడి దిశలు గలయం గనుంగొని యెందు నుపాశ్రయంబు గానక కలవరించుచు. ౨౩౯

క॥ మలయానిలునకుఁ గదలీ। దళముల వీచిరో కో వేఁడి దనుకఁగ నాపై
నలఁదెడు మలయజకర్దమ। మలఁదిరో కో యుడుకులేవ నమృతాంశుపయిన్. ( )

సీ॥ చివురెల్లఁ గసినొత్తి తొవరాకు గుత్తుక దెక్కొని కోయిల వెక్కుచుండుఁ
బూవెల్ల విడిగొల్చి పుప్పొడి ముక్కున కగ్గలమై యళుల్ డగ్గుచుండుఁ
దనిపండ్లరసమెల్లఁ ద్రావి రసాధికమై చిల్కలెల్లఁ గట్టుమిరోనఁగ
మలయానిలం బేచి ప్రమానైలనుగ్గు గావించి తా వలి వీఁపు విత్రిగికూల
వలవదే దైవమా యిట్లు వనముఁ దారుఁ బోరి లిమలోన సరివోక పోయె నేని
బలము సాధనములుఁ జెడి చలము సెడక। కాముఁ డెక్కటి వచ్చిన న్నేమి సేయు.

ఉ॥ కంతుఁ డనంగుఁ డమ్ము లనఁగా విరు లిందుఁడు దా సుధాంగుఁ డ
త్యంతహిమంబు చంద్రిక నయుం బిసుఁ డాలయమూర్తి కిలు నై
నింతబలంబు క్రొవ్విరుల కింతప్రచండత యిక్ సుధాత్ముసం
దింతబలంబు శైత్యమున కింతపిదాహకరంబు గల్గునే. ౨౪౨

వ॥ అని లగ్గ బెగ్గలించి భయాకులహృదయ యగు చున్నగిరిరాజనందనం బ్రియసఖు
లెల్ల సంతరించుచు. ౨౪౩

సీ॥ బాల నీవేసలి కాలోరగం బని మలయానిలంబు నీవలన రాదు
కమలాస్య నీకినుఁగవ చకోరము లని వెన్నెల సోరదు నీయున్నయెడకు
నబల నీయెలుఁగు పికారావ మని నీకుఁ జూతమ్ము గొమ్ములుసూప వెఱచుఁ
జపలాక్షి నీముక్కు చంపక మనుభీతి నలులు నీపొడగని యలయఁ బోఁటు
వనిత నీకుఁ బ్రాణవల్లభుండై మది నెల్లనె శివుఁడు గారవించు ననియు
పేదమగుశరములు నీదెస రానోడు వీని కేల నీవు వెఱచెదమ్మ. ౨౪౪

౨౪౪. కొమ్ములుచూపు=ఎదిరించు; “మించినగిములు సాధించి యింద్రుని కె
మార్కొనియున్న కొల్లకొండలనఁగఁ। జేతన త్రింబులు సేకొనిరవికిఁ గొమ్ములు సూపు
నేకటి మొనలనంగఁ। జెకగ్గి యలులక నేకదానములిడి మెలఁగుతమాల భూమిజములనఁగ।
జిలివర్షోద్ధర సిద్ధులై గాడ్పుతో మోహరించిన కారుమొగుళులనఁగ। నెగ్గచందంబులను
నుమెసకమెసఁగి। సొగడు నెగడును డసి యుప్పరింజరించుఁ। తమ్ముఁజూచిన మెఱయుఁ
బణ్యమ్ము నెసఁగఁ। దావలంబైన భద్రదంతావళములు.” పిన్నకోట పెద్దన్న—
పద్యమ్ము చతుర్థాశ్వాసము.

వ॥ అని యనేకప్రకారంబుల బుజ్జగించుచున్నంత సఖీమణికి విరహతాప మతి
క్రాంత మగుట గని భయస్థలై యిది మనచేతం దొఁగ దింతయు హిమవంతున
కెఱింగింపవలయు నని చని పర్వతాధీశ్వరుం గని తద్వృత్తాంతంబు విన్నపంబు
సేసి వెండియు నిట్లనిరి. ౬౪౫

చ॥ మనసిజుఁ డావిలాసవతిమానధనం బెడఁ జూఱఁగొన్న క్రం
దున గుటిలాలకద్యుతులుఁ దుమ్మెద లంగవిభాతిఁ దీగ లా
ననకిరణాళి రాజు సిబుసవ్వు వెలుంగు సితాబ్జముల్ విలో
చనరుచు లుత్పలల్ మగుడఁ గైకొనియెం దమయచ్చు వాతినన్. ౬౪౬

చ॥ తనకు మృణాళముల్ ముదిరి తామరకాములు గర్కశంబులై
యున్నము లైనభంగి మృదులాంగమునం బులకాళి పేర్చి మా
రునిదొనయమ్ము లొక్కమొగి రోమమురోమము దప్పకుండ నాఁ
టినక్రియ నుండు నింతి మెయి డెక్కొని చిత్తవికారచేష్టలన్ ౬౪౭

క॥ ధారాగృహమున నుండిన। నీ రెంతయు నింకెఁ గొలనినీరులలో నం
భోరుహకదళీసహ। కారంబులు గలయఁ గోఁదు గమరులు వోయెన్. ౬౪౮

క॥ విరహానలమున డెందము। దరికొని మది నున్నవిభునిఁ దాఁకును యని చె
చ్చెర దాని నార్చుక్రియ నెదఁ। దరుణి విగళితాశ్రుధారఁ దడుపుచు నుండెన్.

క॥ తెలుం బగలును మొగమున। వ్రేలుచుఁ బతి వాయకున్న వ్రేఁగుననో లోఁ
దాలివలవంత్తనో యు। బ్బాలిక మొగ మెత్త దలసభావన నుండున్. ౬౫౦

సీ॥ పరితాపశిఖిశిఖల్ దరికొని వనములోఁ గార్చిచ్చులై కొని కాలుచుండు
నుడుగక వెడలునిట్టూర్పుల జగముల బ్రళయానిలంబులై పర్వి నెగయు
ఘోరన దొరుగుకన్నీరు వారాశికి నేఱులై వెసఁగూడి పాఱుచుండు
వగఁ గూడి కడుఁగంది వందిన మైదీగకప్పున దెసలఁ జీకటులు గవియుఁ
బ్రాణవల్లభుఁ డెడ నున్కిఁ బ్రాణ మొడలఁ బాయ దింతియ చెప్పంగ వేయు నేల
యాసరోజాస్యకై విరహానలంబు దలఁప విసఁ జూడఁ గడునద్భుతంబు దేవ. ()

౬౫౦. “ మొకమున వ్రేలుచున్న యవిముఖ్యరమూర్తులు నంచునార్తుగై ”

వ॥ అనిన విని హిమవంతుం డుదరిపడి మేనకాసహితం బతిసంభ్రమంబునం జను
దెంచునంత నిట పార్వతియును. ౬౫౨

మ॥ జగదారాధ్యు నసాధ్యు సాధ్యవిమలాచారున్ మహోదారు స
ర్వగు సర్వేశు ననీశు నీశు సుగుణావాసుం జగత్త్రాణుఁ ద
త్త్రిగుణాతీతు నజాతు జాతు వృషవర్ధిష్ణుం గ్రియాజిష్ణు లో
కగురున్ దృశ్యు నవశ్యు వశ్యు వివిధాకల్పున్ సుజల్పున్ మహిన్. ౬౫౩

క॥ సుజ్ఞానామలతత్త్వవి। ధిజ్ఞుఁ గళాభిజ్ఞు భారతీరమణుఁ ద్రిలో
కజ్ఞు నయజ్ఞు సుధీనిధి। నజ్ఞానవిముక్తు సుచరితాభరణాంకున్. ౬౫౪

క॥ కరుణామిత్రు నమిత్రు మిత్రు నుతలోకజ్ఞుం గళాభిజ్ఞు సా
గరగంభీరు నమారు దూరగతదోషున్ జగన్మాన్యు భూ।
సురవంశాద్యు నభేద్యు భేద్యు సుమనశ్శుద్ధున్ మనశ్శుద్ధు వి
స్తరితశ్లోకు నలోకు లోకు శివసంసక్తున్ విముక్తున్ మహిన్. ౬౫౫

క॥ లోకాలోకనకీర్తి। శ్రీకాంతాకాంతు విబుధశేఖరు దురితా
నోకహకుఠారు సకలక। ళాకల్పాకల్పు మల్లికార్జునదేవున్. ౬౫౬

మాలిని॥ అమలపరమయోగాయత్త సంశుద్ధచిత్తున్
గమలవిశిఖరమ్యాకారు దుస్సంగదూరున్
శమితవిషయుఁ దత్త్వాసక్తు సంసారముక్తున్
శమదమనియతాత్మున్ శాంతువాక్శ్రీసుకాంతున్. ౬౫౭

గద్యము॥ ఇది శ్రీమజ్జంగమమల్లికార్జునదేవదివ్యశ్రీపాదపంకజభ్రమరాయమాణకవిరాజ
శిఖామణి నన్నెచోడదేవప్రణీతం బైన కుమారసంభవం బను కథయందుఁ బంచ
మాశ్వాసము.

శ్రీ

కుమారసంభవము.

షష్ఠాశ్వాసము.

శ్రీవాణీవరు నఖిలక। ళావిదు నఘరహితు నిహాలభ్యాక్షు ద్రిత
త్త్వావిష్కృతమతి నఖిలను। భావహు నణిమాదిగుణగణాలంకారున్. ౬౫౮

వ॥ పరమేశ్వరుం దపోమహిమ నర్చించి మెచ్చించి నిజాధీశ్వరుండుగాఁ బడయుదు నని తపోవనంబునకుం బోవ నిశ్చయించి కన్యాంతఃపురంబునకుం జనుదెంచె నంత హిమవంతుం డరుగుదెంచి విరహానలాహతిం దీవ్రకరాహతేందురేఖయుం బోలె వివర్ణయై యున్న హైమవతిం గని నెమ్మనంబునం దల్లడిల్లుచు. ౬౫౯

గీ॥ పుడికి వైచినమవ్వంపుఁబొట్లయపోలె। వాడి సొమరుచు మేఁదీగ వందికంది
వెలఁది నీ వింతవగఁ గూరి విన్నదారి। యునికి దుఃఖాగ్ని మమ్మడి యునికి గాదె.

వ॥ అని యనేకప్రకారంబులఁ దన్ను సంతరించుచున్నం బార్వతి నిజాభిప్రాయం బచలాధీశ్వరున కెఱింగింపు మని చతురిక కెఱింగించిన. ౬౬౧

క॥ కడలేనివిరహవేదన। నిడుగడ వడుచుండుకంటె నీభర మెల్లన్
మృదు నైయిదఁ దపోవర్తన। నొడలేర్చెద నరిగి దారుణోగ్రాటవులన్. [illegible]

వ॥ అని విన్నపంబు సేసి వీడ్కొని చన నిశ్చయించె నది యని చతురిక పలికిన విని తీవ్రానలాహతిని నవనీతపిండంబునుబోలె శోకానలాహతిం గరంగుచు హిమవంతుం డనేకప్రకారంబుల ననునయించుచుఁ బ్రియనందన నెత్తి కౌఁగిటకుం దిగిచికొని. [illegible]

చ॥ వలవదు తల్లి నీకుఁ దగువాని వయోగుణరూపవంతు నీ
వలచినవానిఁ జేసెద నవశ్యము నీవు తపంబు సేయఁ బోఁ

దలఁపకుమమ్మ చిత్తపరితాపము సేయకు మమ్ము మాకుఁ గో
మలి వనదుర్గవాసము ప్రమాద మగుం దగ దాఁడువారికిన్. ౬౬౪

వ॥ అదియునుం గాక. ౬౬౫

క॥ వారక యెఱిఁగి కోరవలదే। స్మరహరునకు నీకు హస్తిమశకాంతర మా
పరమునకు నీకుఁ బర్వత। పరమాణ్వంతరము దలఁపఁ బతి యెట్లగున్. ()

గీ॥ చెఱుత వేవరి నిన్ను నెఱుఁగవుగాన నీ। యుబ్బుఁ గారణముగ నవియె దబల।
వాసవాదులక్కని దాసులౌగా గాన। శ్రేను మామగాఁగ నేల కూడు. ()

క॥ అనుచుండె మఱియు మేనక బాష్పాకులితలోచన యగుచు. ()

క॥ పూవో పూవో యని చేడెవినం గందుననిసు పరిప్లెడు నామై।
జీవంబు నిలుచునే నినుఁ। బో విడిచి మహోగ్రదిగ్గజములఁ బాల్పడఁగాన్. ()

సీ॥ నలిరాకుకంటెను మెలపారునడుగులు ధరమీఁద మోపఁడుఁ దెరలిపోవుఁ
గ్రొవ్విరితావికంటెఁ గోమలం బగు మోము రేయెండ ముట్టిన నోయుఁ దట్ట
పవనంపుఁబోరకంటె నవకంపుమెయిదీఁగె వడిగాలిసోఁకుడు వాఁడు ల్గ
నాదిగ శ్రేశ్వరి వంటినఁ గందదు నెలకన్నెఱుంగవు నేని ముంప
రున్నయునికినె వెలువడ నుత్సహింపఁ దలఁచితేని యు నిది దుది దాఁక నెట్లు
నెయ్యిద నేరదు గాన నీ విందయుండు। కోర్కెనేసుఅ సర్వేశుఁ గొలువు మఁల.

వ॥ అవి మేనక కూఁతు ననునయంబునం బట్టుకొలువు మండె నంత నంతిపురంబునం
గలవృద్ధకంచుకప్రౌఢాంగనలుఁ దివబలిమియుం గలిమియు మెఱయుచు నగజ
భంగించుచు నగ్గించుచు. ()

క॥ ఆలవు బాలవు గదుఁ గొమ। రాలవు గోమలివి ముద్దరాలవు దగి మం
చాలవు జేలవు గాకిరి। కాలను తపమున కపారకాంతారములన్ ()

గీ॥ ఇడ్డబొట్టువోలె నింటలో నుండక యోఁడ్డదాన పింత యడలి బాస
నడవిలోనఁ దపము వడఁ బోదు నను రింతి జఱభీతనము లెందు గఱచి తీవు. ()

సీ ॥ హరిఁ దెత్తుమే నీకు నశ్ముఁడువడి యుండఁ బరమేష్ఠిఁ దెత్తుమే బంటుచేసి
దేవేంద్రుఁ దెత్తుమే నీవేలఁగొని యుండ సురగేంద్రుఁ దెత్తుమే యుమలుగొలిపి
శశిఁ దెత్తుమే నీకు సంబళ్ళు లిడియుండ ధననాథుఁ దెత్తుమే దాసుఁజేసి
రవిఁ దెత్తుమే నీకు రమణుంతుగా నలకూబరుఁ దెత్తుమే గోలికొలిపి
మదనసంహరుఁ డొక్కఁడు మాకు నెలసి। ప్రచ్చు కాఁడుపుఁగా కెట్టివారి నైన
సురుల నొక్రవేలిమిడి దిరుల్ మరుబుగొలిపి। దివియమే దేవి నీయట్టిదీము గలుగ.

వ ॥ అని యనేకప్రకారంబులఁ దన్ను సిబ్బుగ్గివడం బలుకు చున్నవారి నందఱం గ
టాక్షించి చూచి కోపరసాభరితాకుంచితభ్రూలతార క్తనయనాస్ఫరితాధర యు
గుచు గిరినందన పరిచ్ఛేదించి. ()

చ ॥ చెవుడుపడంగ నగ్గడలఁ జీరుచు నన్నొకవెంద్రు చేసి మీ
రివియవి యంచు బుజ్జవము లిన్నియునెన్నగ నేల నాకు నీ
భవమున నీశ్వరుండ పతి ప్రాణము దేహముఁ జిత్తవృత్తులున్
శివపదపంకజార్పణము సేసితిఁ బాసితి మీకు నింతతోన్ ()

వ ॥ అని తెగంబలికిన మాఱువలుక నోడి గిరినందన తపోవనంబునకుం బోవుట కంప
ఱు సమ్మతించి. ()

తరు ॥ బాలవు నీకు నిప్పటిఁగోలె నీతపం బిగి దైకొని పార మేదింపఁ
బోలదు వల దని బుద్ధులు చెప్పఁ బోయిన మానుటకుఁ బోవకుమమ్మ
నేలిదముగఁ జేసి యెస్సని వోయె దేవి నిక్కఁడ నీవ యెఱుఁగుదు నిన్ను
వాలాయముగ నాఁగవచ్చునె యింత వలవంత తన నూఁడువారికిఁ దగునె.

వ ॥ అను చుండి రంత హిమవంతుండు నారదాదేశమ్ముఁ దలంచి. ()

క ॥ హరిణాక్షి తపోబలమునఁ బరమేశ్వరుఁ గూడఁ బడయుఁ బరమార్థంబ
త్యుదతరతపమునకు నవి। స్తరింవమోగింప కాదె తగుఫల మొందున్. ()

వ ॥ అని నిశ్చయించి నిజతనయ తపోవనంబునకుం జనుట కొడంబడియె నంతఁ బా
ర్వతి జననీజనకాదివృద్ధజనంబుల వీడుకొని మహోహర్షంబున నిజనివాసంబునకుం
జనుదెంచి గమనోద్యోగంబు సేయుచు. ౬౮౧

మ॥ హారిణీ వచ్చెదె కానకుం దపమునేయం బోద మంచున్ మృగిం।
బుర్షుడున్ మామిడి నీవు గ్రమ్మకెదె నన్ బోఁజోపి యంచున్నవా
జిరచూతంబుల గౌఁగిలించుకొను నాచే వాయుదుం గాక మ
ద్గురువృత్తప్రసనసంగతిం దొంగితే ఘోషావళీ నీ వనున్. ౬౮౨

వ॥ మఱియును. ౬౮౩

గీ॥ చెలువ దనచెలిమికత్తెలఁ బిలిచి నాకుఁ। గూర్చుగుమ్మ లెవ్వరీకొమ్మలందు
వారు నేకొని రక్షింపవలయు వీని। బాఁతిగా నని యందఱఁ బట్టువఱచి. ౬౮౪

ఉ॥ ఈకలహంసిఁ బెంపు మది నేమఱకీవు మయూరపోతముం
జేకొని పెంపు మీవు గవచిల్కలఁ బెంపుము నీవు పెంపు మీ
కోకిల నీవు పెంపు మఱగోరఁట నీ వెద మెచ్చఁగొల్పి యే
నాకఱకంతుఁ దోడ్కొని రమ్ము నఁ గ్రమ్మఱి వచ్చునంతకున్. ౬౮౫

వ॥ అని నియమించుచున్నతఱిం బ్రియవయస్యలైన రాజనందనలు తమయందఱికి
వగకల్గినకన్నెఱింగి. ౬౮౬

సీ॥ పాలయించి నీచూచునలఁతికిమ్మెడయెకొని చూచురాలేటికొదమ లివియు
గడు మృదురీతి నీనడపాడుగతికి రా నని క్రాలినడచు రాయంచ లివియు
భావించు నీముద్దుఁబలుకులమెయివడి బలవడఁగఱచురాచిలుక లివియుఁ
బాటించి నీకేశపాశంబు మీఁదికిఁ బాదివెంచురానమ్మిపదువ లివియుఁ
దరుణి నీని నింత మరపించి నునుపారఁ బెనిచి నీవు నన్గి పెనఁగి పెరిగి।
నెయ్యమఱఁగ నెట్లు నిర్మోహివై తెగ విడిచెదమ్మ మమ్ము విడిచెదేని. ౬౮౭

వ॥ అని యందఱకు వగపు పుట్టించి మనసు గుదియం బలుకుచున్న చెలికత్తెలం గ
నుంగొని నగజ నగుచు వారినందఱిం బౌరజనంబుతోన వీడుకొలిపి చతురికా
ద్యాప్తసఖీజనపరివృతయై చని తపోవనప్రవేశంబు నేసి. ౬౮౮

క॥ గిరినందన గిరినందన। తరుగుల్మలతానదీనదప్రాకటని
ర్ఝరసరసీపులినలతాం, తరముల విహరించుచును ముదం బొదవ మదిన్.

---

౬౮౨. వాయుదుం = పాయుటయుఁగాక.

సీ॥ అరుణాంఘ్రితలదీప్తి నవనీతలం బెల్లఁ బద్మరాగస్థలభాతి నొనర
వదనేందుకాంతి దిగ్వదనకైరవములఁ గాలచంద్రాతపలీల నెఱయ
నఖరారుణద్యుతి నారణ్యతరులతాసమితి పల్లవితవిభ్రమముఁ బడయఁ
దనులత నుడియు నెత్తావి గైకొని సమీరుఁడు గంధవహుఁ డనురూఢిఁ దనర
వఱలు నయనరుచులు వనమయూరములు విద్యుల్లతావలోకనోత్సవంబు
బొరయ నరుగుదెంచెఁ దపోవనస్థలి నువిరాజితముగ శైలరాజతనయ. ౯౫

వ॥ తదవసరంబున. ౯౬

చ॥ సాయక వేరువెల్లకి నుఁ బందులు నొండ్లులుఁ గూరగాయలుం
గోసుమ నుక్కసంబులులగోళులుఁ దోళులుఁ గొంచుఁ జేస్పనం
గూయఁ జంపి యేనుఁగులకొమ్ములు నెమ్ములుఁ గొంచుఁ గానలో
నేమొడిఁ దారగ్నై పొలుచు నెఱ్ఱలు మొఱ్ఱలు శేకప్రాదులున్. ౯౭

వ॥ అనునాటవికజనంబులయపూర్వస్త్రీరూపంబులు చూచి దేవలోకనకుతూహ
సమస్తై కూడం జనుదెంచి రంత ౯౮

సీ॥ పసిచుంచుఁదలలును బఱుదులు దబ్బర మిడిసినగ్రుడ్లులు నొదఁకిచెవులుఁ
గందుఁబండ్లుఁ జఱికిగడ్డంబులును సఱపొఱఁదులనంటురూపులును గుఱుచ
కోఁజేతులు నిఱుఁగోళ్ళును నొక్కఁబక్కలు బొక్కరొమ్ములు కఱదుఁద్రొంపి
కడుపులు మురపిప్రోకాళులుఁ బొర లత్తినెఱసినయడుగులుఁ గుఱుపుగట్టి
సరళు లేత్తియున్నపరుసంపుటాడఖలు నడపిలోనఁ గలయమొడఁచు రేఁగి
గదిరువలచుకంపుగాలిమచ్ఛాయయుఁ గలుగు నెఱుకుమునిఁడి గనిర సములు. (

వ॥ ఉట్టిపకృతాకారంబులు గని విస్మితు లగు చుండి రంత. ౯౯

మ॥ చమరీవాలములన్ మయూరవరపింఛవ్రాతముల్ గండశృం
గములున్ సూకరవేణునాగభవముక్తాజాలముల్ రుక్మచ
ర్మములున్ సింహనఖంబులున్ మధువులున్ మాంసంబులున్ దాల్చి రా
ప్రేమతో వచ్చు పులిందులం గనిర కాంతాంతరాళంబులన్. ౧౦౦

వ॥ అంత నాటవికబలంఘోశ్వరుం డదిలోకనందన యగు దెఱంగి యతిసంభ్రమమునఁ

గీ॥ దప్పితేఘానగనఖరక్షప్రకోష్ఠుఁ । డిభవిషాణాహతోరస్కుఁ డభయుఁ డుగ్ర
కోలదంతాగ్రభిన్నజంఘుండు శబర । నాథుఁ డేతెంచి శైలకన్యకకు మ్రొక్కె.

వ॥ తదనంతరంబ. ౧౯౯

సీ॥ హరినీలమణులకు నాయువు వచ్చె నాఁ గనునీయు మగుతనుకాంతు లెసఁగ
మెఱుఁగుఁదీఁగలు గండుమీలపై నెలసె నా దృగ్భాసురద్యుతుల్ తేజరిల్లఁ
జమరీసుకేశపాశములఁ దుహ్యోదపిండు దగిలె నాఁ గుటిలకుంతలము లమరఁ
గాంచనకుంభముల్ కరికుంభకర్కశ మెనసె నాఁ బాలిండ్లు వొనరి తనరఁ
బాపవశమున శాపంబు పడి విహీన। జనులసంగతి కగ్గమై పొనరఁగన్న
యమరసతులలో దర్శనీయాంగ లైనయెఱుకులేమలఁ గాంచె శైలేంద్రతనయ. ()

చ॥ వరతరుకోటరాహిఫణివర్గము దేన్నలు స్రావి తద్వనే
చరులాగి రాఁపఁబోవుచు భుజంగఫణావలిగా నెఱింగి చె
చ్చెరఁ బెడఁబాసి పోవునెడఁ జెల్వుగఁ జూచినకాఁదవూవు ల
య్యెరసమి డాయనోడుదు రహివ్రజశంక విభీతచిత్తులై. ౨౦౧

ఉ॥ జీత్రికకల్లుద్రావి మదసింధురగామిను లన్ని కేతియర్
నాఱుచు గొండుగీతములు పాడుచుఁ బొల్పుగఁ గ్రాలియాడుచున్
గోలడ మాడుచుం బతులకున్ వశవర్తులుగాక మేరనున్
మీఱుచు వన్నెకాంతలు రమింతురు తద్విపినాంతరంబునన్. ౨౦౨

వ॥ మఱియు నొక్కయెడ. ౨౦౩

చ॥ పటికపుఁ గోలమ్ముల్ పెదురుబా రొగిఁ బోయుచు గొంసుర్రామ్ము రోఁ
కటఁ గొని దంచుచున్ శబరకామిని పెక్కులు రాగముల్ మదో
త్కటముగఁ బాడెఁ జుట్టినమృగంబులు సోరు మనుష్యగానపుసూ
క్ష్మటిమునిముఖ్యలోకగురు జంగమలింగము శంభు కోర్కునన్. ౨౦౪

కం॥ వేణుజమౌక్తికములు దోడి। గాణాల కింపెసఁగ నెఱుకుఁగన్నెలు ప్రీతిన్
వాణీధరుఁ బాడిరి గీ। ర్వాణాధిపభోగిభువనవంద్యు ననింద్యున్. ౨౦౫

వ॥ ఇట్లతిపవిత్రంబు లగుశబరాలయంబులు గడచి చనిచని. ౨౦౬

౨౦౨. అన్ని = మరంత. వన్నెకాంతలు = Coloured tribes (అటవిక స్త్రీలు.)

చ॥ ఎలమిన పూరిమేసి సెలయేఱుల నీరులు ద్రాగి సోలి వెం
చల నెలమావిజొంపములఁ జల్లనినీడల నిల్చి పొల్చి మం
దలుగొని నందిపోతులునుఁ దారునుఁ బేయలు సమ్మదంబునన్
గలసి రమించుధేనువులఁ గాంచిరి తద్విపినాంతరంబునన్. ౨౦౭

వ॥ తదనంతరంబ పత్త్రఫలపుష్పమూలనీవారాకారవల్కలేధ్మకుశాహరణార్థంబు వి
హరించు చున్నమునికుమారులం జూచుచు వచ్చి వచ్చి ముందటం బుష్పవాటి
కాంబుపరిషేచనైకలాలసలై విహరించు చున్నఋషికుమారీసమూహంబుం గని
వారిసహజసౌందర్యరూపాతిశయంబునకు మెచ్చి శిరఃకంపంబుసేయుచు. ౨౦౮

సీ॥ అనులేపనములు మండనములు లేకయు భాసురాంగము లింతదేసియగునె
లలితాంబరములు మేఖలలు లేకయు హారిజఘనంబు లింతమాస్వరము లగునె
వరహారములుఁ బత్త్రవల్లికల్ లేకయు వలిసన్నుగవ లింతచెలువమగునె
భ్రూలతానటనంబు పొలపంబు లేకయు విచలేక్షణము లింతరుచిరమగునె
కమ్మనూనియ మెఱుఁగొకింతఁ గలయదువ్వి। కురులుదీర్పకయునుఁ గచభరములింత
పొలుచునే యని చూచె నాభూసురాఢ్య। రాజకన్యలఁ బర్వతరాజకన్య. ( )

వ॥ తదనంతరంబ. ౨౧౦

మ॥ వృతయూపాటవియాగపావకశిఖావిర్భూతధూమోద్ధురో
శితసంప్రాప్తమహీరుహప్రకర ముక్షిప్తప్రవర్గ్యాగ్నిరం
జిత మభ్యర్చితదేవతానికర మాజ్యస్తోమమాచార మూ
ర్జితపుణ్యంబు మునీశ్వరాశ్రమముఁ గాంచెన్ గౌరి సంప్రీతితోన్. ౨౧౧

వ॥ కని తదీయతత్త్వమహత్త్వంబులకు మెచ్చి వర్ణించుచు. ౨౧౨

సీ॥ భారతినడపాదుపదగతు లన మెల్పు దలకొని క్రాలుపదక్రమములు
వాణిచేపడిమ్రోయువీణారవంబునాఁ గమనీయ మగుసామగానములును
భాషాకటాక్షవిభ్రమమునా మెఱుఁగారుసదమలశబ్దార్థశాస్త్రములును

---

౨౦౯. దేసి = సహజమనోహరమైనది (దేశశబ్దతద్భవము) ‘‘దోసమనె గుణదవోలు। ధ్వనిసిసి కన్నడదవళ్గొళుపూర్వాచార్యర్। దేసియనె నిఱిసిళుండ। ప్రాసమ నతిశయమవెందు యతియంమిక్కుర్.’’ అనికవిరాజమార్గ.

వాగ్దేవిమంజులవాక్యంబు లనఁగ నిం పొదవినసాహిత్యపదవిహారులు
రాజితంబుగా సరస్వతీపీఠకసదన మనఁగఁ దనరుసకలకళలు
సంతతంబు మూర్తిమంతంబులై విహరించుచుండు దివ్యబుధుల పల్లి. ౨౧౩

క॥ ఎలుకలుఁ బిల్లులు లేళ్ళుం। బులులు మదేభములు సింహములుఁ గప్పలుఁ బా
ములు గువ్వలుఁ డేగలుఁ బిక। ములుఁ గాకులుఁ గూడియాడు మునిపల్లి వడిన్.

వ॥ ఇట్టిమునిపల్లి సొత్తెంచునవసరంబున. ౨౧౫

క॥ దూషితకుతర్కవాదులు। భూషితషట్తర్కు లఖిలబుధవినుతులు వి
ద్వేషితదోషులు సతతా। న్వేషితసన్మార్గు లఖిలవిద్యానిపుణుల్. ౨౧౬

క॥ శిష్టాచారులు బోధా। క్లిష్టాత్మకు లనఘు లఖిలసేవ్యులు సకలా
భీష్టపరిరక్షకులు మానులు। స్పష్టాన్వయకర్తలు సద్విచారులు ధీరుల్. ౨౧౭

క॥ నిష్ఠాపరు లురువేదా। నుష్ఠానసమాచరులు మనోహరులు మహా
శ్రేష్ఠాత్మకు లమలులు పర। మేష్ఠిసములు సర్వసత్త్వమిత్రులు పాత్రుల్. ()

క॥ దుష్కర్మచరణకుజనబ। హిష్కారపరుల్ సదామహేశ్వరతత్త్వా
విష్కృతబుద్ధులు సిద్ధులు। నిష్కళచారిత్రపరు లనింద్యులు వంద్యుల్. ౨౧౯

క॥ కృష్ణాజినోత్తరీయులు। గృష్ణాచారాపహరులు కృతకృత్యులు సం
కృష్ణోదితార్చకులు గత। తృష్ణాంతఃకరణపరులు దివ్యులు భవ్యుల్. ౨౨౦

వ॥ అనం బరఁగుదివ్యర్షిగణంబులందు. ౨౨౧

సీ॥ వడిమోక్షమార్గంబు విడువక నడతు నన్నతఁ డేల లోకులగతిఁ జరించు
ననిశంబుఁ బరమాత్మ నాత్మఁ గూరెడునాతఁ డోగులసంగతి నేల బొరసియుండు
ననుపమముక్త్యంగనాధీశుఁడుగఁ గోరునతఁ డేల కుజనులసతుల కొలుగుఁ
బరమయోగామృతవరరససేవనఁ దనిలినవాఁ డేలసవ్రుల కెలుఁగ
నోటువడు శరీర మొల్లనట్టి వాఁడు దేహేంద్రియంబులిచ్చ లేల చలుపుఁ
గర్మవిహితయోగనిర్మలచరితుండో పురుషుఁ డేల క్రియలఁబొందు నెందు. ()

---

౨౨౨. షష్ఠ్యర్థమున సంధియైనందునకు : "అన్న పూర్ణావిశాలాక్షులంట
ట్టు" హరిశ్చంద్రోపాఖ్యానము. "నీరసధరాధిపలోకములిండ్లువాకిళుల్ దూటుట
ని" త్రిపురాంతకోదాహరణము.

చ॥ అనయము రక్తపూరములు నస్థులు మేదము మూత్రవిష్ఠలుం
దనరుజరారుజాలియునుఁ దాఁకుసవృత్తి భయాతురాదులుం
జెనఁగినదుఃఖపుంజ మగుప్రేతము సొచ్చి మునింగి మర్త్యుఁ డీ
తనువునఁ బొంద రోయఁడటె తా నరకస్థితి కేమిరోసెడిన్. ౭౨౩

క॥ విని చెవుల ముట్టి తోలం। గని కన్నుల నముళ్ నాలుకను ముూర్కొని ము
క్కునఁ బురుముఁ దెలుఁగు మన మా। రను శబ్దస్పర్శరూపరసగంధంబుల్.

క॥ చక్షుమదనేంద్రియములు ము। ముక్షులుమది గెలుతు రెఱిఁగి ముచు శ్రోత్రత్వ
క్చక్షుర్జిహ్వాఘ్రాణస। పక్షగవాక్పాణిపాదపాయూపస్థల్. ౭౨౫

గీ॥ అనుభవింప తనికై యట మఱి విషయములన్ విడుతు నని తలంచు వెడఁగుఁదలఁపు
లఖిలశిఖిశిఖాళియందింద నాజ్యములన్ గమియ వైచి యార్పఁ గడఁగునట్లు.

చ॥ తలఁకఱ నిల్పి శాంతి నొదఁదాల్చి మమత్వము మాల్చి ధైర్య మి
ట్టలముగఁ బెంచి మోహము లడంచి యథావల్లిఁ గాంచి యాత్మలో
పల ననురక్తి నిశ్చలత భక్తిఁ దలంచిన ముక్తి చేకురున్. ౭౨౭

తరుపద॥ హృదయాంబుజములోన నెప్పుడుఁ బాయు కేర్పడి వెలుఁగుమహేశ్వరరూ
మదిపరజ్యోతి సదాభ్యాసవృత్తియందు చిత్తంబు లయంబు గాపించు
నది భావభావ్యంబు లడఁగిన మఱి నిజాకారుఁ డగుపరమాత్ముఁడు దాన
పదిల మైనిలుచు నిర్బంధమై నిష్ప్రపంచమై నిర్వాణపదవిదా నదియు.

సీ॥ భావించి మెచ్చింపఁగా వచ్చు నందమే వగవ భావంబు భావ్యంబు దాన
ప్రణుతించి మెప్పింపఁబడయుద మందమే తనర శబ్దంబు నర్థంబు దాన
పూజించి మెచ్చింపఁ బోలుఁబో మందమే తగినకర్మంబుఁ గర్తయునుఁ దాన
కాన మనోవాక్కాయకర్మంబులు శివునియందు నిలిపి చిత్తవృత్తిఁ
దన్ను శివునికంటె నన్యంబు గాకుండ నెఱఁగి తలరకుండు డిదియె ముక్తి
గాన మోక్ష మొందుగర్మమార్గంబునఁ బడయఁగడఁగు టెల్ల భ్రాంతిగాదె.

క॥ తాన సమస్తములోఁ దన। లోనన సకలంబు గనుట లోనును వెలియుం
దానయయి తనకు వేఱనఁ। గా నేమియు లేక తాన కలిగి వెలుంగున్.

క॥ కలిగియుఁ జెప్పను జూపను। దలఁపను రా దెల్లచోటఁ దానై యెందున్
గలయఁడు సర్వగుఁడై ని। శ్చలుఁ డగు నేకాంతుఁ డయ్యు సర్వాత్ముఁ డగున్.

క॥ తలఁప నని తలఁచి యించుకఁ। దలఁచుఁడుఁ దలఁపంగ లేక తానును లే క
ప్పలుకులును లేక యెప్పుడుఁ। గలిమిఁ జూడ వైనవాఁడు గిదిరి వెలుంగున్.

క॥ తలఁపఁబడుదానితోడన। తలఁపులు ణును సెంటిచి మఱచి తాఁ బరమాత్మం
దలఁచుట మఱవక నిజ మని। నిలిచినపురుషుండు దాన నిర్వాణి యగున్. ()

చ॥ దొరకొనునింద్రజాలమునఁ దోఁచినరూపము లింద్రజాలమం
చరయఁగ లేక చూపఱకు నన్నియు నిక్కమువోలె నైనయ
ట్లిరవుగఁ బారమార్థికుల కెప్పుడు ద్రవ్యము లెల్ల మిథ్యలై
నిరతము చూడ లోకులకు నిక్కములై చను భ్రాంతిపెంపునన్. ౨౩౪

వ॥ అని యనేకప్రకారంబుల వేదశాస్త్రపురాణాగమసారవృత్తాధ్యాత్మశాస్త్రవిధి
హేయోపాదేయపదార్థంబులు నిజశిష్యగణంబులకు విస్పష్టంబుగా వ్యాఖ్యా
నంబు సేయుచున్నమునిముఖ్యుల దర్శింపుచుం జనిచని ముందట. ౨౩౫

ఉ॥ వాసనగా శివాగమము వర్ణన కెక్కఁ ద్రయీసదర్థముల్
దేసిగ నాత్మశిష్యులకుఁ దెల్పుచు సద్విధి నున్ననిష్కళా
భ్యాసము నందు లీన మగుభావము నిల్పి వెలుంగు చున్నస
ద్భ్యాసురముఖ్య విప్రమునిపుంగవు జంగమమల్లికార్జునున్. ౨౩౬

మత్త॥ వృక్షమూలనివాసు నాతతవేదవేది ననూనరు
ద్రాక్షధారి నఘారి నత్యమలాంగు నున్నతమోక్షసా
పేక్షితున్ నిరపేక్షితున్ బుధవృద్ధవంద్యు ననింద్యు ను
గ్రాక్షపాదసరోరుహార్చకు నాత్మవిత్తము సత్తమున్. ౨౩౭

వ॥ కని భూరిప్రీతిం బ్రణమిల్లి గురుస్థానంబుగా స్వీకరించి పార్వతి పరమభక్తియుక్తి
నారాధించి తత్ప్రసాదంబున పడయునిజాభిమతం బెఱింగించి శైవాగమవిధిదీక్ష
గొని పరమేశ్వరుండు రయంబునం బ్రసన్నుం డగునట్టిమంత్రధ్యానవ్రతాచా
రంబు లుపదేశంబు గొని తన్నియోగంబున. ౨౩౮

సీ॥ పవడంపులతమీఁదఁ బ్రాలేయపటలంబు పర్వెనాఁ మెయినిండ భస్మ మలఁది
లాంలితంబగు కల్పలతపల్లవించెనాఁ గమనీయధాతువస్త్రములు గట్టి
మాగవీలత కలిమాలికల్ ముసరెనా రమణ రుద్రాక్షహారములు వెట్టి
పరహేమలతికపైఁ బుటనమ్మియూఁగెనా సన్నుతంబగు నెఱిజడలు పూని
హరుఁడు మాహేశ్వరీరూప మైనచెలువ । మభినయించెనొ యనిమునులర్థిఁ జూడ
గురుతపశ్శక్తిమూర్తి నేకొనినకరణి । దిగ్రియుమ తపోవేషంబు దాల్చి పొల్చె.

వ॥ తదనంతరంబ. ౨౪

గీ॥ మేనికుంకుమరాగంబు మెలఁతతొప్ప । మోవితాంబూలరాగంబు మొగిన వాసి
చాయపర మయ్యెఁ జూడ నాశైలతనయ । వీతరాగంబు ప్రకటించువిధముదోఁచె.

గీ॥ కురులతోఁ గూడ పలసిల్లుగిరిజమొగము । జడలు దాల్చినఁ గడుఁబెడంగడరి పొల్చె
భృంగములు మూఁగ వెలుఁగొందుబిసరుహంబు । పాఁచులుదాల్చియుఁగరమొప్పుభంగి
[దోఁచె.

వ॥ ఇట్లు పార్వతితపోలక్ష్మీముఖవిశేషంబునుం బోనిలిపోవి శేషంబు దాల్చి మహో
త్సాహంబున నిజగురువరానుజ్ఞాతయై యొక్కనాఁడు. ౨౪౩

క॥ అనగపతిసుత మునుఁ బర । మానందముతో మహేశు నారాధింపం ।
గా వెరి సరయుచు జని గం । గానదితీరమునఁ గాంచె గౌరీవనముల్. ౨౪౪

వ॥ కని యానిపత్రపుష్పఫలసమృద్ధికి మెచ్చుచు. ౨౪౫

సీ॥ సలపక్కవృక్షసరత్సపల్లవాపదల కాంతిఁ గిముసియమత్తేభగమనలీల
సన్నుతరంభోరుసంపద నిగ్గురపులిసనితంబవిస్ఫురణ వేర్చ
మానితవృగరాజమధ్యదేశస్థితి వరపయోధరభారవిహసనశక్తిఁ
జనితకురంగశాబకిలోచనద్యుతిఁ జమరీసుకేశపాశప్రభాతిఁ
జైన యందికాదు చామరీరాపయసంబులందుఁ దిన్న వరుసఁ బోలి
యునికిఁ దిష్ట సంగము స్పష్టయుండె నాగౌరివనమునందు గౌరిదేవి. ౨౪౬

వ॥ అట్లు గౌరి యనేకఋషుసందుఁ బరమేశ్వరుం గోరి ఘోరతపంబు సేయందొడంగి
నిలిస్నానార్చనాహోమానుష్ఠానిత్యకర్మంబుల ఫలకాహారకందాహారపర్ణాహారజలాహార
మారుతాహారనిరాహారాదిమహోపవాసవ్రతంబులును పంచాగ్నిమధ్యస్థ పాదాంగు
ష్ఠో ర్ధ్వబాహూర్ధ్వముఖాధోముఖాగ్ని ముఖపంచాగ్ని మధ్యావస్థానోగ్ర

తపంబులును బ్రాణాయామప్రత్యాహారధ్యానధారణజపసమాధులను షడంగయోగంబుల మనోవాక్కాయకర్మంబుల నతినిష్ఠానుష్ఠానంబులం బరమేశ్వరారాధనతాత్పర్యయై నిరంతరానంతతపోవృత్తిం బ్రవర్తించుచుండె నంత. ౭౪౭

అలకలపొల్పు తేఁటిగములందు మదాలసయానలీల హం
సలకడ వక్త్రశోభ జలజంబులయందు దనూకోమలంబుఁ దీ
గలదెస దృగ్విలాసము మృగంబులచే నగజాత యిల్లడల్
గలుగఁగఁ బెట్టె నాఁ దనువికాసము లేదె తపఃప్రసంగతిన్. ౭౪౮

ఉగ్రతపమునఁ దోడ్తోన విగ్రహంబు । చాలశోషించెఁ బ్రాలేయశైలతనయ
వగ్ధనాఁగాఁ దనదేహవర్ధనమున । నల్పమల్పము నంటించునట్లవోలె.

అంత.

ఉ॥ గతసంతాపము శీతలీకృతమహీకాంతాంగ మత్యున్నత
స్థితకుంభోత్కరకేతకీకుటజరాజిభ్రాజితామోదము
ర్జితవల్లీప్రకరంబు వర్ధితశిఖిశ్రేణిప్రమోదంబు ర
మ్యతరంబై కుతలంబు నందఁగ వర్షారంభ మత్యున్నతిన్. ౭౫౦

గీ॥ దిశలఁబొలయు మెఱుఁగుదృష్టులు ఘుమఘుమర గర్జనంబు లులియు గతుపగతుల
ఘనపయోధరములు దనరంగ జవ్వని । వోలె వచ్చె వానకాల మర్థి. ౭౫౧

మ॥ పరమస్నేహము హృత్సరోరుహమునం బాత్రంబుగా నించి సు
స్థిరతం బుణ్యదశం దపోగ్ని మది నుద్దీపించి బ్రహ్మాండక
ర్పరఖండంబున మంత్రకజ్జల మొగిన్ భావింపఁగా బొల్చె నా
గ్గిరిరాజాత్మజ వెట్టె నా నమరె నింగిం గ్రొవ్వి నీలాభ్రముల్. ౭౫౨

గీ॥ ధర నిదాఘవాతాహతి నెరియకుండ । వీథ దమాలమంటపము గావించె ననఁగ
నొప్పె నీలాభ్రపటల మచ్చపురము । కాళులన నెల్లదెస వానకాళు లమరె.

క॥ పుడమిఁ దనయాజ్ఞ సేకొని । నడపిన దంపతులమీఁద నలి మున్ గిడింపే
ర్పడఁ బుష్పవృష్టిఁ గురిసిన । వడువునఁ గొలువాన గురిసె వసగంధంబుతోన్

చ॥ ఉద్ధూటం దెమల్చి ద్రిమ్మంగు సరసోదకబిందులుకూ కీర్తకంబు లం
గద్దం గబళించుం జీల్చు వడగండ్లులకుం దను వోసరించుం దో
యదము లవల్చి దూరు సచిరాంశులతాగ్రము లెక్కు మెల్పు నం
జదలకు నుప్పరం బెగయుం జాతకపోతకముల్ సెలర్చుచున్. ౨౫౬

క॥ చలిగాడ్పులము సరులమెయి। వలిగొని ధాత్రీపురంధ్రి వలిం బచ్చనికం
బలిం గవిచికొన్నవిధమునం। జెలువుగం జిప్పరుదు గవిసె భూతలమెల్లన్. ౨౫౭

క॥ కారనువీరుండు మెఱుంగను। దోరసిం బాంధు లనురిపులం దునిమినం దద్దే
హోరుణబిందులు జారెనొ। ధారుణి నన నింద్రగోపతతి విలసిల్లెన్. ౨౫౮

గీ॥ సురపగోపచాపశోభితంబై యుండు నవపయోద వేళ దివియు భువియు
దెసలు దీటుకొనంగం దృణఘననివహంబు పన్ను నున్న మఱియు మన్ను మిన్ను.

శా॥ ఆక్రోశాక్రాంతనురాజు మోల నిజరావానంతగేయాభ్రనా
దైకాత్తోద్యమునం గూర్చి మ్రోయు సురగోపాంభోదరాగత్విషా
నీకోద్యద్ధరదక్షకస్థలలసన్మృత్యోర్యురంస్థలిం
గేకీపాత్రము లాడె భావముగ నుక్షిప్తాగ్రపింఛంబులై. ౨౬౦

గీ॥ డిండదమైపూచి పర్వినకుందలతల। తోన కడమలుం బరాచెం దొలాచ్యవనకాల
మెసంగె విరహులు విరహాగ్ని నెరసి నీటు। పొరపు గొని యున్న నిప్పులప్రోవు

క॥ సురనదిఝుషములు డిగ్గంగ। శరధి కాశరధిలోనిఝుషకము లెక్కెన్ [లనంగ
సురనది కిక్లౌడపడకయు। కురిసె మహావృష్టి గుండుగూల్చ నభంగిన్. ౨౬౧

---

౨౬౧. అఖండవర్షాపాతనమునం గొన్నియెడల మిద్దెలపై నుండి నీరేక ధారగా గ్రిందికిజాఱునపుడు క్రిందిపల్లమున మత్స్యములుండేదటస్థించు నేని యవి తద్ధారామార్గమునం బైకి నెదురీది పోవుట యనుభవసిద్ధము. పోల్చిచూడుండు;—“వీనులకురగాం గిడలవెల్వాడు బాష్పపయస్సమృద్ధితోం గానంగనయ్యెకంఠగజగామినికిం గనుదోయి కర్గసా। ధోనిధులందునుండి తిఅతోడుతవెల్వడి బాష్పనిమ్నగా।హీనతరంగరాజి కెదురెక్కిన వానచరంబులోయనన్” సూరనగారి యానయనోదయము. ఆ.౨.

చ || దర్భములు ముంపుచుం దరులతాతతి వేళ్లులతోన కూలఁగా
నురువడిఁ ద్రోచుచుం మడువు లోలిఁ గలంచుచు నంబుజాలిసం
హరణము సేయుచు స్వదజలౌఘము గ్రమ్మ మదాంధగంధసిం
ధురముసుబోలెఁ బెల్లున నదుల్ సనుదెంచె భయంకరాకృతిన్ ౨౬౩

వ || అట్టివర్షాసమయంబునం దంభోవాసినియై గౌరి ఘోరతపంబు సేయునవసరం
బున. ౨౬౪

క || అమరె నెఱిజడలపై ను | త్తమరుచి నవజలకణములు దిగిలి పెడంగై
యుమ తపమున కెదమెచ్చి త | దమరులు ముత్యముల సేస లల్కెనిభంగిన్.

వ || మఱియును. ౨౬౬

ఉ || ఆడరునవాంబుధారలు జటాటవిలోఁ బడి విభ్రమించి వె
ల్వడి చనుదెంచి రాల్పుగొని పక్ష్మముల స్వేద నిల్చి మోపిపైఁ
బడి కుచఘట్టనం జెదరి పాఱి రయంబున ముత్తరంగలన్
మడుగులు పాఱి నాభి కెడమానక చొచ్చె ననుక్రమంబునన్. ౨౬౭

వ || తదనంతరంబ. ౨౬౮

మ || దళితాంభోరుహసప్తపత్రసుమహోత్కాశసనౌఘంబు ని
ర్గళితాంబుప్రదకేతకీ కుటజకుంద వ్రాత ముద్భాసితేం
దులసన్మత్తమరాళకంబు దతవిద్యుత్కేకి సగ్లాస్య మ
గ్గలమై పర్వె జగంబులం దురుశరత్కాలంబు రమ్యాకృతిన్ ౨౬౯

క || జలశాయులైన హరిల | క్ష్ములువర్షనిశావసానమున మేల్కొని క
న్నులు విచ్చి చూచినట్టులు | జలజోత్పలరుచులు వెలసె శారదవేళన్. ౨౭౦

తే || తేటం గొలఁకులు వేతడి | యాకై మహితటము పిరిస నజ్జము లేమిన్
బాకై మరాళము లోలిం | దీకైం బులినములు వెరిఁగె దిక్కులు గలయన్.

సీ || కాంతల హారప్రకాశంబుఁ బోడస కాశప్రకాశవికాస మొసఁగె
మడిఁదలలిన్నని నడపులతోడస నయమున రాయింపఁ దొపు లడరె.

బాలఁతులకనుఁగవపొలపంబుతోడన నళిఁ జకోరంబుల పొలప మెలసె
వెలఁదులముఖకాంతి వెలుఁగుటతోడన విమలమై శశికాంతి వెలుఁగు డమరెఁ
దెలివలైదలకలఁక దేఱుటతోడన యేఱులందుఁ గలఁక దేఱఁదొడఁగె
మదనవతుల మదసముదయంబుతోడన పంబి శారదోదయంబు దనరె. ౨౨౨

ఉ॥ చారునిశీధినీవిమలసాంద్రసుధాకరభాతి రోదసీ
పూరితమై దినంబుల నభోమణిదీప్తి దలంక కిమ్ముగాఁ
బేరఘనీభవించె ననఁబెల్లె సఁగెఁ సితమేఘహంసపం
కేరుహకాశసంహతులు గ్రిక్కిఱిసెన్ శరదాగమంబునన్. ౨౨౩

శా॥ శ్వేతద్వీపము చంద్రబింబము మహాక్షీరాబ్ధి దత్ జ్యోత్స్నద
ద్భాతిం గృష్ణుఁడు దత్సృగాంకము లసత్పద్మాలయాక్షిద్యుతుల్
ప్రీతిం జారుచకోరదంపతులు నాఁ బృథ్వీధరుం బోలి వి
ఖ్యాతిం బొల్చగు శారదాభినుతగాకారాత్రు లత్యున్నతిన్. ౨౨౪

క॥ నారీసంగమసుఖములఁ। జేరని గాంభీర్య ప్రవృత్తిఁ జేకొనక సరి
త్తీరజలంబుల మధ్యమ। వారి న్నగునట్లు గాశవనరుచి వెలిఁగెన్. ౨౨౫

క॥ శరదాగమమున శోభా। కరముగఁ గైవాలఁబండి కలమవసంబుల్
గరుసున నెలమిగ తామర। విరిపువ్వులతావి కెఱఁగువిధమునఁ బొలిచెన్.

ఉత్సా॥ అరుణశాలి కణపములు శుకాలి గఱచుకొనుచు నం
బరతలమున నోలి నెగసి పాఱు దిగ్వధూచయం
బరయఁ జెలువ మొసఁగు శారదాగమమున నుత్సవో
త్కరవిభాతిఁ దోరణములు గట్టినట్లు లందమై. ౨౨౭

---

౨౨౬. తెఱఁకు = వ్యాపించు. "వెఱఁగువడి హర్షరాగముదఱికిన వదనములు" నృసింహపురాణము.

౨౨౪. పోల్చిచూడుఁడు. "వెన్నెల వెల్లిపాల్కడలి వ్రేఁకదనంబునఁ జేర్చిదిమ్మను మించి యందు రజనీకరబింబము కుండలీభవ [త్కుల్కలన్
త్పన్నగతల్పకల్పనము భంగిఁదనర్చెఁ దదంతరంబునన్
వెన్నునిభంగిఁ జూడ్కులకు వేడ్కయొనర్చెఁ గలంక మత్తఱిన్" నృసిం—ఆ-౩.

వ॥ ఇట్లఖిలమనోరంజకంబై యతిరమణీయంబైన శరత్సమయంబునం బార్వతి తత్కాలోచితంబు లనుష్ఠించుచుండునంత. ౨౨౮

ఉ॥ శాంతఘనాధిపప్రకరచండతరత్వము మందితాబ్జవి
క్రాంతము వీతసప్తదలగర్వము ధూతమరాళికాళివి
భ్రాంతము నిగ్గతేందుకరభాసము దేశములందుఁ బర్వె హే
మంతము సంతతోపచితమారవికార మనంగ్రమంబునన్. ౨౨౯

క॥ శరదాగమంబు దనసుత । కురుపరితాపంబు సేయు చుండుట హిమభూ
ధరపతి గని వానిపయిం । బరిగొనియెను నాఁగఁ దుహినపటలము పర్వెన్.

శా॥ శీతాత్యంతనిపీడనంబు బడి జగజ్జీవాదు లత్యార్తులై
పాతాళంబులు సొచ్చిన ట్లిరవు లొప్పన్ భూగృహావాసులై
భీతిన్ వెల్వడకుండ వహ్నిసెయిఁ గంపింపం బ్రచండార్చికిం
జేతుల్ గ్రొవ్వెరవోవుచుండ శిశిరోచ్ఛేదంబు వర్వెన్ మహిన్. ౨౩౧

వ॥ తదవసరంబున. ౨౩౨

గీ॥ తనరి హేమంత మగుడుఁ బద్మంబులడఁగి । పోయెఁబోయినఁగొల నొక్కపుష్పతనకు
విత్తుగా దాఁచికొని యున్నవిధము పోలె । శైలసుతముఖ ముదకవాసమున నొప్పె.

వ॥ మఱియును. ౨౩౪

చ॥ వనజము లెల్ల మంచుగొని వాడినచో నొకపువ్వు నిల్చినన్
గని యలు లన్నియు న్నెలవు గైకొని దీనికి మచ్చు వచ్చునో
యనువగ మీఁదఁ బిండుకొని యుగ్గము నిల్చెను నాఁగ నంబుజా
ననముపయిం జటావలి పెనంగి నగాత్మజ కొప్పు నత్తఱిన్. ౨౩౫

వ॥ ఇట్లతిదుస్సహనీయశీతోపేతంబు లగు హేమశిశిరంబులందు నిరంతరోదకవాసని
రాహారాదిఘోరతపోవృత్తిం బ్రవర్తించుచుండునంత. ౨౩౬

చ॥ జలజల డుల్లుపర్ణములదప్పుడు లక్కడఁ జూడఁజూడఁ దై
నెలమునుదువ్వ సూనులును సేర్పడు కెందలిరాకుజొంపము

ళాలు పగు మొగ్గలుం విరియుపూవులుఁ బూఁపలు ప్రూనిప్రూని క
గ్గలముగఁ దాల్చెఁ జేర్చివినఁగా నదియొట్టి వసంతవేగమో. ౭౮౭

వ ॥ అన నిఖిలభువనమనోరంజకం బగుచు. ౭౮౮

చ ॥ పొలుపుగ నేచి చెల్వడరఁ బూచి బెడంగుగఁ గాచి పండుమ్రా
కులు మరుఁ డేయఁ గోయిలలు గూయ మదాలులు మ్రోయ రాగులీ
వలరసమందఁ బ్రోషితులు వందవగల్ మిడ మందవచ్చె న
త్యలఘువసంత మర్వర ననంత విభూతి నిరంతరంబుగాన్. ౭౮౯

వ ॥ అంతం బార్వతి వసంతానంతలతాంతసంతతి నంతకాంతకాక్రాంతపూజాత్యం
తమహామానక్రియలం బ్రవర్తించుచుండనంత. ౭౯౦

చ ॥ స్ఫురదురుదావపావకము శోషితసింధుచయోదకంబు సం
హరితపతంగసంఘ మసమర్ధితమార్గగణంబు దప్తభూ
మిరుహకులంబు వర్ధితసమీరవిదాహ మశేషదగ్ధభూ
ధరనికరంబు నాఁ బటునిదాఘము వర్వె భయంకరాకృతిన్. ౭౯౧

క ॥ తలఁచిన డెందము గందును । బలికిన నోరెల్లఁ బొక్కుఁ బ్రభ సూచిన రె
ప్పలు గమరు ననఁగఁ బటుతర । విలయానలభాతి నెండ వేసవి గాంచెన్. ౭౯౨

మ ॥ స్ఫురదారణ్యమహీంధరాపరసముద్భూతోగ్రజీవానలో
త్కరవిస్ఫారశిఖాలిఁ గూడి రవికాంతవ్రాతసంజాతదు
స్తరతీవ్రాగ్నిఁ బెనంగి వీచె వడ యాసంక్రుద్ధకాలాగ్నిరు
ద్రరయోచ్ఛ్వాససమేతమో యనుచు లోకుల్ భీతిఁ గంపింపఁగన్. ౭౯౩

చ ॥ అవియనిగండశైల మన నంఘ్రులతోడన యెండవున్న భూ
భవ మన నింకి భిండిగిలఁ గాలనియే అన మస్తకం బొగిం
బవ్వులని మార్గసంఘ మనఁ బట్టుదు లోకములోన నిట్టివే
సవిగల సంధ్య నా నఖిలసాధ్వస మయ్యె నిదాఘ ముగ్రమై. ౭౯౪

గీ॥ ఉరునిదాఘవాతాహతిఁ గరులతల్లులు । ప్రసూనలోపలిముత్యముల్ వరుసవిరిసి
మంగళములోని ప్రేలలభంగిఁ దూలి । ప్రేలిపడఁగాసెఁ గట్టెండ పిడుగువలెంచి.

క॥ హరి శరధిఁ గ్రుంకె నభవుఁడు । సురనది దలఁదాల్చె నజ్జుఁడు గమ్మఁటి నం
బురుహంబు సొచ్చె నతిదుస్తరదుస్సహతీవ్రతరనిదాఘభయమునన్. ౨౯౬

వ॥ ఇట్లతిదారుణంబైనఘర్మదివసంబునం బార్వతి పంచాగ్నిమధ్యాగ్నిముఖా
ధోముఖోర్ధ్వముఖాదిఘోరతపంబు సేయుచు. ౨౯౭

ఉ॥ ఆతపభీతి నీడలు రయంబున మ్రాఁకులక్రిందు దూఱెనో
యాతరులుం దృషాభిహతులై తమనీడలు దారఁ ద్రాఁగెనో
భాతి ననంగ నీడ లురుపాదపమూలములం దడంగె గ్రీ
ష్మాతతమధ్యవాసరములందుఁ జలింపక యుండు నెండలన్. ౨౯౮

మ॥ పరితాపోగ్రనిదాఘవేళ శిలపైఁ బంచాగ్నిమధ్యంబునన్
బరమధ్యానసమేతయై నిలిచి విభ్రాజిల్లె నుద్యత్తప
శ్చరణాలంకృత శైలనందన గనత్సంధ్యారుణాంభోధరో
త్కరమధ్యస్థిరకాంతకాంతియుతశీతజ్యోతిలేఖాకృతిన్. ౨౯౯

క॥ ఘటఘటఁ జేలుచు నలుగడఁ । బటుతరశిఖిశిఖలు నెగయఁ బదిలముగా నుం
గుట్టము ధర నూఁది సుస్థితిఁ । గుటిలాలకవదన మెత్తికొని రవిఁ జూచున్

క॥ ఖరకరకరహతి ముఖసరసిరుహము కందు వంద్య కాంతిసెడ నయనేందీ
వరము లలరె గిరిజతప । స్స్థిరశక్తిని బగలు రేయి చేసెనొ యనఁగాన్. ౩౦౧

వ॥ అట్టితపంబునందును బరమేశ్వరుండు ప్రసన్నుఁడుగామికి నగజతపః క్లేశంబు
పరమేశున కైయిద నేరమికి నుద్వేగించుచు. ౩౦౨

చ॥ ఇనుము రసంబులోఁ బుడుగ నెప్పుడు బంగరుగాని కాదె కాం
చన మమరాద్రి నాయసము సంతతమున్ వసియించికాని దృ
క్కనకము చాయ గాదు చిరకాలసుసేవనఁగాని కాదె స
న్మునకు [illegible] పెంపు దొరకి [illegible] చాలదె [illegible] కీర్తనా. ౩౦౩

చ ॥ కరము విచారి తద్దయు వికారి మనంబది సారిపోలె నే
దిరిగెడుఁ గాని నిల్వ దెడ దీనిచలత్వము మాని నీ పదాం
బురుహములందు సంస్మరణఁ బొందు దయన్ సురబృందవంద్య నీ
స్థిరముగ నిల్పి తత్త్వవిధిఁ దెల్పి సమస్థితి సల్పు శంకరా. ౨౦౪

వ ॥ అనుచుం బరమేశ్వరధ్యానలీనమానసయై దేహంబు నిరంతరతపఃక్లేశం
బునం జర్మాస్థిమయంబై కాష్ఠావస్థ నెయ్యిదియుం దపోనిష్ఠ విడువక నుష్ఠించుచు. ౨౦౫

క ॥ అద్రిగొనక శైలకన్యక । హరు మనమున గౌరి చేయునత్తపమున క
చ్చెరు వందిభువనముల నిద్రియరు దని మొత్తంబు సేసి లలికిరి విబుధుల్.

వ ॥ తదవసరంబున. ౨౦౭

మ ॥ చిరసద్బ్రహ్మతపోధనావళితపస్తేజంబులుం జేర్చితోఁ
దిరమై పొల్పగుదేవతాపసతపస్తేజంబులుం గౌరిను
స్థిరభావోగ్రతపోగ్రతేజమున నిస్తేజంబులై యుండె న
త్యురుచండాంశుకరప్రభాప్రతిహతిద్యోతిప్రభాభాసమై. ౨౦౮

వ ॥ మఱియును. ౨౦౯

క ॥ ధర గంపించె నిశాకర। ఖరకరగతు లెడలెఁ దారకంబులు డుల్లెన్
గిరు లురిలె శరధు లింకెం। బరమేష్ఠి చలించె నమరపతి మది నులికెన్. ౨౧౦

క ॥ ఉరగపతి విషము గ్రక్కెను। హరి చిత్తమునందు వందె నగతనయ తపో
భరమున ధారుణి దాల్పఁగ। భరమై కమఠంబు డిందువడి కడు నడఁగెన్. ౨౧౧

క ॥ వనరాసు లేడు నుప్పరి। పెనమున నీరులును బోలెఁ బెల్లున నుడిగెన్
గనకాద్రి క్రోవిలోపలి। కనకంబును బోలె నీరుగాఁ గరఁగె వడిన్. ౨౧౨

క ॥ తారకము లెల్ల రుచిరాం। గారంబుల కరణి వెలిఁగెఁ గమలారితమో
హారులు గ్రాఁగిన రజతము। హారజతాదర్శనంబు లనఁ దనరె రేఖన్. ౨౧౩

---

౨౦౩ తెలంచుడు = తలంచుట :—

క॥ పొందిక నగజాతపస్సిఖి । మూఁడుజగంబులను దీవ్రముగఁ బర్విన బ్ర
హ్మాండము గాఁచిన కాంచన । భాండమ్ముక్రియఁ దాల్చెఁ దత్ప్రభాభాసితమై.

క॥ గిరిసుతతపఃప్రభాలిక । దరతరమ చలించి రజతధరణీధర ము
చ్చెరువుగఁ జిల్లున నిరిగెం । బురహరుతోఁ గూడ వెండిబొమ్మరము క్రియన్.

వ॥ అంత నటచని కృతాంతాంతకుండు కంతులతాంతాస్త్రహతాంతరంగుండై
కాంతావియోగంబునం గుమిల్లుచు. ౮౧౬

సీ॥ హిమవంతుఁ డింతి నా కీఁ దెచ్చు తెఱఁగియు నామాట లేనేల యాడనైతి
నతఁ డొందు వానోడి యతివ నాకడ నుంచి యేఁగినక న్నెల యెఱుఁగనైతి
నాబాల ననుఁ గూడ వాసించుచున్నచో మిన్నక తప మేల పన్నికొంటి
నైలనాగ నామీఁద నెలయింప వచ్చిన భావజుతో నేల పగయుఁగొంటిఁ
దరుణివలరసంబు దఱిమి పైఁబడ నున్న నెట్టి నెఱిఁగి కూడనేర కేల
చేలనైతి ననుచు బాలేందుధరుఁ డాత్మ చింత విడిచి విరహచింతఁ దగిలె. ()

---

౮౧౬. మూఁడుశబ్దమున నర్ధబిందువు రామాయణమునందుఁ దక్క భారతాదులయందు లేదనియు బహువచనరూపము 'మూళ్ళు' అగుటచే నర్ధబిందువు పొసఁగదనియు శబ్దరత్నాకరమునఁ జెప్పఁబడినది. భారతమున మూఁడుశబ్దమున నర్ధబిందువు లేని ప్రయోగము గలదా? మూళ్ళనుటకుం బ్రామాణికప్రయోగములు గలవా? మాడుఁడు :—« మూఁడక్షోహిణు... । పోఁడిమి... । వేఁడిమి... । వాఁడిమగు... అధిపా.” భార. కర్ణ-ఆ-౨. « వాఁడిమయూ... । వేఁడిమి... । మూఁడ స్త్రింబు ...బోఁడిమి...” ఆంధ్రభాషాభూషణము. « వాఁడిశరములు నకులుమై మూఁడు నాటి భార-శల్య-ఆ. ౧. « వాఁడిమి ... । మూఁడు... । వాఁడు... । పోఁడిమి...” జై-ఆ-౫-౧౯. « మూఁడులోకములను వాఁడిమఁగంటిమి ” భార-అను-౧. « వాఁడి నారసములు మూఁడుకగ్గునిరొమ్ము” భార-ద్రోణ-ఆ-౪. « వాండిమి నల్ల సిద్ధజనవల్లభుఁ డోర్చిన రాజు ధీరుఁడై । యాంధ్రనుగానకుండ వృషభాంకముఁ బెట్టికొనంగఁ జూచితో । వేండికె యేమి నీవనుచు నెచ్చెలు లెల్ల హసింపనంతలో । మూండవకంటితో నుదారమూర్తి వహించిన ప్రముక్కు రంగనల్” భీమకవిస్వర్ణనింహపురాణము. ఆ-౨. మఱియు ద్రవిడమున « మూండ్రు” అనుశబ్దములోని పూర్ణబిందు వాంధ్రమున నరనున్నగా వాడఁబడును. సబిందుకనిర్బిందుకప్రాస మంగీకరించిన ముద్దరాజురామన కవిలోకసంజీవనిలో, «అర్ధబిందువునిర్బిందు వగుపదములఁ బ్రాసముగ దీర్ఘములమీఁదఁ బలుకఁజెల్లు । మూఁడుమార్తాండమూర్తులు కూడెననఁగ । సోఁకు మూకలనడఁచు నైత్యాకుఁడనఁగ.” « మూఁడుభవనములు గూడిరగణము ముట్టకోనఁ గరిబృంహితం బాఁడుఁదనమునిజార్థముసఁగల యద్రిశయయతిదిక్కులన్ ” అథర్వణచంద ము-ఆ-౨.

మ॥ భామ ల్గన్గొర్చుచు లోచనద్యుతులఁ బైఁ బూరించుచున్ మందహా
సమరీచుల్ దళుకొత్తఁ బల్కనొలపుల్ సంధించుచున్ లోలభా
వము సూచించుచు నీశు మ్రోల నెలమిన్ వర్తింపఁజూచ్చెన్ మనో
రమణం బార్వతిరూపవిభ్రమ మహామాయాస్త్రంబు సాన్నిధ్య మై. ౮౨౦

చ॥ హరునకుఁ జూడఁగా మహిఁ జరాచరరూపము లెల్ల సమ్మతిన్
గిరిసుతరూపమై విరతఖేదముఁ జెప్పఁ దొడంగె నట్ల కా
కరయఁగ నాదిశక్తి సచరాచరరూపమ కావునన్ మహా
పురుషులకన్న కాన్కి యనపోహమ కావు డిదేమి చోద్యమో. ౮౨౧

వ॥ తదవసరంబున. ౮౨౨

సీ॥ ఉరుకపర్దారుణతరదీప్తు లనుమృదునవసహకారపల్లవవిభాతి
నీలకంఠప్రభాజాలంబు లనుసమదాలోలరోలంబమాలికలును
బాండురాంగాదులబహుళదీధితు లనుపూర్ణచంద్రాతపాకీర్ణరుచులు
గంగాంబుశీకరోత్కటశీతాహినిశ్వాసములమందపవనంబుఁ బొందుచేసి
కాముఁ జంపినపగ దీర్పఁ గడఁగి సూక్ష్మ । భావమునఁ జొచ్చిచిత్తతాపావహంబు
లయ్యెనొకో నాఁగ శివుఁ డంగజాపహారి । యయ్యు విరహాగ్నిఁబడి వేఁగునలసిపోలసి.

మ॥ అలిధమ్మిల్ల మృణాళహస్తఁ గమనీయావర్తనాభిన్ మహో
త్పలగంధిం గలహంసయాన విలసద్బంధూకరక్తోష్ఠ ను
త్పలనేత్రిం గమలాస్య నంగజరసాంభఃపూరఁ దత్పార్వతీ
జలజావాసముఁ జొచ్చి యాడక మనోజాతానలం బాఱునే. ౮౨౩

ఉ॥ అత్తనుమధ్యరూపు గడునందముగాఁ గుసుమాయుధుండు న
చిత్తమునందు రేఖగొని చిత్రము వ్రాసెను పోలుపొంద న
చ్చొత్తెనొ నేర్పునం గలయనూన్చెను గా కిది తన్మనోభవో
న్మత్తవికారమో మదనుమాయయొ నిక్కవమో తలంపఁగాన్. ౮౨౪

వ॥ అని యనేకప్రకారంబులం బ్రదిలోచనుండు రణరణకవ్యథాకులితహృదయుం
డగుచు నుండె నంత నగజతపఃప్రభావం బీశాను బలాత్కారంబున నాకర్షింపం
దొడంగిన, ౮౨౫

చ॥ గుణగణరత్నభూషణుఁ డకుత్సితచిత్తుఁడు పూర్ణచంద్రభూ
షణపదపంకజాతమదషట్పదుఁ డాశ్రితసజ్జనార్యపా

షణుఁ డమితాభవాగమవిశారదుఁ డీడితసన్మునీశ్వరా
గ్రణి శుభమూర్తి సజ్జనశిఖామణి ధీమణి విశ్వసంస్తుతిన్. ప-౨౭

క॥ సంయమనుచరిత్రుఁడు వా। క్సంయమసువ్రతరతుండు చౌషష్ఠికళా
సంయుతుఁ డనఘుఁడు గాంతా। సంయోగవియోగభోగసంత్యక్తుఁ డిలన్.

చ॥ గతమదమత్సరుండు జితకామలతాంతశిలీముఖవ్రజా
హతపరితాపచేతసుఁ డమూమితకంటకబంధుభూరుహా
యుతనిబిడాజవంజవమహావిపినానలుఁ డింద్రియేభసం
హతిమదవర్ధనోగ్రనఖరాయుధుఁ డాత్మవిదుండు సద్విధిన్. ప-౨౯

క॥ సూరిజనస్తుతకీర్తి। శ్రీరమణీరమణుఁ డమలచేతస్కుఁడు వా
ణీరుచిరాననతిలకుఁ డ। పారగుణార్ణవుఁడు సుజనబాంధవుఁ డెలమిన్. ()

ద్రుతగతి॥ కమలదళనేత్రుఁ డవికారుఁడు సుధీసం
డమితశివతత్త్వవిదుఁ డార్యుఁ డతివర్యుం
డమలినచరిత్రుఁ డమలాత్ముఁడు మహాత్ముం
డమరగురుభాతిమతి యార్యనుతుఁ డెందున్. ప-౩౧

గద్యము॥ ఇది శ్రీమజ్జంగమమల్లికార్జునదేవదివ్యశ్రీపాదపంకజభ్రమరాయమాణకవిరాజశిఖామణినన్నెచోడదేవప్రణీతంబైన కుమారసంభవం బనుకథయందు షష్ఠాశ్వాసము.

ప-౨౮. ఉపమానోపమేయ విపర్యయమును విశేషణవిశేష్యలింగభేదమును దోషములుగా గ్రహించి వానిఁ దొలంగింపననికాఁబోలును తెనాలిరామలింగ కవి ఘనకందర్పకేతు విలాసములో నిట్లుమార్చి పద్యమును గూర్చుకొనెను :— "లలితా। స్యాంబురుహంబు నీలకచరోలంబంబు నేత్రాసితో। త్పల ముచ్చైః స్తనకోక మోష్ఠవిభవప్రాంభూక ముద్యత్కటీ। పులినం బుద్గతచిత్తజాతరసవాఃపూరంబు ప్రాణేశ్వరీ। జలజావాసము సొచ్చియాడక మనోజాతానలం బాఱునే."

శ్రీ

కుమారసంభవము.

సప్తమాశ్వాసము.

శ్రీశ్రితవక్షుఁడు ముక్తి। శ్రీశ్రితసహజావదాతచిత్తుఁడు వాణీ
శ్రీశ్రితసుముఖుఁడు గీర్తి। శ్రీశ్రితదిఙ్ముఖుఁడు శేముషీనిధి పేర్మిన్. ౮౩౪

వ॥ పరమేశ్వరుండు నిజమనోరథంబు సిద్ధిఁబొందం బార్వతికిం బ్రత్యక్షంబు గాఁ దలంచి తదీయాంతర్గతం బారయ వేఁడి నిజరూపంబు చూపనొల్లక యాత్మఁబం.

సీ॥ మెఱుఁగుఁ దీఁగెలతోడిమేఘంబు నా జన్నిదములతోఁ గృష్ణాజినము ధరించి
మకరధ్వజముతోడిమరుపచ్చవిల్లు నా గోఁచితో మోదుగుఁగోల వట్టి
చంద్రికతోడితుషారపుంజంబు నాఁ దనుకాంతితో భూతిధామ మెసఁగ
వీణారవముతోడివేదనాదంబు నా రాగమ్ముతోడ శివాగమములు
సదువుచును బ్రహ్మవర్చసప్రదవితోడి దివ్యతేజంబు మొగమునఁ దేజరిల్ల
సుందరాకార కుమార బాలేందుధరుఁడు। దాల్చి చనుదెంచె గిరిరాజతనయకడకు.

వ॥ ఇట్లినబింబంబు మహీతలంబున కవతరించినభంగిం దేజోమూర్తియై చనుదెంచు నభినవమునికుమారుం గని నగజ ససంభ్రమంబున నతిథి మాహేశ్వరస్వరూపంబ యని తాత్పర్యభక్తియుక్తి నభ్యుత్థానాభిగమనపూర్వకంబుగా. ౮౩౫

స్వా॥ ఆగిరీంద్రసుత హర్షముతోనై। వాగమోదితవిధాయితితో సు
స్వాగతాభిమతవాక్యములంద। ర్థ్యాగతోచితసపర్యలఁ దన్పెన్. ౮౩౬

వ॥ ఇట్లు కృతకమునికుమారుండు సద్విధి నభ్యర్చితుండై గిరిజరూపసౌందర్యవిభ్రమ విలాసంబులు గనుంగొని మెచ్చి నిజాంతర్గతంబున. ౮౩౭

సీ॥ భూతి పూసిన నింత వాడమోదుఁ దనుకాంతితోడుప నెంతటి మెఱుంగ డరియునొ
వంది కందిన నింత వఱలెడు ముఖరోచు లెలమిన నెంత సల్లలిత మగునొ
పాలయింపక యు నింత వెలిఁగెడుఁ జూడ్కు లర్చించిన నెంతరమ్యంబు లగునొ
జడలు గట్టియు నింత సక్కనై నది వేణి దీర్చిన నెఱు లెంతశ్రేణి యగునొ

యీాడ విడిచినపోఁదీగె యింతనయము। గల్గిదియున్నది వార్ధికగలిగెనేని
నెంతనవకమై యుండునో యింతి కనుచు। శివుఁడు గిరిరాజసుత విశేషించె నర్థి

సమ॥ ఈరమణి బాలగడునేచినమహాకాంం। తారములలోన నతిదారుణముగా నీ
ఘోరతపమిప్పటనుగో లెవిరచింపఁగ।గారణ మదేమియొకొ కౌతుకముసూడఁగ

మా॥ ఆననలీల సుధాకరబింబము నంబురుహంబులచె ల్వగుటఁ
వేనలిఁ గృష్ణభుజంగకలాపిసమిస్తరభాసురమై చనుటం
దా నతిబాలిక యయ్యుఁ దపం బుచితస్థితిఁ జేయుచు నుండుట నీ
మానినిరూపచరిత్ర లుదారసమ్మం బగుచున్నవి చిత్రగతిఁ. ౭౪౧

వ॥ ఈసుందరాంగి యెవ్వరినందనయో యనుచు సంశయాకులితహృదయుం డగుచున్న
మునికుమారుం జతురిక గనుంగొని ౭౪౨

గీ॥ హిమనగాధీశ్వరునకు నుత్తమచరిత్ర। మేనకకుఁ బుత్రి పార్వతి మెలఁతపేరు
వెలయు మైనాకభూధరుచెలియ లమల। కమలదళనేత్ర వరకన్యకాలలామ. ౭౪౩

వ॥ అనిన నాశ్చర్యహృదయుండగుచు నగజ కభిముఖుండై. ౭౪౪

చ॥ పరమకపర్దసంగమునఁ పావన మైనసురాపగాంబువుల్
శిరమున దాల్చి ముందఱు ప్రసిద్ధియు సిద్ధియుఁ గన్నకంటె నీ
పరమతపఃప్రభావమునఁ బర్వతవల్లభుఁ డిప్పు డెంతయుఁ
నిరుపమకీర్తిమైఁ దనరి నిర్మలుఁ డయ్యె జగంబులోపలఁ. ౭౪౪

వ॥ అని వెండియు నిట్లనియె. ౭౪౫

సీ॥ స్వర్గార్థి యందమే స్వర్గంబు దమహిమగిరిచరులం దాకకెలన నుండు
నర్థార్థి యందమే నర్థేశుకంటెనుఁ దనపుట్టినింటనె ధనముగలదు
పురుషార్థి యందమే పురుషులు దనుఁ గోరి తప మర్థిఁ జేయంగఁ దగినరూపు
మోక్షార్థి యందమే ముగ్ధ దా మోక్షంబు దలపంగనేనియుఁ దఱియుఁగాదు
ముఖవికాసంబు చూడ నీముదితవలనఁ। గామభోగాభిలాషయ కలిగినదియ
దీని తగిలించి తగులక తాన ధైర్యవంతుఁడై యున్నసాబగుఁ డెవ్వండొ జగతి.

---

౭౩౭. అర్ఘార్చు=పొలపములు గలుగఁజేయు. "అలరెడురెప్ప లర్ఘార్చిన యందాఁక యనిమిషకన్య గాదనఁగవశమె। యమృతంబు సిలుక మాటాడినయందాఁకఁ గనకంపుఁ బ్రతిమ గాదనఁగ వశమె...ఉవిదసఖిమీఁద వెడఁవ్రాలియున్నదాఁక నొనరు సొలుకారుమెఱుపు గాదనఁగ వశమె." ఎఱ్ఱాప్రెగ్గడ కుమారనైషధము.

వ॥ అనిన మునికుమారుపరేంగితజ్ఞతకు మెచ్చి వీఁడు సామాన్యపురుషుండు గాఁడు నిజప్రకారం బెఱిఁగింపవలయు నని చతురిక కృతకబ్రహ్మచారిం గనుంగొని.

మ॥ హరినేత్రాంబుజ మంఘ్రిపీఠ మజుమస్తాబ్జంబు సత్కేళిపం
కరుహం బాసితరోచి జూటలతికాకల్పంబు విశ్వంభరా
ధరవంశేశులు కర్ణకుండలము లుద్యద్దేవతానీకముల్
పరివారంబుగ నున్నశంభుఁ దనకుం బ్రాణేశుగాఁ బ్రీతితోన్. ౮౪౮

వ॥ సన్యసంబునం గోరి ఘోరతపంబు సేయుచు. ౮౪౯

సీ॥ ఈనీరజానన దాన కుదురుచేసి వలనుబీజము లెల్ల మొలవఁబెట్టె
నిచ్చలు నిష్ఠతో నీరులువోయంగ నెలమితో నన్నియుఁ గలయమొలచి
పెరిగి నానావిధతరులతాగుల్మాదు లేచె నయంబునఁ బూచికాచి
ఫల మందె నేనియు మొలకయు మొలవ దీచెలువతపఃఫలసిద్ధివలన
నింక నెన్నండు దయఁబరమేశ్వరుండు। గన్నదెఱచునో యని తన కున్నరూపు
నెఱయఁ జెప్పినవిని కేలుచఱచికొనుచు। నల్లమపాఱుండుప్రక్కలువిఱుగనగుచు.

శా. ఎట్టెట్టా శివుఁ గల్చె నంటి నిఁక మాయాతన్వి దన్ గల్వఁగా
నట్టుల్ మెచ్చకయున్న వేతపము సేయుంజొచ్చె నున్మాత్తఁడే
కుట్టుం బోలినవానిగాఁ దలఁచియే మోహించి దేశంబులోఁ
బుట్టం బట్టులు మాలెనే నగజ యాభూతేశ్వరుం గల్వఁగాన్. ౮౫౧

చ॥ వగవఁగ నద్రిరాజు హిమవంతుఁడు దండ్రి సురాంగనాలికిన్
మిగిలినపేర్మిమైఁ దనరుమేనక దల్లి సురూపసంపదన్
జగములలోన మే లనఁగఁ జాలినపార్వతి నీవు భిక్షుకుం
దగిలి తపంబు సేసెదఁటె దైన్యము సేసెదమీననింతకున్. ౮౫౨

---

౮౪౮. “కమలజుతోరపుంబునుక కంచము పాదసరోరుహార్చనా। కమలము వారిజోదరునికన్ను కరంబు నకాదిభోగిభో। గము రవణంబు చంద్రుఁడు శిఖాకుసుమంబఁటె యెవ్వరీ డుమా। రమణునకుం గుమారగిరిరాజనివాసున కన్యదైవముల్.” రావిపాటి త్రిపురాంతకుని త్రిపురాంతకోదాహరణము.

౮౫౧. వగవఁగ=ఆలోచింపఁగా. “తగునిది తగదని యెదలో వగవక,” భార. ఆది “వగవ మనుష్యమాత్రమునవానికి.” దశకు. ఆ-౬.

సీ॥ వారిరుహాసన నీరూపు గనుగొన్నఁ నలకూబరుండైనఁ గలఁచివచ్చుఁ
బోలఁతి నీభోగోపభోగముల్ చూచి జంభారాతియైనను గోరివచ్చుఁ
గోమలి నీకళాకుశలత విని శతధృతిసంభవుండైనఁ దగిలివచ్చు
లలితాంగి నీశుభలక్షణోన్నతి చూచి పురుషోత్తముండైన మరిగివచ్చు
నిన్నుఁ గోరి తపంబులు నిష్ఠ నొరులు సేయఁగోరుచోఁ దప మీవు సేసె దమల
రత్నములఁ గోరి విని జనుల్ రాక జనుల రత్నములు గోరి చైవడిరాకఁబోలు.

చ॥ జనులు విరుద్ధవేషి యగుశంకరు నేలకో యందురొండెఁ బా
వనతరుఁ డంచుఁ జిత్తముల వందఁగ దానిపయిం ద్రిలోకశో
భన వగునీవు నాతపసిపాల్పడి మిక్కిలి వంతచేసెదో
యని యనిశంబుఁ దద్దయు భయంపడుచున్నది లోక మింతయున్. ౨౫౪

సీ॥ పుడమియై కదలక పడియుండు నెల్లచో నెఱిలేక నీరయి నెఱసియుండు
ననలుఁడై డాసినఁ గొనికాలుచుండు వాతూలుఁడై కనుకనిఁ దూలుచుండు
నాకాశమై చూడలేకుండు బ్రాలేయధాముఁడై పెరుగుచుఁ దఱుగుచుండు
భానుఁడై మిన్నులపైఁ బాఱుచుండు మహాత్ముఁ డయ్యును బాదవడఁగి యుండు
నిన్నిరూపులందు నేరూపు నిజముగా నెఱుఁగవచ్చు వీనికెల్ల నొక్క
రూపు నేయనెవ్వరోపుదు రట్టిమాయావి నీకుఁ దగుల నగునె చెలి. ౨౫౫

చ॥ సకలకళాధరుండు జలజప్రభవుండు విరించి యుండఁ బా
యక సిరిఁదక్క నేలినసురాంతకుఁ డుండ సమస్తదేవతా
ప్రకరము గొల్వ నున్నసురపాలకుఁ డుండఁగ నిట్టిమూర్ఖుభి
క్షుకు నపదార్థు నేమిగతిఁ గోరితి శంకరుఁ బంకజాననా. ౨౫౬

వ॥ అని యనేకప్రకారంబులం బరమేశ్వరు నిరాకరించుచు నితరసురవరుల విశే
షించు చున్నకృతకవిప్రు నగజ కటాక్షించుచు. ౨౫౭

సీ॥ బ్రహ్మాండనికరంబు పరమేశుజలమూర్తి నుదయించునల్పబుద్బుదము లనఁగ
భాసురస్థూలరూపమునందుఁ బరమాణుసమితి నా రోమకూపముల నుండుఁ
గాలాగ్నితనుమహాజ్వాలాభిహతిఁ దూలుఁ గలగొనివిస్ఫులింగమ్ములనఁగ
నట్టిబ్రహ్మాండంబునం దొక్కబ్రహ్మాండకుహరైకవాసులై కుత్సితాత్ము
లనఁగ వర్తించుహరికమలాసనామరేశ్వరాదులఁ దెచ్చి సర్వేశుతోడ
నెన్నిసాటుల పెట్టఁగా నెన్నెదీవు జడుఁడవై తెట్లు బ్రాహ్మణజాతిఁ బుట్టి.

ఉ॥ గంధగజాసురాతిఁ బురకాయజకాలబలప్రహారి ను
గ్రాంధకహారిఁ దీవ్రగరళాయతవహ్నివిహారి దేవతా
సింధుజలౌఘధారి సురసిద్ధమునీంద్రగణోపకారి ను
ద్బంధవిదారి నోఁబలుక బ్రాహ్మణ నీ వధికారివే మహిన్. ౨౫౯

చ॥ హరుఁ జెడనాడి ముందల్లు కృతాంతకుకన్నది యేమి నీలకం
ధరు నుఱు కెగ్గులాడి మఱి దక్షునికన్నది యేమి విశ్వసం
హరుపయి నెత్తిపోయి విషమాయుధుకన్నది యేమి పూర్వభా
కరగతి సూచి చూచి పురఘస్మరుఁ బల్కుట నీకు బుద్ధియే. ౨౬౦

వ॥ అదియునుం గాక. ౨౬౧

చ॥ నిటలతరప్రచండతరనేత్రసముద్గతతీవ్రపావకో
త్కటశిఖలం బురాంగభవకాలహరం బగు టేమి పెద్ద ధూ
ర్జటి సెప మగ్గి చూచిన నజప్రకరాండసహస్రకోటు లో
క్కట కమరున్ మహానలము గప్పినఁ దూలకణాలిపోలెనై. ౨౬౨

వ॥ నీ వెంతవాఁడ వఖిలభువనభవనాధీశ్వరుం డైనపరమేశ్వరు దూషింప నచుచున్న గిరిజపలుకులు విని కృతకమునికుమారుం డుపహసించుచు. ౨౬౩

చ॥ తగర్లము వాఁడిచేసి వెడతాపసి నాకడ బీరగాఁడుగాఁ
బొగడెదు నీవు మా కలుగఁబోయెదు లోకమువారు భిక్షుకున్
నగసుత గల్చిపోయె నని నవ్వుదు రాతఁడు నీకుఁ గల్గఁగాఁ
దగదని బుద్ధిసెప్పు డిది దప్పె వరానన నీకుఁ జూడఁగాన్. ౨౬౪

ఉ॥ నేరక కల్చి భిక్షుకుని నీ వొకపెద్దగఁ జేసె దింత జం
భారియె భోగసంపదఁ గృతాంతకుఁడే పటువిక్రమంబునన్
వారిధివల్లభుండె విభవంబున నాథనదుండె భూరివి
త్తోరుసమృద్ధి నీచెనఁటి యూపఁర లేఁటికి నాడె దెన్నియున్. ౨౬౫

వ॥ మఱి యట్లుంగాక.

సీ॥ మగ లాఁడువారికి మరిగి ముచ్చిలి బందివట్టి కన్నంబులు వెట్టి తెరువు
దెకొట్టని చని పరదేశంబు లుడుగక ద్రిమ్మరి వ్రేళ్ళను రొమ్ముఁ బోయి
యాచకులై వేఁడి నీచుల సేవించి కలమెక్కి చని యాలఁ గయ్యమాడి

యేనుంగునకుఁ బాడి యి గ్లెన్నియేనియుఁ గష్టముల్ పడి రాకగలదు గాక
మగలఁ గోరి తొల్లి మగువలు తపములు సేసి నవసి రనిన చెట్టలెందుఁ
గలవె దీని కచ్చు నిలిపితి నీవని వలన నతులఁ బురులు వాలిసెఁగాక ౮౬౭

క ॥ వసుధాధరేంద్రసుత నీ। వసదృశముగ శివునిఁగూడి యాడుట యాడుం
బనిమియు సమానశీల। వ్యసనేషు సుసఖ్య మనినవచనము వినవే. ౮౬౮

సీ ॥ ఎమ్ములు దొడవు లన్నింతియు కా దంచుఁ బెనుబాము లెడనెడఁ బెనఁగియుండు.
వా దేమి మెయిపూఁత బూది యన్నింతియు కా దది నొలుకలబూది నెఱయ
నశనంబు భిక్షాన్న మనుటయు కా దండుఁ గూడఁబోసినపులికూడు మఱియు
నేకాకియై యుండు నింతియుకాదు ప్రేతావాసముల నుండు ననుదినంబు
చూడ విరసమై నగ్నంబుతోడ నుండు।నదియుఁగా కిరుసంజల నాడుమరులు
గొలుగఁ గల్గుపుగా కాతనిఁ గోరి తపముఁ జేసె దట గౌరి నీవెంతచెల్లుపురులా.

క ॥ తొడవులు చివికినయెమ్ములు। గుడికుట్టు గపాల మిల్లు గుడిమడి యె ద్దె
క్కుడు గట్టువలువ దోలగు।బడరునకై నవయ నేమిప్రళయము వచ్చెఁ. ౮౭౦

సీ ॥ మణిభూషణప్రభామంజరు లెలమించి తనువల్లికకు వసంతంబు సేయు
సమదాంచితాంగవిభ్రమములు వెలయించి శృంగారలక్ష్మికిఁ జెన్ను సేయు
గాముకజనుల వీక్షణమాత్ర నెఱిఁగించి సౌభాగ్యవామ కుత్సవము సేయు
గోరిక రతికళాకుశలత ప్రకటించి దర్పకు రాజ్యపదస్థుఁ జేయు
సారసంసార మెల్ల నిస్సార మేల।చేయ నెత్తెదు వలదు నాచెప్పు సేయు
తరుణి నిను వేఁడికొని కాంతఁ దపము సేయ। నర్థి సేయుకు మిందేమియైనఁజేయు.
౮౭౧

౮౬౭. ఒలుకులు = స్మశానములో శవమునకుఁ జేర్చినచితులు "పొయిదల
లిదిం డొలికిబూడిదె కుండులబంతి" దశ. ఆ. ౫. దశకుమారచరిత్ర ముద్రితప్రతు
లోఁ బొరపాటునఁ బొయిదలనీలిదిటొ్క లిపి" యని పడియున్నది. దానిని సవరిం
చు కొందురుగాక.

౮౭౦ ఎలఁబోఁటి లేక లేఁబోఁటి = పల్లవము. "పూపుసెజ్జలను లేఁబోఁటల
చోపులు వెరవుపాటించి గావించువారు." దశకు. ఆ-౩-౧౨౮. మఱియు
"లేఁబోఁటలసోయగంబును। వేఁబోకలవిచ్చుతమ్మివిరిచెలువంబుగ్ లోఁబడఁ గొని
పేసినక్రియ। బూఁగోడికిఁబోలుఁజరణములు మృదులములై." సూరనయుదయనో
దయము. ఆ-౪-౬౫౭.

ఉ ॥ ఎలఁబ్రాయపుఁబోనిమేన నవయించియు రాగరసంబు నిండుఁగుం
డలా యనువీఁగుఁజన్నులబెడం గెడలించియు మారుపువ్వుఁదూ
పుల నగులోలదృగ్గుచులపోహము పుచ్చియు భోగవృద్ధి ని
ష్ఫలముగఁ జేసియుం దుదిఁ దపంబున నయ్యెడి దేమి సెప్పుమా. ౮౭౨

వ ॥ అని యనేకప్రకారంబుల భేదించుచున్నతన్నుఁ దృణీకరించి యదత్తప్రతి
వచనయైయున్న గౌరి నాక్షేపించుచు. ౮౭౩

క ॥ పులిగూడు దిండి గొల్లగం। గలిచియు నోచెల్ల యింతె గల్పించెదు శ్రీ
గలవానిఁ దగినపురుషుం। గల్గిచిన నీకన్నదోయిఁ గను డరు దనుమా ౮౭౪

వ ॥ అని వాయోడక నెల్లి నంటం బలికి పెదుకుడెలంగుల నీశు దూషించుచుఁ దన్ను
వికారదృష్టిం గనుంగొని సాభిలాషోక్తులు ప్రకటించుచున్న కృతకవిప్రు నగజ
కటాక్షించి. ౮౭౫

క ॥ ఏలాగుచేసి మెచ్చక। తూలముగాఁ బలికి కడవ దూషించెదు నీ
ప్రేలరితన మంగజహరు। భాలాంబకవహ్నిపాలుపడ కుడుగ దెడకా. ౮౭౬

వ ॥ అని కోపించి నెల్లియుందలంచి తపోభంగభీతిం దన్నుఁ దాన సంతరించుకొను
చున్న నగజం గని సఖులు కపటవటకృతానేకవిఘ్నపరంపరకు గౌరినిశ్చలతపో
భారంబునకు విస్మితు లగుచు. ౮౭౭

చ ॥ అలఁచి విపత్ప్రయోగత మహాత్ముల ధైర్య మడంపఁజూతు నీ
యలవియ ధాత్రి బేలవిధి యాలిడికాలియ దక్కు మమ్మహా
ప్రళయము వచ్చినం దలరి పాడరి క్రాఁగఁగరాని ధైర్య మీ
కులగిరులే పయోనిధులె కుంభినియే నభమే యజాండమే. ౮౭౮

వ ॥ అనుచుం గృతకవిప్రు నందఱు నాక్షేపించి. ౮౭౯

క ॥ తలుచ్ఛంటి దన్ను నెదిరిని। నెఱుఁగఁడు దనకొలది పుడుక లేరఁడు మొండిఁ
డలిజాలి ప్రముక్కు మన్నం। గొలి డెక్కడ నిట్టి ప్రేలుగొండులుఁ గలరే. ౮౮౦

---

౮౭౪ సంతరించుకొను = ఊఱడఁగొను. "అంతరంగంబు కొంత సంతరించుకొని యతండు నారాయణున కిట్లనియె." ఉ-హరి. ఆ-౪—౯౦.
౮౭౭ అలిజాలి = మూర్ఖుఁడు, "సత్యనిరూఢి నెఱింగియుండియుం జనదని మాన్పలేని యలిజాలికి శోకము నేఁడు పెద్దయే. భో-జ-ఆ-౬."

వ॥ అనుచు గిరినందన కెడసొచ్చి మునినందనుం గనుంగొని. ౮౮౧

సీ॥ సురవిరోధుల నోర్చి సురసేన నెల్లఁ జేకొని కావ నోపెడుకొడుకుఁ బడయ
సురరాజు మొదలుగా సురలెల్లఁ గొలువఁ జేరోలగంబునఁ గొలువుండఁ జేర్మి
శ్రీవాక్యచీసురసిద్ధవిద్యాధరదనుజాంగనల వర్యుఁబనులు గొనఁగఁ
బద్మసంభవుశిరఃపద్మంబు సత్కేళిపద్మంబుగాఁ గేలఁ బట్టియాడఁ ౮౮౨
బుండరీకాక్షులోచనపుండరీక మంఘ్రిపీఠంబుగా మీఁద నడుగు సొంప
నభవుదేహార్ధ మురువడి నాక్రమించి కొనఁగఁజువ్వెయా తప మెత్తికొనియె నగజ.

శా॥ నీయజ్ఞానత నీకు విశ్వజనకుం నిందించె దీ విస్మహా
మాయం జండిక నాదిమూర్తిఁ ద్రిజగన్నాథున్ మదాంధుండవై
డాయంజూచెదు పాపకర్మ నిను జూడంగూడునే కేవల
స్త్రీయే పార్వతి నన్యధామతిగఁ దాఁ జింతింప నీప్రాప్తియే. ౮౮౩

సీ॥ జ్ఞానస్వరూపమై సర్వాత్ముఁ డున్నఁ దాఁ జ్ఞేయస్వరూపమై నెలఁతియుండుఁ
బురుషస్వరూపమై పరమేశుఁ డున్నఁ దాఁ బ్రకృతిస్వరూపమై పరఁగుచుండు
సూక్ష్మస్వరూపమై శుద్ధాత్ముఁ డున్నఁ దా స్థూలస్వరూపమై తోఁచియుండు
నర్థస్వరూపమై యమలాత్ముఁ డున్నఁ దా శబ్దస్వరూపమై జరుగుచుండు.
హరుఁడు రుద్రరూపమై యున్నఁ దానుమామూర్తి దాల్చి లోకములకుహితము
సేయుచుండుఁ గాన శివశక్తిభేదంబు లెఱుఁగ నీకు జదున కెంతలావు. ౮౮౪

క॥ అను చున్నసఖులఁ గని గిరిజ మది నాక్షేపించుచు. ౮౮౫

చ॥ జలజభవాచ్యుతాదిసురసంఘము లెల్లను భక్తియుక్తులై
కొలుచుమహేశు నీచపలకుత్సితవిప్రుఁడు వచ్చి నోరదుగ్రో
ప్పులు వలుకంగ మీరును జెవుల్ సోర వించు సహించి మాఱుమా
టలు నొడికట్టి పల్కొద రొడంబడినట్టులు బ్రహ్మబంధుతోన్ ౮౮౬

వ॥ వీనిం బలికి పరమేశ్వరుం బలికించి వినుటేమి యని కోపావేశంబునం బరాఙ్ముఖయై
చన నున్నకన్నె నలింగి వరదుండు గౌరి నిశ్చలభక్తియుక్తికి నను రక్తుండై యా
క్షణంబ ప్రత్యక్షుండై నిజస్వరూపంబు చూపిన. ౮౮౭

సీ॥ శిరమున సురసింధుశీకరావళికంటె నటమున్న మొగసె శీతాంశురుచులు
ఫాలతటాంబకోద్భాసంబునకు మున్న ముడివడి తనరెఁ గెంజడలచాయ ౮౮౮

గళమున విలసిల్లు గరళంబునకు మున్న కాలాహిభూషణకాంతి మిగిలెఁ
బాండురాంగోన్నతప్రభ కంటె ముందఱ పర్వె లిప్తామలభస్మదీప్తి
కటివృతవ్యాఘ్రచర్మంబు కంటె మున్న । మేఖలోరగఘణములు మిగిలి వెలిఁగెఁ
బాదపీఠోరువజ్రప్రభాతి కంటె । మున్న పదనఖసంకాశ మున్నతిగ. ౧౮౯

వ ॥ తదవసరంబున. ౧౯౦

క ॥ తరుణతరతరణికిరణ । స్ఫురణ విడంబించు నభవుజూటాటవిలో
సురనది వారిచె లతాంత । ర కింశుకవనమునడిమి సింహికవోలెన్ ౧౯౧

క ॥ స్ఫురితప్రవాళలతికా । త్వరుణద్యుతిఁ దెగడు మృడుజటాటవిలోనం
గర మొప్పెఁ జంద్రఖండం । బరుణాంబుజవనమునడిమి హంసియపోలెన్. ౧౯౨

గీ ॥ పాండురాంగవిశుద్ధాంగభాతినడుమ । నురుకపర్దారుణద్యుతు లొప్పెఁ జూడ
నమృతమథనార్థ మర్థి దుగ్ధాబ్ధినడుమ । సురలు నిలిపిన కనకభూధరముపోలె. ౧౯౩

చ ॥ పరమశరీర మాదిరుచిఁ బర్వినఁ దద్వనసర్వజీవదు
ర్భరతరచిత్తతామసము వాసిన శుద్ధమయాత్మవేదులై
యరిగిరి ముక్తి కర్థిమదినైనఁ దలంచినఁ గిల్గు మోక్ష మీ
శ్వరుఁ గనుఁగంటఁ జూచి రట వారమృతాత్ములు గాకు డొప్పదే. ౧౯౪

వ ॥ ఇట్లు మునికుమారుం డాక్షణంబ పరమేశ్వరుం డైనం బార్వతి కట్టులికి యెదురు
కొని తన్నోసరించుచు. ౧౯౫

క ॥ తనమనమున సంభ్రమము ను । దన్నువున ఘర్మోదకములుఁ దనరఁగ శంభుం
గని సతి నివ్వెఱయై ని । ల్చెను వడఁకుచు నీరమునఁ గి లేచిన భంగిన్. ౧౯౬

సీ ॥ పగలింటికత్తెండ నొగిలినకుముదిని సితరోచిఁ గని వికసిల్లునట్లు
వేసవి వడగాలి సోఁకినలేఁదీగ క్రొక్కారుఁ గని మవ్వ మొలచునట్లు
ఫణివిషవహ్నిఁ జేడ్పడియున్నశశిరేఖ నెత్రువిడుపునఁ గాంతి వఱలునట్లు
శాపాగ్నిఁ బడి దివ్యసతి వంది శాపమోక్షము గని నిజకాంతి నమరునట్లు
విరహతాపతపస్తాపనిశిఖచయము । దఱుకి కందినమేఁదీగ తత్క్షణంబ. ౧౯౭
గౌరి కాశ్మీరుఁ దగునీశుఁ గనుడుఁ బ్రీతి । నెలమిఁ దొల్లింటికంటెనుఁ జెలువమొసగె.

వ ॥ తత్ప్రస్తావంబున. ౧౯౮

మ॥ అనుశీతాచ్ఛజలంబులోఁ బాలయుమత్స్యాశంకఁ బుట్టింప లో
చనయుగ్మంబు సుధారసప్రచలితాబ్జభ్రాంతి సంధిల్ల నా
ననపద్మం బగజాత నిల్చె గళితానందాశ్రుముక్తాత్తతల్
దనరారం బతిఁ బ్రీతిఁ జూచె నెఱుఁగుల్ దల్కొత్తఁ గ్రేఁగన్నులన్. ౮౯౯

వ॥ మఱియును. ౯౦౦

చ॥ పతిఁగని లజ్జ నాననము పాయగ నల్లన వాంచి నమ్మదా
మృతరసపూరితార్ధవినిమీలితలోలకటాక్షవీక్షణా
యతసితదీధితుల్ గలయ నద్రిజ విచ్చె మహేశుమీఁద రా
జతగిరిమీఁద నున్నతి నిశాకరదీప్తులు గప్పునొప్పునన్. ౯౦౧

వ॥ అంత నంతకాంతకుం డచలసుతచంచలాపాంగావలోకనసుధారసప్రవాహ
నిర్మగ్నుండై సొగియుచు. ౯౦౨

సీ॥ నెలఱారుక్రేఁగంటి మెఱుఁగుఁ దీగల డుల్లుకారాకులాకొ క్రొక్కారుమెఱుఁగు
లాననకాంతి సుధాంశోధికల్లడిడిండీరమో చంద్రమండలంబు
లసితోచితాలాపరసపూరమునఁ గ్రమ్ముజాలు గా కేమిరసాయనంబు
నీలధమ్మిల్లతమాలప్రతాళినిచిపుఖులో నర్తించుశిఖికలాప ౯౦౩
మనుచు రమణీయ మగునపాంగావలోక। నాతిభాతియు వదనాంబుజాతరుచియు
వచనమాధుర్యతయు నురుకచభరంబు। దేవదేవుండు దగిలి కీర్తింపఁదొడఁగె. ౯౦౪

వ॥ ఇట్లు హరగిరిజ లధికప్రణయరసాపూర్ణసాగరంబులను నభిమానశీలంబులను
నతిక్రమింప నున్నకన్నెఱింగి పరమేశ్వరునకుం జతురిక కృతాంజలియై. ౯౦౫

---

౯౦౧. చూడ్కులఁ దెల్లగా వర్ణించినందునకు, "నీకనుదోయివెన్నెలలు
ండక కోఁగ్కలు నాకునిండునే" ఉ. హరి. ఆ. ౧. "నెలఁతుకచూడ్కి వెన్నెల
గాసినకుమారువీక్షణాంభోనిధివెల్లివిరియుఁ। బతిచూడ్కి తామరల్ పరువంబునొందఁ
ొయ్యాలిచూపు టలులు చిట్టాడుచుండు। సుదతిచూపవవృతంపుసోనైయై గురిసిన వరు
ృష్టి యనిమిషత్వముపహించు। నతిపుదృష్టిప్రవాహంబు పెల్లడరిన నింతిదృక్శీనంబు
తలాఁడు। వరుఁసఁ గౌతుకకల్లోలవిలన మొలయు। రాగమకరందమత్తత బ్రజ్వరిల్ల।
ంచితధ్యాన మనుప్రకాశము దలిర్పఁ జెఱుతసిగ్గనువలలోనఁ జిక్కువడక." పెద్ది
రాజుప్రద్యుమ్నచరిత్ర. ఒకానొకపండితవర్యుఁడు చూడ్కులఁ దెల్లగా వర్ణించుట
ోషని శేషమని యాక్షేపించినందునకై యుదాహరింపవలసె.

క ॥ గిరిసుతకన్యాగుణ మా|దరమున మును సుప్రతిష్ఠితము సేసి లస
త్పరిణయపూర్వకమున నీశ్వర సుదతిఁ బరిగ్రహింపు సన్మార్గమునన్. ౯౦౬

వ ॥ హిమవంతు నఖిలజగద్వినుతుం జేసి కృతార్థుం జేయవలయు ననిన వరదుండు
దానికోరిక వరంబు దయసేసి. ౯౦౭

క ॥ తమకంబున నరుగుమరా|లము లంబుదరవము విని చలాచలమతి సం
గము వాసినట్లు నవసం|గము మిరుపురు వడలి చతురికావచనగతిన్. ౯౦౮

వ ॥ హరగిరిజ లొండొరుల చిత్తంబులు విడుజట్లుగాని తారసీహారాచలంబుల కరిగి
రంత నంతవృత్తాంతంబును హిమవంతుం డెఱింగి నిజరాజమందిరోత్సవంబు
సేయించి సమస్తరాజ్యవిభవాన్వితుండై. ౯౦౯

క ॥ చనుదెంచి ప్రేమతో నిజ|తనయం దోడ్కొని ముదమునఁ దనపురమునకుం
జని సతులఁ దపోవేషం|బయుగ్యమున సుతిరుఁ బాపుఁ డని నియమించెన్. ౯౧౦

వ ॥ అంత నంతఃపురాభ్యంతరప్రౌఢకాంత లత్యంతసంతోషంబున సుగంధతైలా
భ్యంగనామలకోద్వర్తనపూర్వం బపరిమితపరిమళితహంసోదకంబుల.

గి ॥ ఒడలి భస్మరజంబు వోఁగడిగిపుచ్చి|జడలు విచ్చినఁ గరమొప్పె శైలతనయ ౯౧౧
జలద పరిగత నిర్ముక్త గళితపర్ణ మధుకరాకీర్ణ తరులతామహిమ వోలె

గీ ॥ కసటువోవఁ దోడనీ కడిగినకనకంపుఁ బ్రతిమవోలె నొప్పె నతివమేను
కచభరంబు వొల్చె గవిసెన పుచ్చినకుసుమబాణునీలకుంచివోలె. ౯౧౨

వ ॥ అంత నట గిరిశుండు రజతగిరి కరిగి పరిణయోద్యుక్తుండై సప్తర్షుల దలంచుడుఁ
దదీయస్మరణప్రేరితంబై మునిగణం బాక్షణంబ చనుదెంచి. ౯౧౩

క ॥ కనుచూడ్కిం గొలెను దం|డనమస్కారములు సేసి డాయం జని స
న్మునితతి గరముకుళితులై వినుతించుచు నిలిచి రఖిలవేదస్తుతులన్. ౯౧౪

వ ॥ అమ్మహర్షులు పరమేశ్వరానుమతంబున నిజార్హస్థానాసీనులై కరకమలంబులు
మొగుపుడించి ౯౧౫

క ॥ త్రినయన నీ వెవ్వని మన|మునఁ దగ వర్తించి తతఁడు ముక్తుండగు నీ
మనమున వర్తించితి మ|టెధనద సఖా యేమె కామె ధన్యుల మెందున్. ౯౧౬

వ ॥ మమ్ము రావించినకార్యం బానతి యిమ్మనిన నమ్మునీశ్వరులకు నీశ్వరుండు గరుణావ
లోకనసనుచితాలాపసుధాప్రవాహంబునం దేల్చుచు. ౯౧౭

చ॥ గిరిజతపఃప్రభూతికి నకృత్రిమభక్తికి మెచ్చి దానికిన్
వర మనురక్తి నిచ్చితి వివాహమునం దదభీష్టసిద్ధి చే
చ్చెరఁ బొనరింపఁ గావలయుఁ శీతగిరీశ్వరుపాలి కేఁగి మ
త్వరితయుకార్య మోజగొనఁ బల్కి రయంబున రండు గ్రమ్మఱన్ ౯౧౮

వ॥ అని తమ్ము నాప్తులం జేసి నిజాప్తకార్యం బెఱిఁగించి నియమించుటకు సమ్మునులు ప్రముదితహృదయులై మహాప్రసాదం బని వీడుకొని శుభవచనంబులు వినుచు శుభద్రవ్యంబులు సూచుచు శుభశకునంబులు గైకొనుచుం దుహినాచలంబునకుం జనిచని ముందట ౯౧౯

చ॥ పరముకపర్దరాగరుచి పర్వెనొ కాంచనశైలభూతి మైఁ
బొరసెనొ కల్పవృక్షఫలభూరిరసం బొడఁగూడెనో నదీ
శ్వరవరసంగమాగమనసమ్మదరాగము నాఁగ హేమపం
కరుహరజఃపిశంగరుచి గ్రాలుసురాపగఁ గాంచి సన్మునుల్ ౯౨౦

మ॥ కరమొప్పన్ వియదంగనాతరళముక్తాహారమో శంభున
త్యురుజూటాశ్రితసర్పకంచుకమొ హేమోర్వీధరగ్లౌసుధా
కరకాంతంబొ హిమాచలోపరిశరత్కందంబొ భూస్త్రీసితాం
బరమో వారిధి దృష్ణఁ ద్రాగెడుసుధాపానంబొ నాఁగా మునుల్. ౯౨౧

వ॥ అని వర్ణించుచుం దదీయామలజలస్నానపవిత్రీకృతగాత్రులై తుహినాచలంబునకుం జని తదుపకంఠంబున. ౯౨౨

సీ॥ వేదాదు లగుమహావిద్యల కెల్లను వనజాసనుఁడుఁ దాను నునికిపట్టు
శృంగారవతు లగునంగనావలి కెల్ల నమరావతియుఁ దాను నాలయంబు
లనుపమానర్ఘ్యరత్నానీకముల కెల్ల నంభోనిధియుఁ దాను నాకరంబు
లక్షయం బగునసంఖ్యార్థరాసుల కెల్ల నలకయుఁ దానును నిలయము లన
వఱలు పేర్మితో భారతవర్షమునకు। భూషణం బన నధికవిభూతిఁ దనరి
పరఁగుహిమనగాధీశ్వరుపురవరంబు। ప్రస్తుతం బగునోషధీప్రస్థపురము. ౯౨౩

౯-౨౧. పోల్చిచూడుఁడు. "స్థిరపుణ్యోదయమేది నీఁదువదనా సీమంతవీథీలస
ద్గురుముక్తాఫలసూత్రమో సురుచిరశ్రోణీపురంధ్రీసమా।దరధమ్మిల్లలతాంతమాలి
కమొ భూతత్స్వకుచశ్రీమనో।హరసంవ్యానమొ నాఁగ సీదగుప్రవాహాంబొప్పు
గోదావరీ." ప్రెగ్గడపల్లిపోతయ్యగారిగోదావరీ శతకము. కందము = మేఘము.
"కందస్తు సూరణే సస్యభూలే జలధరే పిచ," అని విశ్వము.

వ॥ తత్పురవరంబునందు. ౯౨౪

క॥ జల మిశ్రఫలరసంబులు గలు పంబరువుతూత్పలములు గరుసులు ముత్యం ౯౨౫
బులు మీలు మణులు శంఖులు। నలి సస్యము చెఱకు రాజనపుఁ బాల వెల్లన్

చ॥ హాలికనితంబినీతతి ప్రఫుల్లముగాఁ దమకాచియున్నయ
క్కలమవనాళిఁ జక్రవిహంగంబులు సొచ్చినఁ జోఁపిపుచ్చఁ జే
తులు చఱువంగ నెత్తుటయుఁ దుంగకుచంబులు వాని నాఁగు న ౯౨౬
వ్వులు గులయొప్పిదమ్ము లెడ బోలినపక్షము సేయనట్టిదై. ౯౨౭

చ॥ నలిఁ గమలాననల్ మృదునినాదములన్ వెడదొక్కులఁ బల్కులన్
సొలవక చిల్కలన్ వెడలఁ జోఁపు నెలుంగులుఁ దమ్ము డాయ రాఁ
బిలుచుటగాఁగ నా చిలుకపిండు నిశంబునుఁ జేలలోన మం
దలుగొని పాయకుండు మదిఁ దద్వచనశ్రవణాభిలాషమై. ౯౨౮

సీ॥ నిమ్మలు మాదీఫలమ్ములు నతిరమ్యముగఁ బండి నేలపై మోచియుండుఁ ౯౨౯
బనసలు నీడలుఁ బండుగుత్తులుగట్టి హారక వానిపై వ్రాలియుండుఁ
దేరుమామిండ్లును నేరేళ్ళుఁ గడుఁ జెల్వమై పండి వానిపై నదికియుండుఁ
గ్రముకంబులును వరక్షుద్రాక్షనికరంబు నొగిఁ బండి వానిపై నొఱఁగియుండు
నాలికేరములును దాలసమూహంబుఁ బండి వానిఁ గప్పియుండు నొప్పి
తరుసఁ దరతరంబ వనములు సత్ఫలరాసులై నభమ్ము రాయుచుండు. ౯౩౦

మ॥ రసముల్ గ్రమ్ముచు వృక్షపక్వఫలముల్ రమ్యేక్షుసంఘంబుపై
వెసఁ బండ న్వడి వ్రస్సి వానిరస మువ్వ న్వెల్లిగొంచున్ వనం
బొసఁగం దత్తరురాజిపైఁ బఱచుఁ దా రెండొంటి కార్శ్యయస
ద్రసమాధుర్యత సూపునట్లుతరురారామంబు లందందమై. ౯౩౧

పోల్చిచూడుఁడు. "సీ. కమలాకరస్ఫూర్తి కాసారములయందుఁ దమయందుఁ గలుగంగఁ దనరుచుండు। గంభీరజవసక్రమ మగ్ర్తలయందుఁ దమయందుఁ గలుగంగఁ దనరుచుండు। ధారావిహారముత్తమతురంగములందుఁ దమయందు గలుగంగఁ దనరుచుండు। సుమనోవికాసంబు ప్రమదవనములందుఁ దమయందుఁ గలుగంగఁ దనరుచుండు। దానమహిమ సముత్తుంగదంతులందుఁ దమకరమ్ములఁ గలుగంగఁ దనరుచుండు। నిరులసంతోషమున ముఖ్యశీలవృత్తిఁ బ్రాణజయోదార తలఁబురిరాజులము" పేరయగారిపద్మినీవల్లభము.

గీ॥ ఓలిఁ దాంబూలవల్లి తమాలనీల। భాతి దళుకంగఁ బరిపక్వపనసపూగ
భాసురారుణద్యుతులు పైఁబర్వి పొగడఁ। జాలువనలక్ష్మి ప్రత్యూషవేళవోలె. ౬౩౨

మ॥ తమవక్త్రాధరకేశయానసయనోద్దామప్రభావంబులన్
రమణం బోలుదు మన్నఁ దత్పురసతుల్ రాజీవబంధూకభృం
గమరాళోత్పలరాజి నూఁకివెలి నల్కన్ క్ష్నరఁ ద్రోపించిన
ట్లమరెం దోయజషండముల్ పురవరోద్యానంబులం దందమ్మై. ౬౩౩

మ॥ వరకార్తస్వరవస్తునిర్మితములై వస్త్రాంగరాగస్రగా
భరణానోకహనందనాన్వితములై పానాశనాద్యంబులై
స్మరకేళీనిరతాంగనాస్పదములై సంగీతరంగంబులై
పురబాహ్యంబులఁ గృత్రిమాచలము లొప్పెం జూడ రమ్యంబులై. ౬౩౪

మ॥ ఫలభారానమ్రమాత్రప్రకరవిహరదుత్పన్నకీరాళిపుంస్కో
కిలరావంబుల్ సెలంగున్ గృతకనగతటాకీర్ణకేకీరవంబున్
గలుషం దద్ఘోష మోలిం గమల వనసురత్నాపగానంతకాంతా
కులమంజుధ్వానమున్ సంకులముగ వయసం గూడి చెల్వొంది మ్రోయన్. ౬౩౫

గీ॥ దానసంపదఁ గడసన్నతమకు నోరులఁ గడవ సర్వస్వదానులఁ గని పురమున
నుండ లజ్జించి వెడలినట్లుండుఁ దనరి। బాహ్యతద్దేశముల మదభద్రకరులు. ౬౩౬

చ॥ వరవనితాననేందురుచివర్గములన్ మణిహేమహర్మ్యవి
స్ఫురదురుదీప్తులన్ వెడలఁ జోపినఁ జీకటి వాసి నిల్చెనో
పురకమ్రనితంబతటభూషితమై ఒలసిల్లు మేచకాం
బరమొకొ నాఁగ నొప్పుఁ బురబాహ్యవృతాసితనందనావళుల్. ౬౩౭

క॥ మరకతమయవజ్రమహా। స్ఫురణమెయిం దొంగలించి పొదలినభంగిన్
దరుగుల్మలతాహరిద। త్యురురుచిఁ గరమొప్పు బాహ్యకోద్యానంబుల్ ౬౩౮

---

౬౩౭. గండరించు = పడియచ్చుకట్టి పోఁతపోయు. "మదనవశీకారమంత్రదేవత దృష్టిగోచరమూర్తిఁ గైకొనియెనొక్కొ। సితకరబింబనిస్సృతసుధాధార నితంబినీరూపంబు దాల్చెనొక్కొ। విధికామినీశ్రేష్ఠః జ్ఞానపరసీమ విధిగండరింపంగ వెలసెనొక్కొ। శృంగారనవరసశ్రీవిలాసోన్నతి సుందరాకారంబు నొందెనొక్కొ। కాక యొకవధూటి కడుపునఁబుట్టిన భామ కేల యిట్టిరామణీయకంబు గలుగు ననుచుఁ గన్నియపై మహీపాలసుతుఁడు దృష్టి పఱపె నర్థి." తిక్కనసోమయాజివిజయసేనము ఆ-౨.

క॥ సరసిరుహరాగహర్మ్యప్రో|త్కరరుచి వెలిఁ బర్వునట్లు క్రముకామ్రఘటా
త్కరుణాబ్జజాలివనవి|స్ఫురణం గరమొప్పెఁ జూడఁ బురబాహ్యంబుల్ ౯౩౯

చ॥ శరధిసమస్తవస్తువులు శౌర్యమునం బురి సూఱగొన్న య
ట్లురుతరరత్నబద్ధనికరోన్నతి నప్పురికోట యొప్పు నా
శరధి నిజార్థలోభమున సాహసుఁడై పురిమీఁద నెత్తి భీ
కరముగఁ జుట్టుముట్టె ననఁగాఁ బరిఖాజలవృద్ధి పొల్పగున్ ౯౪౦

క॥ పరిఖామలజలములలో|నురగఫణామణులు దీప్తు లాగి నెగసియుఁ దై
సరసీ సితాసితరక్తాం|బురుహంబులపోలె నిలిచి పొలిచి వెలుంగున్ ౯౪౧

చ॥ కొలఁదికి మీఱఁ బెద్ద యగుకోటతనర్పున వస్తుసంతతో
జ్జ్వలతరసత్ప్రభాతి రవిచంద్రరుచుల్ సొరనేరకున్న సం
ధ్యలు దివసత్రియామలునుఁ దత్పురిపౌరజనం బెఱుంగుఁద
ప్పులము చవిన్ విహంగగతిఁ బుష్పలతావిరతిప్రసంగతిన్. ౯౪౨

క॥ పరువడిఁ గుల గిరు లిడి వా|రిరుహాసనుఁ డొనరి గండరించె నొకో నాఁ
గర మమరి తత్పురంబున| నురుతరమణిహర్మ్యనికర మోలి వెలుంగున్. ౯౪౩

చ॥ తనవెలుఁ గొక్కప్రోడ్డ నిజధామము లెన్నఁగ వేయు మావెలుం
గనిశముఁ బర్వ ధామము లనంతము మాకని హర్మ్యసంచయం
బునమణు లప్పురంబున నభోమణి ధామము దాల్చి పోవనీ
మని రవిఁ జూఁద నెత్తె నన నంబర మంది వెలుంగు సద్రుచిన్. ౯౪౪

క॥ ఆమూఁడుటంట్లతుదిఁ గల|శామలమణు లభ్రమార్గ మడరి లసత్తే
జోమహిమఁ దనరి తారున|భోమణు లనఁ జాలి కాంతిఁ బొదలి వెలుంగున్. ౯౪౫

క॥ కనకమయహర్మ్యపంక్తులు|ఘనమార్గం బడరియున్నఁ గల్పకుజంబుల్
గని యాడలు దిగ్గనో యనఁ |దనరుచుఁ దత్కేతుదండలతి విలసిల్లున్. ౯౪౬

మ॥ కమనీయాత్మకసర్వలోహమణిసత్కాలేప్టికానిర్మితో
త్తమహర్మ్యంబుల గండరించినకపోతవ్రాతపంక్తుల్ బిడా
లము లోలిం గని వానిమీఁది కలుకన్ లంఘించెఁ గాకున్నఁ ద
ద్భ్రమఁ బైనూఁగినఁ బల్కు వొండొడఁ గడీ పారావతానీకముల్. ౯౪౭

చ ॥ గగనము దాఁకి చిత్రగతకాననసంహతిఁ బొల్చు హర్మ్యముల్
నగములు సాఁచి యూఁగినమనంబులఁ బూర్ణసరోవరంబు ల
న్నగ జలకేళిసల్ప నని వచ్చి యెఱింగి వియచ్చరాంగనల్
మగుడుట సూచి నవ్వుదురు మాడువులందు రమించుదంపతుల్. ౯౪౮

గీ ॥ పరమమాహేశ్వరవ్రజవిరచితోరుకనకమణిగణమయముగాంకాశ మడరి.
మానితంబులై స్వర్ణసోపానపంక్తు లనఁగన పొఱినొప్పె దేవాలయములు. ౯౪౯

క ॥ పురివీధులు గనుగొన సుందరమగుఘటయోని సముద్రాగినరత్నా
కరము లొకో వివిధరత్నాకరములు నా వరమణిప్రకరభరితములై. ౯౫౦

క ॥ వేదాచారులు సంతత వేదాధ్యయనులు సమస్తవిద్యానిపుణుల్
వేదాఖిలార్థవిదులు మహాదేవధ్యాననిరతు లప్పురివిప్రుల్. ౯౫౧

చ ॥ అవిరళనిత్యకర్మవివిధాధ్వరవహ్నిముఖంబులన్ సదా
దివిజగణాళి నాహుతులం దృప్తులఁ జేయుచు హోమధూమసం
భవఘనవృష్టి భూజనులఁ బాయక తృప్తులఁ జేయుచున్ మహో
త్సవకరులై రమింతు రనిశంబు ధరామరు లప్పురంబునన్. ౯౫౨

క ॥ ధనదుధనసంఖ్య నవనిధులన విని యాదేశనాము మతనికి నీమే
మొనర నసంఖ్యార్థేశులమని ధనపతి నుఱరు పేర్మి నప్పురవైశ్యుల్ ౯౫౩

క ॥ నలిఁ గోటికోటిపడగలు గలగొనఁ గట్టినను వానిఁ గా వని మదిలోఁ
దలఁప రసంఖ్యార్థధ్వజములు గట్టినవారు వైశ్యముఖ్యు లనేకుల్ ౯౫౪

చ ॥ అనిశము గోసహస్రవిధి నందుబ్రకోమటు లిచ్చు ధేనువుల్
గొని చనుభూసురోత్తములగోవులపాదహతిన్ మహీతలం
బనయము గ్రుంగి మట్టపిసి యప్పురిచుట్టున నూటలేఁగి బో
రన నట జాలువాఱి నదులై చను నంబుధిఁ గూడఁ బెల్లునన్ ౯౫౫

క ॥ ఎత్తినపుచ్చులు ముడుచుచుఁ బొత్తిచ్చినపన్నిదములు వాడుచుచు నత్యు
ద్వృత్తిగలి వీధిలో సుభటోత్తము లంగళ్ళ మెలఁగుచుండుదు రెలమిన్ ౯౫౬

చ ॥ సురసతు లర్థిఁ దత్పురము సూడ మనంబునఁ గోరి కోటపై
వరుస విమానముల్ నిలిపి వచ్చిరొ నా మణిహేమభాలి న

---

౯౫౩ ఊఱరు=లక్ష్యము సేయరు. ,,ఊఱడుసురేంద్రుడునైన" భార-ఆది. ఆ-౬.

ట్టిరవులు వొల్చు నింద్రుపురికిప్పురి మే లని యాసురాంగనల్
మఱగి రమించు చున్నటులు మానినుఁ లొప్పుదు రప్పురంబునన్ ౯౫౭

సీ ॥ తా నింతియై యుండగా నోరు నర్థించి హరి వేఁడె లక్ష్మీమాహాత్మ్య మెంత
తా నారియై యుండఁగా నజుం డాత్మజఁ గవసె భారతినేర్పు కలిమి యెంత
తాఁ బత్నియై యుండఁగాఁ బరాంగన వజ్రి కామించె శచిసుభగత్వ మెంత
తాఁ గాంతయై యుండఁగాఁ గాముఁ డీగ్గె ముఁ రతిశుభలక్షణోన్నతి యదెంత
తమ్ముఁ గాంచించి మును లుగ్రతపము చేసి రప్పరస్త్రీలసోయగ మసఁగ నెంత ౯౫౮
యంచు నెన్నెయిఁ ద్రిజగంబులందు నెరులఁ గామినులమెచ్చ రప్పురాంగనలు పేర్మి.

చ ॥ కనుఁగొన సుందరాకృతులు గన్నులపండువు మంజుభాషణల్
విన నమృతాంబుపూరములు వీనులకుం దలఁపన్ విలాసముల్
మనసునకున్ సుఖాస్పదము మారుపు లందినమేని కందుర
జ్జనులకుఁ గామభోగములు జన్మఫలం బనఁ బొల్తురంగనల్. ౯౫౯

చ ॥ అనుపమకాంతిమై సుచిర మైన మెఱుంగులొ సోలివీఁగకో
యున నడపాడు లేఁబొఱలో యాయువు వచ్చినచిత్రరూపులో
ఘనపదమూర్తి నేకొనినకామసుఖంబులొ యంచు భావకుల్
గనుఁగొన లగ్గ నోటువడఁగాఁ గర మొప్పుదు రప్పురాంగనల్. ౯౬౦

క ॥ పాయక సర్వర్తుకపుష్పాయతగంధములు గొంచు నప్పురిఁ బగలున్
రేయును నింటింటికి మృదువాయువు సనుచుండుఁ గట్టివాలునుఁ బోలెన్ ౯౬౧

మ ॥ సముదానేకపబృంహితంబు హయహేషాఘోషమున్ గీతవా
ద్యమృదుధ్వానము వేదరావము భటోద్దండోక్తులుం భూమిపం
చమహాశబ్దరవంబుఁ గూడి సుమహత్సంక్షోభితాంభోధి నా
దమొ నా దిగ్బధిరీకృతం బగుచు నిత్యంబుం జెలంగుం బురిన్ ౯౬౨

---

౯౫౮. పోల్చిచూడుఁడు:—"గుడిననోర్వ ఊర్వశి గె గంగ గె గోపి గె కొట్టరెంబొ టా। పెండిరరూపుమం సొగుబమంభవమం పెస గ్గాళ్ళదే మనం। గొండ శనం గనంరతిమొనల్ చదు రెత్తిణ దాకె గెందు క। గ్గొండవిలాసనిం నగువ దల్లియువారవి లంనిసిజనం" మల్లినాథపురాణం.

౯౬౧. గట్టివాలు = చందనపుష్పము లమ్మెడి స్త్రీ లేక పురుషుఁడు. "కలహం బెవ్వరు గూర్చితెచ్చినను నిక్కంబొల్లఁ డెల్లప్పుడున్। జలకంబాడి మదాగమంబ మతెలోనన్ వార్చుఁ గంసుండు రా। జెలమిన్ మెచ్చినగట్టివా లిదియునన్" హరి. ౪-౯.

సీ ॥ రాజకదంబవిరాజితం బగుఁ గాని కంటకపాత్రవోత్కరము గాదు
పద్మాలయాలిశోభన మనం జనుఁ గాని కుముదోదయాదిసంకులము గాదు
శుద్ధసువర్ణప్రసిద్ధాన్న మగుఁగాని వరచిత్రవర్ణసంకరము గాదు
పరమౌషధిప్రభాభాసురం బగుఁగాని దుస్తృణద్యోతివిద్యుతము గాదు
వనకులంబునుఁ దత్సరోవరకులంబుఁ|జెలువ మగుహర్మ్యకులము సత్క్షేత్రకులముఁ
బోలఁ దన్నింటిలోఁ దాను బోలియున్న ప్రస్తుతం బగు నోషధీప్రస్థపురము.

క ॥ ఉరుతరమణిగణరుచివి| స్ఫురితంబై వివిధవిపులభోగాన్వితమై
పరమశ్రీసహితంబై|యురగాధిపుఁ బోలి తత్పురోన్నతి వొలుచున్. ౯౬౪

సీ ॥ మును మహీధేనువు చనువత్సమై కుడ్చి వస్తుసంపూర్ణమై వఱలువాఁడు
కమఠోరగేంద్రదిగ్గజరాజి దాల్చుభూభార మెక్కటిఁ దాల్చి పరఁగువాఁడు
త్రైలోక్యజననియై తనరుశర్వాణికి జనకుండు నా సడి సన్నవాఁడు
విశ్వైకగురుఁ డగు నీశ్వరునకు నర్థి మామగా నెగడినమహిమవాఁడు
తుహినకరతీవ్రకరపలితవహులు వరుసఁ| బాచుతమమోషధీప్రభాభాతిఁ దాన
పాచివిలసిల్లుపాండుదిస్ఫురితకీర్తి|మంతుఁ డచలుండు పతి హిమవంతుఁడతఁడు.

వ ॥ అని యనేకప్రకారంబుల వర్ణింపందగినవర్ణనలకెక్కు మహామోజ్వలకామంబునుం
బోలెనతిరమణీయం బైనయోషధిప్రస్థపురవరప్రభావంబు గనుంగొని మెచ్చి పిచ్చ
లించుచు వచ్చుమునీంద్రుల కచలేంద్రుం డెదురువచ్చి వినయవినమితోత్తమాంగుండై నిజ
రాజమందిరంబునకుం దోడ్కొని చని సముచితాసనపాద్యార్ఘ్యశేషార్చనాభ్యర్చితులఁ

---

౯౬౩ పోల్చిచూడుఁడు; ఎఱ్ఱప్రెగ్గడ—మల్హణచరిత్రములో. “సీ. కువ
లయకమలాభినవమనోజ్ఞం బయ్యుఁ బంకజీవనపరిప్లవము గాక| ఘనసారపున్నాగకమనీయ
మయ్యును గితవదుష్కలితసంయుతము గాక| సాధుదానప్రౌఢియూథపం బయ్యును విశ్రు
తఖురసమన్వితము గాక|రాజితోత్తమజాతిరత్నాంకితం బయ్యు శృంగారవిటసదూషితము
గాక|వరసరోవరచయమును వనచయంబు|నృపచయంబును దివ్యమంటపచయంబు| నెలమిఁ|
దనుఁబోలునన భోగడ్తలు వహించె|భువనసారంబు కల్యాణపురవరంబు” ఆ-౧.

౯౬౫ తనుమును బాచునోషధులు:—జ్యోతిష్మతి, సోమలత, జ్యోతిర్లత,
నీలజ్యోతి. ఇందు జ్యోతిష్మతి కాంచన సన్నిభము, రెండవది చంద్రప్రభాసన్నిభయు,
మూడవది విద్యుల్లతాసన్నిభయు నాల్గవది, హరినీలసన్నిభయు నగును. ఇందుసోమ
లతయు,జ్యోతిర్లతయు “త్రిధా ప్రోక్తావృత్తకందలతాత్మికా। నిశానుజ్వలతే సాతుసా
హ్యజ్వలతిపార్వతి”. అనిరసాయనఖండమునఁ జెప్పినట్లు దేహలోహసద్యోవేధాకరము
లగు నీదివ్యౌషధులు మూఁడు తెలుఁగుల నగపడును.

జేసి కర్పూరపాళీవిరాజితంబు లగువిడియంబు లిచ్చి ముకుళితకరకమలుండై భవదీయాగమనప్రయోజనం బెఱింగించి దయసేయుం డనిన గిరిపతి సమ్మునిపతులు యథోచితవచనంబులం గలప్పికొని. ౯౬౬

మ॥ రజతాద్రిస్థుఁ డనాదిదేవుఁ డఖిలారాధ్యుం డసాధ్యుండు త
త్త్రిజగన్నాథుఁడు మమ్ము నీకడకుఁ బుత్తేరంగ నాస్వామి క ౯౬౭
ద్రిజ నిన్నే మడుగంగ వచ్చితి నుమాదేవిన్ లసత్కన్యకా
వ్రజచూడామణి నిమ్ము శంభునకు భాస్వత్పర్వతాధీశ్వరా

వ॥ అనిన సమ్మునిపతులదివ్యవచనంబులు ప్రియంబున నాదరించి ౯౬౮

క॥ విని ముత్పులకితదేహము।వినుతానందాశ్రుగళితవిమలాక్షుకులుం
దనరఁగ మహాప్రసాదం।బని పరమేశ్వరుని కెఱఁగి యగపతి భక్తిన్. ౯౬౯

చ॥ పరమున కేను దాసుఁ డని పల్కఁగ బ్రాపుఁడఁ గాను మత్సుతన్
హరునకు నిత్తు నా వెఱవనయ్యె సపుత్రకళత్ర మేను మీ
వరువుఁడ మిమ్ముఁ గొల్వఁగలవాఁడ నవశ్యము దీని మీరుచె
చ్చెర నొడఁగూర్చి నాకు దయసేసి కృతార్థునిఁ జేయుఁ డిత్తఱిన్ ౯౭౦

చ॥ కులములరాజు గోత్రమునకుం బతి వేల్పుల వేల్పు సంపదల్
కలిమి కధీశుఁ డీవి కధికారి త్రిమూర్తుల కాదిమూర్తి దా
నెలమి సమస్తలోకముల కీశ్వరుఁ డిమ్మెయి నన్ను నేలఁగాఁ
దలఁచిన దీన నేను కడు ధన్యుఁడఁ బుణ్యుఁడ లోకమాన్యుఁడన్ ౯౭౧

క॥ ఇది నాకు నుంకు విచ్చుట।యిది మొదలుగ నన్ను నరణ మిచ్చితిఁ ద్రిజగ
ద్విదితముగ నీశ్వరున కని।ముద మొదవ శిలోచ్చయోత్తముఁడు నిశ్చితుఁడై.

వ॥ ఈమునివరులకుం జూడ గౌరిం దోడ్కొని రం డని విదగ్ధాంగనల నియమించినఁ దగ్గణికానియోగంబున మణిలోకంబుల వెలదు మదను ఖడ్గలతికయుంబోలె నగజ నైపథ్యాగారంబు వెడలి లజ్జావనతానన యగుచు ౯౭౨

---

౯౭౧. కలిమి = కలిగియుండుట. “కుసుమకోదండుండు గుణవంతుఁ డగు బెల్లయలులార మీప్రాపుకలిమిగాదె।మరునియెక్కుడుపెంపు మహిమీఁదఁ జెప్పుట। కీరంబులార మీపేరఁగాదె।మీనకేతనుకీర్తి మిన్నందుకొను టెల్ల శీతమయూఖునిచెలిమి గాదె”. పెమ్మనయనిరుద్ధచరిత్రము.

చ ॥ తనతనుకాంతి దళ్కును సుధారసపూరముగాఁగ దానిలోఁ
గనుఁగవదీధితుల్ ఝషనికాయములై పొలయంగ భ్రూలతల్
పనులకహరీప్రవాహముగ శైలజ వచ్చె సభానికేతనం
బనుమహిఁ గప్పురాగభరితాంబుధి నా మదలీలఁ గ్రాలుచున్ ౯౭౩

వ ॥ ఇట్లుసనుదెంచి నిజజనకునూరుపీఠం బలంకరించుచున్నగౌరి నమ్మునివరులు గని తదుత్తమస్త్రీలక్షణలక్షితం బగుసర్వాంగోపాంగప్రత్యేకసముదాయశోభ లుపలక్షించి చూచి ప్రముదితహృదయు లగుచు నిప్పరమేశ్వరి పరమేశ్వరునగ్రమహిషి యగు నేమి యపూర్వం బని నిశ్చయించి పార్వతిముద్రారోహణంబు సేసి నగపతిచేత సత్కృతులై వీడ్కొని చనుదెంచి రంత నంతకుమున్న తద్వృత్తాంతం బెల్ల నెఱిఁగి హరిపరమేష్ఠిపురందరప్రముఖ సురాసురోరగ సిద్ధవిద్యాధరాద్యఖిలభువనభవనాధీశ్వరు లీశ్వరాచలం బున కఱిగి తదున్నతిఁ గని విస్మితు లగుచు. ౯౭౪

క. ॥ రాజాలంకృతమర్కపి। రాజితమురుకటకసింహరమ్యము ఘనవి
భ్రాజిత మనుపురుడున నో। రాజతగిరి మింటితోడ రాయుచు నుండున్. ౯౭౫

వ ॥ అనుచుం దదారోహణోద్యుక్తు లగుచుండి రంత. ౯౭౬

చ ॥ హరి గరుడుండు బ్రహ్మ గలహంసము నాఖచరేంద్రులుం గరం
బురవడి నద్రిపై కెగర నోపక తత్పృథుపాదపఙ్క్తిపై
నిరవుగ నిల్చి నిల్చి తుది కెక్కిరి ప్రోన్నతులైనవారి వి
స్తరవరపాదసేవ దగుసద్గతి హూఁతయు కాదె యెమ్మెయిన్ ౯౭౭

వ ॥ ఇట్లెట్టికేనియుం జని తదుపరితలంబున. ౯౭౮

సీ ॥ రసరసాయనసుధారసనిర్ఝరంబులై క్రమ్మంగ నెలరారుకల్పతరులఁ
బరుసవేదులఁ బొంది హరికాంత శిఖిఁ గ్రాఁగి కనకంబు లగునయస్కాంతశిలల
సురుచిరోషధితృణజ్యోతిప్రభాలీల మాయించి వెలిఁగెడుమణిగణముల
బహులచింతామణిప్రాసాదవృతభూషణాంబరబానపానాంగరాగ
మాలికాంగలతానందమందిరముల। బ్రూసఁ బండులు సతులకు మఱిగియాడు
సిద్ధవిద్యాధరామరస్త్రీవిలాసభాసితం బగు కైలాసపర్వతంబు. ౯౭౯

---

౯౭౯. ఎలరారు = సన్నగాలికిఁగదలుచున్న. "కర్పూరసారామోదం బెలరార" నృసిం. ఆ-౧. ఎలరు = సన్నగాలి. వనజమనోక్కలికిక్క, మటి దుంబియ నాళ్ళు, తరంగ సొంబత। క్కనపరికారరం తుళిదు, శీకరమం తళి దొట్టికొండు మా। విన ఘడియం హృగేంద్రభయదిండె తిరోహిత నాగ బర్పకా। ననకరియుంతె, బందు దెల

వ ॥ కని దానిరమణీయవిభూతివిశేషంబునకు మెచ్చి. ౬౮౦

క ॥ శిరమున సర్వాత్ముం డగుపరమేశ్వరుఁ దాల్చి నిల్చి పాదములఁ జరా
చరధాత్రి దాల్చి పరఁగినహరగిరి పెంపేరికైన నలవియె పొగడన్. ౬౮౧

వ ॥ అని మెచ్చిమెచ్చి పిచ్చలించుచు. ౬౮౨

సీ ॥ కనకహర్మ్యములతోఁ బెనఁగినపవడంపుభద్రంబులది వీరభద్రపురము
ముల్లోకముల సోదుముట్టిడినవపుష్పదామంబులది పుష్పదంతపురము
చారుముక్తాఫలహారోపశోభితకూటంబులది భృంగిరీటిపురము
పద్మరాగోన్నతప్రాసాదదీధితు లెసఁగినయదియు చండేశపురము
వప్రలు జాంబూనదాధికవస్తుఖచిత।సురభివనములయది గణేశ్వరుపురంబు
విమలరుచిఁ బొల్చుగోమేధికములఁ దనరు।గోపురంబులయదినందగోపురంబు. ౬౮౩

వ ॥ అనుచు నెడనెడ ననేకగణాధీశపురవరాతివిభూతివిశేషరమణీయంబులఁ గని
విస్మితు లగుచు. ౬౮౪

మం ॥ ఫాలాంభోజాంబకునురుజటాబంధనాపీడ్యమాన
వ్యాళాధీశాననవిగళితోచ్ఛ్వాసనిర్ఘాతగంగా
స్థూలోర్మిశీకరసమితిపై దూలిశోభిల్లుఁ జూడం
గైలాసోర్వీధరపతికి ముక్తాఫలచ్ఛత్రలీలన్ ౬౮౫

వ ॥ అని వర్ణించుచుం జనిచని ముందట ననతిదూరంబున. ౬౮౬

సీ ॥ మెఱుఁగులఁ గన్నులు మిఱుమిట్లు వోయెడునమలచింతామణిహర్మ్యములను
దలతలవెలిఁగెడుతరళప్రభాస్పర్శవేదికట్టిమతలవీధికలను
దేదీప్యమానమై తేజరిల్లెడుసిద్ధఘుటికాటనవవప్రగోపురముల
భాభాసితానూనపరఘోషధీలతాచారుతరానేకతోరణములఁ
జిత్రవర్ణాతిశయరత్నచిత్రితాంగ।రంగవల్లీబహుసురంగాంగణములఁ [౬౮౭
గలిగి విశ్వంబునకుఁ దనవెలుఁగు వెలుఁగు।నేయఁ దేజోమయంబగుశివుపురంబు.

రొయ్యనె రయ్యనె వారదేశదిం." నేమిచంద్రునియర్ధనేమిపురాణం. తృణజ్యోతి = ౩౨ సిద్ధౌషధులలోనొకటి. "స్థలజ్యోతి స్తృణజ్యోతి రుచ్ఛటా హేమవల్లరీ" అని స్థిరసార్ణవము, మఱియు "కానెంద్రఅపుల్ జోది పెరియజోది కఱుత్తునింద్రకొడువేలి చాయావిరుక్షుం" అనిసిట్టరునిగసవాదశాస్త్రము." తృణజ్యోతి రితి ప్రోక్తా శృణు దివ్యౌషధీం ప్రియే నిశాసు ప్రజ్వలే న్నిత్యం నాహ్ని జ్వలతి పార్వతి।తస్యమూలేతు నిక్షిప్తం క్షీరం రక్తం భవేత్ క్షణాత్" అనిమంథానభైరవతంత్రము.

క ॥ కని యప్పుడు సనహరిసురపనిలింపాసురనరాహిపతులు ముదం
బున వచ్చి చొచ్చి తత్పురి వినుతించుచుఁ జనిరి పురముపీథిం దతియగ ౬౫౮

వ ॥ ఇట్లు రమణీయం బగు రాజమార్గంబు గడచి సదాశివద్వారంబు దూఱి మహాద్వారం బునకుం జని తద్వారపాలకనివారితులై నిలిచి తదనంతరంబ పరమేశ్వరునవసరంబు వడసి నందిమహాకాళానుజ్ఞాతులై సభామందిరంబున కరిగి తన్మధ్యమణివేదికా తలంబున ధర్మాద్యష్టదళాంబుజైశ్వర్యపరిశోభితోత్తుంగసింహాసనాసీనుండై నిఖిలగణ పరివృతుండై తమకుం బ్రత్యక్షుం డైయున్న త్రిలోచనుం గని సర్వాంగీణప్రణామజయ జీవస్తుతిశతంబులం గరకమలకుట్మలపుటఘటితనిటలతటవిలసితు లగుచున్నం దత్పురవరుం గని వరదుండు కరుణారసార్ద్రహృదయుండై ౬౫౯

సీ ॥ దశనసౌదామనుల్ దరహాసములఁ జించి నీరజోదరుఁ దన్నుఁ జేరఁ బిలిచె
వచనామృతౌఘప్రవాహాభిషిక్తుగాఁ జేయుచుఁ బరమేష్ఠి దాయఁ బిలిచెఁ
గరతలారుణదీప్తి కరరుహద్యుతులలో సంధిల్ల నింద్రుఁ జేసన్న నునిచె
దృగ్జరీచులు వర్వ దిగధీశ్వరుల నోలి మన్నించి కన్నులసన్న నునిచె
నంత నంది మహాకాళు లఖిలసిద్ధసాధ్యదేవాసురేంద్రాదిజనుల నెల్ల
వరుస నునిచిరి శివుఁడు దేవతల కెల్లఁ గరుణఁ గొలువిచ్చి పేరోలగమున నుండె.
౬౬౦

మ ॥ అరిషడ్వర్గజయుండు దత్త్వవిదుఁ డాత్మారాముఁ డజ్ఞానసిం
ధురకుంభాగ్రవిదారణోగ్రనఖవద్దోర్దర్పవిఖ్యాతకే
సరి దుర్వారగభీరఘోరతరసంసారోర్వ్యకూపారసం
తరణాత్యున్నతసేతుకల్పుఁ డఖిలార్థానందుఁ డీరుం డెపక ౬౬౧

క ॥ సకలజనవినుతగుణగణనికరమణిప్రచురరుచిరనిర్మలభూషా
ప్రకరాకల్పుఁ డనల్పుఁడు సుకవిజనప్రణుతవినయశోనిధి పేర్మిక ౬౬౨

మ ॥ పరమానందుఁ డనిందితాచరణుఁ డభ్రాంతుండు శాంతుండు దు
ర్ధరసంసారసుఖోరుభూరితరకాంతారాంతరోద్భూతసం
కరకర్మేంద్రియదుష్టసత్త్వభవసంగత్యక్తసువ్యక్తభా
సురబోధాత్మకుఁ డాత్మతత్త్వగతిసంశుద్ధుండు సిద్ధుం డిలక ౬౬౩

క॥ అర్థిగభీరుఁడు సద్గుణలుబ్ధుఁడు భూలోకపాలలోచనుఁ డఖిలా
రబ్ధవిముక్తుఁడు బోధాలబ్ధుఁడు మునిముఖ్యముఖులలాముఁడు ధాత్రిన్ ౬౬౪

వ॥ భూసురకులాగ్రణిప్రబుద్ధుఁడు ప్రసిద్ధుం
డాసకలలోకవినుతాత్ముఁడు మహాత్ముం
డాసురభవోత్తరణుఁ డాద్యుఁ డవిభేద్యుం
డాసురగురుండు మఱియుందు నుతుఁడెందున్ ౬౬౫

గద్యము॥ ఇది శ్రీమజ్జంగమమల్లికార్జునదేవదివ్య శ్రీపాదపంకజ భ్రమరాయమాణ కవిరాజశిఖామణి నన్నెచోడదేవప్రణీతం బైనకుమారసంభవం బనుకథయందు సప్తమాశ్వాసము. ౬౬౬

ఏతద్వ్యాఖ్యానోదాహృత గ్రంథ నామసంకేతవివరణము.

భార=కవిత్రయమువారిభారతము.

విజ=తిక్కన విజయసేనము.

హరి=ఎఱ్ఱప్రెగ్గడ హరివంశము.

నృసిం=నృసింహపురాణము.

భతా=కవిభల్లటుని విక్రమార్కచరిత.

కళా=నన్నెచోడుని కళావిలాసము.

ప్రద్యు=పిన్నకోట పెద్దనప్రద్యుమ్నచరిత.

కావ్య=కావ్యాలంకారచూడామణి.

కుమా=ఎఱ్ఱప్రెగ్గడ కుమార నైషధము.

మల్హ=ఎఱ్ఱప్రెగ్గడ మల్హణకథ.

నైష=శ్రీనాథుని నైషధము.

కాశీ=కాశీఖండము.

ఉ. హరి=నాచనసోమునిహరివంశము.

సప్త=శ్రీనాథుని సప్తశతి.

వల్ల=వల్లభాభ్యుదయము.

అని=పెమ్మనయనిరుద్ధచరిత.

విక్రి=జక్కనవిక్రమార్కచరిత.

నీతి=భద్రభూపాలునిరాజనీతి.

హరిలీ=తెనాలిరామలింగని హరిలీలావిలా
సము.

కంద=రామలింగనికందర్పకేతువిలాసము

పద్మి=పేరయపద్మినీవిజయము.

నిర్వ=తిక్కనయుత్తరరామాయణము.

విక్రమ=అమరేశ్వరునివిక్రమసేనము.

శివ=కవిలోకబ్రహ్మ శివజ్ఞాన దీపిక.

సావి=తులసిబసవనసావిత్రికథ.

దశ=కేతనదశకుమారచరిత.

కాదం=కేతనకాదంబరి.

వీధి=వల్లభరాయనివీధినాటకము.

ప్ర. ప్ర=సూరనప్రభావతీప్రద్యుమ్నము.

ఉద=సూరనయుదయనోదయము.

శాకుం=పినవీరుని శాకుంతలము.

కువ=ఏర్చూరిసింగనకువలయాశ్వచరిత.

ప్రద్యుమ్న= మాధవునిప్రద్యుమ్నవిజయము.

కన్నడమున

కవిరా=అమోఘవర్షునికవిరాజమార్గ.

విక్రమా=పంపకవిభారతము.

గదా=రన్నకవిగదాయుద్ధము.

జగ=జగన్నాథవిజయము

అర్ధ=నేమిచంద్రునియర్ధనేమిపురాణము.

మల్లి=అభినవపంపనిమల్లినాథపురాణము.

ద్రవిడభాషలో

జీవ=జీవకచింతామణి.

మణి=మణిమేఖలై.

కలిం=కలింగత్తుబరణి.

సంస్కృత ప్రాకృతముల

గౌడ=వాక్పతిరాజగౌడవధ.

సేతు=ప్రవరసేనుని సేతుబంధ.

నవ=పద్మగుప్తుని నవసాహసాంకచరిత.

కుమా=ఉద్భటునికుమారసంభవము.

కలా=క్షేమేంద్రునికళావిలాసము.

శ్రీకం=మంఖుకశ్రీకంఠచరిత్రము.

మంథా=మంథానభైరవకల్పము.

ఖండి=ఖండికాపాలికతంత్రము.

రసా=సిద్ధరసార్ణవము.

రసర=నిత్యనాథునిరసరత్నాకరము.

ఔచి=క్షేమేంద్రుని యౌచిత్యవిచారచర్చ
మఱియును.

అథర్వణఛందము, కవివాగ్బంధనము కవిలోకసంజీవని, లక్షణసారసంగ్రహము. (పెద్దన), లక్షణశిరోమణి (వేంకటకవి) అప్పకవీయము, కవిజనాశ్రయము (గోకర్ణుండు) మొదలగునవి.

అనుబంధము.

ఇందులో సంఖ్య పద్యసంఖ్యను దెలుపును.

9. ఇందు ప్రాసమున దీర్ఘముమీఁది యరసున్న నెఱసున్నగా వాడఁబడినది. ఈవిషయమై పీఠికలోఁ జూడుఁడు. విష్ణువు మహేశ్వరుని వామాంగమునందు జనించె నని చోళుఁడన్నను మఱియొకకవి దక్షిణాంగమని చెప్పుచున్నాఁడు. “బంట్లున్న పాలెంబ బలువిల్లుగాఁ జేసి నవమణివలయంబు నారిఁ జేసి। నుదుటికన్నడిమి కన్నునుములికిగాఁ జేసి దక్షిణాంగంబ యస్త్రమ్ముఁ జేసి” అని పేరయ మల్లికార్జునశతకము. బొడ్డపాటికొండయ తనకాళహస్తిశతకములో వామాంగమనియే చెప్పెను. “ఉర్వులశ్వంబులై యుప్పారుచుండంగ దొరయుపల్లెరమనూతుండుగాఁగ। సవ్యాంగమతిఘోర సాయకంబదిగాఁగ సారిదిఁగుంతలము మైజోడుగాఁగ” 6. అనయము = మిక్కిలి. 8. స్థాణువు = మొఱడు, అపర్ణా = ఆకులులేనిది. విశాఖ = కొమ్మలులేని. 11. ఎలయు = ప్రసన్నమగు. 12. సద్యము = అప్పుడు. “సద్యంబ బ్రహ్మహత్యావద్యము” భార-స్వ. 17. వాల్మీకుఁడు — “వాల్మీకిశ్చాపి వాల్మీకో వలటానరటాత్తథా” ద్విరూపకోశము. 22. మహాకవిబాణుని కరములు తునుమంబడి శివప్రసాదముచేఁ గ్రమ్మఱలభించినట్లు కవిస్తోత్రముల వలనఁ దెలియుచున్నదిగాని యెంతవఱకు నిజమో తెలియదు. బాణాసురుని విషయముగా న ప్రస్తుతశ్లేషమున గ్రహించినచో సరసముగా నుండును. “గద్యంబు చెప్పి శంకరునిచేఁ గరములు ప్రతిభతోఁ బడసిన బాణుఁ దలఁచి। హరునివినుతులచే బాసటఁ జేసినట్టి భట్టుని నన్నయభట్టుఁ బొగడి” అమరేశ్వరుని విక్రమసేనము.

21. ఉద్భటుఁడు కుమారసంభవము, కావ్యాలంకారసారసంగ్రహము, హరలీలయుఁ జెప్పినవాఁడు. కాశ్మీరజయాపీడుని సంస్థానమున నుండినవాఁడు. 35. ప్రాణములు = దశప్రాణములు. 36. మేలిల్లు = శ్రేష్ఠమగుచున్న (ధాతుపదము) 38. గ్రుడ్డివాఁడు లావుకపక్షినిఁ ద్రొక్కినట్లు = ఘుణాక్షరన్యాయముగ. పోల్చిచూడుఁడు “జీయమై బల్లవర్ నెఱియె సత్కృతివేళదెపేల్ ఘుణాక్షర। ప్రాయదశబ్దమొందెరడు మత్తెవిచారిసినోడె కాకతాళీయది వాక్యమొందెరడుకూడె నిఘుష్ణవో డంధలావుక। న్యాయడె భావమొందెరడులేసనె పేళ్దుఱదిర్పుదొప్పమే” చంద్రప్రభపురాణం-ఆ-౧-౪౭. 40. పోల్చిచూడుఁడు. ‘పదలాలిత్యము వర్ణశుద్ధియును శబ్దస్థైర్యముల్ మంగళా। స్పదభావంబును రాజయోగ్యతయు దోషస్ఫూర్తి రాహిత్యముల్। సదలంకారవిశేషముం గలిగి విశ్వప్రాణసౌభాగ్యసం। పదమైఁ దేజియఁబోలి క్రాల వలదా పద్యంబు హృద్యస్థితిన్”అని కవిలోకబ్రహ్మ.

72 మైకొన్న = ఇష్టపడినయెడల. 74 జీవితేశ్వరుఁడు = యముఁడు. 79 ఆపోవక = తనివిలేక. 82 ఉలివి = స్తోత్రము. ఆలించి విని = ఆదరించి విని. (“అక్కఱ్మమధురోక్తు లాలించి యెన్నఁడు వీనుల విన సంభవించునొక్కొ” ఉద - ఆ-౧-౧౭౧:) = 89 వెల్బెక్ = తెల్లనగునట్లు. 90 సోలంబునన్ = మత్తుతో. 92

పులువులు = పక్షులు. 94 మునుమిడి = వరుసగా. 95 సావి = యని. 98 కడివోవ = చెడ్డవాసన పోవునట్లు. కాతరిల్లి=ఉత్సహించి. ‹‹బగె సంభోగసుఖక్కె కాతరిసి కణ్గళ్ కిడి సర్వాంగమం తెగ దాలింగిసె" పంప రామా-౯-౭౪౬. 102 కన్నెఱింగి=జాడ దెలిసి. 105 ఒకమెయి=కామరూపశక్తి లేని యొకదేహముతో. 126 గో=కిరణముల. 160 కసగోల=కశ. కోల=బాణము, గరి=ఈక. (విష్ణువు బాణమై యగ్ని బాణాగ్రముగాఁ ద్రిపురవిజయమునఁ బరిణమించినందునకు, ‹‹వింటి క్రిందటికొమ్ము వెకలించి పెఱికిన భూకాంతకును నాభి పొలుపు మిగిలె।నమ్ము పుచ్చుకొనిన నమితతరం గముల్ పాలసంద్రంబునఁ బ్రజ్వరిల్లె। బండుకండులు రెండు పండ్లగిలించినఁ గలువలుఁ దామరల్ సెలిమిసేసె।వాజులఁ గొని వచ్చి వరరథంబునఁ బూన్పఁ జిచ్చుకు నాకలిచిచ్చుపుట్టె। నారి సంధింపఁ గశ్యపనారి వడఁకెఁ।గోల సంధింప లచ్చికి గోలపుట్టె। పిల్లు దెగఁబాపెఁ బురములు ద్రెళ్ళనేసి।తరిదివిలుకాఁడ వాదువ శరభలింగ" అని పాలపత్రిసోమేశ్వరుఁడు ‹‹నుదుటి నెన్నడిమికన్నును ములికిగాఁ జేసి దక్షిణాంగంబ యస్త్రముగఁ జేసి." ‹‹గరితోడఁ గూడ నాకసపుసూటికి లాగునెమ్మేనఁ బద నిచ్చునమ్ము దొడిగి" పేర యమల్లికార్జునశతకములోని భిన్నపద్యపాదములు.

163 అన్నిన = మదించిన. 164 పరవిడి = నాచాటుఁడు. తొఱకి = దిగి. తుత్తుఱుగొని = గొంతు కట్టుకొని. 188 ఎత్తు = దండెత్తు. 189 విగుర్వించి= భయము చూపి. ‹‹వారిధిమేరె దప్పి కవివంతు విగుర్వినిదక్ దశాననం" పంపరామా-౯-౧౨౬. 194 తలము =ఆవశ్యకము. 198 చీకటి—అరనున్న లేకుండుటకు ‹‹నీకరంబులు ద్రోవక చీకటియును" భార - ఆనుశా - ఆ - ౪. ‹‹నా కూఁతుబోఁటిగు వినుము నృపా కటపిట...నాతం। సేకతము.—। చీకటి నొకనాఁడు దెచ్చి చెచ్చెర నిచ్చెక్" దశ - ఆ - ౬ - ౯౯. 207 తేవాఁగు = ఉదుము.

210 కవి=ఆక్రమణము. 212 పందలు=పుట్టి ‹‹పందలెమొళి దోరణద నీయుదరం పొసనూమ ఘూపతూగుందలె" అర్థనేమిపురాణము. ‹‹సత్తి గెగ్గరంకరుళ బక్కళె మంటవ కణ్గళె సరం। సుత్తివ బాళదుళ్కి వియసూంటగె పందలెనొందు" గుణవర్మని శూద్రకము. యెత్తి=వేఱుపఱచిరి. 219 కావడించి = క్రొవ్వఱునట్లు 221 కడిసన్న = వాసనపోయిన. 229 కానుపు = కానుగు.

234. చరులు = చప్పటలు, గెత్తుచు = ఊఁగుచు. 235. అపూర్వపదములకుఁ బ్రయోగంబులు మృగ్యంబులు. 247 శివహిమవంతులకుశ్లేష. 251 కీడు = తక్కువ. 253 వట్రొడి = ప్రవాహము. 259 పుఱురు = లక్ష్యము సేయుట. ‹‹పుఱురు సురేంద్రుఁడైన." భార. ఆది. రేయెండ=బాలాతపము. ‹‹కటి పచ్చపట్టు దిగ్గంతి

కుంభస్థలి మోపట్టు రేయెండ జోడుజోడు" ఉ - హరి - ఆ - ౪. 268 తార=వెండి. 281 అంకమాలిక = నామాంకితస్తుతులు. "ఇనియనమేలె మెల్లనమలఁగి మనంబొలి భంగియిందే సం। జనితవికారమొప్పె నిజసౌష్టవమొందిరె బీగి పీవర। స్తనయుగమధ్య దోళ్ కరమొడంబడె జీవెయనుణ్పుభంగి మే। లెని సెవఘూటి పాడిమెల్లదళ్ నయదిం ప్రియ నంకమాలెయం" కవికాముని శృంగారరత్నాకరం. ఆ. ౧ - ౪౨. పత్రచ్ఛేదము=కళా విశేషము. 283 మలఁపగ=పుష్పింప. 297 రాజశేఖరుని పూర్ణచాటువు="కర్ణాటీ దశనాంకితః స్మితమహారాష్ట్రికటాక్షాహతః ప్రౌఢాంధ్రీ స్తనపీడితః ప్రణయినీభ్రూభంగవిత్రాసితః లాటీబాహువివేష్టితశ్చ మలయస్త్రీతర్జనీతర్జితః సోయం సంప్రతి రాజశేఖరకవిర్వారాణసీంవాంఛతి" 305. తొప్ప=ఎట్టిదైన. "తొప్పవాతెఱ" హీధి. ౨౦౩, 315 తిరులు=వెట్టి. 319. సురంగము=ఒప్పిదము. 320 ముంచితెచ్చి=అంతయుఁదెచ్చి. "ఇందుకరావళి ముంచితెచ్చి" కేయూ - ఆ ౪. ౩౪. 345 వరుపు=దాస్యపు. 351 పసిగొని = ఆఁకలిగొని. ఏఁగిలింపకుండ = ఱెక్కలు విప్పకుండ. ఎరలి = ఆలింగనోత్సాహమును బొంది. 359 అనయము = మిక్కిలి. 361 అబ్బగించు = ఓర్చు. 371 పలుపఋ=నిరంకుశుఁడగు. అబ్జుఁడు = చంద్రుఁడు. మొగపెట్టు=ఎదిరించు. 372 ఓఁగులవాఁడు—యుద్ధమునఁ బాణువానికి శత్రుయిచ్చి తక్కినవారినెదుటఁ గొంపోయి భంగము చూపుట. 373 అర్క = జిల్లెడు. వెలిలోఁపు = అఁతర్బహిస్సులు = న్యాయాన్యాయములు. 375 ఈడవిడుచు = కాపాడక విడుచు. 379 బండఁగి = దీమము. త్రోచి=అవ్వలఁదఱిమి. 381 ఒరయుగడ = competition. 382 దీర్ఘనిద్ర = చావు. 383 ఆర = అంగారకుఁడు, మంద = శని. 384 అనిమిష = చేఁపలు. భీమ ఆరుతము. కనక = ఉమ్మెత. శివ = నక్క, 386 శుక్లశోణితముల రెంటికిని వీర్య మనఁజను. 392. విరలి = విరాళి. 394 అప్సరస = అకారాంతము గూడఁ గలదు. 396 ఎచ్చి = పొగడి. 398 తిరులు = వెట్టి. 399 వేల = దాస్యము. కలుచు = ప్రేమించు. 400 అగ్గలము = మించినవారు. 401 తన్ను = నన్ను. ఇట్టిప్రయోగములు ప్రాచీనకవులలోఁ గలవు. "బలనీ మాముందఱ నొకపైఁడిమృగము। వొలయుటయును జూచి భూనాథుఁజూచి దాని నేగతినైనఁ దనకుఁ దెమ్మనినఁ బూని రాముఁడువోఁడె... నార్తరవంబు శూలమై నాచెవిఁ జొచ్చి నాటుటయు" రంగ - ఆరణ్య. "చెప్పకున్న నీవు జీవంబు విడుతువు చెప్పినపుడు తనకు జీవహాని। చెప్పి మున్న నీకు జీవంబు విడిచెద। నీవు చన్నపిదప నిలువలేను" "అక్కన్యఁ దెచ్చి। పెండ్లిసేయుము తన్ను నభీష్టమిదియ। యనిన నగుఁగాక యనుచు ధరాధిపుండు" కవిభల్లటుని భేతాళపంచవింశతి.

411 వాఱ్చుచు=ఎదురు సూచుచు. 414. నసుఱుకొను = అస్ఫుటవాక్యలాడుచు. 415 కండవడము=తెఱ. „కండవడం బెరసీరసీర్జలం" కబ్బిగరక్కైపిడి. „తళ్గ్గళకండవడంగళ్|తళ్గ్గళపానుగళ తళ్గ్గళ్ వరిగళె కెం | దళిర్గ ళెళసి పెళవిఱ్ల్గళె| విలాసనుంమెఱెద రన్లికెల రబలెయరొళ్" ఆదిపురాణం. ఆ-౧౧. ౭౯. కరువట్టిల్లు=వడఁకు. 416 ఉదఱిపడి =ఉలికిపడి. తెంక = సందేహము. నోటికండ=భయము. 418 పూనికాఁడు=ఉద్యోగి. పోఁటుమూఁట=పొడుచుటలో నేర్పరి. ఎల్లిదుండు=హేళితుండు. 426 బూటగొంగ=విటుఁడు, 432 అంతి=మితి=శక్తి. 436 కొసరు=మఱిమఱిఁ బ్రార్థించు.

443. అరము = ఆరామము. „ఏపునఁ జెలరేఁగి యేయుమనోజన్ముచెఱకువిల్ రెండుగా విఱిచినైతు | పలువశై పలుకుచిల్కలనాలుకలముల్లువిఱిచి యారములలో వెడలనడుతు | మదమున బ్రమాయుతుమ్మెదలఁ జంపకలతాంతములలో ముసుఁగంగఁ దఱిమినైతుఁదగులమ్మై వీతెంచుదక్షిణాశాగంధవహు మహేంద్రునివాతఁ బ్రోతు | నేటి కుఱకెదు నాయట్టినోటి కలుగ | వెలఁది సీమదిలోపల వెఱవకుండు|మమ్ము ధైర్యంబు వదలక మమ్ము యెందుఁ | గత్తులము గల్గమేనికిఁ గలదె బాధ" విక్రమసేనము, ఆ-౨. 445 తీగ శబ్దమున నరసున్నలేదు. „తీగయుయ్యెలలెక్కి... దాగు...పు | న్నాగ...భోగ" భార. ఆది. (ఇందుడాగు = ఎగురు) ఓయలపాటలు = పుష్పాపచయగీతములు. 453 గొనపరి = శిల్పి.

455 పోల్చి చూడుఁడు:— „అలితతి నీలముల్ కుదురుటాకులు పచ్చలు లేఁజిగుళ్ళు కెం | పులు దళరాజి వజ్రమయముల్ కళికావళు లాఁడిముత్తియం | బులుగఁ బొసంగు చంగజునిబొక్కస మెల్లను నాత్మలోననిం | పులు పొదలించె రాజునకుఁ బూఁచి బెడంగగుపొన్నలున్నతిన్." సూరనయుదయనోదయము - ఆ-౧ - ౧౩౪. 457 పలఁకు = తెల్లబాఱు. 465 సర్వత: ప్రాసనీసము. 469 నంచు = సగము కొఱికి సప్పరించెదు. 471 అలికి = చల్లి. 492 తరమైన = అనుకూలమగు. ఈఁగరలాడు = కొట్టుకొను. 493 గడికి = మఱుఁగునకు. 502 కాపువచ్చు = ఏలుటకు వచ్చునట్లు. „భీషణరుచుల్ జాజ్వల్యమానంబుగా | జ్యోతిర్లోకము గాఁపువచ్చెనొకొ నాశోభిల్లు" కుమా. ఆ-౧౦. „వారిధిశయనుఁ జేయూరఁబూజింపని ఖలుఁగట్టి పెడకేలుగట్టి తెండు | హరిమందిరమున కధీశుఁడై నడవని హీనాత్ముఁ గాల్పట్టి యీడ్చి తెండు వలవదు భయంబు వా రెంత వారలైన | నట్టివారలు మన కగ్గమైనవారు | వారు నిరయంబునకుఁ గాఁపువచ్చువార | లనుచు బుద్ధిగఁ జెప్పె మార్తాండసుతుఁడు" మలయమాతముసింగన్న కవులషష్ఠము. 508 పక్కగొన=పూరేకులు మొనలు ముడుచుకొనునట్లు. „పక్కవాసినపూవు పదువతోఁ జెరఁబండి యిలనుఁ బూఁబానుపు లలవరించు" ప్రద్యుమ్న.

ఆ-౧. 509 తలకట = నీరుచెదరిపడు. 513 నానావిధదృష్టులకు లక్షణము:-చూడుం
డు భారతీయము. అష్టమాధ్యాయము. దృష్టివిశేషములకును 'పర్వి' మొదలగుక్రియా
పదములకును గ్రమాలంకారము. 515 పోల్చి చూడుఁడు. "బొమలెక్కించిన విల్లు
వంచు ననఁజూపుల్ చంచలాంచలక్రమరేఖ న్నిగిడింప శాతవిశిఖౌఘంబుల్ సెయి
న్నించు నెయ్యమునట బల్కఁగ నల్కమీఱి చేటులజ్యాఘోషముం జేయు నయ్యు
మ్రాపొంది రతీశ్వరుండు హరు బిట్టోడింప నుట్టాడుచుట", పాండు. ఆ-౧. 517
చెర్చిందులు = చెమటబిందువులు. 520 ఒత్తలించు = సమీపింపఁ జూచు, "గజ
యాన మెలఁగిన గతిరైనఁ బైఁబడ గద్దించి తర్కించి కలఁకనొందు। మానిని యగ్గిన
మాడ్కిఁ దోఁచిన దేర్ప నూకించి భావించి యొత్తలించుఁ। జపలాక్షి నెమ్మోవి చవిగొన్న
యట్లైనఁ జెమరించి చర్చించి చిన్నఁబోవు। మదవతికౌఁగిలి గదిసినయట్లైనఁ బులకించి
తేలి సంచలతనొందుఁ। దన్ను మెఱసినకోర్కులు తగులుగొలుపు। నోలిఁ దనలోన నలి
నరపాలసుతుఁడు। మానమూటాడ గంభీరమహిమ సడలు।లజ్జ గడివోవ ధైర్యంబు లావు
దిగఁగ" ప్రద్యుమ్నచరిత్ర-ఆ-౪. "విరుల నూఁకించు చన్గవవిరులయందు। వలులు రేకుల
కాంతికి వన్నెవెట్టి।రమణరమణీజనానురాగములతోడ నిగిడి యొఱసంజ వడమట నివ్వ
టిల్లె" పెమ్మన-అనిరుద్ధచరిత్రము-ఆ-౨-సీసము నెత్తుగీతి. 524 శాయ్వు = స్థాయి
భావరసాతిరేకము. 526 ఇంద్రుఁడును మన్మథుఁడును నల్లనివారు. "రామచంద్రుఁడు
నల్ల సామజం బదినల్ల రతివల్లభుఁడు నల్ల రాత్రినల్ల" చాటువు. 540 ఎడ=అవ
కాశము. 542 ఒరయ = పరీక్షింప. 544 కాఁడుపఱచి = అడపిపాలు చేసి. 549
వడవడు = ఎండిపోవు. పెరిగిన = తెగిన. 550 అడలడి = వ్యసనము. 552 విదు
మర = వియోగము. 553. వినుకలిచేటంబు = శ్రవణానురాగము. 556 తప్పఁజూ
చుడో = దయమాలి చూచుటయో. 561 మేలిల్లు = శ్రేష్ఠ మగుచున్న (క్రియావ
దము). 562 సంబెరము = పరులభావవిక్రృతులకుమనస్సునఁ గారుణ్యము కలిగి తుల్యా
నుభావము సెందుట. 565 వావిరి = పనవి. బిందము = భేదశబ్దతద్భవము. 568
ఘూర్ణడించు = నిట్టూర్పు విడుచు. 569 నలపలేదు = నలపఁజాలని యంత సౌకుమా
ర్యము గలది. 571 అగ్గడి = సిగ్గులేని. 572 చిక్కనిడెందము = గట్టిమనసు. అరు
గడ=పోవుట. 576 పోలదు=ఒప్పదు 580 పొరిమాల=రూపు నశించునట్లు. 583
ఎచ్చిఱి=తెప్పిఱి. 584 దృష్టిమరణము లను నవస్థలు దక్కఁ దక్కినదశావస్థలిందులోఁ
గ్రమముగా వర్ణింపఁబడినది. 588 ఉచ్చకించు=ఎత్తివేసెడు. పరవాళులు=ధారా
గృహములో యంత్రముఖమున జాఱుచున్నధారలు. 589 భావజహరుల పరస్పరవిరోధ
మునకు దగినసాత్త్వికవికారములు వర్ణింపఁబడియె. 581 అబ్బగింపక=ఓర్వలేక. 594

కొమరు = శిరోభూషణము. 597 ఋజ్వాగతము = చిత్రశాస్త్రమున రేఖలు వ్రాయు పంచమార్గములలో నొకటి - తక్కినవి :— అర్ధఋజువు, సాచి, ద్వ్యర్ధాక్షి, పార్శ్వాగతము. చిత్రపటరూపములు మనలఁ జూచుదృష్టిభేదములఁ జూపురేఖలే యీయైదును. పోల్చి చూడుఁడు "కెళె ఋజ్వాగతదింద మర్ధఋజు విందం కోకిలం సాచియిం। కలహంసీకలభం రథాంగమిథునం ద్వ్యర్ధాక్షియిం బర్హిమం। డలి పార్శ్వాగతదిం దదేం పడెదవో పంచాండకవ్యక్తి క।ణ్గొళె కందర్పనబాణపంచకదవోల్ చిత్తక్కఁతిక్షోభమం" అని మల్లినాథపురాణములోని చిత్రపటవర్ణనము. పత్రిక, బిందుక, నిమ్నోన్నత, మాన, నీలక, ధూమ్రావర్తక, ఉద్వర్తన, చిత్రప్రవర్తనము లను నెనిమిదియు క్రమముగా సకల, స్వస్తిక, సర్వతోభద్ర, కళిక, కంటక, త్రిభంగ, శిశునిరీక్షణ, వర్ధమానము లను నెనిమిది విధములగు చిత్రరూపములకు లేఖనమార్గములు. వన్నువ = వర్ణము. కందెఱ = గవిసెన, కప్పుపావడ. 600. మెయి = రీతి. చలిమిరి = శైత్యము. గిల్కుడు = అపహరించు. 601 అగుడు = అగుట. కలపికొని = చేర్చికొని. "బాలచంద్రికం గలపికొని తక్కటిచెలుల వంచించి" దశ. ఆ౩. 605 కప్పిపుచ్చ = మఱుఁగుసేయు. బయల్పడ = స్పష్టమగునట్లు. 606 వలరసము = అనురాగము. కుక్కిదము = తొలకునట్లునిండుట. 611 లగ్గబెగ్గి = "లగ్గ బెగ్గలించు నగ్గలముగ" భార - విరా-ఆ- ౨. 613 అరుణ = కెంపు; సూర్యుఁడు: చేతరింప = పునరుజ్జీవనము గలుగ నమృతమున కిట్టిగుణము గలదుకదా. వలను = యుక్తిమార్గము. 616 తోవకాములు = కలువకాఁడలు. 618 గంటులు = వేళ్ళు. మురువు = గిల్లుము, కొలవేళులు = వట్టివేళ్ళు. "తరుణియ రావిలాసకుసుమాస్త్రన నీక్షిసె కామతాపదిం। తరుణమృణాళమం తెగెదు పూగొళదిం పొఱగిక్కిదందదిం।కొరగిమృణాళ నాళికె గెచందన దక్కెగె తల్పుళిగ్గెత।గ్గరగద సూసునీగ్గె కొలవేర్ గొడలం గుఱియాగె మాడువర్" మల్లి. ఆ - ౩. ౨౮. వడివెట్టు = నీరు వడియునట్లు పెట్టుము. 624 వాసించి వాసనలు కూర్చి. "నీహారజలముల నిండారుకుండలు శిశిరగంధముల వాసించువారు" దశ-ఆ౩-౧౨౮. వాటి = పోఁగొట్టి. ఎలమి = ఒత్తి. 627 పాటించి మృదుత్వమున కనుకూలముగాఁ గూర్చి. "పూవుసెజ్జలును లేఁబొఱలవీచోపులు వెరవు పాటించి గావించువారు" దశ-ఆ-౩. 628 కులిరు = శైత్యము. 634 వఱువట్టు = మిక్కిలి యెండి దాహము గలుగుట. కొలగొను = చంపు. వగలు = చింతలు, కోరికలు. 638 రేతల = రాత్రిప్రారంభమున. "కొలకుతలఁజేరు" కేయూ. ఆ-౩. నక్కు = వినుగు. 641 కసి = తీట. విడిగొల్చి = విప్పి. తని = చల్లని. అఱమి = గొంతు రాపడి. ఎలనుగ్గు = సన్నపొడి. 662 ఇడుగడ = ఆపద. 670 దేహమును దవన

పుంభావకుఁ బోల్చుటకు, "పరిణతఫణిలతాపత్త్రంబు గదిసినచివురునాఁ జెక్కునఁ జేయి చేర్చి।దవనంబుపొరకలఁ గవిసినమంచునాఁ బలుచనిచెమట మైఁ గలసి మెఱయఁ।గలువరేకులు మౌక్తికముల నీనెడిని నాఁ గన్నుల బాష్పాంబుకణము లురుల...యేకతం బున్నదాని రాజేంద్రతనయఁ గనిరి లతికాగృహంబులో వనజముఖులు" అమరేశ్వరువిక్రమసేనము. నెలకన్ను = చంద్రదర్శనము. 672 అలవు = స్త్రీవి. 674 వేల = దాస్యము. సంబళులు = కప్పములు. గోలికొలిపి = వెత్తిఁజేసి. 676 వెందు = తమవశము నకుఁ దెచ్చుటకై భ్రమరములు మధ్యనుంచిపాడెడుపురుగు. 682 ఘోషావతి = పార్వతివీణకుఁ బేరు. 684 హుర్చుగుమ్మలు = ప్రియమైన చెలిమికత్తెలు. 687 అలంతికి= మితికి. పొదివెంచు = పురివిచ్చు. మరపించి = స్నేహముచే మఱిగియుండునట్లు చేసి. అనఁగి = కలసి. అఱఁగ=పోవునట్లు, విడిచెదేని = విడిచినను విడుతువుగాక. 692 వేరువెల్లంకి = వేళ్ళగడ్డలు. "వేరువెల్లఁకి గాయగూర పండనికోర కుదరాగ్నిగాడ్పుచే నుజ్జగించి" పాండు. ఆ-౨-౭౫. "అడవిలో వెల్వెలనై వేరువెల్లంకి త్రవ్వి తాఁ దినెడు భూదారవరుని" అనర్ఘ - ఆ. ౧. 694 పోల్చిచూడుఁడు:— ఉత్తరహరివంశము-ఆ-౨-౧౨౨ వ పద్యము. 701 కాఁదపూవులు =వనపుష్పవిశేషము. ఇది వర్షర్తువునఁ బుష్పించును. "ముగిలిదిరేఁకె కాదలలరేఁకె" జగన్నాథవిజయము. 702అన్ని= మదించి, గాఁడుగీతములు = కల్లు దింపెడివారి పాటలు. 704 గోలము= కుదురులు. గారుకొమ్ము = ఏనుఁగుకొమ్ముతోఁ జేసిన. 704 మల్లికార్జునుఁడు-కృతిపతి శివున కభేదముగాఁ జెప్పఁబడినది. 707 వెంచ=సరస్సు. "వికచసరసీరుహం కోకకుల వ్యాభాసి పూగోళం తానిరెయుం బకనికరలులితకలుషోదక విడిళదొ ళంచె వెంచెనొయ్లే ఎసెయికుమే" గుణవర్మ శూద్రకము. 709 వలి = గుండ్రపు 741. తొప్ప = ఎఱ్ఱనగు. (తొప్పవాతెఱయనుదొ్రుపాటు. నిర్వ-ఆ-౮.) 803 ఎయిద = సమీపింపఁజేయు. 803 అగ్నిసహియగు రసమ్ము లోహములను వేధించును.

రసముశుద్ధిచేసి హేమవజ్రాద్రిసత్త్వ ద్రుతులలో రసజారణము సేసి ధూమవేధశబ్దవేధ యగురసముగాఁజేసి సారణనియతితప్ప క యేలోహములలో వేధించినను హేమమగును. ఈయంశములకుఁ జూడుఁడు రసరత్నాకరము వాదఖండము, రసార్ణవము, మంథానభైరవకల్పము, ఖండకాపాలికతంత్రము, రససారము, స్థిరరసమంజరి, కల్యాణకారకము మొదలగురసశాస్త్రములు. 804 సారి = చక్రము. 806 అరగొను = సంక్షేపించు. అలికిరి = చల్లిరి. 812 ఉప్పరి = ఉప్పుగా వండఁబడి. 819 దెచ్చుడు=తెచ్చుట, నానోడి = చెప్పుటభయంపడి. కన్ను = జాడ. 821 కాన్కి = చూపు. కాపుడు= అగుట. 825 పోలుపొందు = కుదురియుండునట్లు. 838 తొడుప = తొడిగింప.

ప్రేశి=మినమినలాడుట. ఈడవిడుచు=ఊరకవిడుచు. 844 ఈపద్యార్థము కాళిదాసు కుమారసంభవములోనుండి గ్రహింపఁబడినది 846 తగిలించి=ప్రేమింపఁజేసి. సొబగుఁడు=శుభగుఁడు. "సొబగుఁడునీమగలేవురు" భార-ఆర. 850 కుదురు=ఆలవాలము. నఱిమ = వికటపు. 855 అష్టమూర్తులు శివునకుఁగలవుగదా. 856 తక్కనేలిన = తానే పాలించిన. అపదార్థుఁడు = వస్తురూపములేనివాఁడు, అవాచ్యుఁడు. 859 నో = నొచ్చునట్లు. 862 బీరకాఁడు = తేజోవంతుని. నెప్పుడు = చెప్పుట. 865 ఊఁపరలు=పరోక్షమున నిందించుటలు. 867 పాడి=ఒడ్డి. పోల్చిచూడుఁడు దశకుమారచరిత. ఆ-౬-౯౬. 868 పసిమి = సౌభాగ్యము. 869. అన్నింటియ – "అన్నిష్టసఖియూఁడియున్నదాని" భార-ఆది. పులి = పుల్లని. నగ్నము = దిగంబరత్వము. చెట్లపురులు=ఆశ్చర్యములపుట్ట. 870 కుడిముట్టు=భోజనపాత్ర. గుడిముడి=స్మశానము. వలువు=వస్త్రము. బడరుఁడు. = దరిద్రుఁడు. 871 చెప్పు=చెక్కెడుమాట. 872 ఎడలించియు=పోఁగొట్టియు. 874 కొఱఁగాఁడు=నీచుఁడు. ఓచెల్ల=బాపురె. కనుడు=కనుట. 880 కొఱడు = స్థాణువు. "బలుకొఱడు వోలెనెండఁగ। జలికని వానకును నోర్చి" పంచతంత్రి. 894 కావుడు = అగుట. 897 నూనిన = నొచ్చిన. నెఱవిడుపు = గ్రహణమోక్షము. 901. వినిమీలితదృష్టి కినిలోలదృష్టికిని భారతీయముచూడుఁడు. 903 కల్లడి = పొంగు 946. పోల్చిచూడుఁడు:— "ఆపురి నున్నతస్ఫటికహర్మ్య విభావటలంబునింగిను। ద్దీపితమైనఁజూచియిది దివ్యతరంగిణి యెత్తివచ్చెఁదా।నీపయిత్రోవనంచు బయలీఁదుచుఁ గోయఁదలంతు రగ్రసం। స్థాపితహేమకుంభములు తామరలంచు వియచ్చరాంగనల్" పిఁవీరనిశాకుంతలము - ఆ - ౧.

943. "గండరించు" అనునది, "కండరించు" అనియుండవలయు రాతిలో నాకారమేర్పఱచుట యని యర్థము. చూడుఁడు "శ్రీరాజావర్తదిం కండరసిద సతివోల్ కౌస్తుభం మేఘమాళాకారంబోల్" గుణవర్మశూద్రకము. ఆ-౧-౧.

961. గట్టివాలు = గంధపుష్పములు నేయులేకయన్నవాఁడు. గట్టివాలితి–స్త్రీలింగము. "ఎలిమిఁ మెచ్చిన గట్టివాలితియనక" యనియే యెఱ్ఱాప్రెగ్గడ ప్రయోగించియుండును. కన్నడమున:— గట్టివాత్తి యనిస్త్రైరంధ్రికిఁబేరు. "చందనగంధక్కం వదనేందీవరవరిమళక్కె మెఱగువ భృంగీబృందమనుటి సోఘుత్తుం మందై సిమగుడ్బి గట్టివాత్తి యరెసగుం"॥ గిరిజాకల్యాణం-ఆ-౭-౯౧. "పరిమళలోభదిం......... గట్టివాత్తి యర్" మల్లినాథపురాణం-ఆ-౧-౬౦. ఈశబ్దవిషయమై సీతారామాచార్యులవారి యుత్పత్తియుఁ బ్రయోగమును సరియైనవికావు. ప్రాచీనకవి ప్రయోగసారస్యము తెలియుకయే పెక్కులుగ్రంథములు ముద్రితములయినవి. ఇది శోచనీయము.

79. ఆపోవక—„రూపుగ మెయిఁ గడిగినచో | నాపోవక చాయఁ జూడనగుఁ గంపన్నపా" మంచిభట్టు: అశ్వశాస్త్రము.

164. హరి తననేత్రములతో శివపాదార్చనము సేసి శివుని మెప్పించి యతనిచే సుదర్శనంబు వడసె నని కొమ్మనశివలీలావిలాసమున ౧౬- వ లీలలో నున్నది. జలంధరుఁ డనురాక్షసుఁడు హరిని దర్పానకుం జిమ్మి బ్రహ్మాదుల జయించి దేవతలకు వెఱ గొంగరయై శివుం దఱిసి యుద్ధమునకుఁ బిలుచుటయు సముద్రవేలావనంబున విహరించుచున్నశివుఁడు సముద్రపునీటిని వలయాకారంబుగాఁ గాలిపెనువ్రేలిపుటంబున లిఖించిన నందుండి సుదర్శనంబు కలిగినట్లు పైకృతిలో ౨ వ ఆశ్వాసమున నున్నది.

202. అబ్బగింపక = ఓర్వజాలక. 252. కంపు = మంచివాసన. „నీ ఆనక యమృతంబుఁ దా నిట్టిదని యని జనుల కేర్పఱుపఁగాఁ జాలువారు | చూడక మన్మథసుందరాకారంబు గరిమఁ జూపఁగఁ జాలుకడకవారు | వినకయు పరతత్త్వ విపులనినాదంబు వినిపింపఁ జాలెడువెరవువారు | నంటక మెఱపులయందంబు వ్రేఁగును గణుతింపఁ జాలుప్రఖ్యాతివారు | కంపుగొనకయు కల్పవృక్షములపుష్పసౌరభం బిట్టి దని చెప్పఁ జాలువారు | నెందుఁ జూచిన ధాత్రిలో హృదయదృష్టిఁ గవులు గాననిమర్మంబు గలదె జగతి." అని కేతనకాదంబరి. 269. మేఘడంబరము = ఆతపత్రము. „సుత్తివ పెండవాస దెళపెండిర · లోలకటాక్షమాలెయం......మేఘడంబరద తణ్ణెళలోళ్" మల్లినాథపురాణము. ఆ-౫-౯౪.

259. నామరు = పాచిక. 313. ఉప్పయనము. „లలితసరోజసౌరభములం గలయం జని చూచి యెందు మెచ్చొలయమి నాపురాంగనలనొప్పెడువక్త్రిసరోజగంధముల్ | పలుమఱుఁ గ్రోల సౌధములపై కలివర్గము లేఁగు దానసం | కలితగజేంద్రగండఫలకంబుల కుప్పయనంబు సేయుచున్." భట్టురాజు గౌరీకల్యాణము 432—433. శివుఁడు శరభావతార మెత్తి మిక్కిలి తామసవృత్తితోఁ బ్రవర్తించుచున్న నరసింహునిఁ జీరె ననుకథయు బలి నోడించి తనవిశ్వరూపంబు నుపసంహరింపక వీఁగుచున్న త్రివిక్రమదేవునినోర్చి యద్దేవుకంకాళంబు శివుఁడు ధరించినకథయు నిశ్శంకకొమ్మన శివలీలావిలాసమున క్రమముగా ౩౨-౩౪ వ లీలలలో వర్ణింపఁబడినవి.

473. అబ్జసూత్రగుణమనుటకు- „గొనయమునుత మ్మినూల్ చెఱకుఁగోల ధనుర్లత" విక్రమసేనము. ఆ - ౧

496. ఓజపిడి మదము పట్టిన యాడమేనుఁగు." కచభారం కొరల్గబలెయు | కచభరమనియనదు గె కపసుచజఘునో | సనయభరం తొడెగళ్గె | విచతురిందం మెట్టి తోర్వ

లోఁ జేయఁబడియెం" రన్నని యజితపురాణం - ఆ - ౨ - ౪౨. 502 కాఁపువచ్చె ననుటకు మఱియుం బ్రయోగములు. "దీనిలోఁ బలుఁ గొన్నిదినము లూనిన నుష్ణకరుఁ డైన నటు శీతకరుఁడు గాఁడె। దీనిలోఁ దెఱఁగిన దా సంబురాశిలోఁ గాదని జలశాయి కాఁపు రాఁడె। దీనితియ్యనినీరు దివిజులు త్రావినఁ దమయమృతంబుఁ జేఁ దనుచు ననరె" అని కేతన కాదంబరిలో నచ్ఛోదసరోవర్ణనము. మఱియు, "పల్లవపుష్ప సంపదలఁ బంచి వసంతుఁడు కాఁపురాకకై। యెల్లవనంబు సంకటము లేఁదఁగఁ దా రొడికంబుమీఱ నట్లల్లన క్రోలి క్రోలి మలయానిలుఁ డందుఁ బురాణపత్రముల్। ద్రుల్లఁగఁజేసె సత్క్రియఁ బటుత్వము కాముఁడు పిచ్చలింపఁగన్." సోమయాజి విజయసేనము. 597 తిట్టంబు=చిత్రము వ్రాయ మొదట నేర్పఱచుసీమ. "బరయ లెందు బట్టిగె పలగె యంతరిసి తిట్ట మిట్టు." ఆదిపురాణం - ఆ - ౪ - ౬౩. 597. వన్నువ = వర్ణము వన్నువు-అని, "కెమ్మోవివన్నువూన్పి" అని మరల కవి ప్రయోగించెను. "కామితఫలము జక్కవలకు నొసఁగెడిసాంద్రపల్లవపారిజాత మనఁగ। రంజిల్లఁ గెందామరలకు వన్నువ వెట్ట నలువ గూర్చినకెంపుఁగులిశ మనఁగ" వన్నువునకు, "ధరణీజగుల్మలతావితానము పల్లవములకుఁ గట్టిఁడివన్ను వొసఁగి" అని ప్రాచీనకవిప్రయోగములు గలవు. 670. రేయెండ = బాలాతపమే యనుటకు, "రేయివెన్నెల నాఁటి రేయెండ యుదయింప బెదరుచకోరంపుఁబిల్ల లనఁగ." పినవీరుని శాకుంతలము. "కాటుకకొండపైఁ గాయు రేయెండకుఁ జెలు వైనపచ్చనిపలువవాని." కవిలోకబ్రహ్మ. 704. పటికంపుఁగుదుళ్ళు వెట్టి యేనుఁగుకొమ్మురోకండ్లతో వెదురుబియ్యము దంచుటకు "కుదురుగఁ జంగ సాఁచి చనుగుబ్బలు మాటుగఁ బొరుటాకుప। య్యెద పొదలంగ నెన్నరు రొకింత చెమర్పఁగ మేచెబాలి (?) నే। ర్పు దొరలఁ బాడి చందనపురోలున నేనుగుఁగొమ్మురోఁకటన్। బ్రిదిలెదుకొప్పుతో వెదురుబియ్యము గుప్పునిజప్రియాంగనల్" అని రఘునాథరాయల వాల్మీకిచరిత్రము - ఆ - ౨ - ౧౧౬.

760. పోల్చి చూడుఁడు. ఆముక్తమాల్యద. ఆ-౪-౯౨. 790. ఈపద్యమునకుఁ బూర్వ మొక్కపద్యము నాప్రతులలో విడిచిపోయినట్లు తోఁచుచున్నది. ప్రబంధమణిభూషణములోఁ గుమారసంభవములోనుండి యేడాశ్వాసములలో ౪౦, ౨౬౭, ౨౮౩, ౪౪౭, ౭౭౪, ౭౯౧, ౭౯౨, ౭౯౬, ౯౩౩, ౯౬౩. ఈపద్యములుదాహరింపఁబడినవి. దీనిలోని దని యీక్రిందిపద్యముకూడ నీయఁబడినది. అది నాప్రతులలో విడిచిపోయె నేమో. "భూచరు లంబరంబున నై పోవుట మే లన నంబరేచరున్। భూచరవృత్తి మే లనఁగ భూచరశ్రేష్ఠను లాంజలిప్రకే! శీచరణంబు మే లన, జలేచరు

లంబరమధ్యయానఘా । త్రిచరణంబు మే లనఁగఁ దీవ్రనిదాఘము పర్వె నుర్వరన్" ఇది 792 గా నుండవలయు. దీనిఁ గేతనకాదంబరిలోని క్రిందిపద్యముతోఁ బోల్చి చూడుఁడు.

సీ॥ కడువేఁడిపెల్లైన పుడమి పేల్చినఁ బొద్దు లోకాశగతియ మే లని తలంప
వాత్యాభిహతి లగ్గ వాడి వియచ్చరు లవనిపైఁ జనుట మే లని తలంప
వడవడగా నీళు లుడికిన జలచరుల్ వనచరవృత్తి మే లని తలంప
వనములఁ గార్చిచ్చు దనరిన వనచరు లంబుసంచరణ మే లని తలంప
వాఁడియెండ గాసి వడిఁగొనె సురగాడ్పు లెసఁగె వడయగాలి నెగసి వీచె
దావదహన మడరె జీవుల కధికసంతాపకారి యగు నిదాఘువేళ.

కేతనకాదంబరి.

792. పోల్చి చూడుఁడు "ఎత్తుగీతి. తలఁపఁ దడవ మనము దరికొనుఁ జూచిన కొప్పలెల్లఁ గమరి యొప్పు తెఱుగు । నగులఁ బేరికొన్న నాలుక వోక్క నిదాఘకాల తపనతాప మడరె." విజ 812. ఉప్పరిపెనము—"కలయంగ ధారుణీతల మగ్నితప్తమై యుప్పరిపెనమట్లు లుబ్బియుండఁ । గులపర్వతంబులు కొలిమిలోఁ గ్రాఁగినయినుపముద్దల క్రియ నెసఁగి యుండ" విజయసేనము 961. గట్టివాలు—మఱియొక ప్రయోగము:— "సీ. ఘనసారకస్తూరికాగంధముల నన్యగంధబంధంబులు గఱపి కఱపి । కుసుమితవల్లికాలసితవీధులఁ జొచ్చి గని సరోగృహములఁ మునిఁగి మునిఁగి । సమధికాహార్యాంగసంగీతములతోన కన్నెతీగల కాట కఱపి కఱపి కుముదకుట్మలకటీకోరకంబులు దూఱి యలిదంపతుల నిద్రఁ దెలిపి తెలిపి। యనుదినమ్ము నప్పురాంతికమ్మున గట్టి। వాలుపోలె విప్రవరుఁడు వోలె। నట్టువోలెఁ దాను నచ్చినచెలిపోలె। మలయుచుండు మందమారుతంబు"

పీఠికలో-౮-వ యాశ్వాసములోనిచంద్రికావర్ణనము జక్కన నైకొన్నట్లు రెండుగ్రంథములోనిపద్యములు చూపితిని. తద్వర్ణనమునే కృష్ణవిలాసమున వేంకటకవి "సీ. ఆకాశనది యని యనిమిషాంగనలెల్ల వేడుకతో జలక్రీడ సలుపఁ । బాలమున్నీరని పంకజనాభుండు ఫణిశయ్యఁ గావించి పవ్వళింపఁ । బాదరసం బని మోదించి సిద్ధులు మించి ఘటంబుల నించుకొనఁగ । నమృతంపుసోనని యఖిలామరశ్రేణి చెలఁగి పానంబులు సేయుచుండ । వెన్నవిరియుచు నుబ్బుచు విశదకాంతిఁ బొదలుచును దివ్య మగుచును భూరిమహిమ । నఖిలజీవుల కానంద మతిశయిల్ల । నచ్చవెన్నెల విమలమై పెచ్చుపెరిగె." చోళుని ౫ భావములో జక్కన యొకనాలుగును వెంకటకవి మఱియొకనాలుగును గ్రహించుట చోద్యము. పాదములను మార్పులేదున్నవి. పైకృష్ణవిలాసముననే,

"నిజరూపరేఖల నెలఁతల వలపించుచాతురి గలభద్రజాతిపిటులు । వలసినధనము లవ్వారిగా నొసఁగుచుఁ దరుణులఁ గరఁగించుదత్తవిటులు । మణిమంత్రములచేత నణుమధ్యలఁ గరంచుమగటిమి గలకూచిమారవిటుల । పలరాజుకళ లుండునెళవులు భేదించి సతులఁ దేలించుపాంచాలవిటులు । వరుస నందఱు తమజాతినారివారిజాతవదనలఁ గూడి సంజాత మదన । కదనకేళీవిహారసంపదలఁ బొదలి । మొదలుదురు వీట నధికసమ్మదము లొదవ."
అనుపద్యము, కుమారసంభవలోని ౮-వ ఆశ్వాసమున నుండుక్రిందిపద్యములోనుండి గ్రహింపఁబడినది:—కమియని లేని శృంగారాదిచేష్టలఁ బచరించుచుండు నాభద్రునొల్ల । మృదురేఖ ననురక్తిఁ బొదలించి రసమెల్ల గాలించికొనునొ పాంచాలు నొల్ల । ధన మొక్క నీగియ తగులుగా రతి బెట్టిదము సేయునట్టి దత్తకుని నొల్ల । మన సీక మందుల మాయల మరగించి కాంరించు నాకూచిమారు నొల్ల । గలిచి తాల్మి గల్గఁ గలిపించి బేటంబు సలుపు నెదురుఁ దన్నుఁ గలిచె నేని । దానుఁ గలిచె నేని తగ నిచ్చు నయవిదుం డని మనోజ్ఞు నొక్కవనిత గలిచె." కుమా. ఆ-౮.

ఈకృష్ణవిలాసకర్త యగువేంకటకవి, కవిస్తుతిలోఁ గవిత్రయమును వేములవాడ భీముని కేతన కవిరాక్షసుని శ్రీనాథసోమభాస్కరపుత్తేటిరామనపెద్దనతిమ్మనతెన్నాలి రామలింగుల స్తుతించి యుండినందున నిటీవలివాఁ డని చెప్ప నక్కఱలేదు. నన్నెచోళుని ౨౦౦సంవత్సరముల కిటీవలివాఁ డని చెప్ప సాహసింతు రేమొ. పైఁ జూపఁబడిన పోలిక లన్నియుఁ దత్తక్కవులకు వేఱువేఱ హృదయములలోఁ దోఁచె ననియు నన్నెచోళుని కావ్యము వారుచూచినవారు కా రని మనస్సిద్ధాంతవేత్తలు చెప్పినచో నంగీకరింపవలయు.

అశుద్ధసూచిక.

పద్య సంఖ్య.	పాద సంఖ్య.	అశుద్ధము.	శుద్ధము.
1	1	ద్రార్పిత	ద్రార్చిత
1	1	రామా	కామా
1	2	ప్రభుం	ప్రదుం
3	1	దండ	కంద
8	3	దూలఁగ	దూఁగఁగ
5	3	లోక	ఖాండ
7	2	భర్జ	గర్జ
9	2	వలగతి	వశగతి
12	2	సద్వరిష్ఠ	సద్య మిష్ట
14	2	జెప్పి	జేసి
18	1	నేయ	నేయుఁ
18	1	యనుచుం	యని చన
18	2	దెడ్డ	దెడద
21	1	ముసాలం	మ్మునలం
22	1	దునుమం	దును ముదుఁ
23	2	నృపుత్	నృపుల్
26	1	దెసకు	దీప
28	1	వదలంగ	వగవంగ
29	1	గుకవి	కుకవి
32	2	రమ్ము...రాత.	రమ్మొర గంట నొరసి చూచి కా కెఱుగవచ్చు నే సుద్దరాత
34	2	ప్రతిష్ఠించు	ప్రతిష్ఠింతు
36	6	రచింప...నూత్న	సముస్త వస్తుకవీశ్వరరచిత
76	2	డింపుగు	డింపగు

పద్య సంఖ్య.	పాద సంఖ్య.	అశుద్ధము.	శుద్ధము.
78	4	కంధరం	కందరం
86	1	సార	సౌర
90	1	కటి	కర
90	1	కటి	కట
90	2	చిక్క	శిక్య
90	3	సీదో	సీదూ
93	1	పులుపు	పులువు
91	2	దడింపం	దండింపం
92	2	సద్వ్యజ	సద్ద్వజ
98	1	కడిదోవ	కడివోవ
105	2	నేర్తు	నేర్తు
106	1	లాలలను	లాలను
107	1	బటుషుద	బటుమద
110	4	భాది	భాధి
111	1	జలజాత్యం	జలజార్యం
114	3	కశ్య	కశ్యప
118	1	కరిగెను	కరిగెనొ
118	2	తెల్చిన	తేల్చిన
120	2	యున్న	యున్న
122	1	ననువా	సనువా
120	2	మొగళు	మొగుళు
123	2	ధర్మాకర్మ	ధర్మకర్మ
124	2	చేత	చ్రేత
128	2	లాకుఁ	లాకుఁ
129	1	దగ్గిరి	దద్గిరి
141	3	నెద్ద	పెద్ద

పద్య సంఖ్య.	పాద సంఖ్య.	అశుద్ధము.	శుద్ధము.
163	3	సహింతురి	సహింతురే
172	1	మంపర	మంథర
172	1	ధే	దే
173	4	కటువాని	కటువువాని
176	5	వడన	మొడలి
183	3	గ్దపిత	ద్దీపిత
189	3	నసేక	ననేక
190	3	గలిపి	గలపి
191	1	ద్యమల	ద్యమరుల
202	1	కప్పగింప	కబ్బగింపక
207	1	దేవాంగు	దేవాఁగు
207	2	దగు	దగ
213	2	వాసక్తు	వాశక్తు
233	2	యదు	యమ
234	4	వాడు	నాడు
237	1	పానభోం	పానలాం
248	3	కలశుఁ	కలశుజుఁ
252	1	రేని	లేని
252	2	వజ్రోడి	వజ్రోడి
255	2	పొంపట్టు	పొంబట్టు
259	4	కాంతరు	కాంతల్
261	1	నిర్లు	నిరుల్
261	4	క్రొకొ్ర	క్రొకా్ర
261	4	మెఱుఁగల	మెఱుఁగుల
276	1	దీప్తులంగణ	దీప్తులంగణ
282	1	గవ్వం	మవ్వం
285	1	కేఁపు	కెంపు
287	1	త్రిష	త్విష
294	1	మఘు	మఖు
294	2	నుధ్యమునో	మధ్యమువో
298	2	బహు	బాహు
300	1	మేఖు	మేఘు
307	1	ఖిత్తి	భిత్తి
310	2	శ్రీర్ణావు	శ్రీవర్ణా
319	3	స్వైరసీమొం	స్వైరసెనోం
347	1	క్షిత	క్షితి
361	1	లప్ప	లబ్బ
382	2	ద్వాబప్ప	ద్వాబహు
384	4	కోద	కోద్గ
398	2	తుర	కుర
399	1	మహా	మహో
399	3	నీపు	నీఫు
403	4	నేయు	సేయు
401	6	నెఱి	నెఱఁ
409	2	కింకిరె	కింకరు
409	2	సెరప	నెరప
417	5	లగ్న	లగ్గ
418	1	విడపక	ఎడపక
418	4	నింద్రదడు	నింద్రుడు
425	2	వెండియు	వెండియుం
క్రింద	3	ద్రాక్రియ	ద్రాఫుక్రియ
432	2	ఔద్దవె	ఔద్దవే

పద్య సంఖ్య.	పాద సంఖ్య.	అశుద్ధము.	శుద్ధము.
442	1	ధనధ	ధనద
451	1	ఝుణరి	గ్రరి
452	2	జెలువుగ	జెల్వుగ
459	2	నుతిప	నుతివ
463	3	కోనుస్నెల	రసంబల
469	4	కుఁపిమడెలు	ముదకు డెఁక
474	2	వూరిత	పూరిత
480	1	భాధసి	బాధాసి
492	2	గుకరో	గిమెలో
499	1	మేఘు	మేఖ
504	1	జాగ్రిమ	జాగ్రిత
513	4	నెత్తెఁబ్రొ	నెత్తిపట్టి
516	1	తాంగిమ్ము	తాంగికమ్ము
538	1	పాడుపు	పొడపు
540	4	లతి	లడి
543	1	నుంతు	నుండు
553	4	మనపు	మనువు
558	1	సత్తి	సంత
558	3	డిల్కు	డిల్కుఁ
570	3	డిదు	డిందు
571	1	నెరసి	నెరిసి
587	2	నెగసిన	నెగచిన
588	1	నుచ్చు	నుచ్చె
588	4	వొలప్పి	వొలప్పరు
589	4	బెడ	పొడ
590	1	పరహాస	పురహాస
591	1	కప్పగిం	కబ్బగిం
593		పిళ్యా	నువ్విళ్యా
594	1	జూడుల	జాడుల
594	2	నుయ	మయ
594	3	భంగబు	భంగంబు
597	4	గజ్వా	బుజ్వా
605	2	యైన	మైన
614	1	మొదలయు	మొలయు
617	1	ఆని	అని
618	3	కొలందివేళ్ళ	కొలవేళులి
624	6	యలమి	మొలమి
630	2	బ్రియుం	బ్రియుం
635	1	ఆనుచు	అనుచు
634	5	పగల	వగల
642	2	కల్కు	కిల్కు
644	6	నీద్రెస	నీదెస
651	5	దింతిత	దింత
647	2	యనము	యనయము
667	1	నేదిరి	వెదిరి
667	2	కని	యిన
670	1	నలి	తలి
670	1	మెల	మెలు
671	1	అవి	అని
671	2	వృష	వృద్ధ
674	5	పచ్చు	వచ్చు
681	1	తపోపన	తపోవన
681	1,2	దార్వతి	బార్వతి

పద్య సంఖ్య.	పాద సంఖ్య.	అశుద్ధము.	శుద్ధము.
686	2	కల్లిన	కగ్గిన
687	1	సొడయెకొని	సొడ యెత్తి కొని
693	1	చూచిదవ	చూచి త్తదవ
698	2	జంఘుండు	జంఘుంతు
704	1	బారాగి	ద్రబాలాగి
704	1	గౌతరొమ్ము	గౌరుణొమ్ము
726	2	యూర్వ	యూర్ప
727	2	యఘూవళిగాంచి	యఘూవళిఁ ద్రుంచి కోర్కి యగ్గలముగ మాన్పి యూగణలఁ గ్రాంచి [illegible] గాం[illegible]
744	2	వెర	[illegible]
747	2	ళాకా	[illegible]కా.
823	3	క్షీధి	ధి[illegible]

పీఠికలో - 7వ ప[illegible]

అశుద్ధము	శుద్ధము
కృతికర్త	కృతిపతి